దేశి ప్రచురణ
ప్రథమ ముద్రణ.

వెల రూపాయిన్నర
మార్చి 1946

M. P. Press, Bezwada

సంపాదకులు
బొందలపాటి శకుంతలాదేవి
శివరామకృష్ణ

౧

మహిమబాబుకు పరమమిత్రుడు సురేశ్. ఇద్దరూ ఒకేసారి ఎఫ్.ఏ. పరీక్షలో కృతార్థులైనారు. సురేశ్ వెళ్ళి మెడికల్ కాలేజీలో చేరాడు. మహిమబాబు మాత్రం సిటీకాలేజిని విడిచిపెట్టలేదు.

అది సురేశ్‌బాబు ఆత్మగౌరవానికి ఆఘాతమైంది. అన్నాడు: “మహిమ్! బి. ఏలు, యమ్. ఏలు, ప్యాసైనంతమాత్రాన ఏమీ లాభం లేదని అనేకసార్లు చెప్పాను. ఇప్పటికైనా మించిపోయిందిలేదు; నువ్వు వచ్చి మెడికల్ కాలేజిలో చేరవచ్చు”.

“చేరవచ్చు. కాని అందుకయ్యే ఖర్చు విషయం కూడా ఆలోచించాలిగా!”—అన్నాడు నవ్వుతూ మహిమబాబు.

“నీ తలకు మించిన ఖర్చేమీ కాదు. అదీగాక నీకు ‘స్కాలర్ షిప్’ కూడా దొరుకుతుంది.”

మహిమబాబు నవ్వి ఊరుకున్నాడు.

“నవ్వుతాలుకాదు మహిమ్! ఇంకా ఆలస్యం చేసినందువల్ల లాభంలేదు. ఈ వారంలోనే నువ్వు ‘ఎడ్మిట్’ కావాలని నా కోరిక. డబ్బు-దస్కం సంగతి తరువాత చూచుకోవచ్చు”.

“సరే చూద్దాం”

“సరె చూద్దాం అని అనటమేగాని—ఎన్నాళ్ళు కలిసి ఉన్నా నీ ఆంతర్యం మాత్రం నాకు అంతు చిక్కలేదు కదా! ఇప్పుడు నీతో రోడ్డుమీద వాదించలేను. కాలేజివేళ అయింది. రేపటెల్లుండిలోగా ఈ విషయం తేల్చుకో; అందాకా విడిచిపెట్టను. రేపు ఉదయం నీ గదిలోనే ఉండు, వస్తాను.”—అని చెప్పి సురేశ్ గబగబా కాలేజికి సాగిపోయాడు.

పక్షం గడిచిపోయింది. మహిమబాబు ఎక్కడున్నాడు? అతడు మెడికల్ కాలేజీలో చేరటం ఏమైంది? ఒక ఆదివారం నాడు రెండు ఝాములప్పుడు సురేశ్ అతనికోసం వెదకి వెదకి అలసిపోయి చిట్టచివరకు కొందరు పేదవిద్యార్థుల వసతి గృహానికి చేరుకున్నాడు. తిన్నగా పైకి వెళ్ళిచూచాడు. అదొక చిన్నగది. వెలుగుకిరణమైనా లోపలికి వచ్చే అవకాశం ఎక్కడాలేదు. చినిగిపోయిన పాతధర్భాసనాలు పరుచుకుని ఏడెనిమిదిమంది విద్యార్థులు భోజనం చేస్తున్నారు. మహిమబాబు తలెత్తి మిత్రుని చూచాడు.

“అకస్మాత్తుగా గది ఖాళీ చేయవలసి వచ్చింది. అందుచేత నీకు కబురు తెలుపలేక పోయాను. అయినా నువు ఎలా పసిపట్టగలిగావు? చెప్పమీ” అన్నాడు.

సురేశ్ ఆమాటల కేమి జవాబు చెప్పలేదు. అక్కడ గడపమీద కూచుని వాళ్ళు ‘భోజనం చెయ్యటం’ చూస్తున్నాడు. నాటు బియ్యపు అన్నము. నీళ్ళనీళ్ళగా ఉంది పప్పు. చౌకపాటి కూర ఏదో ఒకటి వండారు. పెరుగులేదు, పాలులేవు, పిండివంట అసలే లేదు.

అందరితో పాటే మహిమబాబు ప్రసన్నముఖుడై ఆప్యాయంగా ఆరగిస్తున్నాడు. అతన్ని చూస్తోంటే సురేశ్ కన్నుల్లో నీళ్ళు తిరిగాయి; ముఖం తిప్పుకుని, కన్నీళ్ళు తుడుచుకుని లేచి నిల్చున్నాడు. ప్రతిచిన్న విషయానికీ సురేశ్ ఇట్టే కుమిలిపోతాడు.

భోజనానంతరం మహిమబాబు మిత్రుని చాపవేసి కూచో బెట్టాడు.

“మాటిమాటికీ నీ హఠం సహించలేక పోతున్నాను”—అన్నాడు సురేశ్ గద్గదకంఠాన.

“అంటే?”—అన్నాడు మహిమ్ శాంతంగా—

“ఇటువంటి వీలూ చాలులేని యిళ్ళు పట్నంలోకూడా ఉంటాయనీ—ఇలాంటి అధ్వాన్నపుకూడు తినగల వాళ్ళుకూడా కొందరున్నారనీ—ఇప్పుడు కళ్ళారా చూచేవరకూ నేను నమ్మలేదు. అసలు నువ్విక్కడికి ఎలా వచ్చి చేరావు? నువ్వు ఇతఃపూర్వం ఉంటూన్న ‘మెస్’ దీనికంటే ఎన్నోరెట్లు మంచిది. ఎందుకు వదలిపెట్టివచ్చావు?

మిత్రుని స్నేహమే మిత్రుని హృదయాన్ని గాయపరచింది. మహిమబాబు తన సహజ నిర్వికార గాంభీర్యాన్ని నిలుపుకోలేక పోయాడు.

"సురేశ్, పల్లెటూళ్లో మాయిల్లు నువ్వెన్నడూ చూడలేదు. చూచి ఉంటే నావంటి వానికి ఈ 'మెస్'లో సౌఖ్యం ఉండదని నీవు అనుకోవు. అన్నపానాదుల విషయమంటావా?—అయిదుగురు గొప్పయింటి యువకులు కూడా ఇక్కడే తింటున్నారు. నేను తినలేక పోతానా?"

సురేశ్ ఉత్తేజితుడైనాడు.

"తినలేక పోతావని కాదు. ప్రపంచంలో మంచి వస్తువులూ ఉన్నాయి, చెడ్డవీ ఉన్నాయి. కాని మంచి మంచే; చెడుచెడే. అందులో సందేహమేమీ లేదు. ఇక్కడ ఇంతకష్టం అనుభవించవలసిన అవసరం నీకేమి వచ్చిందీ? అని అడుగుతున్నాను"

మహిమ్ అల్పహాసం చేశాడు. ఏమీ మాటాడలేదు.

"సరే నువ్వు చెప్పకపోతే నేను తెలుసుకోవాలని కుతూహల పడను. కాని నిన్ను ఉద్ధరించవలసిన ఆవశ్యకత నాకు ఉంది. ఇప్పుడే బండి తీసుకువస్తాను. ఇక్కడి నించి నిన్నూ, నీ సరంజామునూ మా యింటికి తీసుకుపోతాను. ఈ 'మెస్' నౌకరును ఇలా పిలు. వెళ్ళి బండీ తెస్తాడు." అంటూ సురేశ్ మహిమబాబును చెయ్యిపట్టుకు లాగి అతని పరుపు చుట్టటం ఆరంభించాడు.

కాదు కూడదని మహిమబాబు అతన్ని అడ్డగించలేదు. "ఏమిటి నీ పిచ్చి?" - అని మాత్రం అన్నాడు. శాంత గంభీర స్వరాన. సురేశ్ కళ్ళు ఒప్పజెప్పి అతనికేసి చూచాడు.

"పిచ్చియేమిటి? నువురావా?"

"రాను"

"ఎందుకురావు? నేను నీకు పరాయివాడినా? మా యింటికి రావటం నీకు అభిమానమా?"

"ఊహుఁ"

"మరి?"

"సురేశ్! నీవు నా మిత్రుడివి. నీ లాంటి మిత్రుడు నాకింకెవరూ లేరు. ప్రపంచంలో నీలాంటి మిత్రుని పొందగల అదృష్టవంతు లెంద రున్నారో నే నెరగను. అట్టి మన స్నేహాన్ని నా కొన్నిదినాల సౌఖ్యం కోసం అభిమర్శిస్తానా? నన్నంత మూర్ఖునికింద కట్టివేశావా?"

"ఈ స్నేహం నీ ఒక్కని సొత్తేమీకాదు. అందులో నాకూ భాగం ఉంది. మన మిత్రత్వం చెడిపోతే - అందువల్ల సంభవించే సంతా పాన్ని గుర్తించలేనంత అజ్ఞానినా నేను? అంతమరీ కఠిన నిబంధనలు అను సరిస్తేనే గాని నిలవని స్నేహం పోతే పోనీ మహింబాబూ! నీ శరీరా రోగ్యాన్నికూడా బలి యివ్వవలసిన మహత్తు ఏముంది ఈస్నేహంలో?"

మహిమబాబు మందహాసంచేస్తూ అన్నాడు: "నీ తర్కంముందు నేను ఓటిమి అంగీకరిస్తున్నాను. కాని ఒక్కసంగతి నీకు గట్టిగాచెప్పాలి. నేనిక్కడికి కేవలం ఇక్కట్లు అనుభవించటానికే వచ్చానని అనుకుంటు న్నావు. అది అబద్ధం."

"అబద్ధమే కావచ్చు. వివరాలు నా కక్కర్లేదు. కాని డబ్బు కూడబెట్టటమే నీ ఉద్దేశమైతే - మా యింటికి వచ్చిఉండు. అందువల్ల నీ ఆశయానికీ ఆటంకం రాదుకదా!"

మహిమబాబు మెడతిప్పి టూకీగా జవాబు చెప్పాడు. "ఇప్పుడు కాదులే సురేశ్! నిజంగా నాకు కష్టంకల్గిననాడు నీకు కబురు చేస్తాను"

మహిమబాబు మనస్సును తిప్పటం అసాధ్యమైన పని. ఆసంగతి సురేశ్కు బాగా తెలుసు. అందుచేత మరీ బలవంతం చెయ్యకండా ఒక రకంగా కోపం తెచ్చుకుని వెళ్ళిపోయాడు. కాని స్నేహితుడా నికృష్టపు గృహంలో దుర్భోజనం చేస్తూ రోజులుగడపుకోవటం కళ్లారా చూచాక అతని హృదయానికి ముళ్ళు గుచ్చుకున్నట్టయింది.

సురేశ్ ధనవంతుల బిడ్డ. అతనికి మహిమబాబంటే కల్లాకపటంలేని ప్రేమ. ఏదోవిధంగా సర్వదా మిత్రునికి సహాయం చెయ్యాలని అతని ఆకాంక్ష. మహిమబాబు అతని సహాయాన్ని ఏనాడూ స్వీకరించి యుండ లేదు. నేడూ స్వీకరించాడు కాదు.



ఐదు సంవత్సరాల అనంతరం ఒకనాడు మిత్రులిద్దరికీ ఈక్రింది సంభాషణ జరిగింది:—

సురేశ్-నువ్వంటే నాకెంత అభిమానం ఉండేదో చెప్పలేను మహిమ్!

మహిమ్-నువు చెప్పాలా సురేశ్!

సురేశ్-ఆ అభిమానం ఇప్పుడు లేదేమో ననిపిస్తున్నది.

మహిమ్- లేకపోతే దండిస్తావని నిన్నెన్నడూ భయపెట్టలేదే నేను!

సురేశ్- నీ తీవ్ర శత్రువులు కూడా నువు కపటివని అనలేరు.

మహిమ్- శత్రువు చెయ్యలేని పని మిత్రుడుకూడా చెయ్యిలేడని దర్శన శాస్త్రం అనుశాసించటం లేదుగా!

సురేశ్-ఛీ, ఛీ, ఆఖరుకు ఒక బ్రాహ్మ బాలికమీదికి పోయిందా నీ చూపు. ఏమిటి ఆమెలో విశేషం? నీరసించిన దేహయష్టి, పరీక్షలకు శ్రమించి శ్రమించి ఒక్క నెత్తురుచుక్క కూడా లేదు ఆమె ఒంట్లో, గట్టిగా గాలి వీస్తే పడేట్టుగా ఉంది; కంఠ స్వరంకూడా వింటానికెంతో కటువుగా వుంటుంది.

మహిమ్-ఔను, నిజమే కావచ్చు.

సురేశ్-మహిమ్! ఈ బ్రాహ్మబాలికల నిజాయితీ యెరగని మీ పల్లెటూరి గమార్లను కన్నుకప్పగలవు. 'ఆడది ఇంగ్లీషు చదువుతుంది, రాస్తుంది' అంటే 'అమ్మో బాబో' అని వాళ్ళు విస్తుపోతారు. తాము అల్పులమనుకుని దూరంగా ఒదుగుతారు. నువు ఈమెను కట్టుకుపోయి అట్టివాళ్ళను ఆశ్చర్యచకితులను చెయ్యి. ఆకాశంనించి దిగివచ్చిన దేవుడు - దేవి అని మిమ్మల్ని వాళ్లు పూజిస్తారు. కాని మేమంతా పల్లెటూరివాళ్ళం కాదుడా! మమ్మల్ని అంత తేలిగ్గా మోసగించలేవు.

మహిమ్-నేను ఒట్టువేసుకు చెబుతున్నాను. మీ పట్నవాసులను మోసగించే ఉద్దేశం నాకు రవంతేనా లేదు. నే నామెను మా పల్లెటూరికే తీసుకుపోతాను. అందులో నీకేమీ ఆపద లేదుగా!

సురేశ్-(కోపం వచ్చి) ఆపదలేదా! వేలు, లక్షలు, కోట్లు ఆపదలున్నాయి. ఈ సమస్త ప్రపంచానికీ వరణీయము, పూజనీయము అయిన హిందూసంతానమవై, కేవలం ఒక అడదాని మోహంలో పడిపోయి నీ జాతిని భగ్నం చేసుకుంటావా? అది మోహమే. ఒక్కసారి ఆ మేజోళ్లు, బూట్లు, కృత్రిమాలంకరణాలు తీయించి, మన హిందూగృహ లక్ష్ములలాగ చీరా, రవికా కట్టించి చూడు నీ మోహం, భ్రమ పటాపంచలౌతాయో లేదో! కళాకాంతులు లేని ఆ తోలుబొమ్మలో ఏముంది? ఆమె ఏమిచేయగలదు? ఊలుతో అల్లకపనులు బాగా చేస్తుందంటావా? అందుకు కలకత్తా లాంటి పట్నంలో కావలసినంత మంది దర్జీలున్నారు. ఉత్తరాలూ అవీ రాసి పెట్టేందుకు ఒక బ్రాహ్మబాలికను శరణువేడ నక్కర్లేదే! చక్కగా అన్నం, కూర వండిపెట్టగలదా? సుస్తీచేసి తల వాల్చిన నాడు నీ కేమైనా సేవచేస్తుందా? అలాంటి శిక్షణ ఆమె కెవరేనా గడపారా అసలు? అటువంటి ఇబ్బంది రోజులు నీకు రావాలని నేను కోరుతున్నా ననుకోకు. ఒకవేళ దైవాద్వా అట్టి దినాలు వస్తేమాత్రం ఆవిడ గుడిసెమీద దెబ్బతీసి పారిపోకపోతే నన్ను మారుపేరున పిలు."

మహీమ్ మాటాడలేదు, సురేశ్ ఇంకా ఇలా అన్నాడు:

"మహిమబాబూ! నేను సర్వదా నీ శ్రేయోభిలాషినే నని నువ్వెరుగుదువు. నేనీ బ్రాహ్మబాలికలను చాలమందిని చూచాను. ఎవరో ఒకరిద్దరు మంచివాళ్ళు ఉన్నారంటే - అది గణనీయమైన విషయంకాదు. మొత్తంమీద వాళ్ళు మన హిందూ శీలవతుల పొంతన నిల్చోటానికే తగరు. నువు పెళ్ళిచేసుకోవాలనుకుంటే - ఆసంగతి నా కెందుకు చెప్పలేదు? సరే, అయిందేదో అయింది. ఇక మళ్ళీ నువు అక్కడికి వెళ్ళకు. ఒక నెలరోజుల్లోగా నీకు చక్కని పెళ్ళికూతుర్ని వెదకి తెస్తాను. నేనా పని చేయలేక పోయినట్టయితే నీ యిష్టప్రకారమే ఆమె కాళ్ళమీదే పడుదువుగాని, నేను అడ్డగించను, గాని ఒక్క మాసంరోజులు మాత్రం మనస్నేహాన్ని మన్నించి నువు ఓపికతో ఉండాలి. ఏమంటావు?"

మహీమ్ మౌనంగానే ఉన్నాడు. ఔననలేదు, కాదనలేదు. మిత్రుడు తన శ్రేయస్సుకోసం ఎంత విచలితుడౌతున్నాడో అర్థమౌతూనే ఉన్నది. ఐనా సురేశ్ ఇంకా విడిచిపెట్టలేదు.

"నువు బ్రాహ్మమతంలో చేరలేదు. అయినా వాళ్ళ ప్రార్థన మందిరానికి వెడుతూ వస్తూ ఉన్నావు. 'వద్దు. వద్దని అనేకసార్లు బోధించాను. జ్ఞాపకం ఉందా? అటువంటి కపటనాటకం ఆడేందుకు ఇంత పెద్ద కలకత్తా పట్నంలో నీకు హిందూ మందిరం ఒక్కటీ కనిపించలేదూ? నే నప్పుడే అనుకున్నాను. 'నువు ఏదో మోసంలో చిక్కుకోక తప్ప'దని.

ఈ సారి మహిమ్ మందహాసం చేశాడు. "ఔను నువు నిషేధించినమాట నిజమే. కాని కపటనాటకాలాడాలని నా ఉద్దేశం కాదే. సురేశ్! నిన్నొక్కటడుగుతాను - నీకు భగవంతుడంటే నమ్మకం లేదు గదా! హిందువుల దేవుళ్ళమీదా నీకు విశ్వాసం ఉందని అనుకోను. అటువంటప్పుడు నేను బ్రాహ్మ మందిరంలోకి వెళ్ళినా. రామమందిరంలోకి వెళ్లినా ఒకటేగా నీ దృష్టిలో?

"ఔను. లేని పదార్థాన్ని నేను విశ్వసించను. దేవుడులేడు, దేవతలులేరు అంతా మనుష్యకల్పన. ఉన్నదాన్ని విశ్వసించకుండా ఉండలేను. సంఘంపట్ల నాకు శ్రద్ధఉంది. నేను మానవుని పూజిస్తాను. మానవసేవచేతనే మానవజన్మ చరితార్థమౌతుందని నా అభిప్రాయం. నేను హిందువును, హిందూసంఘోద్ధరణ నా కర్తవ్యం. నాబొందిలో ప్రాణా లుండగా నిన్ను బ్రాహ్మబాలికను వివాహం చేసుకోనీయను; తద్వారా బ్రహ్మసమాజానికి పుష్టికలుగనీయను, అయితే కేదార్ ముఖర్జీ కూతుర్ని పెళ్ళాడతానని నువు మాట యిచ్చావా?"

మహిమ్-మాట యివ్వటం దాకా రాలేదు.

సురేశ్-ఇవ్వలేదుగదా! మంచిది. ఇక గప్‌చిప్‌గా ఉండిపో. నెలరోజులలోగానే నీకు పెళ్ళిచేసేస్తాను.

మహిమ్-నేను పెళ్ళికోసం తహతహలాడిపోతున్నానని నీకెవరుచెప్పారు? నువుకూడా గప్‌చిప్‌గానే ఉండిపో. నేను మరొకర్తెను పెళ్ళాడటం అసంభవం.

సురేశ్-అసంభవం? ఏంకథ? ఆమనిషిని ప్రేమిస్తున్నావా?

మహిమ్-ప్రేమిస్తే—ఆశ్చర్యపడవలసిన విషయమేమీ కాదు. కాని నువ్వా భద్రమహిళను గూర్చి మర్యాదాపూర్వకంగా ప్రసంగించవలె.

సురేశ్-మర్యాదగా మాటాడటం నువ్వు నాకు కొత్తగా నేర్పనక్కర్లేదు.
ఆ సంభ్రాంతమహిళ వయస్సెంత? అడగవచ్చునా?
మహిమ్-నాకు తెలియదు.
సురేశ్-తెలీదూ! ఇరవైయో, పాతికో, ముప్ఫయ్యో, నలభయ్యో, ఇంకా ఎక్కువో-ఏమీ తెలీదూ?
మహిమ్-ఊహుం.
సురేశ్-నీ కంటే చిన్నదా, పెద్దదా?-అదికూడా తెలీదా?
మహిమ్-ఊహుం.
సురేశ్-నువ్వు ఈవలలో చిక్కుకున్న తరవాత మరిమోక్షం ఉండదు. అలాగని నేననుమానించటం అసంగతంకాదు. ఏం?
మహిమ్-నీదృష్టికి ఏదీ అసంగతంకాదు. నాకు కాస్తపని ఉంది. బాజారు దాకా వెళ్ళిరావాలి.
సురేశ్-నాకేమీ పనిలేదు. నీతోపాటు నేనూ వస్తాను.

మిత్రులిద్దరూ బైటికి వెళ్ళారు. కొంతసేపటివరకూ ఎవరూ మాటాడలేదు. చివరకు సురేశ్ అన్నాడు: "ఇవాళ నేను నీ మనస్సుకు చాల వ్యధకలిగించాను. ఆసంగతి విడమరచి ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదుగా!"
మహిమ్-లేదు.
సురేశ్-(మృదువుగా) నీకు నేను కలిగించిన వ్యధయేమిటి మహిమ్!
మహిమబాబు నవ్వాడు.

"నీ మొదటి మాట నువ్వు విడమరచిచెప్పకుండా నే నే అర్థం చేసుకున్నాను. ఈ సంగతికూడా నేను విడమరచ చెప్పకుండానే నువ్వు అర్థం చేసుకోలేవూ?"

సురేష్ మహిమబాబుహస్తాన్ని మృదువుగా నొక్కుతూ అన్నాడు: "మహిమ్! నీకు నేను బుద్ధి గరపనక్కర్లేదు. ప్రపంచమంతా నన్ను మూర్ఖునిగా భావించినా నువ్వు మాత్రం నన్ను మన్నిస్తూనే వచ్చావు. అయినా నిన్ను నే నెంతగా ప్రేమిస్తున్నానో అందులోసగం అయినా నీవు నన్ను ప్రేమించటంలేదు. నువ్వు నాపట్ల నిర్లక్ష్యంగా ఉంటావు. కాని నీకు అణుమాత్రం దుఃఖం కలిగినా నేను సహించలేదు. మన ఆబాల్య

ప్రవృద్ధమైన స్నేహాన్ని గమనించు. ఆవిడను పురస్కరించుకొని ఇవాళ నన్ను త్యజించటానికి కూడా సిద్ధమైనావు. పోనీ ఆవిడతోనైనా నువ్వు ఈ జీవితంలో సుఖంపొందగలవన్న విశ్వాసం నాకు ఉంటే సంతోషంగా నా దుఃఖాల్ని అనుభవిస్తాను. మళ్ళీ నోరెత్తను.

మహిమ్-ఆమెను స్వీకరించి నేను సుఖపడలేక పోవచ్చు. కాని నిన్ను త్యజిస్తానని ఎలా అనుకుంటున్నావు?

సురేశ్-నువ్వు నన్ను విడిచిపెట్టినా, విడిచి పెట్టకపోయినా, నేను మాత్రం నిన్ను వొదులుకుంటాను.

మహిమ్-ఏం? నేను నీ బ్రాహ్మ మిత్రుణ్ణిగా ఉండతగనా ?

సురేష్-ఉహుఁ వల్లకాదు. బ్రాహ్మ మతస్థులను నేను కళ్ళువిప్పిచూడను. బ్రాహ్మమిత్రుడు నాకెవడూ లేడు.

మహిమ్-వాళ్ళను నువ్వు ఎందువల్ల చూడలేవు ?

సురేష్-చాల కారణాలున్నాయి. మనహిందూసంఘం చెడ్డదని చాటించి బైటికివెళ్ళి పోయినవాణ్ణి మన్నించి దగ్గరకు తీస్తానా? స్వదేశం లోనూ విదేశాల్లోనూకూడా మన సంఘాన్ని ఆడిపోస్తూన్నవాళ్లు, వాళ్ళ మంచియేమిటో వాళ్ళకే తెలియాలి. మనం వాళ్ళకు శత్రువులం.

మహిమబాబు ఆ మాటలను లోలోన అసహ్యించుకున్నాడు. 'ఇప్పుడు నన్నేమి చెయ్యమంటావు' అని అడిగాడు.

సురేష్-ఇందాకటినించీ చెబుతున్నాను కదూ !

మహిమ్-మరొకసారి చెప్పు.

సురేష్-ఆయువతిమీది మోహం...ఎటువంటిదైనా...నువ్వువిడిచిపెట్టాలి. కనీసం ఒక్క నెలరోజులపాటైనా ఆమెను కలుసుకోకుండా ఉండాలి.

మహిమ్-మరి ఆమోహమే నన్ను విడిచిపెట్టకపోతే? మోహాన్ని మించింది మరొకటి నన్ను పట్టుకుని ఉంటే?

సురేష్-(రవంత ఆలోచించి) అదంతా నాకు తెలీదు. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. అంతకంటే ఎక్కువగా సంఘాన్ని ప్రేమిస్తున్నాను అంతవరకే నే నెరుగుదును. ఒకప్పుడు నువ్వు జ్వరం పడ్డనాటిసంగతి - గంగానదిలో నావ మునిగిపోయి మన యిద్దరికీ చచ్చిపో

వలసినంతపని జరిగింది... ఆ విషయమూ కాస్త గుర్తుకు తెచ్చుకో. విస్మృతిలో పడిపోయిన విషయాల్ని జ్ఞాపకం చేసినందుకు నన్ను క్షమించు. ఇక నేను చెప్పేదేమీ లేదు. పోయివస్తాను.

అంటూ సురేష్ అకస్మాత్తుగా వెనక్కు తిరిగి గబగబా వెళ్ళి పోయాడు.

3

సురేష్‌బాబు మంచి మనసైన మనిషి. కోమల హృదయుడు, స్నేహశీలి. పరిచితుడు గాని, అపరిచితుడుగాని ఎవరైనా సరే కష్టాలు పడుతున్నాడంటే అతనికి ఏడుపువస్తుంది. చిన్నతనంలో చీమల్ని కూడా తొక్కేవాడుకాదు. జైన మతస్థులైన మార్వాడీలవలె జేబుల్లో బియ్యం, పంచదార నింపుకుని బడికి ఎగానాం బెట్టి అక్కడా అక్కడా తిరుగుతూ పిపీలికలను మేపుతూ ఉండేవాడు. ఎన్నోసార్లు నిత్యభోజనమైన చేపల కూర మానివేయటం, మళ్ళీ తింటూ ఉండటం జరిగింది. తాను ప్రేమించిన వ్యక్తులకు ఎలా సాయపడదామా అని ఆలోచిస్తూ ఉంటాడు. తన క్లాసులో అందరు పిల్లలకంటే మహీమ్ చాల మంచివాడు. కాని అతని దుస్తులు మాసిపోయి చినిగి ఉండేవి. చెప్పులు క్రీస్తుపూర్వంనాటివి. అర్భక శరీరం. ఎప్పుడూ నీరసంగా కనిపించేవాడు. ఇట్టి మహిమబాబు పరిస్థితులు సురేష్‌ను ఆకర్షించాయి. ఈ ఆకర్షణ క్రమేణా బలీయమౌతూ వచ్చింది. క్లాసులో ఇతర పిల్లలంతా వాళ్ళిద్దర్నీ ఇద్దరు వ్యక్తులుగా భావించటం మరచిపోయారు. తెలివితేటలవల్ల మహిమబాబు నాలుగు రూపాయలు ఉపకారవేతనం పొందగలిగాడు. దాన్ని పురస్కరించుకుని మరి వేరే సహాయం ఏమీ లేకపోయినా చదువుకోసం కలకత్తావచ్చాడు. నాటినించీకూడా మహిమబాబును ఎలాగైనా తన యింట్లో తెచ్చిపెట్టుకోవాలని సురేష్ ఉద్దేశం. కాని ఎంత ప్రయత్నించినా మహీమ్ అందుకు అంగీకరించలేదు. ఒక్కొక్కరోజు అర్ధాకలితో, ఒక్కొక్క రోజు ఉపవాసంతో ఎలాగో కాలం వెళ్ళబుచ్చుకుంటూ మహీమ్‌బాబు ఎన్‌ట్రెన్సు పరీక్షలో కృతార్థుడైనాడు. ఆ తరువాతి కథ మొదటి ప్రకరణంలో చెప్పాను.

ఆ తరువాత మరోకవారం గడిచింది. సురేష్‌కు మహీమ్‌బాబు కలియలేదు. ఒకనాడు అతడే బయలుదేరి మహిమబాబు బసకు వెళ్ళాడు.

ఆరోజున స్కూళ్ళకు, కాలేజీలకు సెలవు. బసకు వెళ్ళి కనుక్కుంటే నాడు ఉదయమనగా మహిమబాబు బైటికి వెళ్ళాడనీ, మళ్ళీ తిరిగి రాలేదనీ కబురు తెలిసింది. కేదారముఖర్జీగారింట్లో నేటి సెలవు దినం గడుపుతున్నాడన్న మాట!—అని సురేష్ నిశ్చయం చేసుకున్నాడు.

నిగుమాలినవాడు! ఆబాల్య ప్రవృద్ధమైన స్నేహధర్మానికి కూడా పంగనామాలు పెట్టేస్తున్నాడు. వారంరోజులపాటైనా మనస్సును చిక్కబట్టుకోలేకపోయాడు. అప్పుడేవెళ్ళి కులుకుతున్నాడన్నమాట అక్కడ!- అకస్మాత్తుగా సురేష్‌బాబు హృదయంలో విద్వేషాగ్ని ప్రజ్వలించింది. ఒక్కక్షణం కూడా నిల్చి ఆలోచించకుండా బండీలో ఎక్కికూచుని కేదార్ ముఖర్జీ గారింటికి బయలుదేరాడు.

'ఓరి కృతఘ్నుడా! ఇవాళ నీ జీవితాన్ని ఆ స్త్రీచేతికి ఒప్పజెప్పుకొని ధన్యతచెందాననుకుంటున్నావు. నీకాబ్రతు కిచ్చిందెవరసలు? తన ప్రాణపోకడను కూడా లెక్కచెయ్యకుండా రెండుసార్లు నిన్ను బ్రతికించిం దెవరు? అతని మర్యాదైనా ఉంచావుకాదే!' —దారి పొడుగునా సురేష్ ఆలోచనలు అవి.

కేదారముఖర్జీగారు ఉండేవీధి సురేష్‌కు తెలుసు. ఇద్దరుముగ్గుర్ని అడిగినమీదట బండివాడు సరిగా ఆయనయింటిముందుకు తీసుకు వెళ్ళి బండి ఆపాడు. బండిదిగి, అక్కడ నౌకరుతో మాట్లాడి, యెకాయెకి మేడమీదికి పోయాడు సురేష్.

నేలమీద పరచివున్న పరుపుమీద దిండు నానుకుని ఒకవృద్ధమహాశయుడు కూచుని ఉన్నాడు. సురేష్ ఆయనకు నమస్కరించి -

"నాపేరు సురేశ్‌చంద్ర బెనర్జీ. మహిమబాబు మిత్రుణ్ణి"—అని పరిచయ వాక్యం చెప్పుకున్నాడు.

ముసలాయన ప్రతినమస్కారం చేసి కళ్ళజోడు తీసి పక్కన పెడుతూ 'కూర్చోండి' అన్నాడు.

సురేష్ కూర్చున్నాడు.

'మహిమబాబు బసకు వెళ్ళి కనుక్కుంటే అతడు ఇక్కడికి వచ్చాడని తెలిసింది. అందుచేత తమవంటి పెద్దలను దర్శించినట్టుగా కూడా ఉంటుందని ఇలా వచ్చాను'.

'సంతోషం కాని మహిమబాబు పది పన్నెండు రోజులనించీ ఇక్కడికి రావటమే మానివేశాడు. మేము ఇవాళ ఉదయమే అతన్ని గురించి అనుకున్నాం - ఎందుకు కనిపించటంలేదో ఏమిటో అని.'

'కాని అతని బసలో ఉన్నవాళ్ళు చెప్పటం——'

'మరింకెక్కడికేనా వెళ్ళి ఉండవచ్చు. అయినా అతని కుశల వార్త తెలిపింది. మాకు నిశ్చింత.'

సురేష్‌కు ఆశ్చర్యమైంది. బండిలో వస్తూన్నప్పుడు అతని మనస్సులో ఒక ఆకృతిపొందిన ఉద్ధతసంకల్పం చెదిరింది. శాంత ప్రసన్నములైన ఆ ముసలాయన చూపులు, ధీరమృదువాక్యాలు చాలవరకు అతని లోని వేడిమిని చల్లార్చివేశాయి.

అయినా సురేష్ తన కర్తవ్యాన్ని మరచిపోలేదు. 'ఈయన మంచివాడే కావచ్చు. కాని బ్రహ్మసమాజమతస్థుడేకదా! అదీ గాక ఈపైకి కనబరచే సభ్యప్రవర్తన అంతా కృత్రిమమేనేమో? వీళ్ళు ఇలాగే తెలివితక్కువవాళ్ళను మోసగించి తమ పనులను నెరవేర్చుకుంటారు. ఇటువంటి వేటగాళ్ళనుండు మనం మైమరచి ఉంటే లాభంలేదు. ఎలాగైనా ఈయన పన్నిన వలనించి మిత్రుని రక్షించాలి' ——అని ఇలా భావనలు పెంచుకుని సురేష్‌బాబు ఆవేశం తెచ్చుకునేందుకు ప్రయత్నించాడు.

"మహిమ్ నాకు ఆబాల్యమిత్రుడు. మీరు అనుమతిస్తే అతన్ని గురించి రెండుమూడు విషయాలు ప్రసంగిస్తాను"

ముసలాయన మందహాసం చేశాడు.

"అభ్యంతర మేముంది? చాల సంతోషం. నీపేరుకూడా అతని వల్లనే విన్నాను"

"మీ అమ్మాయిని మహిమబాబుకు ఇవ్వటం నిశ్చయమైందా?"

"ఒకరకంగా నిశ్చయమైనట్టే"

"మహిమ్ బ్రహ్మసమాజంలో చేరలేదు కదా! అయినా వివాహం చేసేస్తారా?"

ముసలాయన మాటాడలేదు. సురేష్ ఇంకా ఇలా అన్నాడు:

"సరే ఆసంగతి అలా ఉండనీయండి. మరి- అతని ఆర్థిక పరిస్థితు లెలాంటివో—దారాపుత్రాదులను పోషించేయోగ్యత ఉందో లేదో-

ఆపల్లెటూళ్ళో, విరుద్ధ హిందూసమాజంలో, పూరికొంపలో మీ అమ్మాయి కాపురం చెయ్యగలదో, లేదో - ఆమె అక్కడ ఉండలేని పక్షంలో మహిమ్‌కు గత్యంతరం ఏమిటో—ఈ విషయాలన్నీ తమరు ఆలోచించారా?"

కేదారబాబు కొంచెం విచలితుడైనాడు.

"లేదు. ఆసంగతులన్నీ నే నెరగను. అతడైనా ఎన్నడూ చెప్పాడుకాదు"

"నేను మాత్రం ఈ విషయాలన్నీ అవలోకించి చూచాను. అప్రియములే అయినా...మహిమ్ ఇక్కడే ఉంటాడేమో...అతని సమ్ముఖాన్నీ మీతో కూడా అన్నీ చెప్పి వెడదామనే వచ్చాను. మీ అమ్మాయి క్షేమం మీరు చూచుకోవాలి. ఈ మోయలేనిభారమంతా నెత్తిన వేసుకుని నా పరమమిత్రుడు జీవన్మృతుని వలె బ్రతుకు వెళ్ళబోయటం నే నొక్కనాటికీ అంగీకరించను"

కేదారబాబు ముఖవైఖరిలో మార్పు వచ్చింది.

ఇంతలో "నాన్నగారూ!" అంటూ పదహారేళ్ళ బాలిక గదిలో ప్రవేశించి, తండ్రిగారి పక్కన అపరిచిత వ్యక్తి ఉండటం చూచి జంకుతూ నిల్చి పోయింది.

"ఎవరు? అచల! రా అమ్మా! సిగ్గెందుకు? ఇతడు నీమహిమ బాబుకు పరమ మిత్రుడు."

"ఆపిల్ల రెండడుగులు ముందుకువేసి చేతులు జోడించి సురేష్ బాబుకు నమస్కారం చెప్పింది.

సురేష్‌బాబు ఆమెను చూచాడు. కాంతి వంతమైన ముఖం. బంగారు ఛాయగల శరీరం. అద్దాలవంటి చెక్కిళ్ళు. సౌందర్యం, సౌకుమార్యం ఆమెసొత్తు. ఆకన్నుల్లోనించి ఆమెమనస్థైర్యం తొంగి చూస్తున్నది.

ఆమె అతనికి చేరువనే వచ్చి కూచుంది. సురేష్ ముగ్ధుడై పోయాడు.

"మహిమబాబు సమాచారం విన్నావా అమ్మా! అతడిక్కడికెందుకు రావటంలేదా అనిమనం దిగులుపడి చచ్చాం. సురేష్ చెబుతున్నాడువిను. ఇతడు మహిమ్‌కు పరమమిత్రుడు. అందుకనే చెప్పి

పోవటానికి వచ్చాడు. లేకపోతే ఏమయేదో ఆలోచించు. అతడు విశ్వాస ఘాతకుడనీ, అవ్రుత వాడైయనీ మనకేం తెలుసు? వాళ్ళ పల్లెటూళ్ళో ఒక్కటే పడిపోయిన గృహం ఉండెట. అదికూడ పూరిల్లేనట. తింటానికీ, ఉండటానికి తనకే లేనివాడు నీకేంపెడతాడు. మంచివాడను కున్నాను సుమీ! ఎంతవిషం దాచుకున్నాడు గుండెల్లో! అరెరె"- అన్నాడు కేదారబాబు

అచలాదేవి తెల్లబోయింది. సురేష్ ముఖంలోకూడా ఎందుకో విచారం వెల్లడిఅయింది. అతడు అలాగే బొమ్మలాకూచుని ఆఅమ్మాయి కేసి గుడ్లు ఒప్పచెప్పి చూస్తున్నాడు.



తాను బయటపెట్టిన నిష్ఠురసత్యం సూటిగా అచలాదేవి గుండెల్లో లోతుగావెళ్ళి గుచ్చుకుందని సురేష్ భావించాడు. కేదార బాబు మాత్రం కోపంగా మాటాడుతూనే ఉన్నాడు.

"సురేష్‌బాబూ! నువు నిజమైన మిత్రుడివి కాబట్టి నీకర్తవ్యాన్ని పాలించావు. అనిష్టంగానీ, అప్రియంగానీ అలా చేయవలసిందే? అదే నిజ మైనప్రేమ. జ్వరంలోఉన్న కొడుక్కు తల్లి అన్నంపెట్టదు. లంఘనం పడుకో బెట్టడం ఆమెమనస్సు కష్టంగానే ఉంటుంది. అయినా అన్నం పెట్టదు. పెట్టకూడదు కూడాను. నిజంచెబుతున్నాను సురేష్ బాబు! మహిమ్ మాకు ఇంతఅన్యాయం చేస్తాడని నేను కలలోకూడా అను కోలేదు. షుమారు రెండేళ్ళక్రితం ఒకసభలో అతనిమాటలు, ప్రవర్తన మనస్సుకునచ్చి నేనే 'మాయింటికిరమ్మ'ని పిల్చుకువచ్చాను. అచలకూడా అతన్ని ఆదరించింది. ఇలా ప్రతిఫలం ముట్టజెబుతాడని మాకేంతెలుసు? అయ్యయ్యో! ఇంతపెద్ద మోసగాణ్ణి నాజీవితంలో ఎక్కడా చూడలేదు. —ఇలాచెబుతూ చెబుతా హృదయవేగం ఆపలేక లేచి అటూ ఇటూ పాదచ్ఛాయ లారంభించాడాయన.

అచల, సురేష్— ఇద్దరూ తలలువాల్చుకుని మౌనంగా కూచు న్నారు. అకస్మాత్తుగా కేదారబాబు ఆగి కూతురుతో ఇలాఅన్నాడు;

"అమ్మాయి అచలా! ఇలాంటి సంబధం మనకు పనికిరాదు ఒక్కనాటికీ పనికిరాదు. సురేష్ బాబూ! నువు మిత్రునిపట్ల నీకర్త

వ్యాన్ని నెరవేర్చు కున్నావు. తండ్రి నైనందుకు అచలపట్ల నాకర్త వ్యాన్ని పాలిస్తాను. అచల- మహిమబాబుల స్నేహం చాలవరకు వెళ్ళింది. ఇటువంటి సమయంలో నేను చూస్తూ చూస్తూ మహిమబాబును మాయింటికి రావద్దని కచ్చితంగా చెప్పలేను. ఏదైనా ఆధారం ఉండాలి. సత్యం నిరూపణ కావాలి. కాని సురేష్‌బాబూ! నీమాటలు నేను విశ్వ సించటం లేదనిమాత్రం అనుకోకు. ఏం అమ్మా అచలా! ఏదైనా ఆధారం ఉండాలి కదూ!"

ఇద్దరూ మౌనంగానే ఉండిపోయారు. ఇలా చేద్దాం, అలా చెయ్యకూడదు—అని ఏ మార్గమూ సూచించలేదు. కేదారబాబు కాసేపు ఆగి ఇంకా ఇలా అన్నాడు:

"అదంతా నిరూపణ చెయ్యవలసిన భారం నీమీదే ఉన్నది సురేష్‌బాబూ! మహిమబాబు గృహవ్యవహారాల మాటేమిటి, అతని ఊరెక్కడో, ఇల్లెక్కడో కూడా మాకు తెలియదు.

"కింద వికాసబాబు వచ్చి ఉన్నాడు" — అని తెలియజేశాడు నౌకరు వచ్చి.

ఈ సమాచారం వినగానే కేదారబాబు క్షణకాలం అన్యమన స్కుడై—"ఇవాళ అతడు వస్తాడని అనుకోలేదే! సరే, వస్తున్నానని చెప్పు, వెళ్ళు" అని నౌకరును పంపించి పక్కకు తిరిగి—"సురేష్‌బాబూ! అతన్ని పంపించేసి ఇప్పుడే ఐదునిమిషాల్లో వస్తాను. వచ్చినవాణ్ణి మొగం చూపకుండా పంపించి వెయ్యటం బాగుండదు. అమ్మాయి అచలా! సరేష్‌బాబూ నీ పరమమిత్రుడనుకో. ఇంకా తెలుసుకోవలసిన విషయా లతన్ని అడిగి కనుక్కో. నే నిప్పుడే మళ్ళీ వస్తాను" అని చెప్పి కిందికి వెళ్ళాడు.

ఒక్కక్షణకాలం ఇద్దరి చూపులూ కలిశాయి. మళ్ళీ ఇద్దరూ తల లొంచుకున్నారు. కాసేపాగి సురేష్ మెల్లగా—"మేమిద్దరమూ చిన్నతనం నించీ స్నేహితులం. అతడు చేసిన పనికి నాకు తలగొట్టినట్టుంది. మీముందు మొగం చూపలేకపోతున్నాను" అన్నాడు.

"వారిని గురించి మీరు భిడియపడవలసిన అవసరంలేదు"— అన్నదామె మృదువుగా.

"అలా అనకండి. అతని పాపచింతలకూ, కపటవర్తనలకూ మిత్రుణ్ణి నేను గాకపోతే మరింకెవరు నొచ్చుకుంటారు. అదినించీ అతను

నాకీ విషయమేమీ చెప్పకుండా దాచిపెడుతూనే వచ్చాడు. ఏదో కుంభకోణం చేస్తున్నాడని నే నేనాడో గుర్తించవలసినది"

"మాది బ్రాహ్మమతం. మా సమాజంవారితో మీ రేమీ సంపర్కం పెట్టుకోరాదు. అందుచేతనే బహుశా ఈవిషయం వారు మీతో చెప్ప లేదు"

ఆమె మాటలు సురేష్‌కు నిరుత్సాహకరములైనవి. మహిమ్‌తరఫున ఆమె వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతుందని అతడనుకోలేదు. "అయితే అలాగని నీతో అతడే చెప్పి ఉంటాడని తోస్తుంది"—అన్నాడు సురేష్ నీరసంగా.

అచల తల ఊపింది. "ఔను, వారే చెప్పారు ఒక రోజున"

"అయితే నాతప్పులు వర్ణించటం అతడు మరచిపోలేదన్నమాట!"

అచల మందహాసం చేసింది. "ఇందులో తమ మీద దోషారోపణ ఏ ముంది? అందరికీ ఒకే రకమైన ప్రవృత్తి ఉండదు. మీతోటి సంబంధం వొదులుకుని పోయిన వారితో మీ రేమీ మళ్ళీ సంబంధం పెట్టుకోక పోవటంలో—అది మీ దోషమని నే ననుకోను."

ఈమాటే మితభాషియైన బ్రాహ్మబాలికనోటినించి గాక మరెం కెవరి నోటినించి వచ్చినా సురేశ్‌కు సంతోష మయ్యేదే. మహిమబాబు తన యితర సద్గుణసంపత్తిని ఆమె కెరిగించి ఉన్నాడేమో—అది ఆమె ప్రత్యుత్తరంలో ప్రతిఫలిస్తుందేమో - విందామని అతని ఆంతరంగిక కుతూహలం. కాని అతనిలో కోరిక అచలాదేవి కేమి తెలుస్తుంది. అవస రమైనంతవరకు మాత్రమేమాటాడి ఊరుకుంది.

"బ్రాహ్మమతాన్ని గురించిన నాఅభిప్రాయాలను మహిమబాబు మీతో ఏ దృష్టితో వివరించినా నాకు మాత్రం సామాజికవిద్వేషం లేశ మాత్రమూ లేదు. ఈసంగతి ఆనాడు మహిమబాబు నాముందు ఒప్పు కున్నాడు కాదు. అందుచేతనే నే నిక్కడికి రావటం జరిగింది. కేవలం అతని గృహవ్యవహారలను మీకు తెలియ చేసేందుకే రాలేదు నేను.

"కాని వా రెన్నడూ అబద్ధం చెప్పరు" —అన్నది అచల. సురేశ్ ముఖంలోకి స్థిరదృష్టిని చూస్తూ చలించని కంఠస్వరాన.

ఈసారి సురేశ్ ఆశ్చర్యానికి మేరలేక పోయింది. అప్రతిభుడై నాడు. అంతశాంతంగా దృఢంగా స్త్రీలకు మాటాడ్డం తెలుసా అసలు!

తిన్నగా తన్ను తాను సంబాళించుకుని సురేశ్ అన్నాడు: "అతడు నా బాల్యస్నేహితుడు. నాకంటే అతన్ని నువ్వే బాగా ఎరుగుదువని నేనను కోను. ఇక్కడ మీ వాతావరణంలో బంధితుడై అతడు ఒప్పుకోలేక పోతే—అది సత్యవాదిత్వం అనబడదు"

"ఈవాతావరణంలో ఆయన బంధితుడు కానేకాడు"—వెనుకటి వలెనే శాంతంగా మృదువుగా అచల జవాబు చెప్పింది.

"మీనాన్నగారే ఇప్పుడు చెప్పారుగా! తన ఆర్థికదారిద్ర్యాన్ని దాచిపెట్టి మీకన్నులు కప్పటం సత్యప్రియత్వ మనిపించుకుంటుందా? పెళ్ళాడి, భార్యాబిడ్డల్ని పోషించేందుకు తనశక్తిలేమినిఇతర్లతో చెప్పినా చెప్పకపోయినా - కనీసం నీతోనైనా నిష్కపటంగా చెప్పి వేయాలిసిందికదా?"

అచల ఏమీ పలకలేదు. సురేశ్ ఇంకా ఇలా అన్నాడు: "నువ్వ ఇప్పుడు అతని తప్పులను కప్పివేయాలని చూస్తున్నావు. అతని పరిస్థితు లన్నీ ముందే తెలిసి ఉంటే మీ రతన్ని ఇంతగా ఆదరించేవారేనా?"

అచల అలాగే మౌనంగానే కూచుంది. ఏ విధమైన ప్రత్యుత్తరమూ లేకపోయేసరికి సురేశ్ మరీ ఉత్తేజితుడైనాడు.

"అతడే నాతో స్వయంగాచెప్పాడు-ఈకలకత్తాపట్నంలో నిన్ను వేరేకాపురం పెట్టి పోషించవలెనన్న సంకల్పంగాని, సామర్థ్యంగాని తనకు లేదని తనకు గ్రామానికి—నీకు అత్యంతవిరుద్ధమైన ఆహిందూసంఘ వాతా వరణంలోనికి — దారిద్ర్యం తాండవించే ఆపూరికొంపకు —నిన్ను లాక్కు పోదలచుకున్నవాడు ఆసంగతి ముందుగా నీకు తెలియజెప్పటం అతని కర్తవ్యం కాదా! ముందున్నకష్టాలన్నీ సహించటానికి నువ్వ సిద్ధంగా ఉన్నావో లేదో అడిగి తెలుసుకోవటం అవసరం కాదూ!"

అచలాదేవి జవాబుకోసం ఆశిస్తూ ఒకసారి ఆమెకేసి చూచాడు. ఆమె చింతితయై నేలచూస్తూ, స్థిరంగానే కూచుని ఉంది. ఆమె యేమీ మాటాడకపోవటంచేత తన మాటలు బాగానే పనిచేశాయని సురేశ్ భావించాడు. మళ్ళీ ఆరంభించాడు తన ధోరణి.

"ఇంతకూ నే నిక్కడికి రావటం నామిత్రుని రక్షించటానికే. అతడు ఆపదలో చిక్కుకోకండా ఉండటమే నాకు కావలసింది. కాని ఇప్పుడు నువ్వ అతని పక్షం వహించకండా తప్పించవలసిన మరొక

బాధ్యత నామీద పడ్డది. అతను విపత్తును కోరి తెచ్చుకుంటున్నాడు. నీకు పాపం ఏమీ తెలియదు. నిజం నిరూపించవలసిన భారం మీ నాన్న నామీద వేశాడు. నామిత్రునికి విరుద్ధంగా నేనీభారం మీదవేసుకో కూడదని మొదట అనుకున్నాను. కాని నేనాపని తప్పక నిర్వహించవలసిందే నని ఇప్పుడు నిశ్చయించుకున్నాను. లేకపోతే అన్యాయానికి ఒడిగట్టిన వాడినౌతాను"

"కాని వారికి తెలిస్తే ఎంత బాధపడతారు?"

"అంతకంటే గత్యంతరం లేదు మరి! అసత్యవాగిన్నై నిన్ను కూడా మోసగించిన నాపాపాత్ముడు. అట్టివాని కష్టనష్టాలతో...మిత్రుడినే అనుకో...అయినా నాకేం పని! ఇప్పుడు చిక్కేమిటంటే – అతగాడి స్వగ్రామం పేరుకూడా నాకు తెలియదు. ఎలాగో వాకబుచేసి కనుక్కొని, రేపు ఉదయమే ప్రయాణమై వెళ్ళి, ప్రమాణాలు ఆధారాలు అన్నీ పోగుజేసి తెచ్చి మీనాన్నగారికి ఒప్పజెప్పి - అతని మిత్రుడినైనందుకు నాపాపానికి ప్రాయశ్చిత్తం చేసుకుంటాను"

"మీ కెందు కంత శ్రమ పాపం! మానాన్నగారితో చెప్పండి. ఆయనే నమ్మకమైన వాళ్ళను పంపించి అన్నిసంగతులూ తెలుసుకుంటారు. చాబీసు పరగణాలో రాజపురగ్రామం – ఎంతో దూరం కాదు కదా!"

సురేశ్ ఆశ్చర్యచకితుడైనాడు: "రాజపురం! అతని ఊరుపేరు నీకు తెలుసునన్నమాట! ఇంకా ఇతరవివరాలు ఏమన్నా తెలుసా?"

"మీరు చెప్పిన విషయాలే నాకూ తెలుసు. అంతే. రాజపుర గ్రామంలో ఉత్తరవీధిలో ఒకపూరిల్లు ఉందిట. మూడుగదులు లోపల. బైట చండీమంటపం. అందులో పాఠశాల సాగుతోందిట.

"మహిమబాబు ఆర్థిక పరిస్థితి?"

"మీరు చెప్పినట్టుగానే తిండికీ బట్టకూ అతికష్టంగానే గడుస్తోంది"

"అయితే నీకంతా తెలుసు నన్నమాటే."

"అంతకు మించి నాకేమీ తెలియదు. ఒకనాడు నేనే అంతవరకే అడిగి తెలుసుకున్నాను. వారెప్పుడూ అబద్ధం చెప్పరని మీకు తెలిసిన విషయమే."

సురేశ్ తెల్లబోయాడు: "అన్నివిషయాలూ ఎరిగిన మీకు నేనేమో తెలిసినవాడలాగా హెచ్చరిక చెబుదామని వచ్చి వెర్రిపుల్లయ్యనైనాను. ఇంతకూ మహిమ్ మిమ్మల్ని ఏమీ మోసం చెయ్యలేదు"

"నాకు మాత్రం కాస్త తెలుసే అనుకోండి. అయినా మీరు నాకు హెచ్చరికచెప్పేందుకు రాలేదుగా? మీరు ఎవరితో చెప్పి వెడదామని వచ్చారో ఆయనకు మాత్రం ఈసంగతు లేమీ తెలియవు. నాకు తెలిసినంతవరకు మానాన్నగారితోకూడా చెప్పమంటే చెబుతాను"

సురేశ్ ఆవేశం పూర్తిగా దిగిపోయింది. "నీయిష్టం. నేను తక్షణం వెళ్ళి మహిమ్‌బాబును కలుసుకుని ఈ జరిగినదంతా తెలియజేసి క్షమాపణ చెప్పుకోవాలి. అందాకా నేను ఉండబట్టలేను"

"అంత అవసరం లేదులెండి"

"అవసరం లేదా! సగం తెలిసీ, సగం తెలియకా అతనిమీద నేను ఎన్నిదోషాలు ఆరోపించాను! నే నెంతో అపరాధమే చేశాను. పాపాత్ముడనీ, అసత్యవాది అనీ—ఒకమాట అని ఒకమాట అనకండా ఉన్నానా? ఈమాట లన్నిటికీ అతని క్షమాపణ లభించకపోతే నాకు వేరే నిష్కృతి లేదు."

అచల కాసేపు ఊరుకుని అన్నది: "కాని అంత అవసరం ఏమీ లేదులెండి సురేశ్‌బాబు! ప్రత్యక్షంగా క్షమాభిక్షయాచించేకంటే త్రికరణశుద్ధిగా పశ్చాత్తాప పడటమే గొప్ప సంగతి. వారికి ఈ సమాచారం చూచాయగా తెలిసినా ఎంతో నొచ్చుకుంటారు. అటువంటప్పుడు మీరు పనిమాల వెళ్ళి చెప్పటం ఎందుకు? నేనుకూడా మానాన్నగారితో చెబుతాను—ఆయనముందు ఈ సంగతులన్నీ ఎత్తబోకండని"

సురేశ్‌బాబు అలాగే అచలాదేవి ముఖంకేసి చూస్తూ ఉండిపోయాడు కాసేపు.

"సరేమంచిది. అతని మనసు ఏమి నొచ్చుకుంటుందో అని నువ్వు చూపుతున్న ఫికరు నా కర్థమైంది. నువు చెప్పినట్టు నేనేమీ ఎరగనట్టుగానే ఉంటాను. అతన్నిగురించి నా మనసులో ఇవాళ రేగిన ఆలోచనలన్నీ మనసులోనే అణచేసుకుంటాను. కాని ఒక్క విషయం మాత్రం నీతో చెప్పకండా వెళ్ళటానికి నాకు మనస్కరించటం లేదు."

అచలాదేవి స్వాభావిక స్నిగ్ధ దృష్టులను బరపుతూ "చెప్పండి మరి" అన్నది.

"అతన్ని నేను క్షమాపణ వేడుకోటానికి వీల్లేకపోయింది. నువ్వయినా నన్ను క్షమించి ... ఔను నువ్వు క్షమించాలి" అంటూ సురేశ్‌బాబు చేతులు రెండూ జోడించాడు,

'ఛీ, ఛీ, అదేం పని! -అంటూ అచలాదేవి అతని రెండుచేతులనూ పట్టుకు దించేసి - "అదే మన్యాయం" అన్నది. ఆమె సర్వాంగాలు లజ్జా విచలితములైనవి.

సురేశ్ శరీరం పులకరించింది. ఆమె కోమల స్పర్శను, సిగ్గుచే ఎర్రబడిన ఆమె ముఖకాంతి రేఖలను క్షణకాలం సురేశ్‌బాబు పరవశం పొందాడు. అచలాదేవి అవనతముఖంకేసి ముగ్ధుడై చూస్తూ చివరకు అన్నాడు. "నేను చేసింది అన్యాయంకాదు, నే నొనర్చిన కోట్లకొలది అన్యాయపు పనులతో సబబైన పని ఇదొక్కటే. నువు నన్ను క్షమిస్తేనే తప్ప నాయీ మనఃక్షోభ శాంతించదు."

అచలాదేవి న్యాకులపాటు సూచిస్తూ అన్నది. "మీరు అలా అనకండి. రెండుసార్లు ఆయన్నుమీరు మృత్యుముఖంనించి రక్షించారు."

'ఆసంగతి కూడా, నీకు చెప్పాడన్నమాట!"

"ఔను మీలాంటి మిత్రరత్నం ఆయన కిం కెవరున్నారు?"

"నువ్వు ఉన్నావు, అతని మిత్రులమై మనయిద్దరమూ - "

మళ్ళీ అచలాదేవిముఖం రాగరంజితమైంది.

"ఔను. బంధువులం వారి ప్రాణదాతలు మీరు. వారి విషయంలో మీ రెలా ప్రవర్తించినా నేను అన్యాయంగా భావించలేను. మీ మనస్సులో ఏవిధమైన సిగ్గు, భిడియం, కష్టం పెట్టుకోవద్దు. నేను క్షమాశబ్దం ఉచ్చరిస్తేనే గాని మీకు తృప్తి కలక్కపోతే — అనటానికి నాకేం అభ్యంతరం లేదు. కాని నానోటివెంట ఆమాట రావటం లేదుమరి!"

"సరే అయితే పరవాలేదు:" అంటూ సురేశ్ లేచాడు. మీ నాన్నగారు మళ్ళీ రాలేదు. వెడతాను. మహిమబాబుతో సహా మరొకసారి వచ్చి కలుసుకుంటానని చెప్పు. నమస్తే"

అచలాదేవి మందహాసం చేస్తూ "నమస్తే! ఆయన్ను వెంటపెట్టుకునే రావాలిసుమండీ!" అన్నది.

"నిజంగానా?"

"నిజంగానే"

"నాభాగ్యం" అంటూ సురేశ్ మరొకసారి నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.



సురేశ్ బైటికి వచ్చాడు. మనస్సూ, శరీరం మత్తెక్కినట్టుగా ఉన్నాయి. ఎండ తీక్షణం తగ్గింది. సూర్యుడు పశ్చిమాదికి ఒరిగాడు: కిరాయిఇచ్చి బండివాణ్ణి పంపించేసి, కాలినడకనే బయలుదేరాడు. జనాకీర్ణములైన కలకత్తావీధుల్లోని కోలాహలంలో పూర్తిగామగ్నుడై ఈమత్తు విడిపించుకుని యథాస్థితికి వద్దామని అతని ఉద్దేశం.

అచలాదేవి ముఖబింబం, అవయవసౌష్టవం, మాటతీరు, నడవడిక—అన్నీ ఆద్యంతం జ్ఞాపకం వస్తున్నాయి. ఆమె సమ్ముఖంలో ఏదో విచిత్ర అనుభవం కలిగింది తనకు.

ఆమె సౌందర్యం అలౌకికమేమీకాదు. మాటల్లోగాని, నడవడికలోగాని, విద్యాబుద్ధుల్లోగాని అపూర్వత యేమీలేదు. అయినా కూడా అదేమిటోమరి! అతనికి ఒక అదృష్టపూర్వమైన అద్భుతవ్యక్తిని సందర్శించినట్టనిపిస్తున్నది. ఎందువల్ల తనకామె మీద అంత మెప్పుదల కలిగింది? ఆమెలో ఉన్నవిశేషం ఏమిటి?

ఆమెను చూచి తన జీవితం సార్థకమైనట్టుగా అతని కొక భావన కలిగింది. ఆమె ప్రౌఢయువతి యేమో అనిగాని - ఆమెను భార్యగా పొందటం పురుషుని దౌర్భాగ్యమేమో అనిగాని—అట్టి సంశయాలన్నీ ఎక్కడికి మాయమై పోయాయో ఇప్పుడు!

చిట్టచివర కతనిఆలోచనాపరంపరలు సరియైనచోటికేదారితీశాయి. వయసులో, విద్యలో — అన్నింటిలో ఆమె చిన్నదే. అయినా తన్ను ఆమె మాటల్లో ఓడించేయటానికి కారణం—ఆమెలోని ఆత్మనిగ్రహశక్తి! అందుచేతనే ఆమె అంతా తెలిసికూడా తెలియనట్టుగానే ఉంది.

అంత శాంతంలోకూడా దార్ఢ్యం చూపెట్టింది. తాను మహిమబాబును గూర్చి సర్వం తెలిసినవాడులా వాగేస్తూంటే ఆమె శాంతంగా నేలకేసి చూస్తూ అంతా గప్‌చిప్‌గా విన్నది. చంచలయ్యై, ఆవేశం తెచ్చుకుని, పోట్లాడి సామాన్యులవలె ప్రవర్తించలేదు. నిగ్రహం తెచ్చుకుంది. అంతా తెలిసివుండికూడా రవంతైనా పైకి పొక్కలేదు. ఈసంగతులన్నీ మహిమబాబుకు చెప్పవద్దని నిషేధించింది. మహిమ్‌మీద తనప్రేమను ఎంత సంక్షిప్తంగా, సహజంగా ప్రకటించింది!

ఈ ఆత్మనిగ్రహవిద్య ఈమె మహిమ్ దగ్గిరే అభ్యసించి వుండాలి. అయితే బాగానే అభ్యసించింది; అని సురేశ్‌బాబు పలుసార్లు మనన చేసుకున్నాడు. తానుమాత్రం చిన్నప్పటినించీ ఈసంయమన మనేది ఎరగడు, కాబట్టి అది ఇతర్లలో పరిక్ష్వమై కనిపించినపడు - సుశిక్షితమైన అంతఃకరణ కలవాడు కనుక - దాన్ని గౌరవిస్తాడు. గౌరవించి తాను చరితార్థుడై నట్టు భావిస్తాడు.

అనేక వీధులు, సందులు తిరిగి సురేశ్ ఇంటికి వచ్చేసరికి చీకటి పడింది. గదిలోకి వెళ్ళగానే అక్కడ ఒక కుర్చీలో మహిమబాబుకూచుని ఉండటం చూచి అశ్చర్యపోయాను.

"ఓహో వచ్చావూ" అంటూ సురేశ్ ఇంకోకుర్చీ దగ్గిరకు లాక్కుని కూచున్నాడు.

మామూలుగా మహిమ్ తన యింటికి వచ్చినప్పుడల్లా సురేశ్ మితిమించిన ఆనందం, శృతిమించిన రాగం, అతిశయించిన మర్యాద చూపేవాడు. ఈసారిమాత్రం "ఓహో వచ్చావూ?" అని మాత్రం పలికి ఊరుకున్నాడు. మహిమ్ లోలోన ఆశ్చర్యపడ్డాడు, 'బసకు వెళ్ళగానే నువు వచ్చివెళ్ళావని తెలిసింది. అందుచేత...'

'దయవుంచి కాస్త ముఖం చూపించిపోదామనివచ్చావు. అంతే కదూ! లోగడసారి నువు ఇక్కడికి వచ్చి ఎన్నాళ్ళయిందో తెలుసునా?'

మహిమ్ మందహాసం చేశాడు. 'తెలుసును, తీరిక చిక్కటంలేదు మరి' అని దీపపు వెలుగులో సురేష్ ముఖం అత్యంతమ్లానమై ఉండటం కనిపెట్టి స్నిగ్ధస్వరాన ఇంకా ఇలాఅన్నాడు: 'నీకు కోపంవస్తుందని నాకు తెలుసును, అయినా ఏం చెయ్యను చెప్పు. ఊపిరి సలపకండా

ఉంది మరీను. చదువుకోవాలి, రాసుకోవాలి; పొద్దునొకటీ, సాయంత్రం ఒకటి - రెండు ట్యూషన్లు - ”

‘ట్యూషన్లుకూడా చెబుతున్నావా?”

మహిమబాబు ఆ ప్రశ్నకు సమాధానం చెప్పకండా ‘నువ్వు నాకోసం వచ్చావుట. ఏమన్నా అవసరమైన పని ఉందా?” - అని అడిగాడు.

“ఔను. నువ్వు వచ్చావుగనక సరిపోయింది. లేకపోతే రేపు మళ్ళీ నీకోసం వచ్చేవాణ్ణే.”

“ఏమిటి కథ?” - అన్నట్టుగా చూచాడు మహిమ్. సురేష్ కాసేపు అతని చెప్పులకేసి చూస్తూ మౌనంగా ఉండి చివరకు అడిగాడు: “చాల రోజుల బట్టీ కేదారబాబు గారింటికి వెళ్ళటంలేదా నువ్వు?”

“లేదు”

“ఎందుకు వెళ్ళటంలేదు? నా నిషేధాన్ని పురస్కరించుకునేనా? నా అడ్డంకు ఏమీ లేదుసుమీ! నీయిష్టానుసారం వెళ్ళివస్తూ ఉండవచ్చు”

మహిమబాబు నవ్వాడు. “అక్కడికి వెళ్ళవనే నేనేమీ ప్రతిజ్ఞ చెయ్యలేదుగా!”

“నన్ను గురించి వెళ్ళటం మానివేశావేమో, నా నిషేధాజ్ఞను ఉపసంహరించుకున్నానని చెబుతున్నాను.”

“ఇది నీ అనుగ్రహ మనుకోనా, నిగ్రహమనుకోనా?”

“ఎలా కనిపిస్తున్నదేమిటి నీకు?”

“మామూలుగానే”

“నువ్వు ఎలా అనుకున్నా నాకేం పరవాలేదు. ఎదో ఖయాళీ తిరిగింది. ఇక నిన్ను అడ్డుపెట్టను”

“కారణం అడగవచ్చునా?”

“ఖయాళీకి కారణం ఏముంటుంది? నువ్వు అడిగేందుకూ, నేను చెప్పేందుకూ?”

మహిమబాబు క్షణంసేపు మౌనంగా ఉండి గంభీరంగా-“సురేష్! నీ ఖయాళీని బట్టి ప్రపంచంలో అడ్డంకులు రావటంగాని తొలగిపోతూండటం గాని జరిగేట్టయితే బాగానే ఉంటుంది. కాని వాస్తవంలో అలా జరగటంలేదు. నీకు ఇబ్బంది లేనిచోట నాకు ఇబ్బంది ఉంటుంది” - అన్నాడు.

'అంటే?'

'అంటే ఏమిటంటే — ఆనాడు నువ్వు బ్రాహ్మ బాలికలను గురించి చెప్పిన సంగతులన్నీ మనస్సులో తిరగదోడి బాగా ఆలోచించాను. ఔనుగాని నెలరోజుల్లోగా నాకేదో సంబంధం కుదురుస్తా నన్నావు; ఎంతవరకు వచ్చాయి నీ ప్రయత్నాలు!'

సురేష్ ముఖమెత్తి అతనికేసి చూచాడు. గాంభీర్యాన్ని అణచికొన్న అతని పెదవులు తన్ను పరిహాసిస్తున్నట్టు కనిపించాయి. నేనేమీ పెళ్ళిళ్ళ పేరయ్యనుకాదు, అనిమాత్రం గంభీరంగా పలికి వెంటనే పక్కుననవ్వి- 'సరేగాని, నువుచాలా రోజులనుంచీ నామాట మన్నించి. నామర్యాద నిలిపినందుకు నీకు వెయ్యి ధన్యవాదాలు. నామాటవిని రేపే నువ్వు అక్కడికి ఒకసారి వెళ్ళాలి'

'వీలుకాదు. రేపు మాస్వగ్రామం వెళుతున్నాను'

'తిరిగి ఎప్పుడు వస్తావు?'

'పది - పదిహేను రోజులౌతుంది. ఒక నెలరోజులు పడుతుందేమో కూడాను'

'నెలరోజులే! ఊహుఁ. అలావల్లకాదు. మహిమ్!' — అంటూ సురేష్‌బాబు అకస్మాత్తుగా వంగి అతని కుడిచెయ్యి పుచ్చుకుని 'మహిమ్! నా అపరాధాన్ని ఇంకా పెద్దది చెయ్యకు. రేపు ఉదయమే నువ్వొకసారి వెళ్ళిరా, ఆమె నీకోసం ఎదురుచూస్తూ ఉంటుంది' — అన్నాడు, అతని కంఠస్వరం కంపించింది.

మహిమబాబు ఆశ్చర్యానికి మేరలేకపోయింది. ఆవేశకంపిత కంఠస్వరం! అనునయవాక్యాలు! ఏమిటిది? కాసేపు తదేకదృష్టిని మిత్రుని ముఖం అవలోకించి— "ఎవరు ఎదురు చూస్తారంటావు? కేదారబాబు కుమార్తేనా?" అని అడిగాడు.

సురేశ్ తిన్నగా తన్ను తాను సంబాళించుకుని— "ఔను" అన్నాడు.

మహిమ్ మళ్ళీ అలాగే అతని ముఖాన్ని చూస్తూ ఉండిపోయాడు. ఈలోగా ఎప్పుడేనా సురేశ్‌బాబు ఆ బ్రాహ్మమతస్థుని యింటికి పోయి పరిచయం కల్పించుకు వచ్చాడేమోనని మహిమ్‌బాబు ఎలా అనుమానిస్తాడు?

"సురేశ్! ఇవాళ నీ ఖయాలీ ఏమిటో నాకేమీ బోధపడటం లేదు. నన్ను పూర్తిగా ఓడించేశావు మొత్తానికి. బ్రాహ్మ బాలిక నా కోసం కాచుకుని ఎదురు చూస్తుందన్నమాట నీ ముఖతః వచ్చి నాకు ఆశ్చర్యంగా ఉన్నది."

"ఆ సంగతి అంతా మరోకసారి ఎప్పుడేనా చెబుతాను. ఇంతకూ నువ్వు రేపు ఉదయం వెళ్ళి కలుసుకుంటావా లేదా?"

'ఖీలుపడకు. రేపు ఉదయం బండికే బయలు దేరుతున్నాను'

'వెళ్ళేముందు నాలుగు నిమిషాలైనా మాట్లాడి గాని కదలకూ!'

'ఊహుం. లాభం లేదు. అయినా నీ బ్యాగు అలా తిరిగి పోయిందేం? ఏమిటి కారణం?'

'మరోకసారి చెబుతాను; ఇవాళ కాదు. పోనీ నేనైనా వెళ్ళి నీ సమాచారం అక్కడ తెలుపకుచేసి రావచ్చునా?'

మహిమబాబుకు మరీఎక్కువ ఆశ్చర్యం కలిగింది. 'అభ్యంతరం ఏమీ ఉండదు. కాని అంత అవసరం ఏమీ లేదు.'

'అవసరం లేకపోతే యేమిలే. నీస్నేహితుడినని చెప్పుకున్నంత మాత్రాన నన్నెవరైనా గుర్తిస్తారా అక్కడ?'

"ఒకవ్యక్తి తప్పకుండా గుర్తిస్తుంది"

"నీమిత్రుడినని చెప్పుకొంటే చాలు"

'ఔను'

సురేష్ నవ్వేందుకు ప్రయత్నిస్తూ అన్నాడు— 'ఘోరతర బ్రాహ్మవిద్వేషి హిందూమిత్రుడు అని తప్పకుండా గుర్తిస్తుందంటావు!'

'నీగర్వ కారణమైన విషయేగా అది!'

'ఔనౌను' అని ఆగిపోయి నేలచూస్తూ మౌనంగా ఉన్నాడు కాసేపు. అకస్మాత్తుగా లేచి నిల్చుని— "ఇవాళ నాకు అపరిమితంగా నిద్ర వస్తోంది మహిమ్. వెళ్ళి పడుకుంటాను" - అనిపనికి అన్యమనస్కుడివలె గదివిడిచి వెళ్ళి పోయాడు.

౬

ఇన్నాళ్ళనించి మహిమబాబు అచలాదేవిని కలుసు కోకండానే ఉన్నాడంటే, అందుకు తనఆజ్ఞను ఉల్లంఘించ లేకపోవటమే కారణమని సురేష్ నిస్సందేహంగా నమ్మాడు. మహిమబాబు అచలాదేవిని ఎంతగా ప్రేమిస్తున్నా, ఒకబ్రాహ్మబాలిక కోసంగా ఆప్తమిత్రుని కించపరచ లేదన్న సంగతి నిన్ననే తెలిసి పోయినట్లయితే సురేష్‌కు ఏనుగెక్కినంత సంతోషం కలిగేది. కాని ఇవాళ అతనికేమీ ఆనందంగా లేదు. ఏనాటికైనా తనయీనాటి ప్రవర్తన హాస్యాస్పదంగా పరిణమించి అచలాదేవికూడా వేళాకోళం చెయ్యవచ్చును. సంసారసుఖ వాహినిలో మును కలువేస్తూ తనభర్తగారి అకర్మణ్యా మిత్రుని ఈర్ష్యను అర్థంచేసుకో లేకపోవచ్చు. తనలో తానునవ్వుకుని. "పాపం వీరు మితిమించిన స్నేహాభిమానంచేత అనవసరంగా చాలశ్రమపడ్డారు. అర్థంలేని ఆగ్రహం పెంచుకుని మండిపడిపోయారు"- అని అమితభాషిని అధికప్రసంగి కావచ్చు.

ఆరాత్రి సురేష్‌కు సరిగానిద్ర పట్టలేదు. ఎలాగైనా నిద్రపట్టించుకుందామని ఎప్పుడు ప్రయత్నించినా. "సురేష్ ఇతర్లకోసమైన ఈతల భారం నీకెప్పుడు తీరిపోతుంది?" అని ఎవరో ప్రశ్నిస్తున్నట్టు వినిపించేది.

మర్నాడు సురేష్ నిద్రలేచాడు. అతనికేపని చేయటానికీ మనస్కరించలేదు. కాస్తపొద్దెక్కిన తర్వాత బండిమీద కేదారబాబు ఇంటికివెళ్ళాడు. ఆయనగారు ఆలిపురం కోర్టుకు వెళ్ళారనీ, ఇంకా రెండు మూడు గంటలకుగాని రారేమోఅనీ నౌకరు చెప్పాడు.

ఇంకెందుకు, తిరిగి వెళ్ళిపోదా మనుకుంటూ- ఇద్దరు వెళ్ళారా? అని ప్రశ్నించాడు సురేశ్.

ఈప్రశ్న నౌకరుకు అర్థంకాలేదు. "అదినాకు తెలీదండయ్యా" అన్నాడు.

సురేశ్ ధర్మమీమాంసలో పడ్డాడు. ఇంట్లోయజమాని లేనప్పుడు ఆయన కూతుర్ని గురించి ప్రశ్నించడం బ్రాహ్మపరివారంలోకూడా శిష్టాచార విరుద్ధంగానే పరిగణిస్తారా? ఏమో- సురేశ్ ఆవిషయంలో ఒక నిశ్చయానికి రాలేక పోయినాడు. అసలు కూతురుతో మాటాడిపోవాలనేగా అతనిరాక! కాసేపు ముందువెనుకలు తీవ్రంగా ఆలో

చించి- "ఒకవేళ మీఅయ్యగారు ఇబ్బునే వచ్చేస్తారేమో! ఒక అరగంట ఇక్కడే కూచుంటాను" అన్నాడు.

నౌకరు సురేశ్‌బాబును ఆగంతులగదిలో కూచోబెట్టి- "లోపల అమ్మాయి గారున్నారు. కబురు చెయ్యమన్నారా?" అన్నాడు. లోగడ దినం సురేశ్‌బాబు రావటం ఆవిడతో మాటాడ్డం చూచి ఉన్నాడుగా!

సురేశ్ మనసులోని తొందర అణచుకుని "మంచిది కబురుచెయ్యి ఆమెతోనే మాటాడి వెడతాను" అన్నాడు ఉదాసీనంగా.

నౌకరు వెళ్ళాడు. మరికాసేపటికి అచలాదేవి గుమ్మానికి కట్టిన తెర తొలగించి గదిలోకి వచ్చింది. సురేష్ లేచి నిల్చున్నాడు.

"మహిమ్ వాళ్లఊరు వెళ్ళాడు. ఒక్కసారి నీతోకలసి మాటాడి వెళ్ళమని ఎంతో చెప్పాను. విన్నాడుకాదు అలాగ- "

అచలాదేవిముఖం క్షణకాలం మాత్రమే దైన్యమేఘావృతమైంది. నమస్కారంచేసి, కుర్చీలో కూచుంది. "బహుశః ఏమైనామరీ తొందర పను లున్నాయేమో ఇంటివద్ద ఎవరికీ జ్వరంగట్రా రాలేదుకదా!" మృదువుగా అంది.

అచలాదేవి నమస్కృతికి సిగ్గుపడుతూ సురేష్ ప్రతినమస్కారం చేశాడు. ఆమె అంతశాంతంగా, నిర్వికారంగా మాటాడుతోంటే తన అనవసరపు ఆవేశానికి సిగ్గుతెచ్చుకున్నాడు. తిన్నగా తన కంఠస్వరాన్ని సహజమైన స్థాయికి తెచ్చుకుని- 'తొందరపనులు ఉంటేమాత్రం? రెండు నిమిషాలువచ్చి నీతో మాటాడి పోకూడదూ? అంతకొంప ఏం మునిగి పోతోందనీ? మళ్ళీఎప్పుడు వచ్చేది తనకే తెలియదట కూడాను. ఎవరి కేనా సుస్తీగా ఉంటేమాత్రం? అయినా ఈయనవెళ్ళి ఆదరించ వలసిన ఆప్తబంధువు ఎవరున్నారు గనక! నేనయితే ఒక్కనాటికీ అలా హడా వుడిగా వెళ్ళనుసుమీ!' అన్నాడు

అచలాదేవి ముఖంలో లజ్జాద్యోతకములైన హాసచంద్రికలు వెల్లి విరిశాయి.

'మీకు ఇంకా ఎవరూ ఒకతె తటస్థపడలేదు కాబట్టి అలా అంటున్నారు. తటస్థపడిననాడు మీరుకూడా ఆయనలాగే బేపరవాగా పరుగెత్తుకు పోతారు. తప్పదు'

'ఎబ్బెబ్బె! నాసంగతి నీకు తెలియదు. తెలిస్తే అలా అనవు'- అన్నాడు సురేష్ కుర్చీచేయి బిగించి పట్టుకుని...గట్టిగా.

“సరస్వతా! నానీయింకా ‘ఆవిడ’గారేనా”

‘ఎవరో గానీ. అయినా నేను నామిత్రులకు చెప్పకుండా ఏ విషయాన్నీ సుహాసినిలాగా దాచిపెట్టుకునేవాణ్ణి కాను. మర్మంవిడిచి పైకి చెప్ప వెయ్యటమే నాకలవాటు. ‘ఆవిడ’గార్ని రానీ మంటున్నావు. నతో చెప్పకుండా, నీ సలహా తీసుకోకుండా నేను ‘ఏవిడ’నూ తీసుకు రాను. నువ్వేమిటి, మహిమ్ ఏమిటి—నాకిద్దరూ ఒకటే మిమ్మల్ని వేరు వేరు వ్యక్తుల్నిగా నేనిక భావించలేను’.

చిరునవ్వు వెలుగులు చిలికి లజ్జావంతమైంది అచలాదేవిముఖం. ‘నిజమే అన్నిసంగతులూ తెలియక పోతాయి గనకనా? మీరు పరీక్షకు నిలువగ ఆనెంతవరకూ మాత్రము మీ మిత్రుడు దోషియని నేను భావించ లేను.’

“నిజమే అలాగే కాని నాపరీక్షణకాలం ఈబయట్లా సందిగ్ధ పడుతుంటే లేదు. సందేహానికి అసంగతి లేమిగాని. అసలు నేనివాళ నిద్ర లేవటంతోనే ఇక్కడికి పరుగెత్తుకు వచ్చానో తెలుసా? నిన్న రాత్రి అంతా నాకు కన్నుమూత పడలేదు. ఇవాళ రాత్రికూడా నిద్ర రాదనే నమ్మకంగాఉంది. నేను అనేక అపరాధాలు చేశాను. అన్నీ వరుసగా నీకుంచు ఒప్పుకుని మన్నింపు వేడతాను. నేనువచ్చిన కారణం అదీ”

సురేష్‌బాబు బ్రాహ్మవిద్వేషి యని అచలాదేవి యెరుగును. అందుచేత ఆమె శంకాన్వితస్వాంతయై అతని వేసిచూస్తూ మౌనంగా ఊరుకుంది. సురేష్ ఆరంభించాడు.

‘నిన్న సాయంత్రం నేను ఇంటికి వెళ్ళేసరికి మహిమ్ వచ్చి ఉన్నాడు. నీకు తెలుసుగా- బ్రహ్మ సమాజంపట్ల నాకు సదభిప్రాయం లేదని!’

‘ఔను. తెలుసును’- అన్నదామె తల ఊపుతూ

‘తెలియకుండా ఎలావుంటుంది? నిన్నటివరకూ నిన్ను నేనెరుగను. అందుచేత కనీసం ఒక్కనెలపాటైనా నిన్నువచ్చి కలుసు కోవద్దని మహిమ్‌బాబుని నిషేధించాను తెలిసిందా?’

‘పురుషులు ఎవరినైనా. మరచి పోవాలంటే ఒక్కమాసం రోజులు చాలుననీ, అంతకన్న ఎక్కువకాలం పట్టదనీ మీరు అనుకున్నా రన్న మాట!’

శూలాలవలె వచ్చి తగిలిన ఆమాటలను సురేష్ శాంతంగానే సహించాడు. 'నేను అలాగే ఏమో అనుకుని ఉంటాను. మొదటినించీ తెలివి తక్కువవాణ్ణేగా! ఆనెలరోజులలోగా మరింకో సంబంధం వెదకి మహిమ్‌కు వివాహం చేసేద్దామని ఒక సాంఘాతికషడ్యంత్రం కూడా పన్నాను. నీ ప్రేమనుంచి అతన్ని విడదీయటమే నాకర్తవ్యమని భావించాను. నా మిత్రుడైయుండి, ఒక స్త్రీమోహంలోపడిపోయి, తన పవిత్రహిందూసంఘాన్ని త్యజించటం—అది నేను సహించలేకపోయాను.'

అచల ఒక నిట్టూర్పు విడిచి అడిగింది: 'తరువాత?'

చిన్నబోయిన ఆమెముఖంకేసి చూస్తూ సురేశ్ మందహాసం చేశాడు. 'ఆ తరువాత భయపడవలసిన అవసరమేమీ లేదు. నా పాప సంకల్పాన్ని గయలో విడిచిపెట్టాను. నిన్ను తప్పకండా వెళ్ళి కలుసుకోమని అతన్ని నిన్నరాత్రి ఎంతో ప్రార్థించాను. నా అనుచిత నిషేధాన్ని పాటించాడుగాని ఈ ఉచిత ప్రార్థనను మాత్రం నిరాకరించాడు. నీతో చెప్పకండానే కలకత్తా విడిచిపెట్టి వెళ్ళాడు.'

'వెళ్ళటానికి కారణమేమైనా చెప్పారా?'

'అత్యవసరం అని మాత్రం అన్నాడు; అంతే.'

అచల మరోకసారి నిట్టూర్పువిడిచింది, తనలో తాను గొణుక్కుంది: 'అత్యవసరం! అత్యవసరం! ఎప్పుడూ ఆయననోటివెంట అదే మాట! అత్యవసరం! అదే ఆయన సర్వస్వం!!'

'ఒకచీటీ అయినా రాసి పంపించవచ్చునే!'

'వారెప్పుడూ చీటీ రాయరు.'

సురేష్‌కాసేపు ఊరుకుండి మళ్ళీతలయెత్తి అచలాదేవి కేసి చూస్తూ 'ఆఅవసరం ఏమిటోచెప్పడు మళ్ళీ. ఎంతసేపటికీ తనసుఖదుఃఖాలే, తనమంచి చెడ్డలే. పట్టిస్వార్థ పరుడు. ఎవర్నీ తన వ్యవహారాల్లో జోక్యం కలుగజేసుకోనీడు. కఠినాతి కఠినుడు. ఉపవాసాలతో రోజులు గడుపుతూకూడా ఒక్కపైసా నాచేతి మీదుగా తీసుకున్నాడు కాడు. రాతిగుండె మనిషి. అతని మూలాన నేనేమి సుఖపడ్డాను. నువ్వు మాత్రం అతన్ని చేసుకుని ఏం సుఖపడతావు?'- ఇలాచెబుతూ చెబుతూ అకస్మాత్తుగా కన్నీళ్లు కార్చటం మొదలు పెట్టాడు. సురేష్ తొందరగా అశ్రుకణాలు తుడుచుకుని బలవంతాన నవ్వుతెచ్చుకుని: 'చూశావా!

ప్రైటికిఎంత కఠినంగా కనిపిస్తానో నాగుండె అంత మెత్తన. మహిమ్‌బాబు ప్రకృతి నా ప్రకృతికి పూర్తిగా వ్యతిరేకం. అయినా మా స్నేహం వంటిది ప్రపంచంలో బహుఅరుదు' అన్నాడు.

"నాకు తెలుసు సురేష్‌బాబు! ఇప్పటికీ మీ స్నేహం అక్షయమే" అన్నది అచలాదేవి తలవంచుకుని మృదువుగా.

చిన్ననాటి అనుభవాలన్నీ సురేష్ హృదయంలో సందడి సాగించాయి. "నీకుఅంతా తెలుసును గనుక...నేనే తెలిసో, తెలియకో మీయిద్దరిపట్ల కావించిన శత్రుత్వం మళ్ళీ నాహృదయాన్ని గాడి పరచకండా అనుగ్రహించు"

ఆవేగముచేత సురేష్ కంఠస్వరం అశ్రురుద్ధమైంది. అతని వ్యాకులత అచలాదేవి హృదయాన్నికూడా కదిలించింది. ఆమెకూడా కన్నీళ్ళు తుడుచుకునేందుకు పైటచెరగు అందుకుంది. ఇంతలో ఆమె తండ్రిగారు లోపలికి అడుగువేస్తున్నాడు.

కేదారబాబు సురేష్‌ను చూచి సంతోషించాడు. 'ఓహో, వచ్చాడా సురేష్‌బాబు!'

సురేష్ లేచి నిల్చుని నమస్కారం చేశాడు.

'మహిమబాబు కబురేమన్నా తెలిసిందా? అతనిప్పుడు నీతో వచ్చినట్టు లేదే!'—అని అడిగాడు 'కేదారబాబు ఇంకా కూచోకండానే.

సురేష్ చెప్పాడు—'మహిమబాబు ఇవాళ ఉదయం బండికి ఏదో అవసరకార్యం మీద స్వగ్రామం వెళ్ళాడు. ఆకబురు చెప్పి పోదామనే వచ్చాను.'

'స్వగ్రామం వెళ్ళాడా?'—అని ఆశ్చర్యచకితుడై పలికి కేదారబాబు కించితకోపం కూడా వచ్చి అన్నాడు—'వెడితే వెళ్ళాడు. మనకేం సంబంధం? కాని సురేష్‌బాబూ! నువ్వు మాత్రం నీ యిష్టం వచ్చినప్పుడల్లా బెరుకేమీ లేకండా మాయింటి మనిషిలాగే వచ్చిపోతూ ఉండు. నాకదే సంతోషం. మరింకెన్నడూ మాకు తన ముఖం చూపించవద్దని... మిథ్యాచారి నీ మిత్రరత్నంతో ఈసారి కలిసినప్పుడు చెప్పి వెయ్యి. సిగ్గు భీతియాలు లేకపోతేమానె, ప్రపంచంలో అవమానానికైనా వెరవద్దూ?'

సురేష్ తలవంచుకున్నాడు. వచ్చిన కోపాన్ని తమాయించుకుని కేదారబాబు ఉత్సాహంగా అన్నాడు—"సురేష్ బాబూ! నువ్వేమీ చిన్నబుచ్చుకోకు. నీ కర్తవ్యపాలనను నేను గౌరవిస్తున్నాను. మమ్మల్ని నువు ఘోర విపత్తునించి రక్షించావు. మేము నీకెంతైనా కృతజ్ఞులం."

కూతురివైపు తిరిగి మళ్ళీ ఇలా అన్నాడు—"నిన్నటినించీ నాకు చెడ్డ ఆశ్చర్యంగా ఉన్నదమ్మాయీ! సురేశ్ లాంటి మనిషితో అతని కెలా స్నేహం కలిసిందీ? ఆస్నేహం ఇంతకాలం ఎలా నిల్చిందీ?—అని, అంతకంటే ఆశ్చర్యం ఏమిటంటే-ఎంతో ప్రపంచానుభవం ఉన్న నన్నే అతడు బోల్తా కొట్టించాడే!"

సురేశ్ పెదవి విప్పలేదు. ముఖమెత్తి ముసలాయనకేసి చూడనూ లేదు. కేదారబాబు కాసేపు ఊరుకుని—"సురేశ్ బాబూ! నీతో చాల విషయాలు మాటాడాలి. కాసేపు కూచో. దుస్తులుమార్చి వస్తాను" అన్నాడు.

"ఇప్పుడు కాదు లెండి చాలఆలస్యమై పోయింది. మరొకప్పుడు వస్తాను" అనివ్యస్త హృదయుడై బయలుదేరిన సురేశ్‌ను మరిబలవంతం చేయలేక కేదారబాబు గుమ్మందాకా పంపించి తిరిగివచ్చాడు.

సురేశ్ మర్నాడుకూడా అదేసమాయానికి ఆయింట్లో హాజరైనాడు. మూడోనాటి ఉదయంకూడా అతనిబండి ఆగృహం ముందు ఆగింది.

నాలుగోనాడు సురేశ్ కొంచెం ఆలస్యంగా వచ్చాడు. స్నానం చేసి భోజనం చేస్తురుగాని లెమ్మని అచలాదేవి తండ్రితో అంటోంది. కాని ఆయన లేవలేదు. అప్పుడేవచ్చి సురేశ్‌తో బాతాఖానీ ఆరంభించాడు.

ఆయనగారికి భోజనసమయమైందని గుర్తించి సురేష్ చప్పున ముగించుకు పోదామని లేచాడు. కాని—

"ఇంకా స్నానం, భోజనం, అయినట్టులేదే!" అన్నాడు కేదారబాబు అతని వాలకం కనిపెట్టి

"నాస్నాన భోజనాలు కొంచెం ఆలస్యంగా అవుతాయి లెండి"

కేదారబాబు ఆమాట వినిపించుకోనేలేదు. ఆత్రుత, చంచలత కనబరుస్తూ- "అరే, ఇంకాస్నానం చెయ్యలేదు! భోజనం చెయ్యలేదు!

అయితే సురేశ్‌బాబూ! చప్పున లేచి ఇక్కడే స్నానం చెయ్యి. భోజనానికి లేద్దాం. అమ్మా అచలా! నీళ్ళు అవతలపెట్టమ్మా! ఎంత పొద్దెక్కిందీ, ఏమిటీ!. నౌకరు ఏడీ!'— అంటూ లేచి నౌకరును పిలవటానికి పైకి వెళ్ళారు.

అచలాదేవి అక్కడే స్థిరంగా నిల్చుని ఉంది. ఆమె మాత్రం ఏవిధమైన చంచలతా ప్రకటించలేదు. తండ్రిగారు వెళ్ళాక—'మీరు మా యింట్లో భోజనం చేస్తారా?' అని మాటవరుసకు అడిగింది.

సురేశ్ తలెత్తి కాసేపు ఆమెకేసి చూచి, చిరునగ—"ఏమిటంటున్నావు?" అని అడిగాడు.

'మీరు బ్రాహ్మణేతరుల యిళ్ళలో భోజనం చేస్తారా?'

'చెయ్యను. కాని నువ్వు వడ్డిస్తే తింటాను—' అని కాసేపు ఆగి—"నేను ఎగతాళిగా మాటాడుతున్నా ననుకోకసుమీ! నీచేతి ముద్ద తప్పకుండా తింటాను"—అని పలికి ఆమె ముఖభావాన్ని పరీక్షగా చూశాడు.

అచల తలవంచుకుని చిరునవ్వు ఆపుకుంటూ అన్నది—"నిజంగా మీరు పరిహాస మాడుతున్నారనే అనుకుంటున్నాను. నిన్నటివరకూ మా ఇళ్ళకు రావటమంటేనే మీ రెంతో అసహ్యించుకున్నారు. ఇవాళ అకస్మాత్తుగా భోజనం చెయ్యటానికి కూడా సిద్ధపడుతున్నారంటే - మీ ప్రవృత్తి నాకేమీ అర్థం కావటంలేదు."

"అట్లని నీచేతిభోజనం ఆరగించేందుకు నేనసహ్యించుకుంటానని భావిస్తున్నావా" - అన్నాడు సురేశ్ చిన్నబుచ్చుకుని వ్యథిత స్వరాన.

'అలాగే అనుకోవలసి వస్తుంది మరి! ఒకానొక సుశిక్షిత మహాశయుని పరంపరాగత సాంఘికసంస్కారాలు ఒక్కసారిగా అకారణంగా గాలిలా ఎగిరి పోతాయంటే ఎలానమ్మటం?'

"ఔను. నమ్మటానికి వీల్లేదు, కాని కారణం లేకుండానే ఎగిరి పోయాయంటావేం? కారణం ఉంది" - అంటూ ఆమెకేసి అదోక రకమైన చూపు విసిరాడు, ఆ చూపుతో ఆమె విహ్వలచిత్త అయింది. తన మాటలవల్ల సురేశ్‌బాబుకు కష్టం కలిగినట్టు అతని వాలకమే చెబుతోంది. తద్వారా తనకు రవంత హింసాపూర్ణ ఆనందమూ కలిగింది. అయినా అంతమాత్రానికే అతని ముఖమంతా అలా తెల్లబడి పోతుందని తాను కలలోకూడా అనుకోలేదు. ఆమెకే చాల కష్టమనిపించింది

ఏదో నవ్వులాటకే తా నన్నట్టుగా మాటలు మార్చివేద్దామన్న తలంపుతో బలవంతాన చిరునవ్వు తెచ్చుకుని అన్నది - 'మీ వంటి ధృష్టప్రజ్ఞులైన వ్యక్తులుకూడా—'

'ఆదృష్టప్రజ్ఞ ఇప్పుడులేదు.' సురేశ్ కంఠం కంపించింది. 'నువ్వు ఏనాటిసంగతో మాటాడుతున్నావు. ఒక్కరోజులో ఏ భూకంపమో వచ్చి ప్రపంచంలో సగభాగం రసాతలానికి క్రుంగిపోవచ్చు తెలుసునా?' అంటూ ఆమెకేసి వెనుకటి మాదిరిగానే చూస్తూ నిలబడ్డాడు. అచలాదేవి భయపడింది. సురేశ్ ముఖం పూర్తిగా తెల్లబడిపోయింది. నెత్తిమీది వెంట్రుకలు లేచి నిల్చుంటున్నాయి. కళ్ళు జ్యోతుల్లా ఉన్నాయి. దేన్నో ఒక్కసారి అమాంతంగా పట్టుకుందాం—అన్నట్టుగా ఉంది అతని భంగిమ.

పొద్దెక్కింది. అంతవరకు స్నానంలేదు, భోజనంలేదు. —— గత రాత్రి నిద్రపట్టలేదు. మనిషి ఆపాదమస్తకం కంపిస్తున్నాడు. నీరసించిన అరుణనేత్రాలను పసందుగావిప్పి అవలోకిస్తూ అన్నాడు-"నేను బ్రాహ్మమతస్థులను ఏవగించుకునేదీ, లేనిదీ బ్రాహ్మమతస్థులతో జవాబు చెప్పుకుంటాను. కాని నువ్వు వాళ్ళందరినీ మించి పై యంతస్తున ఉన్నావు."

అతని ఉన్మాదపూర్ణములైన వాక్యాలు, చేష్టలు చూచి అచలాదేవి భయవిహ్వల అయింది. ప్రసంగం మార్చివెయ్యాలన్న తలంపుతో భయపడుతూ "జేహారా!" అని నౌకరును కేకవేసింది.

కాని ఆమె చిరుకంఠధ్వని అతని ధోరణిలో అంతర్హితమైంది. ఇందాకటిలాగే అతడు తీవ్రస్వరంలో చెబుతున్నాడు. ఆరెండు రోజుల పరిచయమే. అయితేయేం? అచలా! దినాలు, గంటలు, నిమిషాలు — వీటిని గణించేవాడు మహిమ్. సురేశ్‌కు వాటితో పనిలేదు. అతడు దేశకాలాల కతీతుడు. పృధివిని హరించుకునే ఆ భూకంపాన్ని నువ్వు ఎప్పుడైనా చూచావా?"

వేటగాణ్ణి చూచిన లేడిపడుచువలె ఆమె హడలిపోయింది. "మీకు స్నానం చెయ్యటానికి నీళ్ళు—" అంటూ ఆమె ఆచోటు వీడిపోయేందుకు ఉద్యుక్త అయింది. సురేశ్‌బాబు సాహసించి, రెండడుగులు ముందుకువేసి ఆమె కుడిచేయిపట్టుకు లాగాడు. ఇలాంటి ఆకస్మికోన్మాదాన్ని స్త్రీ సహించలేదు. ఆ లాగటంలో ఆమె సురేశ్‌పై

తూలింది. భయవిస్మయాలను గడిచి ఆమె ఆర్తకంఠధ్వని— 'అరే బేహరా!' అని నాకు సహాయంకోసమైన పిలుపు — అస్పష్టంగా పెదవులమీద కంపించింది. సురేశ్ ఆమె చేతులు రెండూ తన గుండె మీద అణచుకొని "అచలా!" అని సంబోధించాడు.

ఆమె గుడ్లు ఒప్పజెప్పి మూర్ఛితమౌతూ ముగ్ధవలె అతనికేసి చూస్తూ ఉండిపోయింది. కొంతసేపటివరకూ సురేశ్ కూడా ఏమీ మాటాడలేకపోయాడు. తీవ్రవిషాదదగ్ధమౌతున్న అతని పెదవులమీది నించి ఏవో తీవ్రజ్వాలలు వ్యాపిస్తున్నాయి.

కొంతసేపు అలాగే ఉండి, మరొకసారి ఆమె హస్తాల్ని గుండెలకు గట్టిగా అదుముకుంటూ అన్నాడు— "అచలా! భూకంపం లాంటి ఈ నా ప్రచండహృదయ స్పందనం నీ చేతులతో తడివిచూడు. తెలుస్తుంది—ఈ హృదయంలో ఎటువంటి భీషణతాండవం సాగుతూ ఉందో! ప్రపంచంలో వస్తూ ఉండే భూకంపాలకు ఇదేమన్నా తీసిపోయేదా? అచలా! జాతి, ధర్మం, మతం—అలాంటివన్నీ ఈవిప్లవంలో అంతర్మగ్నములై రసాతలానికి కుంగిపోవూ?"

"విడిచిపెట్టండి—నాన్నగారు వస్తున్నారు—" అంటూ అచలాదేవి బలవంతాన పెనగులాడి తప్పించుకు బైటపడి తన కుర్చీలో కూచుంది. మరు నిమిషంలోనే కేదారబాబు లోనికి వస్తూ అన్నాడు——"ఏం చెయ్యను? చాల ఆలస్యమై పోయింది. ఉన్నట్టుండి ఎక్కడికో కనబడకుండా పోతాడే మన బేహరా! అమ్మాయి అచలా!——అరే, అలా ఉన్నావేం? ఒంట్లో బాగాలేదా? ముఖం వాడిపోయింది——"

అచలాదేవి నవ్వేందుకు ప్రయత్నిస్తూ అంది—

"ఏమీ లేదు నాన్నా. జ్వరంలేదు, ఏమీలేదు"

"తలనొప్పేమన్నా ఉందా?"

"ఎబ్బె, ఏమీలేదు నాన్నా. కులాసాగానే ఉంది"

కేదారబాబుకు మనసు కుదటబడింది. "అయితే సరే, ముఖవైఖరి చూచి భయపడిపోయాను. మరి నువ్వే వెళ్ళి సురేష్‌బాబు స్నానం విషయం చూడు."

"అలాగే నాన్నా! ఒక్క నిమిషంలో నీళ్ళూ, అవీ తెచ్చి పెడతాను. కాని మనయింట్లో స్నానభోజనాదులు నిర్వర్తించటంలా [illegible]

అభ్యంతరాలున్నాయేమో మరి! ఆ సంగతే ఇప్పుడు అడుగుతున్నాను వారిని.”

కేదారబాబు ఆశ్చర్యపోయాడు— “అభ్యంతరాలేముంటాయి? సురేష్‌బాబూ! ఒక్క రోజు పరిచయంతో నిన్ను మా యింటివాణ్ణిగానే భావిస్తున్నాను. ఈ యిల్లు నీదే అనుకో.”—అంటూ ఆయన కూతురికేసి తిరిగి—“ కాదుటే అమ్మా! భగవంతుడితన్ని మళ్ళీ ఉద్ధరించేందుకు పంపించాడు కాదూ!” అని సగర్వంగా పలికి— “ఇంకా ఆలస్యం ఎందుకు? పదవోయి, స్నానాల గది చూపుతాను” అన్నాడు.

కేదారబాబు గదిలో ప్రవేశించినప్పటి నించీ సురేశ్ వంచిన తల ఎత్తనేలేదు. పాపం!

“అంత బలవంతం చెయ్యటమెందుకు నాన్నా! మన బ్రాహ్మ మతస్థుల యిళ్ళలో భోజనం చెయ్యటానికి వారికేమి అభ్యంతరా లున్నాయో! అదీగాక ఇష్టంలేనిదే భోజనం చేస్తే ఒంటికి పడకపోవచ్చు కూడాను.”—అన్నది అచలాదేవి.

“సురేశ్ గొప్పయింటి బిడ్డ. స్వతంత్రుడు. సొంత బండీలోనే వస్తూ పోతూ ఉంటాడు. భోజనపానాది ఉచితమర్యాదలతో...ఎలాగైనా సరే అతన్ని మీరెవరూ కలుపుకోరు”—అని కేదారబాబు కేవలం బోధిస్తూ న్నట్టు వినిపించింది. తలవొంచుకుని ఉన్న సురేశ్‌ను చూచి—“అదేమిటి సురేశ్‌బాబూ! మరీ నీరసంగా కనిపిస్తున్నావు? భోజనానికి ఆలస్య మైంది పాపం! చప్పున లేచి పద”—అంటూ అతని చెయిపట్టుకుని బల వంతాన స్నానాలగదికి లాక్కుపోయాడు.

౭

కేదారబాబు భోజనం చేసిన తర్వాతకూడా సురేశ్‌ను ఇంటికి పోనివ్వలేదు. ‘విశ్రాంతి తీసుకో’మని ఒకగది చూపించాడు. అందులోనే సురేశ్ ఖైదీలా పడివున్నాడు. ఏం జేస్తాడు? కళ్ళుమూసుకుని సోఫాలో పడుకున్నాడు. కాని నిద్రవస్తేగా! బైట ఆకాశాన మధ్యాహ్న సూర్యుడు చండాతపం విరజిమ్ముతున్నాడు. అంతకన్నా తీక్షణంగా ప్రజ్వలిస్తున్నది అతని అసంయత హృదయంలో ఆత్మగ్లాని, లోన వేడి, బైట వేడి కాగి పోయాడు మనిషి. ఎలాగో మొత్తానికి పొద్దుబారింది.

సురేశ్ లేచి కిటికీ తెరిచాడు. అదేసమయాన కేదారబాబుకూడా వచ్చాడు. నిట్టూర్పు విడుస్తూ ఆయన అన్నాడు — అబ్బ! ఇవాళ ఎలా ఎండకాచిందో చూచావా? సురేష్! నా జీవితంలో ఎప్పుడూ ఇంతవరకు కలకత్తాలో ఇంత గాడ్పువేసిన రోజు ఎరగను. నువ్వు అసలు నిద్ర పోనట్టే ఉంది!

“నేను పగలు నిద్రపోను లెండి”

“ఔను పగటినిద్ర ఆరోగ్యానికి మంచిదికాదు. నౌకర్లు నీగదిలో పంకా లాగుతున్నారో లేదో అప్పుడప్పుడు లేచి చూస్తునే ఉన్నాను. కాని దొంగవెధవలు కాదూ వాళ్ళు! మనం కాస్త ఏమరిఉన్నాం అని తెలిస్తే కునుకుపాట్లు తీస్తూంటారు? నీకు బాగా విశ్రాంతి చిక్కిందికదా! అంతయెండలో భోజనం కాగానే నువ్వు ఇంటికి పోకండా ఉండటమే మంచిదయింది.”

సురేశ్ మాటాడలేదు. కేదారబాబు కిటికీలన్నీ తెరచి వచ్చి, కుర్చీ ఒకటి సురేష్కు దగ్గరగా లాక్కుని కూచున్నాడు.

“సురేష్‌బాబూ! ఇంకా ఊహాపోహాలతో ఏమిపని! మహిమ బాబుకు ఉత్తరం రాసి పంపుదాం. ఏమిటి నీ సలహా?”

ఆ మాటలకు సురేష్ ఉలికిపడ్డాడు. కత్తితో వెన్నుమీద పొడిచి నట్టనిపించింది. కేదారబాబు అతని ఉలికిపాటు గమనించి అన్నాడు—

“నిష్ఠూర్యాన్ని పాటించకండా కర్తవ్యాన్ని పాలించవలసిందేనని నువ్వే నాకు పాఠం నేర్పావు. ఇప్పుడు నువ్వు వెనకాడితే లాభంలేదు”

“బాగానే ఉందిగాని—” అని పలికి కాసేపు ఊరుకుని — “ఈ విషయంలో మీ కుమార్తె అభిప్రాయం కూడా తీసుకోవటం మంచిది” అన్నాడు.

కేదారబాబు మందహాసం చేశాడు. “ఔను. అదీ అవసరమే” అన్నాడు.

“ఆమె ఉత్తరం రాయటానికి ఒప్పుకుంటుందా?”

కేదారబాబు అందుకు సరైన జవాబు చెప్పలేకపోయాడు. “ఇంచుమించు ఒప్పుకుంటుం”దని అనుకోవచ్చు. ఈ విషయంలో ఖచ్చితంగా ఎవరికి ఏమి చెప్పటానికీ సంకోచంగానే ఉంటుంది. కాస్తో కూస్తో చదువుకున్న పిల్ల. సమయం దొరికి నప్పుడే ఈ సంబంధానికి స్వస్తి

చెప్పకపోతే పరిస్థితులు ఎంకాకా వెడతాయో చెప్పలేం. కాబట్టి నేను చెప్పేదేమంటే - ఈ రాత్రికే ఏదో ఫైసలా చేసేద్దాం."

సురేష్ మ్లానముఖుడైనాడు. 'తొందరేమి వచ్చింది గనక! నాలుగైదు రోజులు బాగా ఆలోచించి ఏమైనా చెయ్యవచ్చు' అన్నాడు.

"ఇందులో ఆలోచించవలసిన విషయం ఏముంది? నా బిడ్డను అతని చేతుల్లో పెట్టను. అది నిశ్చయమే. అటువంటప్పుడు ఎంతవబ్బున తెగతెంపులు చేసుకుంటే అంత మంచిది."

"ఇందుకు నా తోడ్పాటు అవసరమా!"

"సురేష్‌బాబూ! నాకు తల నెరిసింది. అంతమాత్రం లౌకికం తెలియకపోలేదు. నీ సహాయం పొంది నిన్ను నిందపరుస్తానా?"

సురేష్ సంతృప్తి సూచకమైన నిట్టూర్పు విడిచాడు. మౌనం అర్ధాంగీకారంగా కూచున్నాడు. కేదారబాబది గమనించాడు. ఇంకా కొన్ని ముఖలక్షణాలనుబట్టి యువకుని హృదయాన్ని కొంతవరకు పసిపట్టాడు. తన అనుమానం నిజమేకావచ్చు అయినా నిజానిజాలను పరీక్షించేనిమిత్తం ఇంకో పాచిక విసిరాడు.

"సురేష్‌బాబూ! నువ్వు మాకు చాల పెద్దఉపకారమే చేశావు. అంతకంటే ఇంకో పెద్ద ఉపకారాన్ని కూడా నీనించి ఆశిస్తున్నాం. మేము నిజానికి బ్రహ్మసమాజ మతస్థులమే. కాని అసలు విషయ మేమిటంటే మా అమ్మాయి మాత్రం తల్లిలాగే నూటికి నూరుపాళ్ళు హిందూ మతస్థురాలు. ఆమెకు మా సమాజమంటే సదభిప్రాయం లేదు."

సురేష్ ఆశ్చర్య చకితుడై ఆయనకేసి చూచాడు. అతని ఉత్సుకత ను పాటించి కేదారబాబు ఇంకా ఇలా చెప్పాడు. "అమ్మాయిని ఇంకా అవివాహితనుగా ఉంచడం నా కిష్టంలేదు. ఆవిషయంలో మాత్రం మీకు మల్లే నేనుకూడా హిందూమతావలంబినే. ఒక సంబంధం నీ మూలాన్నే చెడిపోయింది; ఇంకో సబంధం నీవల్లనే ఒనగూడాలి."

"అలాగే శాయశక్తులా ప్రయత్నంచేస్తాను"

కేదారబాబు అతని ముఖవైఖరిని వీక్షించి సందిగ్ధ స్వరాన అన్నాడు. "సమాజంలో ఈవిషయాన్ని గూర్చి కొంచెం గడబిడ లేస్తుంది, నాకు తెలుసు. కాని చప్పున అచలాదేవి వివాహం చేసివేసి ఆ వాగోపవాదాలను ఉపసంహరించటం మంచిది. కాని ఒక ఇబ్బందిఉన్నది"—

అని సమ్మతంకోసం చూచి, సురేశ్‌ను ఇంకా దగ్గిరగా జరిగి మెల్లిగా అన్నాడు- "రూపం, గుణం కలవాణ్ణి ఎవర్నో వెదకితెచ్చి అప్పటికప్పుడు హిందూ సంప్రదాయాలకు అనుగుణ్యంగా పెళ్ళి చేసేద్దామంటే కుదరదు. పిల్ల పెద్దది. క్రమశిక్షణలో పెరిగింది. కొంత సంస్కారం అలవడింది. కాబట్టి ఆమె ఉద్దేశాన్ని తీసుకోకుండా మనం ఏమీ చెయ్యటానికి వీల్లేదు. ఆమె తన అభిప్రాయాన్ని అప్పుడే ఎలా చెబుతుంది? కొన్నాళ్లు వాళ్ళిద్దరికీ — అర్థమైందికదూ సురేశ్‌బాబు!"

ఈ సంభాషణలో సురేశ్ అన్యమనస్కుడుగా వున్నట్టు నటించాడు. కేదారబాబు మాటల్లోని అంతరార్థం బాధాకరంగానే ఉంది. ఆమధ్యాహ్నం తాను ఒళ్ళు తెలియకుండా ఆకస్మిక - అనుచిత - భీభత్స - ప్రణయ ప్రదర్శనం కావించిన సంఘటన జ్ఞాపకం వచ్చింది. అతని ముఖం చిన్నబోయింది, వెలవెలబారింది. ఉదయం నించీ అక్కడ పడివున్న వార్తాపత్రిక తీసి చూస్తూ కూచున్నాడు.

అతని లక్షణాలు కేదారిబాబుకు మరోకలా అర్థమైనవి. లోలోన సంతోషించాడు. ఆసమయానికి తగినట్టు మళ్ళీ నాలుగుమాటలు విసిరాడు-"నాకెంతో ఆశ్చర్యమనిపిస్తుంది సురేశ్‌బాబూ! ఆజన్మమూ కలిసేవున్నా ఒక్కొక్కమనిషి మీద విశ్వాసమనేదే కలగదు. కాని రెండుమూడు గంటల పరిచయంతో మాత్రమే ఒక్కొక్కనిమీద ఏంతో అభిమానం పుట్టుకొస్తుంది, ప్రాణాన్నికూడా అతనికి ఒప్పజెప్పేయాలనిపిస్తుంది. ఇందులో ఏదో జన్మజన్మాంతర సంబంధం ఉండి తీరింది. నీకూ నాకూ నిజానికి ఎన్నాళ్ళ పరిచయం? చెప్పు."

సరిగా ఆసమయాన అచలాదేవి గదిలోకి వచ్చింది. సురేశ్ ఒకక్షణం తలెత్తి చూచాడు. మళ్ళీ వార్తాపత్రిక మీదనే దృక్కులు కేంద్రీకరించుకున్నాడు.

"నాన్నా! నువ్వు ఇప్పుడు టీ తాగుతావా, కోకో తెమ్మంటావా?"

"కోకో తాగుతాను తల్లీ"

"సురేశ్‌బాబూ! మీరు టీ యే తాగుతారుకదూ?"

సురేశ్ వార్తాపత్రిక మీదనించి చూపులు మరల్చకుండానే— "నాకు టీ యే కావాలి"—అన్నాడు.

"పంచదార తక్కువగా వెయ్యక్కర్లేదుకదా!"

"అక్కర్లేదు. మామూలుగానే"

అచల వెళ్ళిపోయింది. కేదారబాబు తనపూర్వపు ధోరణిని మళ్ళీ అందుకున్నాడు—"తెలిసిందిగదా సురేశ్ బాబూ! నేనీ పిల్లకోసమని ఈ ముసలితనంలో ఎటువంటి ఇబ్బందిలో పడ్డానో! సంగతి సందర్భాలు నీతో చెప్పకుండా దాచుకోలేకపోయాను. స్వీయదుర్దశ ఎవరూ ఇతర్లతో చెప్పుకోరుకదా! ఇన్నాళ్ళ నించీ ఎవరికీ చెప్పని ఈవిషయాల్ని ఇవాళ నీతో చెప్పటానికి నాకేమీ సంకోచమే కలగలేదు. ఎందుకనంటావు? ఏదైనా గూఢకారణం ఉందా? నీకు తెలుసా?"

సురేశ్ ఆశ్చర్యంగా ముఖమెత్తి చూచాడు. కేదారబాబు ధోరణి ఆగలేదు—"ఇది భగవంతుని యిచ్ఛ. దాచుకోవాలనుకుంటే మాత్రం... దాచుకోవటం నా వశంలో ఉన్న విషయమా? నేను నీకంతా చెప్పి వెయ్యవలసిన విధి ఉంది"—అని పలికి కుర్చీ చేతిమీద జోరుగా దెబ్బ కొట్టాడు.

ముసలాయన దుర్దశాస్వరూపం ఎట్టిదో, అందుకు అచలాదేవి బాధ్యత యెంతవరకో సురేశ్ బాబుకు బాగా అంతు చిక్కలేదు. ఆయనే అంతా వివరించి చెప్పాడు—పెద్ద వ్యాపారమే చేశాట్ట పూర్వం. కృతఘ్నులవల్ల, మోసగాళ్ళవల్ల ఆవ్యాపారం పాడైపోయింది. అయినా ధైర్యం సడలకుండా—తన గారాబుకూతురు చదువు నిమిత్తం రోజు రోజుకూ ఋణం ఎక్కువౌతున్నా కాలాన్ని నెట్టుకు వచ్చాడు. తరువాత ఆయనమీద "అయిదారు డిక్రీలు అమలు జరిగాయి. ఆహారవిహారాల్లో కూడా ఇబ్బందులు ఏర్పడ్డాయి. జీవనం దుర్భరమైంది. అయినా నోరువిప్పి ఎవరితోనూ చెప్పుకున్నాడుకాదు. తన అప్పులన్నీ ఒక్క నిమిషంలో తీర్చివెయ్యగల ధనికమిత్రులు చాలమంది ఉన్నారు. వాళ్ళతోనైనా చెప్పుకోలేకపోయాడు.

అంతవరకు చెప్పి కాసేపాగి మళ్ళీ ఇలా అన్నాడు—"కాని నీతో చెప్పటానికి నాకేమీ సంకోచం కలగలేదు. ఇది భగవంతుని లీల కాదంటావా." అంటూ ఆయన రెండుచేతులెత్తి పరమభక్తిని దేవునికి నమస్కారం చేశాడు.

సురేశ్‌కు భగవంతుడిమీద విశ్వాసం లేదు. కేదారిబాబు ఆవేశాన్ని తానూ పంచుకోలేదు. కాని చిన్నబోయాడు మనిషి. 'అప్పు ఎంత ఉంది తమకు?'—అని అడిగాడు.

"అప్పా! నా వ్యాపారమే బాగుంటే అదొక లెక్క — నా [illegible]వలసిన అప్పు కాదు. మహా ఉంటే మూడునాలుగు వేలు అనుకో."—ఇంకా ఏమో చెప్పబోతున్నాడు. ఇంతలో నౌకరు టీ, కోకో తీసుకొచ్చాడు అచలాదేవి ఏవో ఫలహారాలు పట్టుకుని లోపలికి వచ్చింది.

కేదారిబాబు కోకో ఒక గుక్క తాగి, హర్ష సూచకంగా చప్పరించి, గ్లాసు బల్లమీద పెట్టి — "సురేశ్ బాబూ! ఆదినించీకూడా భగవంతుని కృపా దృష్టి నామీద పడుతూనే ఉంది. నే నెవరిముందూ, ఎన్నడూకూడా లజ్జాకరంగా చెయి జాపవలసిన అవసరం ఇంతవరకు కలగలేదు. మహిమ్నుడు ఈ విషయాలు చెబుతూ మనుషునికూడా ఎందుకు మానివేశాడో - ఇవాళ నాకర్థమౌతున్నది." — అంటూ మరొకసారి చేతులెత్తి భగవంతుని అపార దయకు నమస్కారం చేశాడు.

సురేశ్ తన టీ గ్లాసువైపు చూస్తూ — "మీకు డబ్బు ఎప్పటికి కావాలి?" అని అడిగాడు.

కోకో గ్లాసు పెదవులదగ్గిరనుంచి తీసి టేబిల్‌మీద ఉంచుతూ — "నాకు పెద్ద అవసరమేమీ లేదు. ఉన్న అవసరమంతా మీదే" అంటూ ఒక ఫస్టుక్లాసు నవ్వు ప్రదర్శించాడు. ఆ భావకవిత్వం అర్థంగాక సురేష్ ముఖమెత్తిచూచాడు. అచలాదేవి అక్కడే ఉంది. తండ్రికేసి జిజ్ఞాసా దృష్టిని చూస్తోంది? ఆయనగారు ఒకసారి కూతురుకేసి, మళ్ళీ సురేష్‌కేసి చూచి అన్నాడు. "నేనేమీ నారికేళపాకంలో మాటాడలేదు. నా భావం ఏమంటే — నేనీయిల్లు నాతో పట్టుకుపోనుగదా! ఇది వేలం అయిపోతే మీరే గృహంలేని వాళ్ళు ఔతారు. పోకండా నిలిస్తే అది మీకే ఉంటుంది" అని పలికి మందహాసం చేశాడు.

వాళ్ళిద్దరి చూపులూ కలిశాయి. ఇద్దరి ముఖాలూ తెల్లబడి పోయాయి.

రెండుగ్లాసులు కోకో త్రాగినతర్వాత అర్జంటు ఉత్తర మొకటి రాయాలని జ్ఞాపకంవచ్చి — "ఇవాళ నిన్నిక్కడ భోజనానికి ఉండమని బలవంతంచేసి చాల కష్టం కలిగించాను. రేపుకూడా మధ్యాహ్నపు భోజ

నానికి ఇక్కడికే రావాలిసుమీ!" — అని ఆహ్వానించి కేదారబాబు పడమటివేపు ద్వారం తెరచుకుని తన గదిలోకి వెళ్ళాడు.

తెరచిన ద్వారంలోనుంచి అస్తోన్ముఖుడైన సూర్యుని సంధ్యారుణ కాంతి కిరణాలు కొన్ని సురేశ్ మీద పడ్డాయి. పక్కకుతిరిగి చూచాడు, అచలాదేవి తనవైపే తదేక దృష్టితో చూస్తోంది. అతడు చూపులు నేలకు దించుకున్నాడు. రెండునిమిషాల తర్వాత గోడ గడియారం గంటలు కొట్టింది. అంతకు తప్పితే ఆ గదిలో చాలసేపటివరకూ చీమ చిటుక్కు మనలేదు.



చివరకు సురేశ్ బాబే గదిలోని నిశ్శబ్దాన్ని భంగం చేశాడు. "తొందరపాటున గీటు దాటాను" అంటూ అచలాదేవి పలకలేదు.

"బహుశః నీకు నేను రాక్షసునిలా కనిపిస్తున్నాను కాబోలు. ఒంటరిగా నా సమీపానికి వచ్చి కూచోటానికి నీకు భయంగా ఉందా?" అంటూ సురేశ్ నవ్వాడు. అచల అప్పటికీ వంచిన తల యెత్తలేదు. ఆ తెచ్చిపెట్టుకున్న నవ్వు అతని లజ్జా వికృత వదనానికి అవమానకరంగా బయట పడింది.

మళ్ళీ కాసేపటివరకూ గదిలో అంతా నిశ్శబ్దమే - గోడ గడియారపు టిక్ టిక్ మోత తప్ప. ఆ నీరవ నిశ్శబ్దం దుస్సహంకాగా సురేశ్ తిన్నగా తన్ను తాను సంబాళించుకుని పెదవి విప్పాడు.-

"అయిపోయిన దాన్ని పురస్కరించుకుని ఒకర్ని ఒకరు చూచుకోలేక పోతున్నాం. సాయంకాలమైంది. నేనిక వెడతాను - కాని రెండు మాటలడుగుతాను. జవాబు చెబుతావా?"

అచల తలెత్తి చూచింది. ఆ కన్నుల్లో వ్యథిత హృదయం సూచిత మౌతున్నది. "అడగండి" అన్నది.

సురేశ్ గొంతు సవరించుకున్నాడు. మీ నాన్నగారి ఋణవ్యవహారాల పరిష్కారాల నిమిత్తం రేపు బెల్లుండిలో, మరొకసారి ఇక్కడికి వస్తాను. కాని నీతో వచ్చి మాట్లాడే అవకాశం చిక్కదేమో! మనల్ని గురించి మీ నాన్నగారి మాటల అభిప్రాయం ఏమిటి? నీకు తెలిసిందా?"

"ఆయన నాతో స్పష్టంగా ఏమీ చెప్పలేదు"

"నాతోనూ చెప్పలేదు. అయినా నేను అనుకోటం ఏమిటంటే - ఆయన నన్నే ...కాని నీ కంగీకారం కాదనుకుంటానే!"

"కాదు"

"ఎప్పటికీ"?

"ఊహుం ఎప్పటికీకాదు" - అన్నదామె నేలచూస్తూ.

"మహిమబాబు ఆశతీరిన తర్వాతనైనా?"

"వాకి ఆశ నా కెప్పుడూ లేదు". ఆమె స్వరం కంపించనేలేదు.

"కొంచెం కూడాలేదా?"

అచల ముఖమెత్తకుండానే ఇందాకలాగే దృఢంగా చెప్పింది - "కొంచెంకూడా లేదు"

సురేశ్ సోఫాలో కూలబడి నిట్టూర్పు విడిచాడు. "అమ్మయ్య! అయితే ఆవిషయం ఒక రకంగా తేలిపోయినట్టే" అని సరిగా కూచుని - "ఇకపోతే, మీ నాన్నగారికి కావలసిన సొమ్ము ఎలా ఒనగూడుతుందా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు.

అచలాదేవి సంకోచిస్తూ అడిగింది- "అయితే మీరు ఇవ్వలేరా?"

"ఇవ్వలేకపోవటమేం?" - అంటూ- సురేశ్ తీక్షణవ్యగ్రదృష్టి ప్రసారించాడు. ఆచూపు సహించలేక అచల మళ్ళీ తలవంచుకుంది. ఆమె ఏమంటుందోనని క్షణసేపు ఎదురుచూచి సురేశ్ ఊరికనే నవ్వాడు. ఆ నవ్వులో ఆనందం లేదు: అది కృత్రిమంగాకూడా కనిపించలేదు. అన్నాడు - మనకు పరిచయం ఏర్పడినప్పటినుంచీ నా ప్రవర్తన యేమీ బాగుండలేదు. ఆసంగతి నాకూ తెలుసును. కాని నేను మరీఅంత నీచుణ్ని మాత్రంకాదు. ఇంతడబ్బు మీనాన్నకు లంచంకింద ఇస్తున్నాననుకోకు. ఇబ్బందిలో ఉన్నాడు గనుక సహాయం చేసినట్టుగాఉంటుందని ఇస్తున్నాను. ఈ విషయంలోమనం ఇంకాకొంతమాట్లాడాలి"

"చెప్పండి"

"దేవునిదయవల్ల నాకు ధనంకావలసినంత ఉంది. కాని నాకే నాడూ ధనమంటే ఆపేక్షలేదు. నాలుగువేల రూపాయలివ్వటం నాకు కష్టమైనపనికాదు. నీసౌఖ్యానికి వినియోగపడేట్టయితే ఇంకా ఎక్కువే పట్టుకొచ్చి ఇస్తాను. మీనాన్నగారు ఆసొమ్మును మళ్ళీనాకు చెల్లించవల

సిన అవసరమూ ఉండదు ఓకరకంగా చెల్లించినట్లే భావిస్తాను. తెలిసింది కదూ!"

"ఔను" - అంది అచలాదేవి తలఊపి అస్ఫుటంగా.

"విషయం ఇంకా విశదంగా చెబుతాను. మరోకలా అనుకోకు. ఆయన కిప్పుడు సొమ్ము చాల అవసరమని తెలుస్తూనే ఉంది. ఇంక సొమ్ము అప్పుపుచ్చుకుని ఈ ముసలితనంలో మళ్ళీ తీర్చగల శక్తి ఆయనకు లేదన్నమాట వాస్తవమే. ఆయనతో నాకేమీ అవసరం లేదు నిజానికి. కాని - సరే, ఆ సహాయం నేను సులభంగా చేస్తాను. ఎల్లుండిలోగా నీ మనోభావాలు ఆయనకు చెప్పివెయ్యి. ఏం? అలా చేస్తావుకదూ!"

అచలాదేవి నేలచూపు చూస్తూ అలాగే కూచుండి పోయింది. సురేశ్ మళ్ళీ ఇలా అన్నాడు - "ధనలోభంలో పడకుండా నువ్వు అంగీకరించకనే పోయేట్టయితే నాకు నీమీద శ్రద్ధాభక్తులు ఇనుమడిస్తాయి, అంగీకరించావా - నేనే వెనక్కు జారిపోతానేమో! ఏమైనా జరగవచ్చు" అని లేచి నిల్చున్నాడు. మందహాసం చేసి మళ్ళీ అన్నాడు - "ఇంకా నేను చెప్పవలసిందేమీ లేదు. వెళ్ళేముందు నా ఒక్క ప్రార్థన నువ్వు మన్నించాలి. నాదోషాలు, అపరాధాలు జ్ఞాపకం పెట్టుకోకు. నమస్కారం? నాకావించిన దుష్ప్రవర్తన అంతా మూటగట్టుకుని వెడుతున్నాను. అయినా నిజానికి నేనంత పిశాచతుల్యుణ్ణి కాదు. సరే కానీ, నువ్వు నన్ను విశ్వసించ లేకపోయి నప్పుడు నేనెంత చెబితేమాత్రం ఏం లాభం?"—అని చేతులెత్తి నమస్కారం చెప్పి గబగబా బైటికి వెళ్ళిపోయాడు.

మెట్లు దిగిపోతున్న అతని చెప్పులచప్పుడు అచల విన్నది. ఆ తరువాత కారణమేమీ లేకపోయినా ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

అప్పుడే కేదారబాబు గదిలోకి వచ్చాడు 'సురేశ్!' అంటూ.

అచల తొందరగా కన్నీళ్ళు తుడిచేసుకుంది. "ఇప్పుడే వెళ్ళిపోయారు" అని చెప్పింది.

కేదారబాబు ఆశ్చర్యపడ్డాడు. "నాతో చెప్పకుండానే వెళ్ళిపోయాడా? రేపు కూడా భోజనం ఇక్కడే నని జ్ఞాపకం చేశావా?"

అచల లజ్జితయై "నాకాసంగతి జ్ఞాపకం లేదు నాన్నా" అన్నది.

ఖర్చుల్లో కుత్తుకబంటి చిక్కుకొని, నానాయిబ్బందులు పడుతూ అసత్యము, క్షుద్రములయిన మార్గాన్ని అనుసరిస్తూన్న తండ్రిగారివ్యవహారానికి ఆమెహృదయం విదీర్ణమైంది. కానిఎదురుబడి జవాబుచెప్పి ఆయన అకారణకోపాన్ని రెచ్చగొట్ట ఇష్టంలేక మాటాడకండా ఊరుకుంది. కూతురుతనతప్పు తాను తెలుసుకుని పశ్చాత్తాప పడుతోందని ముసలాయన భావించి సంతోషించాడు

బేహారావచ్చి దీపం వెలిగించి వెళ్ళిపోయాడు. కేదారబాబుప్రేమగా కూతుర్ని మందలింప నారంభించాడు - "మహిమబాబు విషయంలో కూడా నీవుఎన్నడూ ఏసంగతీ అడిగి తెలుసుకున్నావుకాదు. పోనీలే, అదిమంచిదే అయింది. భగవంతుడు ఏదిచేసినామనమంచికేచేస్తుంటాడుకాని సురేశ్ బాబు విషయంలో మాత్రం నీ ముభావం పనికిరాదు సుమీ. తెలుసుకోలేవూ - భగవంతుడే అతన్ని చెయిపట్టుకుని మన యింటికి తీసుకు వచ్చాడు."

"సురేశ్ బాబు దగ్గిరనువ్వు అప్పు తీసుకోవాలనుకుంటున్నావా నాన్నా!"

"జ్ఞాపకం లేదా? అరె!" అంటూ కేదారబాబు చేరువనేకుర్చీలో నిశ్చేష్టుడై కూలబడ్డాడు. అచలాదేవి సంకోచంగా మాటాడ్డం చూస్తే ఆయన కేదో అనుమానంగానే ఉంది. కాని ఆసందె చీకటిలో ఆమె ముఖలక్షణాలను పరీక్షించేందుకు వీల్లేకపోయింది. ఆయన కేమీ స్థాయి చిక్కలేదు. "ఈవృద్ధాప్యంలో ఏ పనీ స్వయంగా చేసుకోలేకపోతున్నాను. ఏదో ఒక పొరపాటు వస్తూనేఉంది. ఇప్పుడొక చీటీరాసి బేహారాను పంపిస్తాను. సురేశ్ ఏ పేటలో ఉంటున్నాడో చెప్పు"— అంటూ కూచున్నవాడు లేచి నిల్చున్నాడు.

"నాకు తెలీదునాన్నా!"

"అదీ తెలీదు? అరె;" - అటూ విస్తుపోయి మళ్ళీకుర్చీలో కూలబడ్డాడు. మళ్ళీవెంటనే లేచినిల్చుని - "అమ్మాయీ'! నీచేతులూ కాళ్ళూ నువ్వే తెగగోసుకోవాలనుకుంటే కోసుకో; నేనడ్డగించను. అడగ్గానే అంతసొమ్ము ఇచ్చివెయ్యటానికి సిద్ధంగాఉన్నవాడు ఎలాంటి ఉత్తముడో గ్రహించుకోవాలి. పెద్దదానివౌతున్నకొద్దీ ఏంలాభం -" అంటూ ఒకపెద్దనిట్టూర్పు విడిచాడు.

కేదారబాబు భగవద్భక్తి ఆ మాటతో విచలితమైంది. కూతురికేసి చూస్తూ అన్నాడు - "ఔను - కాదుగాని - అప్పంటే అప్పుకాదు. నీకు తెలియటంలేదుటే అమ్మా!- సురేశ్ ఎంతమంచివాడు! ఈ ప్రపంచంలో అలాంటివాడు లక్షమందిలో ఒకడు ఉంటాడేమో! ఈ యిల్లు మనకుటుంబ ఖర్చుల క్రింద వేలమై పోవటం అతని కిష్టంలేదు. ఉంటే మీకే ఉంటుందా మరేమన్నానా? నేనింకా ఎన్నాళ్ళు బ్రతుకుతాను? తెలిసిందా అమ్మా!"

అచల మాటాడలేదు. ముసలాయన ఉత్సాహితుడై ఇంకా ఇలా చెప్పాడు - "నేను ఏ విషయమైనా కుండ బ్రద్దలు కొట్టి చెప్పేశేవాడినని నీకు తెలుసు. మనసులో ఒకటి, పైకి చెప్పేది ఒకటి - నాకు చేతకాదు, అందుచేత గుట్టుమట్టులన్నీ తెలిసిపోయాక ఇంకా నాకూతుర్ని మహిమ బాబుకు ఇచ్చేమాట కల్ల - అని సాపుగా చెప్పేశాను. సురేశ్ బాబుకూడా అందుకు తల ఊపాడు. నీకూ మహిమబాబుకూ వివాహం రాబోతున్నదని చాలమందికి తెలిసిపోయింది. కాబట్టి ఆ సంబంధం వదలుకోవటంతో మాత్రమే ఊరుకోకుండా మరొక సంబంధం వెంటనే కుదుర్చుకోవలసి ఉందనికూడా చెప్పాను. లేకపోతే సమాజంలో ముఖమెత్తుకుని తిరగ గలమా? నువ్వు ఏమైనా చెప్పు. సురేశ్ మంచివరుడు. అతడు మనకు దొరికి నందుకు మంగళమయుడైన భగవానునికి తడవ తడవకూ నమస్కరిస్తున్నాను."

తండ్రిగారి నమస్క్రియ నిర్విఘ్నంగా కొనసాగిన మీదట అచలా దేవి మెల్లగా అడిగింది- "ఆయన దగ్గిర ఇంతడబ్బు పుచ్చుకోకుండా పని గడవదా నాన్నా!"

"గడవదా అంటే ఏమిటి నీ ఉద్దేశం?"

"మరి అంతడబ్బు మళ్ళీ ఎలా తీర్చగలం?"

"మళ్ళీ తీర్చాలని సురేశ్ ఏమైనా-"సంశయంలో వేగిపోతూన్న. ముసలాయన వాక్యం పూర్తి చెయ్యలేకపోయాడు. ముఖం వాలిపోయింది అదిచూచి అచల చాల నొచ్చుకుంది. "ఆయన ఎల్లుండి డబ్బు తెచ్చిఇస్తానని చెప్పి వెళ్ళారు" అని చెప్పేసింది.

"మరి అప్పు తీర్చాలన్నసంగతి-"

"ఎబ్బే, ఆ సంగతి ఆయన ఎత్తనేలేదు. అసలాయనకు ఆ అనుమానమే ఉన్నట్టులేదు."

"అమ్మయ్య!"—అంటూ ఆయన నిశ్చింతా సూచకంగా నిట్టూర్పు విడిచి, ఆనందపారవశ్యంలో, అరమోడ్పు కన్నులతో, రెండుకాళ్ళూ ఎత్తి టేబిల్ మీద చాచి పడుకున్నాడు. ఆయన శరీరమంతా హర్షపులకాంకితమైంది. కాసేపు అలాగే పడుకుని, చివరకు కాళ్ళు కిందికి దించి ఉద్దీప్తస్వరాన అన్నాడు—"ఒక్కసారి ఆలోచించి చూడు అమ్మాయి! ఏమేమో జరిగి పోతూంది. ఇందులో ఆ సర్వశక్తిమయుని లీల నీకు గోచరం కావటం లేదూ?"

అచల మాటాడలేదు. తండ్రివేపు అలాగే చూస్తూ ఉంది. ఆయన ప్రత్యుత్తరం అపేక్షించకండానే తనధోరణి తాను సాగించాడు—"చూస్తూ ఉన్నాను గదా - ఇదంతా భగవంతుని కృప ఏం చెప్పను అమ్మాయి! రెండు సంవత్సరాల నించీ నేను ఒక్కనాడుకూడా కంటినిండా నిద్ర పోలేదు. దైవాన్నే ప్రార్థిస్తూవచ్చాను. చివరకు ఈనాడు సురేశ్ కనిపించే సరికి - అతడు పూర్వజన్మలో నా కుమారుడే నని గుండెలో వినిపించింది"

అచల పైకేమీ మాటాటలేదు. తండ్రిగారి గార్హస్థ్యపు టిబ్బందులు ఆమెకు తెలియకపోలేదు. ఎలాగైతేనేమి రెండు సంవత్సరాల ఎడతెగని భగవత్ప్రార్థనవల్ల నేటికి తన కష్టాలు ఈడేరినట్లు ఆయన భావిస్తున్నాడు. కాని ఆమె సమస్యమాత్రం హఠాత్తుగా, అత్యంత జటిలమై కూచుంది. సురేశ్ బాబు దగ్గిర డబ్బుపుచ్చుకునే విషయంలో తాను కావించుకున్న నిర్ణయాన్ని వదులుకోవలసి వచ్చేట్లు ఉంది. తండ్రికి కష్టం కలిగించే మార్గాన్ని తాను అవలంబించలేదు. ఏమైనాగానీ- ఆయన చేతిలో డబ్బుపడవలసిందే.

సాయంత్రపు ప్రార్థన చేసుకునేందు కని ఆయన లేచి వెళ్ళాడు. నాటి సంఘటనలన్నీ ఆద్యంతం నెమరు వేసుకుంటూ అచల అక్కడే దిగబడిపోయింది.

ఇద్దరు మిత్రులు రెండుదారుల వచ్చి ఈనాడు ఆమె జీవన సంధిగ్ధస్థలాన నిల్చారు. అందులో ఒకర్ని ఇప్పుడు స్వస్తి చెప్పి పంపించివెయ్యవలసిన అగత్యం ఏర్పడింది. కాని ఎవర్ని పొమ్మనటం? గాంభీర్యము, ఏదో కర్తవ్యచింత, నిరుద్వేగము, శాంతి శోభిస్తూ ఉండే మహిమబాబు ముఖబింబం తలపుకు వచ్చి ఆమె కన్నులు చెమ్మగిల్లినవి. దుఃఖం పొర్లి

వచ్చింది. ఇన్నిరోజుల నించీ వస్తూ పోతూ ఉన్నాడు; నిర్దుష్టమైనది అతని ప్రవర్తన. అయినా వెళ్ళిపొమ్మంటే కిమ్మనకండా తన దారిన తాను వెడతాడు. మళ్ళీ ఇంకెప్పుడూ ఈ జీవితంలో పొరపాటున నైనా అడ్డంరాడు. అలా తన్ను విడిచి శాశ్వతంగా విడిచిపోవలసిన నాడు కూడా అతని సహజగాంభీర్యం చలించదు, ఎవరినీ దూషించడు, ఆఖరికి కారణం కూడా అడగడు. గూఢవిస్మయం, తీవ్రవేదన అస్పష్టరేఖామాత్రంగా అతని ముఖంలో కనిపించవచ్చును. అంతకుమించి అతనిలో పెద్దమార్పేమీ పైకి కనిపించదు. మరికొన్నాళ్ళకు అచలా - సురేశ్‌లకు వివాహం జరిగిందని వింటాడు. అప్పుడు బహుశః ఒక దీర్ఘనిశ్వాసం విడిచి ఊరుకుంటాడు. లేదా ఒక చిరునవ్వు నవ్వుకొని తనపనిలో తాను నిమగ్నుడై పోతాడు.

సర్వశూన్యంగా ఉన్న ఆగదిలో కూచుని అచలాదేవి భావనా ప్రపంచాన్ని సృష్టించుకుంటోంది. లజ్జ, వ్యథ పెల్లుబికి ఆమె ముఖకాంతిని ఆహరించుకున్నవి.

5

పదిపన్నెండు రోజులుగడిచాయి. కేదారబాబు ముఖానికి యౌవ్వనంలోకూడా లేని స్ఫూర్తివచ్చింది. నాటిసాయంత్రం సినిమానుంచి తిరిగి వస్తూ గోలదిగ్గివీధిలో బండిఆపించి - "సురేశ్! నేనిక్కడ దిగికాలి నడకనే సమాజానికి వెడతాను. మీరిద్దరూ ఇంటికిపదండి" - అనిచెప్పి కేదారబాబు బండిదిగి చేతికర్ర ఊగిస్తూ తొందరగా నడచి వెళ్ళాడు.

"మీనాన్నగారు మంచిఆరోగ్యంగా ఉంటున్నారే ఈమధ్య" అన్నాడుసురేశ్ అచలతో

'తమదయవల్ల'

సురేశ్ అచలాదేవి దక్షిణ హస్తాన్ని తనచేతుల్లోకి తీసుకున్నాడు. "నువ్వు ఎల్లప్పుడూ అదేమాట అంటూ ఉంటావు. నాకది కటువుగా వినిపిస్తున్నది. నన్ను వేదన పెట్టటమేనా నీ ఉద్దేశం?"

అచల విషాదసూచకంగా మందహాసం చేసింది. "మీ అపార కృపాబుద్ధిని నే నెక్కడ మరచిపోతానో అని మాటి మాటికి జ్ఞాపకం చేసుకుంటూ ఉంటాను. మీకు వేదన కలిగించటం నా ఉద్దేశం కాదు."

సురేశ్ ఆమె హస్తాన్ని మృదువుగా నొక్కుతూ "తద్వారా నే నాకు వేదన తెచ్చిపోయి గుండెగాయ పడుతున్నది మరి!" - అన్నాడు.

"ఎందుకని?"

"కేవలం ఈ నా కృపాబుద్ధిని జ్ఞాపకంచేసుకుంటూనే నువ్వు నన్ను మన్నిస్తున్నావన్నమాట! అంతకు మించి మరేదీ నీ వద్ద లేదన్నమాట! అంతేనా? విశదంగా చెప్పు"

"చెప్పకపోతే?"

"ఇష్టం లేకపోతే చెప్పకు. 'మీరు, మీరు' అనకపోతే 'నువ్వు' అనినన్ను సంబోధించలేవు?"

అచలాదేవి ముఖం నల్లబారింది. తలవంచుకుని మెల్లిగా అందీ—
"ఎప్పటికైనా అలాగే అనవలసిన రోజు రాకపోదని మీకూ తెలుసుగా!'

ఆమె నల్లబారిన ముఖంచూచి సురేశ్ ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు. "అటువంటప్పుడు రెండురోజులు ముందునించే అలాపిలవటం ఆరంభించ కూడదు?"

అచలజవాబు చెప్పలేదు. వీధికేసి చూస్తూకూచుంది. ఒక నిమిషం సేపు నిస్తబ్ధుడైఉండి హఠాత్తుగా- "మహిమకు సర్వం తెలిసి పోయిందేమో అని నావుద్దేశం"- అన్నాడు.

అచల ఉలికిపడి ముఖం తిప్పింది. సురేశ్ చేతిలో ఉన్న తన హస్తాన్ని విడిపించుకుని- "మీకెలా తెలుసు?"- అని అడిగింది.

ఆమె అంతకుతూహలం ప్రకటించటం అతన్ని కత్తిబెట్టి పొడిచి నట్లయింది. అన్నాడు- "లేకపోతే ఇన్నాళ్ళయినా రాకుండా ఉంటాడా? పదిహేను పదహారు రోజులు కాలేదు?"

అచల తల ఊపుతూ - "ఇవాళతోకూడా పందొమ్మిది రోజులు! అయితే నాన్నగారు వారికేదైనా ఉత్తరంగాని రాశారాయేమిటి? మీకు తెలుసా?"

"ఊహుఁ. నాకేం తెలీదు" అన్నాడు టూకీగా.

"వారు స్వగ్రామంనించి తిరిగివచ్చింది,- లేందీ, మీకు తెలుసా?"

"ఊహుఁ. అదికూడా నాకు తెలీదు"

అచలాదేవి మళ్ళీవీధివైపు ముఖంపెట్టి మృదువుగా పలికింది. - "అయితే వారిచిరునామా తెలుసుకుని, సర్వం తెలియజేస్తూ నాన్నగారొక

ఉత్తరం రాయటం మంచిది. ఎప్పుడైనా వారు అకస్మాత్తుగా ఇక్కడికి వచ్చేస్తారేమో!"

మరికాసేపటివరకూ ఎవరూ మాటాడలేదు. చివరకు ఆమె హస్తాన్ని మళ్ళీ తనచేతిలోకి తీసుకుని మెల్లిగా అన్నాడు - "అచలా! ఇంతకాలానికైనా నీవు నేనంటే రవంతకూడా ప్రేమ కలుగదేమోనని ఇంతవరకు నేననుభవించే దుఃఖం వర్ణించలేను. రూపాయలు పెట్టి నిన్ను నేను కొనుక్కున్నట్టుగా నువ్వెప్పుడూ భావిస్తున్నావు. నా దోషం -"

అచలాదేవి అర్ధోక్తిలో అడ్డుపడి చెప్పింది. - "మీరెప్పుడూ అలా అనకండి. మీమీద నేను దోషం ఆరోపించలేను." మరికాసేపాగి ఆమె మళ్ళీ ఇలా అన్నది - "ధర్మపత్ని స్థానం అందరికీ తెలిసినదే. కాని దురదృష్టం వల్లనే మీ కోరిక నెరవేరలేదు. తండ్రిగారి ఆజ్ఞయైనా ఉల్లంఘించలేనేమో గాని - మీ పట్ల అశ్రద్ధ చూపించానంటే మాత్రం నాకు నరకంలో కూడా స్థానం దొరకదు."

ప్రతిచిన్న విషయానికీ సురేశ్ హృదయం కరిగిపోతుంది. ఆమె ప్రియవాక్యాలకు అతని కళ్ళు చెమ్మగిలాయి. ఆమె చేతులతోనే తన కన్నీళ్ళను స్వయంగా తుడుచుకున్నాడు. "ఈ అన్యాయాన్ని, ఈ అపరాధాన్ని అర్థం చేసుకోలేననుకోకు. నేను పిరికివాణ్ణి. ఈ బాధను మహిమ అయితే సహించగలను. నాకు మాత్రం గుండె పగిలిపోతుంది." అంటూ ఏదో బాధను అపుకుంటున్నవాడులా కాసేపు ఆగి మళ్ళీ గద్గదస్వరాన అన్నాడు. "నువ్వు నా దానివి కాదనీ, మరెంకెవరి సొత్తువోననీ - ఆ ఆలోచనే సహించలేక పోతున్నాను. నువ్వు నాకు దక్కవేమో నని అనుమానం కలిగిందంటే నా ప్రాణం పాతాళానికి కుంగిపోతున్నట్టుగా ఉంటుంది."

అప్పుడే రోడ్డు పక్కన మునిసిపాలిటీ దీపాలు వెలిగాయి. బండి నారసంబాలోనికి తిరిగింది. పక్కనున్న దీపపుకాంతి సురేశ్ ముఖంమీద పడ్డది. అతని కన్నీటిబిందువులు ఆ వెలుగులో మెరిశాయి. అచలాదేవి చూచింది. ఆక్షణాన ఆమె హృదయంలో జాలి పొంగింది. ముందుకు వంగి స్వయంగా అతని కన్నీళ్ళు తుడిచి మృదువుగా అన్నది - "నేనెన్నడూ నాన్నగారి ఆజ్ఞకు విరుద్ధంగా ప్రవర్తించను. ఆయన నన్ను మీ చేతిలో పెట్టాడుగా!"

సురేశ్ ఆమె హస్తాన్ని ఆప్యాయంగా అనేకసార్లు ముద్దాడాడు. "ఇక్కడే నాకు అపూర్వమైన పరిచయం [illegible] నాకెవరూ అక్కర లేదు. కాని ఇంతవరకు [illegible] నాకు [illegible] నన్ను నువ్వు [illegible] సుమా!"

[illegible] ఆగింది. [illegible] సురేశ్ [illegible] - అతని చేయి [illegible] ఇద్దరివైపు [illegible] మహిమబాబు ప్రత్యక్షమైనాడు అతన్ని చూసి ఇద్దరూ నిలువునా కొయ్యబారి పోయ్యారు.

మరుక్షణమే అచలాదేవి [illegible] ఒకవిధమైన [illegible] అయింది. సురేశ్ చేతుల్లో ఉన్న తన చెయ్యి లాక్కుని వెనుకగా నిలబడ్డది.

మహిమబాబు ఆశ్చర్య సముద్రంలో మునిగిపోయాడు. "సురేశ్ నువ్వు ఇక్కడా!"

మొదట సురేశ్ [illegible] మాటే రాలేదు. గొంతు ఎండిపోయి [illegible]. ప్రయత్నపూర్వకంగా పెదవుల మీదికి అల్పహాసం తెచ్చుకొని - [illegible]!

మహిమ్! మళ్ళీ కలవనే లేవనుకున్నాం! సరేగాని - ఎప్పుడు వచ్చావు? ఏమిటి కథ! పద, పైకి పోదాం" అంటూ సమీపించి [illegible] "[illegible]. [illegible] వెళ్ళాం. వస్తూ వస్తూ ఈమె [illegible] వెళ్ళాను. ఈమెను ఇంటికి దిగ [illegible] నా దృష్టి ఈవీధ వాడిమీద పడింది. అది ఒకందుకు మంచి గానే పరిణమించింది. లేకపోతే నువ్వు కనిపించేవాడివి కాదుగా! చెప్పవేం? ఇన్నాళ్ళనించీ స్వగ్రామంలో కూచుని ఏం చేస్తున్నట్లు?"

"పనిఉంది". ఆశ్చర్యంలో మునిగివున్న మహిమబాబుకు అచలా దేవికి నమస్కరించాలనికూడా జ్ఞాపకం రాలేదు.

సురేశ్ అతని వీపుమీద చరుస్తూ - "మొత్తానికి ఘటికుడివిలెద్దూ. నువ్వు ఏమైపోయావా అని మేమంతా గుండెలు పగిలేచస్తున్నాం ఇక్కడ. ఒక్క ఉత్తరమైనా రాశావుకాదు - నిల్చున్నావేం? పైకిపోదాం పద" అంటూ చెయిపట్టుకుని మహిమ్‌ను పైకితీసుకు పోయాడు. తీరాముగ్గురు గదిలోకి వెళ్ళి ఆసీను లయాక సురేశ్‌బాబు అస్వాభావిక వాచాలత ఆగి పోయింది. అకస్మాత్తుగా. ఆచటి దీపకాంతిలో అతని ముఖం మరీ తెల్ల

పాలించి. రెండునిమిషాలవరకు ఎవరూ పలకలేదు. సుహాస్‌బాబు ఒకసారి మిత్రునివైపు, మళ్ళీ అచలకేసి సూక్ష్మదృక్కులు బరపి—"అంతా బాగున్నట్లేనా?"—అని ఎండిపోయిన కంఠాన ప్రశ్నించాడు.

అచల 'ఔ'నన్నట్టుగా తలఊపింది. నోరు విప్పలేదు. ముఖమెత్తి అతనికేసి చూడనూ లేదు.

"నేను ఆశ్చర్యపోయాను: సురేశ్‌కూ మీకూ ఇంత పరిచయం ఎలా అయిందీ అని."

"మీరు నాన్నగారి నాలుగువేలరూపాయల అప్పులు తీర్చారు"— అన్నది అచల. ప్రాణాలు అరచేత పెట్టుకుని మాట్లాడినట్టుగా మాట్లాడింది ఆ నాలుగు మాటలూ.

సుహాస్ ఆమె ముఖలక్షణాలను చూచాడు. "తరువాత?" అని మాత్రం ప్రశ్నార్థకంగా అన్నాడు.

"తరువాత సంగతి మీరు నాన్నగారిని అడిగి తెలుసుకోవల సిందే"—అని పక్కకి గబగబా లేచి వెళ్ళిపోయింది.

సుహాస్‌బాబు నిర్ఘాంతపోయి అలాగే కూర్చుండి పోయాడు. చివరకు మిత్రునివైపు తిరిగి అడిగాడు — "అసలు సంగతేమిటి సురేశ్ బాబూ!"

సురేశ్‌బాబు ఔద్ధత్యం చూపుతూ జవాబు చెప్పాడు.—"నిజమన్తే నాకున్నా ప్రాణమంతా డబ్బుమీదే ఉండదు. ఎవరైనా పెద్దమనిషి ఆపదలో ఉండి అడిగితే ఇచ్చేస్తాను. అంతే విషయం. అంతకన్నా వేరేముంది? ఆయన అప్పు తీర్చలేకపోతాడూ—నాకేం నష్టం ఏమీ లేదు కదా అనుకుంటాను, ఊరుకుంటాను. నేను 'నోటి'నే సని ఎప్పుడైనా అన్నట్లయితే...ఒకసారికాదు, వందసార్లు అనను; నాకేం పనిలేదు."

మిత్రుని అసందర్భ ప్రసంగానికీ, మాటలపై లక్ష్యానికీ సుహాస్ మూర్ఖుడిలాగా గుడ్లు ఒప్పచెప్పి చూస్తున్నాడు. చివరకన్నాడు—"నాకేమీ పాలుపోవటంలేదు. హఠాత్తుగా నిన్ను 'నోటి?' అని నేనేం అంటాను. సురేశ్! దయవుంచి విశదంగా చెబుదూ, నువ్వు చెప్పకపోతే నాకేం తెలుస్తుంది?"

"ఏమి చెప్పమన్నావు? చెప్పేందుకు ఏ ముందని" — అన్నాడు సురేశ్ వెనుకటిలాగే కోపంగా.

“నేను మూర్ఖంగా ప్రశ్నిస్తున్నానని నవ్వుకోకండి. అన్నట్లుగా నువ్వు పెరిగిన వేగం. కాని ఈ లాగా యింత గొప్ప పరిచయం ఎలా ఏర్పడిందో ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన నాకు ఉన్నదని నాయనగారైనా మహా పండితులు ఇవ్వగలిగిన వైరాగ్యం నీలో ఎక్కడినుంచి వచ్చిందో ఈ విషయాలు తెలిపితే కృతజ్ఞుడనై ఉంటాను.”

“ఏం? అలా ఎందుకు అడుగుతున్నావు? అయినా చాలా శ్రద్ధగా నేను కూర్చోటానికి ఇది సమయం కాదు. నేను వెళ్ళాలి. అంతగా కావాలి అనుకుంటే ఆ ప్రశ్నలన్నింటికీ అంతా సరి సమాధానాల కోసం ఇవ్వాల్సివుంటుంది ఎదురు చూస్తూ ఉంటాను.”

“అయితే సరే” - అని మహిమబాబు లేచాడు. “తెలుసుకోవాలన్న కుతూహలం చాలా ఉంది. కాని ఇప్పుడు ఇక్కడ ఆయన కోసం ఎదురుచూస్తూ కూర్చోటానికి వీల్లేదు. వస్తానన్నాను, వెళతాను.”

సురేశ్ స్తబ్ధంగా కూర్చుని ఉన్నాడు. ఏమీ మాట్లాడలేదు.

మహిమ్ ప్రాంగణంలోకి వచ్చాడు. ప్రక్కగా స్తంభంలాగా నిల్చుని అతని కేసే చూస్తూ నిల్చుని ఉంది అచలాదేవి. మహిమ్ ఆమెను చూశాడు. ఆమె దగ్గరకు పోయి పలకరించాలనిపించలేదు. గబగబా మెట్లుదిగి దాటిపోయాడు.

౧౦

ఏవో కొన్ని అత్యవసరమైన మందులు కొనుక్కో పోదామని మహిమబాబు కలకత్తా వచ్చాడు. కనుక ఆ రాత్రికే తిరిగి స్వగ్రామం వెళ్ళిపోయాడు. సురేశ్ మర్నాడు వెళ్ళి బసలో అడిగాడు. మహిమబాబు అక్కడ కనబడలేదని తెలిసింది. నాలుగైదు రోజుల తరువాత కేదారబాబు ఇంట్లో అతన్ని గురించే చర్చ జరిగింది. ఈమధ్య ముసలాయనకు సినిమాలపిచ్చి జాస్తిఅయింది. ఆనాడుకూడా టికెట్లు తెచ్చిన తర్వాత సినిమాకు వెడదామనుకుంటున్నారు. వీధిలో సురేశ్‌బాబు బండీ ఆగింది. ఇంతలో అకస్మాత్తుగా మహిమబాబు అశుభ గ్రహంలా తయారైనాడు. వచ్చి దర్వాజా దగ్గర నిల్చిపోయాడు.

అంతా తలలెత్తి చూశారు. అందరి ముఖాల్లోనూ భావ పరివర్తన కనిపిస్తోంది.

కేదారబాబు యథాప్రకారం చిరునవ్వు నవ్వేసి- "ఏమోయ్ మహిమబాబూ! అంతా బాగున్నారా?"- అన్నాడు.

మహిమ నమస్కారంచేసి లోపలికివచ్చి కూర్చున్నాడు. స్వాగత ముఖంలో ఉన్నాననిపించే పలకరింపు తాపీగా అడిగితే- "అక్కడనైనా పనిచేయంటే ఉన్నాను"- అనిమాత్రం చెప్పాడు. సురేశ్ టేబిల్ మీద పడివున్న నాటివారపత్రిక అందుకొని చదువుతూ ప్రారంభించాడు. అచల అతని పక్కకుర్చీలోనే కూచునివుంది అయితే గాలిరావటంలేని కంటం అల్లికపని తప్పించుకోవాలని అందులో నిమగ్న అయివుంది. మహిమతో సంభాషణ సాగించవలసిన బాధ్యత కేవలం కేదారబాబు మీదపడింది.

ఇంతలో అచల బైటికిపోయి ఒకనిమిషంలో మళ్ళీవచ్చింది. ఆమె రాకతో పంకా ఊగటంకూడా ఆరంభమైంది. గాలిసోకి ఉత్సాహం వచ్చి- "చూశారండి! పంకాలాగేవాడికి ఎంతసేపటికి దయవచ్చిందో!" అన్నాడు కేదారబాబు

మహిమబాబు నుదుటిమీది చెమటచుక్కలు మెరుస్తూంటే సురేశ్ తీక్షణ-వక్రదృష్టిని చూస్తున్నాడు. అచల ఎందుకు వెళ్ళాలి?-పంకా లాగేవాడికి అకస్మాత్తుగా ఉత్సాహం ఎందుకు కలిగింది?-ఈరకమైన ఆలోచనలన్నీ అతని మస్తిష్కంలో మొనుపుల్లాగ పాకాయి. కేదార బాబుకు ఉత్సాహాన్ని ప్రసాదించిన ఆ పంకా గాలి అతని ఆవేశపు శక్తిని దహించి వేస్తున్నది. తొందరగా జేబులోనుంచి గడియారం బైటికి తీసి-"అయిదుగంటలైంది. ఇంకా ఆలస్యం చేస్తే లాభం లేదండి!"- అన్నాడు.

కేదారబాబు సంభాషణ కట్టిపెట్టి టీ తెమ్మని నౌకరుకు కేక వేశాడు. అతగాడు తత్సంబంధమైన సరంజామా అంతా తెచ్చిపెట్టాడు. అచల అల్లికపని మానివేసి రెండు గిన్నెల టీ కలిపి, ఒకటి తండ్రికి మరొకటి సురేశ్ కూ అందించింది.

"మరి నువు తాగవా అమ్మా!"- అని అడిగాడు కేదారబాబు.

"ఊహూ. ఇవాళ వేడి ఎక్కువగా ఉంది."- అన్నది అచల తల అడ్డంగా ఊపి

"అరె, మహిమబాబుకు ఇవ్వలేదేం? నువ్వొకటి తాగవేమిటి మహిమ బాబూ!"- అన్నాడు కేదారబాబు.

మహేష్ జవాబు చెప్పకముందే అచలపక్కకు తిరిగి అతనిముఖం చూస్తూ స్వాభావిక మృదుస్వరాన అన్నది- "పద్దులెంది చెప్పండి కావలసింది ఇవాళ. మీనటికీ తాగినక్కర్లేదు. ఇలాంటప్పుడు మీలాంటివారికి తెలీయ పడదు"

ఎవరో మాయామయంగా తేల్చుకొని [illegible] తప్పించి తనగుండెలోని [illegible] మహేష్ [illegible]. అతడేమీ మాట్లాడలేదు. అప్పటికే నిమ్మళంగా [illegible] చూస్తూ ఉండిపోయాడు.

"క్షేమంగా ఉంటాను. [illegible] వస్తాను"- అంటూ అతని సమ్మతంకోసం [illegible] వెళ్ళింది అచల. సురేశ్ అచల పక్కకు ముఖం పెట్టి కళ్ళుమూస్తున్నట్లుగా తేనీరు తాగుతున్నాడు. దాని రుచి-పచీ కనిపించటంలేదు. పైగా అది నాలుకమీద చేదు-చేదు లాడుతోంది.

తేనీరు తాగటం ముగించి, [illegible] కేదారిబాబు లేచాడు. అచల మధ్యాహ్నాంలో పూజని అల్లికపనిలో మునిగి ఉండటం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది. "ఇంకా అలా కూచుని ఏమిటా అల్లి కోటం? బయలు దేరి లేదేం?"

అచల తలెత్తి శాంతంగా జవాబు చెప్పింది- "నేను రాను నాన్నా!"

"రావా? అదేం?"

"రాను నాన్నా! ఇవాళ్టిక మీరు వెళ్ళిరండి. నాకు రావాలని పించటంలేదు"

సురేశ్ అభిమానం దెబ్బతిన్నది. అతనికి కోపంవచ్చింది. "పదండి కేదారిబాబూ! మనం వెళదాం. ఆమెకు ఒంట్లో బాగులేదు కాబోలు, బలవంతం చెయ్యటమెందుకు?"-అన్నాడు.

అతని ముఖంలో వ్యక్తమైన కోపాన్ని కేదారిబాబు గమనించాడు. తీక్షణ్ణ అడిగాడు- "సుస్తీగా ఉందా యేమిటి?"

"లేదు నాన్నా! ఎందుకు సుస్తీ? దిలాసాగానే ఉన్నాను"

మహేష్ వైపు వీపుపెట్టి నిల్చున్నాడు సురేశ్. అందుచేత అతని ముఖంలోని వైలక్షణ్యాన్ని గమనించలేకపోయాడు. "మనం వెళదాం

పదండి కేదార్‌బాబూ! ఆమెకు ఇంటివద్ద ఏమైనా పని ఉందేమో! బలవంతపెట్టి తీసుకు పోవటం దేనికి?"

"ఇంటివద్ద నీకు పని ఉందా?"—కోపంగానే అడిగాడు కేదార్‌బాబు.

"పనేమీ లేదు."

"మరి లేవగా. చెప్పినమాట వినవుకదా! మొండితనం నువ్వూ!—" అంటూ కేదార్‌బాబు పైకి లేచాడు.

ఆమె చేతిలోని పాలుఅన్నం జారిక్రింద పడిపోయింది. బిత్తర పోయి, సురేశ్ వైపు, తండ్రి వైపు గుడ్లప్పగించి చూచింది. చివరకు హఠాత్తుగా లేచి అక్కడ్నించి వెళ్ళిపోయింది.

సురేశ్ ముఖం నిష్ప్రభమైంది. అన్నాడు— "మీరు ప్రతిదానికీ జబర్దస్తీ చేస్తారు. సరే, నాకు ఆలస్యమౌతున్నది. సెలవిస్తే వెళతాం"

కేదార్‌బాబు తనఅనుచిత కోపానికి మనసులో లజ్జితుడైనాడు. సురేశ్ మాటలకు కోపంవచ్చింది. ఆకోపం నిశ్చలమహిమ్ మీదపడ్డది. హృదయంలో ఏదోవ్యథ! క్షోభ!— గాని గమనించే మహిమ్ లేచిపోదా మని చూస్తున్నాడు. ఇంతలో కేదార్‌బాబు - "ఏమన్నా అవసరమైన పనిమీద వచ్చారా మహిమ్‌బాబూ!"— అని అడిగాడు.

"లేదు"— అన్నాడు మహిమ తిన్నగా తనను తాను సంబాళించు కుని... లేచినిల్చి

కేదార్‌బాబు వెళ్ళిపోడానికి సిద్ధమై అన్నాడు— "ఇవాళ మేమంతా కాస్త తొందరలో ఉన్నాం. మరింకెప్పుడైనా వస్తే—"

"చిత్తం. అలాగేవస్తాను. కానినేను తప్పకుండా రావలసిన అవసరం ఉందంటారా?"

కేదార్‌బాబు సురేశ్ వైపు తిరిగి అతనికి చెబుతున్నట్లుగా అన్నాడు - "నాకేమీ అవసరం కనిపించదు. కాని నీకు అవసరమని తోస్తే రావచ్చు. సంతోషంగా విషయాలు మాట్లాడుకుందాం"

ముగ్గురూ వీధిలోకి వచ్చారు. వెంట మహిమ్ ఉన్నాడన్న జ్ఞానమే లేకుండా సురేశ్ కేదార్‌బాబుతో సహా బండీలో ఎక్కి కూచున్నాడు. బండి సాగిపోయింది.

మహిమబాబు నాలుగడుగులు ముం[illegible] [illegible] ఎవరి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అతని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

మహిమ నిర్ఘాంతపోయి నిల్చున్నాడు. [illegible] [illegible] శోకావేగంతో కన్నీళ్ళు తుడుచుకుని- "ఇంకా నేను నిగ్రహపడి లాభంలేదు. ఎక్క నిరాకరించేయి!-" అంటూ స్వయంగా అతని కుడిచేయి తనచేతి లాక్కొని, తనవేలి ఉంగరంతీసి అతనివేలికి తగిలించి అన్నది - "నాకేమీ పాలు పోవటంలేదు. ఋగ్రహని చెయ్యటంలేను. చెయ్యవలసిన పనేమైనా మీరే చెయ్యాలి."

అని చెప్పి, అచల మహిమను నమస్కారం చేసింది. తరువాత గూడా తనగదికి వెళ్ళిపోయింది.

మహిమ మందిరానికి, [illegible] ఏమీ తోచటంలేదు. ఆ కంటకాల దగ్గరే చాలసేపు మౌనంగా నిల్చున్నాడు. [illegible] [illegible] [illegible] వీధిలోకి వచ్చాడు.

౧౧

మహిమబాబు బసకు చేరుకునే సరికి చీకటిపడింది. అతని ముఖ వైఖరి చూచాక అక్కడ ఎవరికీ పలకరించే ధైర్యం లేకపోయింది. గుండె గొంతుకలో కొట్టాడుతూ, మరికాసేపటికి శరీరాన్ని విడిచిపోతుందేమో అనేట్టుగా ఉంది. అలా ఉన్నాడు మనిషి, సురేశ్ అక్కడే ఇలా తయారైనాడేమి? వాళ్ళతో అప్పుడే అంత పెద్ద పరిచయం ఎలా ఏర్పడింది? - ఈ విషయాలన్నీ అతనికి దురూహ్యంగానే ఉన్నవి. కాని అతను

కష్టసుఖం అతనికి తెలియక పోలేదు. కేదారబాబు స్వభావం బాగానే ఎరుగున్నాడు. మిత్రు సత్ప్రవర్తనలన్నీ ఆయన బాగా ఆదరిస్తాడు. అందుకని సందేహించలేదు. సురేశ్ ప్రకృతి సుతరాం చిన్నప్పటినించీ తెలుసుకొంటున్నాడు. తాను కోరిన వస్తువుకోసం ఎంతైనా ఇవ్వగలడు. [illegible] కోపానికి దిగ్గడు. అతనెప్పుడూ [illegible] ఒక [illegible] [illegible] గానే చూపించాడు కదా! ఆనాడు [illegible] తన్ను రక్షించే [illegible] తన ప్రాణాన్ని గూడా లెక్కచెయ్యలేదు. [illegible] [illegible] ముందలో పడిపోయి [illegible] ముఖమెత్తియైనా చూడలేదు. అయినా అతనిదోషం ఏముంది? వచ్చింది ఒక దుర్ఘటన! ఎవరితప్పూ లేదు ఇందులో. హఠాత్తుగా ఈ చుట్టుముట్టిన విపద్ప్రచండ శక్తులను ఎదుర్కొంటూ అచల నిబద్ధత కోల్పోదనే విశ్వాసం మహిమకు లేదు. ఆమె చివరిమాట, అంతిమ - ఆచరణ అతన్ని క్షణకాలం విచలితుని చేశాయి; అంతేగాని ఆశాకిరణములు కాలేదు. ఉంగరం తీసి ఎన్ని సార్లు చూచుకున్నా మనసుకు ఊరట కలగటంలేదు. కాని ఈ విషయమేమిటో నిర్ణయం చేసుకోవలసిందే. ఇలాగ వ్యగ్రత చెందుతూనే రోజులు గడపలేడు తాను. కావలసింది జరిగిపోయింది. ఆసాంతం చెప్పివెయ్యటం మంచిది. అని స్థిర సంకల్పం చేసుకొని రాత్రి ఎనిమిది గంటలప్పుడు తన దీన దరిద్ర-గృహాంగణం ప్రవేశించాడు.

మర్నాడు మూడుగంటలప్పుడు కేదారబాబు గారింటికి వెడితే-అంతకు ముందే అందరూ స్టేషనుకి వెళ్ళిపోయారని నౌకరు తెలిపింది. ఆ మర్నాడు సుతరాం మళ్ళీ వెళ్ళాడు. కాని కేదారా చెప్పాడు - "అందరూ కలిసి సినిమాకు వెళ్ళారు. వచ్చేసరికి చాల పొద్దు పోతుంది" - అని. 'అందరూ' అంటే ఎవరెవరో అవగతం కాదానే ఊహించుకున్నాడు మహిమ్. వరుసగ రెండురోజులు రావటం మళ్ళీ తిరిగిపోవటము! అతని అభిమానం దెబ్బ తిన్నది, అవమానం జరిగినట్టు భావించాడు. కాని వేలి ఉంగరం అతన్ని ఇంట్లో ఉండనీయలేదు; మూడోనాడు మళ్ళీ లాక్కొచ్చింది. ఈసారి కేదారబాబు ఇంట్లోనే ఉన్నాడు: తన గదిలో కూచుని తేనీరు సేవిస్తున్నాడు.

మహిమ్ ద్వారం చెంతకు రాగానే కేదారబాబు ముఖమెత్తిచూచి గంభీరంగా - "రా మహిమ్" - అని మాత్రమే అన్నాడు.

సుహీమ్ నమస్కారం చెప్పాడు.

దూరాన తెరచిఉన్న కిటికీవద్ద ఒక సోఫామీద అచల, సురేశ్ కూచుని ఉన్నారు. అచల ఒడిలో పెద్దబొమ్మల పుస్తకమేదో ఉంది. ఇద్దరూ కలిసి బొమ్మలు చూచుకుంటున్నారు. సురేశ్ ఒకసారి [illegible] తలెత్తి సుహీమ్‌ను చూచి మళ్ళీ తలవంచి బొమ్మలు చూడటంలో మునిగి పోయాడు. అచల తలెత్తి చూడనేలేదు. తలవంచుకునే ఏకాగ్రచిత్తంతో పుస్తకంలో మునిగిపోయింది. [illegible] గాని చంద్రశేఖరంగారి మాటలుగాని ఆ [illegible] వినిపించనే లేదేమోనని భావించటం అసంగతం కాదు.

సుహీమ్ [illegible] ఒక కుర్చీలో కూచున్నాడు. చాలసేపటివరకూ కేదారబాబు ఏమీ మాట్లాడలేదు. సిగరెట్టు [illegible] తాగుతున్నాడు [illegible]. గ్లాసు ఖాళీ అయింది. [illegible] నిశ్శబ్దంగా ఉండటం [illegible]. గ్లాసు [illegible] అన్నాడు “[illegible] చేస్తున్నావు [illegible] వెలువడనున్నదా?”

“ఔనండి”

“[illegible] అందులో సందేహం లేదు. కాని [illegible] అర్థించ గలిగేంత [illegible]. ఏం సురేశ్! [illegible] కదూ!”

సురేశ్ మాట్లాడలేదు. సుహీమ్ మందహాసం చేశాడు. “ప్రొఫెసర్ పెట్టినంత మాత్రాన [illegible] వచ్చి పడుతుందనే నిశ్చయం ఏముంది?”— అన్నాడు మెల్లగా.

కేదారబాబు తల ఊపుతూ— “ఔను. ఆమాటా నిజమే. అంతా భగవంతుని అధీనం. అయినా ప్రయత్నం చేస్తే అసాధ్యమైనది ఏదీ కనిపించదు. మన శాస్త్రకారులు ‘పురుషసింహుడ’న్నారు; మనిషి [illegible] పురుషసింహుడు కావాలి. ఇంకో వ్యాపక మేమీ పెట్టుకోరాదు. కేవలం ఉన్నతి... ఉన్నతి—అదే కావాలనుకో. ఆ తరువాతనే సంసార ధర్మమనేది. లేకపోతే మహాపాపమౌతుంది”—అని చెప్పి సురేశ్ వైపు

తిరిగి—"ఔను కాదూ సురేశ్! బిడ్డలకు సరిగా చదువు చెప్పించే తాహతు లేదు, వాళ్ళకు కావలసిన తిండి, బట్టా ఇవ్వలేదు—అందుచేతనే హిందువులు అధోగతిపాలౌతున్నారు. మా బ్రహ్మసమాజికులం మార్గదర్శకులం కాలేకపోతే సభ్య ప్రపంచంలో ముఖమెత్తుకు ఎలా తిరుగుతాం? ఔనా, కాదా? ఏమంటావు సురేశ్!"

సురేశ్ ఇప్పటికే మౌనంగా స్థానంలో ఉన్నాడు. మహిమ్ లోలోపల అసహిష్ణుడైనాడు. "మీ ఉపదేశాన్ని జ్ఞాపకం పెట్టుకుంటాను. కాని ఈ విషయపర్యాలోచనకేనా తమరు నన్ను రమ్మన్నారు?"

కేదారిబాబు అతని భావం గ్రహించాడు. "కాదు. కేవలం ఇందుకే కాదు. ఇంకా సంగతులున్నాయి. కాని—" అర్ధోక్తిలో ఆపి సోఫాకేసి చూశాడు.

సురేశ్ లేచి నిల్చున్నాడు. "మేం ఆ గదిలో కూచుంటాం రావే"—అంటూ వంగి అచల ఒడిలోని బొమ్మల పుస్తకం అందుకున్నాడు. కాని అతని సూచన అచలమీద పని చెయ్యలేదు. ఆమె కూచున్న చోటు నుంచి లేవనే లేదు. లేచేందుకు లేశమాత్రం కూడా ప్రయత్నించలేదు. కేదారిబాబు అది కనిపెట్టి అన్నాడు—"మీరిద్దరూ కాసేపు ఆ గదిలోకి వెళ్ళండి అమ్మాయి! మహిమ్‌తో కాస్త మాటాడాలి."

అచల ముఖమెత్తి తండ్రికేసి చూస్తూ "నేనుకూడా వింటాను నాన్నా!" అన్నది.

"సురేశ్, నేను వస్తాను—" అంటూ సురేశ్ ఒకరకంగా కోపం తెచ్చుకుని పుస్తకం మళ్ళీ ఆమె ఒడిలో పడేసి ధాష్టీకంగా వెళ్ళిపోయాడు.

కూతురు ప్రవర్తనకు కేదారిబాబు కోపం తెచ్చుకున్నాడు. ఆ కోపాన్ని ముఖంలో సూచించాడేగాని మాటల్లో వెల్లడించలేదు. కాసేపాగి ఇలా అన్నాడు. "మహిమబాబూ! నేను నీమీద కోపపడుతున్నాననుకోకు. నిజానికి నువ్వంటే నాకు ప్రీతి ఉంది. అందుచేతనే స్నేహపూర్వకంగా సలహా చెబుతున్నాను. ఈ సమయంలో నువ్వేమి సంసారభారం కోరి నెత్తిన వేసుకోకు. ముందట నీ ఉన్నతి గురించి ఆలోచించుకో. దక్షత ఆర్జించుకున్న తర్వాత భారం వహింతువుగాని."

మహిమ్ ఒకసారి పక్కకు తిరిగి అచలకేసి చూశాడు. ఇద్దరి చూపులూ కలిశాయి. ఆమె చూపులు మరలించుకుంది. అప్పుడు మహిమ్

ఆమె తండ్రివైపు తిరిగి అన్నాడు. "మీరు ఆజ్ఞ [illegible] [illegible]. కాని మీ సొంతంగా ఉద్దేశమూ అడిగినా?"

"సీతారామయ్య తరువు కోపంగా అన్నారు. "నిన్ను [illegible]" అన్నారు. కాని నువ్వే ఒకక్షణం ఆగి-" అంటూ [illegible] [illegible] నిజంగా ఒప్పు చెప్పాను. అంతకంటే ఏమి చెప్పమంటావ్?"

"ఇంతవంటి సందర్భంలో అంగీకారానికి ఒకటే [illegible]. ఒకరికోసం ఒకరు ప్రతిజ్ఞలు [illegible] [illegible] [illegible] మీ ఉద్దేశం కూడా అడిగిన తర్వాతనే?"

సీతారామయ్య అకస్మాత్తుగా ఉగ్రం ప్రసన్నమైంది. అన్నారు- "నిన్ను చేసుకోబోయేవాడికి గమ్మున మనస్సు నిశ్చలంగా [illegible] [illegible]. నువ్వు ఇన్నాళ్ళు మాతో నడిపిన వ్యవహారానికి- "నేను గట్టి [illegible] [illegible] అయితే- మహాభాగవత యుద్ధము జరిగేది. కానీ నేను అత్యంత శాంతిప్రియుణ్ణి కావటంచేత - అనవసరమైన దుమారం రేపను - నా మనోభావాల్ని సౌమ్య వచనాల్లో చెబుతున్నాను. ప్రతిజ్ఞలు [illegible] [illegible]- ప్రతిజ్ఞించిన క్షణంలోనే ఉంటారు- ఇంగ్లీషువాళ్ళు ఎంచేస్తారు, ఏం [illegible]- [illegible] యత్ అంతా నాటకమయం. అసలు మీరు ఇంగ్లీషు [illegible] [illegible]. మనుష్యులకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అన్నం, నీళ్ళు [illegible] [illegible] [illegible] తెలియదూ?"

మహాలక్ష్మి ముఖం ఎర్రబడ్డది. తన్ను తాను సంబాళించుకుని మెల్లిగా అన్నాడు- "మహాభాగవతమంతా [illegible] [illegible] [illegible] నేనేమి చేశానని! ఆ ప్రశ్న మిమ్మల్ని అడగటం నా ఉద్దేశం కాదు. మీ అమ్మాయికూడా అదే అభిప్రాయంలో ఉన్నదేమో - ఆమె నోటితో వినాలని ఉంది" - అంటూ లేచి అచలాదేవిని సమీపించి - "కాదా? అంతేనా?" - అని అడిగాడు.

అచల ముఖమెత్తలేదు. పలుకనూలేదు, మహిమ మళ్ళీ అడిగాడు- "నీ మనోభిప్రాయాన్ని ఏకాంతంగా అడిగి తెలుసుకోవాలని గాని, అదక్కుండానే ఊహించుకునేందుకు గాని నా కవకాశం లభించలేదు. [illegible] పోయింకాలం ఏదో ఆవేశంలో నువ్వుచేసిన పనికి ఉత్తరవాదివి

కాని గ్రహిస్తే. నీ తరఫున నీకు కావలసింది చేయ్యగలుగుతావా, వద్దా? ఒక్క-మాట చెప్పు."

అంతలోనే సురేశ్ హుషారుగా గదిలోకి ప్రవేశించాడు, "ఏమన్నా శ్రీనివాసరావుగారూ, బాబూ! ఇక ఒక్కనిమిషంకూడా నేనక్కడ ఉండలేనని నీకోసంగా వచ్చింది.

అందరూ ఆశ్చర్యచకితులై అతన్నే చూస్తూ ఉండిపోయారు.

"ఏమిటి" - అన్నాడు కేదారిబాబు.

సురేశ్ ఏదో ఆశ్చర్యయుక్తస్వరంగా రెండు చేతులూ ముందుకు చాచి అన్నాడు - "శ్రీనివాసరావుకి నిన్ననే పెద్ద పార్టీ పాటు చేశాను. నా అంత గొప్పవాడు ఎవడూ లేడని స్నేహం చేసుకున్నాడు. నేనేమో అచింతేలేకుండ స్నేహం కాలక్షేపం చేస్తున్నాను."

కేదారిబాబు గాభరా పడ్డాడు - "ఏమంటున్నావు సురేశ్! స్నేహమా! ఇదంతా నేమిటి అక్కర?"

"అవశ్యం! ఇంతవరకు నేనే ఎప్పుడో చెప్పవలసింది."

కేదారిబాబు అత్యంత శంకితుడైనాడు - "స్నేహమన్న చోటికి కాని అతడు నీకు మరీ అంత ఆత్మీయు-"

"ఆత్మీయుడు కాదు. అంతకంటే ఎక్కువగా కావలసినవాడు-" అంటూ మహిమను కేసి తిరిగి చిరునవ్వుతో అతనితో మాట్లాడాడు- "మహిమ్! మన నిశీథబాబుకు నిన్న రాత్రి స్నేహం తగిలింది. ప్రతిఫలం తీర్చుకున్న ఆశయమూ లేదు. కనుక ఎన్నికగా చప్పబడితే బాగుండదని చెప్పాను. వదిలేవా చూడ్డానికి?"

నిశీథబాబు ఎవరో మహిమకు స్ఫురించలేదు.

"నిశీథ బాబెవరు?" అని అడిగాడు.

"నిశీథ్ ఎవరని అడుగుతున్నావా? సరే. అప్పుడే మరిచి పోయావా? మనతోపాటు 'సకండ్ ఇయర్' చదివాడు కాదూ! ఆ క్లాసులో ఉన్నాడని నీకు జ్ఞాపకం రావటం లేదా!"—అంటూ సురేశ్ ముఖం తిప్పి అచలాదేవి కేసి చూస్తూ—"ఎందుకు జ్ఞాపకం వస్తాడులే. స్నేహం కదూ!" అన్నాడు వ్యంగ్యంగా.

మహిమబాబు ఆ వ్యంగ్యాన్ని లోలోన సహించి అన్నాడు— "నిశీథ బాబు, అంటే భవానీపురం నుంచి వచ్చేవాడు—అతనేనా?"

పుల్కి వ్యంగ్యంగానే సురేశ్ [illegible]. అతనే. నరేశ్ అనేపేరు గలవాళ్ళు మనమిత్రవర్గంలో [illegible] మనసు [illegible] జ్ఞాపకం రాకపోవటానికి. 'వెడతావా మరి?"

మహిమకు గుర్తు వచ్చింది. "నరేశ్ ఇప్పుడెక్కడ [illegible] న్నాడు?"— అని అడిగాడు.

"ఇంకెక్కడుంటాడు? [illegible]. ఈ సమయంలో అతన్ని 'తల్చి' [illegible] తెలుసు [illegible]. కాబట్టి 'వళ్ళకి తప్పదు. ఇప్పుడు [illegible] వాడిప్పుడు కాకపోతే నాతో [illegible] వస్తాడు. [illegible] ముగిసిందనుకుంటాను. ఆతనికి [illegible]."

నేడు సురేశ్ [illegible] ఎదురు [illegible] అన్నగారిమీద [illegible] వైపు చూశాడు. [illegible] ఎటువంటి పన్నిదేశాలలో [illegible], ఏదో [illegible] కోపం వస్తుంది—వృద్ధ [illegible] ఏమి మాట్లాడాలో ఆలోచన తోచక [illegible] ఊరుకున్నాడు. [illegible] దిక్కులు చూస్తూ [illegible] న్నాడు.

చూస్తూ చూస్తూండగానే [illegible] చీకటి [illegible]. [illegible] అయిపోయింది. [illegible] పుస్తకం టేబిల్ మీద పెట్టింది. [illegible] వచ్చింది- "మీరు [illegible] వళ్ళడలేదు.' [illegible] పూర్తి [illegible] అటువంటప్పుడు వాలెంటైన్ అక్కడికి 'వళ్ళటం?"

ఆమె [illegible] ఈ ప్రశ్నకి [illegible] సురేశ్ నిర్ఘాంతపోయాడు. కాని [illegible] అక్కడికి [illegible] వెళ్ళటం లేదు. [illegible] ఛాలకుంది [illegible] రతనికి. మిత్రుని సేవకోసం వెడుతున్నాను. స్నేహాన్ని [illegible] ఎక్కువగా చూసుకుంటాను నేను"

ఒకవిధమైన మందహాసం అతని పెదవులమీద కొంత విరిచింది.
[illegible] తనవంటి మహాత్ములే ఎలాగుంటారు? అట్టివున్నక [illegible]

భారం మీరొక్కరే వహించేదనే అనుకుందాం. అయినా అనేక పెద్ద లక్ష్యాలైన విషయాలంగా నేను భావించను. ఏమైనాకానీ, ఆయన అక్కడికి వెళ్ళటానికి వీల్లేదు"

సురేశ్ ముఖం నల్లబారింది. కేదారబాబు సంకోచిస్తూనే భయం భయంగా అన్నారు— "సురేశ్‌లాంటి— మం— నిజ— ప్రాణంలాంటి—"

ఆర్ద్రోక్తులలోనే అందుకుని అచలాదేవి అన్నది— "నిజమైన దాదెవరో మీకింక మొదటే గుర్తుగా లేదు. అదీగాక వారు డాక్టరు కాబట్టి వెడతారు. అనవసరంగా ఇంకొకర్ని కూడా తమవెంట లాక్కుపోవటం దేనికి?"

ఈ వాగ్వాదంలో సురేశ్ బాగానే దెబ్బతిన్నాడు. ఏమి మాట్లాడ్డానికి పదాలు స్ఫురించటంలేదు. టేబిల్ మీద బదబద గుద్దుతూ నోట్లోకి వచ్చినట్లల్లా జోరుగా వాగటం మొదలుపెట్టాడు— "నేనేం పిరికివాణ్ణి కాదు. నాకు ప్రాణభయం లేదు"— అంటూ మహిమ్ వేపు చూపుతూ "ఈ నమ్మకద్రోహిని అడగండి— ఎందుకొచ్చాడో అతన్ని నావునించి తప్పించటానో లేదో!"—అన్నాడు.

అచల సౌమ్యంగా జవాబిచ్చింది— "మీరా నమ్మకద్రోహి! కాదు మరి! కాని — మీరెప్పుడో రక్షించారని మీ యిష్టం వచ్చినప్పుడు వచ్చి పోవటానికి వీరు సిద్ధంగా ఉండాలన్నమాట!"

కేదారబాబు విస్తుబోయి చూస్తూ చివరికి అన్నాడు— "ఊరుకో అచలా! సురేశ్! పోనిద్దూ గొడవ! ఏమిటి ఇదంతాను!"

సురేశ్ నీరసనేత్రాలతో కేదారబాబు వంక చూస్తూ అన్నాడు— "నేను ప్లేగు ఉన్నచోటికి వెళ్ళవచ్చు, పరవాలేదు. మహిమబాబువే ప్రాణాలు. నా ప్రాణాలకు విలువేమీ లేదు. విన్నానుగా అంతా!"

అభిమానం, క్షోభ ముంచుకువచ్చి, అచల వెక్కి వెక్కి యేడ్చింది "వారు తమ ప్రాణాన్ని త్యజించాలనుకుంటే— నేనేం చెయ్యగలను? కాని అవకాశం ఉన్నంతవరకు అడ్డగించి తీరతాను. నేను వారిని ఒక్కనాటికీ అక్కడికి వెళ్ళనీయను."— అంటూ ఆమె అచ్చోటు వీడి వెళ్ళిపోతూంటే కేదారబాబు కేకవేశాడు— "ఎక్కడికి వెడతావు అచలా!"

అచల ఆగిపోయింది. "లాభం లేదు నాన్నా! రాత్రింబవళ్ళు ఈ హృదయక్షోభ నేనిక సహించలేను. నాకిష్టం లేని— నేను సహించలేని-

మాటలతో నన్ను మీరు [illegible] చేస్తున్నారు"—అంటూ [illegible]
ఏమన్నా [illegible].

[illegible] "అంతా చిన్నతనపు వ్యవహారం! ఏముంది ఇందులో!"

౧౨

ఒక మాసం గతించింది. కేదార్ బాబు [illegible]. [illegible] యే ఆదివారం నాడు అచలా - మహిమబాబుల వివాహం నిశ్చయమైంది. ఆనాటి సురేశ్ బాబు ప్రవర్తన కేదారబాబుకు కష్టం కలిగించింది. అతడు తన్ను అవమానించినట్లుగా భావించి, మహిమబాబు పట్ల ప్రసన్నుడై ఈ వివాహానికి అంగీకరించాడు [illegible]. [illegible] ఏమంటుంటే— సురేశ్ [illegible]. [illegible] అతనిజాడ, జవాబు తెలియలేదు. [illegible] మాత్రం కబురు తెలిసింది. ఎప్పుడు [illegible] వస్తాడో ఎవరికీ ఎరుగరు.

ఆనాడు [illegible] [illegible] వేలవేసుకొని [illegible]. [illegible] సురేశ్ బాబు [illegible]. "[illegible] అభ్యంతరం [illegible] మీ అమ్మాయితో మీ [illegible] మాటామంతీ [illegible]"— అన్నాడు కేదార్ బాబు.

"[illegible] ..."

"[illegible] పలకరించి [illegible]"

సురేశ్ [illegible], [illegible] ఒక [illegible] గాంభీర్యం వచ్చింది. అది గమనించి కేదార్ బాబు అనుమానంలో పడ్డాడు. అయినా బలవంతాన నవ్వి, [illegible] అంటున్నాడు—"అన్నీ చిన్నతనపుమాటలు! చిన్నతనపు వ్యవహారం!—కొంచెం నిగ్రహించుకో సురేశ్! నీవు [illegible] ఆడపిల్లల గుండె [illegible], మూర్ఛపడిపోతారు - తెలిసింది కదూ!—"

సురేశ్‌కు ఆగాడవంతా ఏం పట్టింది? "మరి నేను తొందరగా వెళ్ళాలి. ఎంతసేపని ఎదురు చూస్తూ కూచోను?"—అన్నాడు.

"ఔనౌను - నిజమే - ఔను - ఎవర్రా అక్కడ?"—అని నౌకరు కోసం కేక వేసి కేదారబాబు మహిమ్‌కేసి ఒక వంకరచూపు విసిరాడు. మహిమ్ లేచి నిల్చుని, నమస్కారం చేసి సెలవు పుచ్చుకున్నాడు.

కేదారబాబు స్వయంగానే లేచివెళ్ళి అచలను పిల్చుకువచ్చాడు. అపరాహ్ణ సూర్యుని తీక్ష్ణ మరీచికలు పడమటివైపు కిటికీగుండా, ద్వారం గుండా గదినిండా వ్యాపించాయి. ఆప్రకాశంలో ప్రజ్వలిస్తున్న తరుణీ మూర్తిని చూచినప్పుడు సురేశ్‌బాబు విక్షుబ్ధ హృదయంలో మోహ పులకాంకురాలు చిందులాడినవి. చిత్తానికి ఒకస్థాయి చేకూరలేదు. ఆమె ముఖం చూస్తూంటే అడగాలనుకున్న మాట వెనక్కి పోతోంది. కాని ఆమెముఖం మీదినించి చూపులు మరలించుకోలేక పోతున్నాడు. ఆమె కేసి అలా నిస్తబ్ధుడై చూస్తూ కూచున్నాడు. సూర్యరశ్మి ఆమె ముఖంమీద పడకపోవటం బాగానే ఉంది. కాని తలుపుమీదపడి ప్రతిఫలించిన సూర్యకాంతులు ఆమెపై వ్యాపిస్తున్నవి. సురేశ్ దృష్టికామె ఒక కంచు విగ్రహంలా కనిపించింది. అంతమసౌందర్యంలో, సౌకుమార్యంలో, మార్దవంలో కూడా ఏదో కాఠిన్యం అతనికి గోచరిస్తున్నది. ఇంతలో కేదార బాబు పెద్దగా నిట్టూర్పు విడిచాడు; సురేశ్ ధ్యానం భగ్నమైంది.

కేదారబాబు మళ్ళీ పాతపాట ఆరంభించాడు- "అంతాచిన్నతనపు వ్యవహారం! ఎవర్ని ఏమంటానికీ నాకుపాలుపోవటంలేదు."

అచలాదేవిని లక్ష్యించి సురేశ్ గంభీరంగాఅడిగాడు- "నువ్వుఇందాక అన్నమాటలన్నీ బుద్ధిపూర్వకంగా అన్నవేనా?"

"ఔను" అంటూ ఆమె తలవూపింది.

"ఏమీ పొరపాటున అన్నమాటేనా?"

"ఊహుఁ"- అంటూ ఆమె అడ్డంగా తల ఊపింది.

రక్తవాహిని సెలికి చిమ్ముతోనట్టుగా సురేశ్ ముఖం ప్రదీప్త మైంది. అయినా కంఠస్వరానికి కళ్ళెంవేసుకుంటూ — "నువ్వు నా ప్రాణాలకు విలువేలేకపోయినప్పుడు నాకంతా అర్థమైంది-" అన్నాక అతని హృదయంలో అగ్ని రేగినట్టనిపించింది. స్థైర్యం వహించి మళ్ళీ అన్నాడు- "మంచిది. అయితే నేనొకటి అడుగుతాను చెప్పు. ఈవిధంగా

మీరు వేటాడినది నన్నొక్కడినేనా? ఇంతకుపూర్వంకూడా నాకు మల్లేనే మాయావాగురలో చిక్కుపడినవాళ్ళున్నారా?"

అచలకు ఆశ్చర్యంకలిగింది. అసహ్యమనిపించింది. అలాగేకళ్ళు వప్పజెప్పి చూస్తూఉండిపోయింది. సురేశ్ కేదారబాబువైపు తిరిగాడు. "తండ్రీ కూతుళ్ళుకలసి షడ్యంత్రింపన్ని యువకులను వేటాడేఆచారం పాశ్చాత్యుల్లోవుంది. వాళ్ళకది విడ్డూరంకాదు. కేదారబాబూ! ఏనాటి కైనా మీరు జైలుకు వెళ్ళవలసివస్తుంది. చెపుతున్నాను జ్ఞాపకం ఉంచుకోండి."

"ఏమిటామాటలు నువ్వు సురేశ్!"- బిగ్గరగాఅరిచాడు ముసలాయన.

సురేశ్ చలించలేదు. "చాలు నోరుమూసుకో కేదారబాబూ! వేషం కట్టి చాలారోజులు నాటకంఆడావు. నాటకంపాతపడిపోయింది ఇవాళ. చూచిచూచి బాగానేవిసుగెత్తిందినాకు. డబ్బు వదలింది, అందుకుబదులు శిక్ష లభించందికూడాను. ఇక చాలు. ఆశ్వాసాంతం కావలసిందే ఇక."

అచలకు ఏడుపు పొర్లివచ్చింది. "వాడదగ్గర నువ్వు డబ్బుందుకు పుచ్చుకున్నావు నాన్నా!"

కేదారబాబు పిచ్చివాడులా తెల్లకాగితం ముక్కకోసం చేతులు చాచి అటూ, ఇటూ వెదకి, చివరకొక పాత వార్తాపత్రిక లంకించుకుని - "ఉండు, నేనిప్పుడే ప్రామిసరీనోటు రాసి ఇస్తాను" అన్నాడు.

"అక్కర్లేదు. రాతకోతల అవసరం ఏమీలేదు. మీరు ఇచ్చారు! నేను తీసుకున్నాను! ఈ కాసిని రూపాయలకోసం మీతో కోర్టు కెక్కుతానా?"

జవాబు చెప్పాలని కేదారబాబు పెదవులు మాటి మాటికీ గబగబా కదిలాయేగాని, కంఠం పెగిలి మాట మాత్రం రాలేదు.

సురేశ్ అచలాదేవికేసి చూచాడు. దైన్యపడిన ముఖం, భయ విచలితములైన కళ్ళు - ఆమెను చూస్తే అతనికి లేశమాత్రం దయ కలుగ లేదు. పైగా గుండెలోని క్రోధాగ్ని నూరు రెట్లయింది. కంఠస్వరంలో పైశాచిక కాఠిన్యం తెచ్చుకుని అన్నాడు - "నువ్వు ఏమి చూచుకుని అభిమాన పడగలవు అచలా! నిప్పులకుంపటిలాంటిది నీఅందం. కట్టెలాంటి

నీరస శరీరం. అదీ నీ బండారం. నేను పరవశం చెందింది నీ రూపం చూచికాదు. అలా ఎన్నడూ అనుకోకు.”

తండ్రిగారి సముఖాన్నే అంత అవమానం సహింప వలసి వచ్చినందుకు అచలాదేవి దుఃఖం పట్టలేక రెండు చేతులతో ముఖం కప్పుకుని కుర్చీలో కూలబడ్డది.

సురేశ్ లేచాడు. “మీ బ్రాహ్మ సమాజికులను నేను కళ్ళువిప్పి చూడలేను. వాళ్ళ నీడ సోకినా అసహ్యించుకునేవాణ్ణి - ఈ యింట్లో అడుగు పెట్టానో లేదో నాఆజన్మ సంస్కారం, అవిరతవిద్వేషం మట్టి గలిసి పోయాయంటే - నేనప్పుడే ఇందులో ఏదోమాయ, మంత్రం ఉందేమోనని అనుమానించ వలసింది. నాకు జరగవలసిన శాస్తి బాగానే జరిగింది. అందుకు మీకు కోట్లకొలది ధన్యవాదాలు చెప్పకుండా వెళ్ళలేను. నీకు ధన్యవాదం అచలా!”

అచల తల యెత్తలేదు. గద్గద స్వరాన అన్నది. “నాన్నా! వారిని మాటాడవద్దని చెప్పు. మనం ఎన్ని అవస్థలైనా పడదాం, పరవాలేదు. ఆయన సొమ్ము ఆయనకు తిరిగి ఇచ్చి వెయ్యండి.”

సురేశ్ మళ్ళీ లేచి నిల్చుని అన్నాడు:— “అవస్థలు! అవస్థలు! అవి ఎలాగూ తప్పవు మీకు కాని ఆనాడు నన్ను జ్ఞాపకం తెచ్చుకోండి” అంటూ ప్రత్యుత్తరం అపేక్షించకుండానే గబగబా వెళ్ళిపోయాడు.

కేదారబాబు చాలసేపు మాటాడకుండానే కూచున్నాడు. చివరకు ఒక దీర్ఘ నిశ్వాసం విడిచి అన్నాడు - “అబ్బ! ఎలాంటి భయంకర వ్యక్తి! ఇలాంటి వాడని తెలిస్తే అసలు ఇంటికి రానిచ్చేవాడినా?”

అచల తండ్రిమాట విన్నది. కాని ఏమీ మాటాడలేదు. అలాగే వెక్కి వెక్కి యేడుస్తూ కూచుంది. రాత్రి అంతా కన్నీళ్ళతో తడిసిపోయింది. కేదారబాబు ఆమె అవస్థ చూస్తూనే ఉన్నాడు. కాని ఓదార్పు మాట ఒక్కటైనా అంటానికి సాహసం లేకపోయింది. సాయంత్రమైంది. దీపం వెలిగించి పోదామని బేహారా వచ్చాడు. అప్పుడు అచల లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది.

ఈ విషయమంతా మహిమబాబు కేమీ తెలియదు. తీరా ఒకనాడు నిమ్మదిగా కూతుర్ని అతనికే ఇచ్చి వివాహం చేస్తానని కేదారబాబు వెళ్ళ చెప్పేసరికి ఆశ్చర్యచకితుడై అలాగే ఆయనముఖంకేసి చూస్తూ ఉండి

పోయాడు. హృదయంలో అనేక భావాలు సందడి చేశాయి. అనేక సంశయాలు ఉత్పన్నమైనాయి. ఈ తన మహాభాగ్యానికి సురేశ్ బాబే కారణమని మాత్రం ఏ కోశానా స్ఫురించలేదు. అచలాదేవి పట్ల స్నేహం ప్రేమ, కృతజ్ఞత హృదయంలో పొంగిపొర్లినాయి. సహజంగా అతనిది ఉదాసీన స్వభావం. ఉద్వేగంగాని, ఆవేశంగాని అతనిలో ఎన్నడూ ప్రదర్శితంకావు. అందుచేత అతని ముఖంలో చూపరులకు ఏ వ్యత్యాసమూ - ఆవేశం లగ్న - అస్వాభావిక - అసహజ కనిపించలేదు. నాటి సాయంత్రం కేదారబాబుతో ప్రసంగం ముగిసిన తర్వాత, అచలను కలుసుకుని మామూలుగా సమస్తాంగం చెప్పి కనుక తెలుసుకున్నాడు. సహజంగా కేదారబాబే కాబట్టి తెలియ చేసుకున్నాడు. పురోహితుల్ని నిశ్చయం మొదలైన పనులన్నీ మహిమబాబే విధిలేక స్వయంగా నిర్వర్తించాడు. కాని ఏ నిమిషంలోనూ ఆనందంగాని, ఉత్సాహంగాని లేశమాత్రమైనా అతని ముఖంలో ప్రస్ఫుటం కాలేదు. రోజులు సాగిపోతున్నాయి. వివాహ దినం సమీపిస్తోంది.

ఎల్లుండే పెళ్ళి. పెళ్ళికి ఏ విధమైన పటాటోపాలు అక్కర్లేదని నిశ్చయించుకున్నారు. సాధారణమైన పెళ్ళిపనులు యథావిధిగా సాగి పోతున్నవి.

నాడు సాయంత్రమప్పుడు తేనీరు త్రాగుతూ కూర్చున్నారు. అందరూ ఉల్లసిస్తూ అచలాదేవి అక్కడే ఏదో పనిలో మునిగింది. బహుశా బాల్యా నికి, అనేక దుఃఖాలు ఎదురీదినప్పటికీ, ఈనాటికి ఆమె మనస్సుకు కాస్త శాంతి చేకూరుతున్నది. ఆ శాంతి కిరణాలు ఆమె ముఖానికి గొప్ప కళ అద్దించిపెట్టినవి. తేనీరు త్రాగుతూ కేదారబాబు అదే ఆలోచిస్తున్నాడు. పోట్లాడి సురేశ్ వెళ్ళిపోయిన నాటినించీ ఆయనకు మనస్సు చికాకుగానే ఉంది. సురేశ్ మళ్ళీ వచ్చి ఏమంటాడో? ఏం చేస్తాడో? తానేం చెయ్యాలి? ప్రామిసరీ నోటు రాసి ఇవ్వవలసిందేనా? మరింకెక్కడేనా అప్పుదెచ్చి అతని డబ్బు అతనికి పారెయ్యటమే మంచిదా? లేక పోతే ఈ భారమంతా మహిమ్‌బాబు నెత్తిమీదికి నెట్టుదామా? ఏం చెయ్యాలి - అని ఎంత ఆలోచించినా ఆయనకు దరీ, దోవ, చిక్కలేదు. ఎలాగైనా అతని జాడ తెలుసుకోవలసిన అగత్యం ఉంది. పత్తాలేకుండా పారిపోయాడుకదా, మళ్ళీరాడు. అని భావించి తనవ్యవహారాల్లో తాను

మునిగి పోతే ఆపద తప్పుతుందా? ఈ విషయాలన్నీ ఆయన లోతుగా ఆలోచించుకున్నాడు. భగ్నప్రేమి ఏనాడైనా మతిభ్రమగ్రస్తుడై తిరిగి వచ్చి ఉన్నవి లేనివి నిందలు కల్పించి ప్రచారం చేస్తుంటే ప్రమాదం చేస్తాడు. ఇన్నాళ్ళనుంచీ రాసి యిచ్చాడే గాని పత్రిం గాలించనలేదు. ఇప్పటికి అతడు రోగ్ని కప్పి అవకాశం లేదు. కనుక అతడు చేయగలిగిన పని అపనిందలు వెయ్యటమేనని ఆయన చాలా ఆలోచించిన మీదట నిశ్చయం చేసుకున్నాడు. ఈ విషయంలో కూతురి సలహా అడగటానికి ఆయనకు భయం. ఆమె ముందు సురేశ్‌బాబు పేరే ఎత్తలేక పోతున్నాడు. ఇవాళ అచలాదేవి కాస్త సంతోషంగా శాంతంగా ఉన్నట్లు కనిపించింది. తన కష్టాలన్నింటికీ ఈ పెళ్ళే ముగింపు కావాలని ఆయనకు తోచింది.

కఠినాత్మురాలు! ఎంత చెప్పినా వినలేదు. కన్నతండ్రి సుఖ దుఃఖాల్ని కూడా ఆలోచించలేదు. తాను చేసిన ప్రయత్నాలన్నింటినీ మంట గలిపింది. స్వార్థపరురాలు! అందుకు ఫలితం ఆమె అనుభవించక తప్పుతుందా? ఏనాటికైనా కన్నీళ్ళు కాలువలుగా ఏడుస్తూ వచ్చి "నాన్నా! నీ మాట వినక పోయినందుకు శిక్ష అనుభవిస్తున్నాను" అని పశ్చాత్తాపపడక తప్పుతుందా? మహేంద్రకంటే సురేశ్ ఎన్నోరెట్లు నయం. సురేశ్‌తోటి బాంధవ్యం లభించక పోవటం ఒక పెద్ద దురదృష్టం అన్నమాటే. ఇంత గ్రంథం జరిగిన మీదటైనా - ఇప్పటికైనా సురేశ్‌బాబే అల్లుడు కాగల అవకాశాలు ఉంటేమాత్రం మహేంద్రబాబుతోటి వివాహాన్ని రద్దు చెయ్యటానికి సిద్ధంగానే ఉన్నాడు. కాని అందుకు ఉపాయం ఏమీ కనిపించటం లేదు. అచలాదేవి ముందు సురేశ్ ప్రసంగం తీసుకు రావటానికి ఆయనకు దమ్ములు లేవు.

ఊలు అల్లుకుంటూ అచల మొగమెత్తి - "నాన్నా! సురేశ్‌బాబు సమాచారం చదివావా?" అని అడిగింది.

ఆమె స్వయంగా సురేశ్‌బాబు పేరెత్తిందే! శేఖరబాబు ఆశ్చర్యంగా ఆమె కేసి చూశాడు. తన చెవులను తానే నమ్మలేకపోయాడు. నాటి వార్తాపత్రిక బల్లమీదే వుంది. అది అందుకుంటూ అచల మళ్ళీ అదే మాట అన్నది. శేఖరబాబు వార్తాపత్రికలో అవసరమైన విషయాలు చదివాడు. ఇతర విషయాల్ని వెతికి చూడటం ఆయనకు కష్టం. "ఎవరూ? సురేశ్ బాబా?" అన్నాడు ఆశ్చర్యార్థకంగా.

ఆ సమాచారాన్ని వార్తాపత్రికలో చదువుతూ- "బహుశః మన సురేశ్ బాబే ఐవుంటాడు-" అన్నది.

కేదారబాబు కన్నులు ఆశ్చర్యకతో పరికిస్తాయనప. "మన సురేశ్ బాబా! ఏంచేశాడేమిటి? ఎక్కడున్నాడు?"

అచలాదేవి ఆసమాచారం ప్రచురితమైన కాలమును చూపించి, వార్తా పత్రిక ఆయన చేతికిచ్చి- "చదివిచూడు నాన్నా!" అన్నది.

కళ్ళజోడు కోసం జేబుతడుముకుంటూ కనిపించక- "కళ్ళజోడు ఆగదిలోమరచిపోయి వచ్చాను కామాలు. నువ్వేచదవమ్మా వింటాను" అన్నాడు.

అచలచదివి వినిపించింది- "హైదరాబాద్ విశేషవార్తాహరు. పట్నంలో బీదకార్మికులు నివసించేచోటని నిప్పంటుకుని జ్వాలలు లేచాయి. అప్పటికే అక్కడ ప్లేగువ్యాధి వ్యాపించివుంది. పైగా ఇప్పుడీ అగ్నిప్రమాదం వచ్చిపడింది. పాపం బీదల కష్టాలకు అంతూపంతూ లేదు. ఇట్టిపరిస్థితులలో కొంతకాలం క్రిందటనే ఇక్కడకువచ్చియున్న సురేశ్ బాబు అని పేరుగల సజ్జనుడు ధనసహాయంచేసాడు. కొన్ని షెడ్లు కట్టించి ఈ నిరాశ్రయులకు సహాయం చేశాడు. అంతేకాదు. తన క్షేమంకూడా చూసుకోకుండా రోగులకు సేవచేస్తున్నాడు. ఇళ్ళన్నీ తగలడిపోతున్నప్పుడాయన అక్కడికి వచ్చాడు. అగ్నిజ్వాలలు చుట్టుముట్టిన ఒక ఇంట్లోనుంచి ఒక స్త్రీ బైటికిరాలేక పోయింది. ఆమెను బైటికితీసుకురాగలిగిన వాడెవడూ లేకపోయాడు. సురేశ్ బాబు వెంటనే సాహసించి ఆ తగలబడుతోన్న యింట్లో ప్రవేశించి-"

చదవటం అయిపోయినతరువాత, చాలసేపటివరకూ కేదారబాబు మౌనంగానే కూచున్నాడు. చివరకు ఒకపెద్ద నిట్టూర్పు విడిచి- "అయితే అతడు మన సురేశ్ బాబే నంటావా?" అనిఅడిగాడు.

"ఔను నాన్నా! మన సురేశ్ బాబే ననుకుంటాను"- అన్నది అచల శాంతంగా. "మన సురేశ్ బాబు"-అన్నది అచల. ఆ 'మన' శబ్దం కేదారబాబు హృదయంలో మరొక రీతిగా ప్రతిధ్వనించింది. నదిలో ఉక్కిరి బిక్కిరై మునిగిపోతున్నవాడికి ఏదైనా కర్రపుల్ల దొరికితే చేతులు చాచి అందుకుని గట్టిగా పట్టుకుంటాడు. అలాగే కేదారబాబు కూతురునోట వచ్చిన ఆ 'మన' శబ్దాన్ని గుండెకు గట్టిగా అదుముకున్నాడు. తాను అసంభవాలనుకుంటూన్నవి కూడా సంభవం కావచ్చు

నేమో నన్న ఆశ ఆయనలో పొడసూపింది. ఇన్నాళ్ళకు ఆయనముఖంలో ఆశ, ఆనందం తళుక్కు మన్నవి. అన్నాడు— "సురేశ్ బాబు అలా మనతో ఆనాడు కలహించి పోయినందుకు ఈపాటికి పశ్చాత్తాప పడు తూంటాడని అనుకోవూ?"

"అలాగే అనిపిస్తూన్నది నాన్నా!"

"తిన్నగా అంటావేమిటి? తప్పకండా పశ్చాత్తాపపడతాడు. ఏం సందేహంలేదు. లేకపోతే ఇలా కనిపించకండా పారిపోవటం ఎందుకు? అతన్ని పాపం ఆమోస్తరుగా అగ్నిలో దూకకండా ఆపుచేయగల యుశతి ఎక్కడుందోకదా! నిజంగా అతడు పశ్చాత్తాపంలో కగిపోయే ప్రాణత్యాగానికి సంసిద్ధుడైనాడని నేను పూర్తిగా నమ్ముతున్నాను. 'ఔనా, కాదా?"

అచల తండ్రిగారి ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పలేదు. "ఇతర్ల ప్రాణరక్షణకోసం ఆయన ఇప్పుడేకాదు - ఇదివరకుకూడా రెండు మూడు సార్లు ఇలాగే సాహసానికి పూనుకుని ఉన్నారని విన్నాం."

ఈ మాట కేదారబాబుకు ఉత్సాహకరంగా ధ్వనించలేదు.

"అది వేరేసంగతి అచలా! ఒక్కమ్మడి నిప్పులో దూకాడంటే మృత్యువును ఆలింగనం చేసుకో బోయాడన్నమాట. ఇదివరకు సంగ తికీ, ఇప్పటికీ భేదం కనిపించటం లేదూ!

అచల వాద ప్రతివాదాలకు దిగలేదు. "మహాత్ములు పరోపకార పరాయణులు. వారి పరార్థబుద్ధికి స్వకీయ కష్టాలు గోచరించవు."

కేదారబాబు ఉత్సాహం పట్టలేకపోయాడు. "బాగాచెప్పావు అమ్మాయి! అందుకోసమనే నేను నీకు ఎన్నిసార్లు చెప్పాను - అతడు మహాత్ముడనీ, ఉదార హృదయుడనీ. అతనితో సరివచ్చేవాడు ఎవడు న్నాడు ప్రపంచంలో ఆహా! ఎంత బుద్ధిమంతుడు! వట్టి నోటిమాటమీద ఎవరిస్తారు. అయిదువేల రూపాయలు! అతడు పాపం దుఃఖం పట్టలేకనే అలా సాహస ప్రవర్తనకు దిగాడని శపథంచేసి చెప్పగలను"

ఆయన శపథంచేసి చెప్పనక్కర్లేదు. అంతమాత్రం అచలకు తెలి యకపో లేదు. నిజానికి ఆ విషయంలో ఆమెకు తెలిసినదానిలో కేదార బాబుకు నూరోవంతుకూడా తెలయదు. కాని ఆమె జవాబు చెప్పలేదు. లజ్జాచిహ్నం ఎక్కడముఖంలో ప్రకటిత మౌతుందోనని ఆమె తలవంచు

కాని చూస్తుంది. మూర్ఖమైన నిశిత దృష్టికి అందనిది లేదు. పులకితచిత్తుడై అన్నాడు. "మానవుడైనవాడు తన్ను ఏదో సుఖాన్ని పొందుతూ, ఆ వేశం వచ్చి పైన [illegible] కోసం [illegible] ఆతని స్వభావం అంగీకరించి నిర్భయంగా చూస్తుంది. [illegible] నిర్భయంగా [illegible] కూడదు. [illegible] ఎంతటి [illegible]! [illegible] ఆహా! ఏం [illegible] అగ్ని [illegible] ఆహా! ఎంత గొప్ప హృదయం? [illegible]" - అంటూ దీర్ఘ నిశ్వాసం విడిచాడు.

అచల [illegible] గా [illegible].

"మనం ఒక టెలిగ్రాం ఇచ్చి అతని కబురు తెలుసుకోవటం మంచిది కాదూ! ఏ మూలకో పోయి ఉన్నాడేమో? [illegible] మనం గతాన్ని మనసులోకి తీసుకొని ఉండటం మంచిదా?"

ఈ సామ్యం అచల తలూపింది. "నాకు మరేమీ తోచటం లేదు. తెలియటం లేదు" అన్నది.

"హైదరాబాద్‌లో సురేశ్‌ను ఎరిగినవాడు ఉంటాడు? - అతని మీద నా కొనాడు చాల కోపమే వచ్చింది. కాని నా మనస్సులో ఇప్పుడేమీ లేదు. ఇప్పుడే ఒక టెలిగ్రాం రాసి పంపిస్తు అచలా! అతని సమాచారం తెలుసుకోవాలని నాకు మరీ వ్యాకులంగా ఉంది."

"అయితే ఇప్పుడే టెలిగ్రాం ఇస్తాను" - అంటూ టెలిగ్రాం ఫారం గదిలోకి పట్టి తీసుకువస్తానని లేచి బైటికి వచ్చింది. ఇంతలో సురేశ్ ప్రత్యక్షమైనాడు.

అచలాదేవి సురేశ్ ముఖాన్ని చూచి ఉలికిపడింది. హృదయం లోని నిగూఢ విషాదం వల్ల ముఖం ఎంతగా వాడిపోయి, కాంతివిహీన మైపోయిందో - ఆ ముఖ ప్రత్యక్షంగా [illegible] అవగతమౌతుంది. తానేపటి వరకూ ఎవరూ మాటాడలేక పోయారు.

"నాన్నగారు ఉన్నారు. లోపలికి రండి. హైదరాబాద్ నుంచి ఎప్పుడూ రావటం? క్షేమమేనా?" - అని పలకరించింది అచల చివరకు.

ఆమె మాటల్లో అప్రయత్నంగా ఏదో సానుభూతి ప్రకటించింది. ఆదాత్మీయానికతడు నిలవలేక పడిపోతాడా అనిపించింది. [illegible] తన విస్మరణపాత్రమైన జ్ఞాపకం తెచ్చుకున్నాడు. ఆమె అనుకూలత

కాలముందు అంజలిబద్ధుడై కూచుని, తన దుష్కృతికి నిష్కృతి చెప్పుకోవాలన్న గాఢ అభిలాషను బలవంతాన అణచుకున్నాడు. "నేను ఫైజాబాద్ వెళ్ళిన సంగతి మీకెలా తెలిసింది?"—అని అడిగాడు.

అచల ఇదివరకు మల్లేనే స్నేహ స్వరాన అన్నది—"ఇప్పుడే వార్తాపత్రికలో చదివి మీకు టెలిగ్రాం ఇవ్వమని చెబుతున్నారు నాన్నగారు. మీసమాచారం తెలుసుకోవాలని ఆయన చాల ఉత్కంఠతో ఉన్నారు. రండి, ఆయనతో కలసి మాటాడుదురుగాని."—అంటూ అచల వెనక్కి మళ్ళింది.

"మీనాన్నగారు నన్ను బహుశః క్షమించవచ్చు. కాని నువ్వు ఎలా క్షమించ వచ్చా!"

అచల పెదవులమీద మందహాసం చిందింది. అన్నది— "మా మీద నాకోపం ఆ ఒక్కనాడే – నండి. లోపలికి రండి"

౧3

"వివాహ శుభదినం తెలుపుతూ మహిమబాబు రాసిన ఉత్తరం చూసుకొని వెంటనే బయలుదేరి వచ్చేశా"నని సురేశ్ బాబు చెప్పినప్పుడు కేదారబాబు సిగ్గుపడుతూ, చంచలత ప్రకటించాడు. అచలాదేవి ముఖవైఖరిలో విశేషమేమీ లేదు.

"మహిమబాబు పెళ్ళిగదా అని రావలసి వచ్చింది; లేకపోతే ఇంకా కొన్నాళ్ళు ఆసుపత్రిలోనే ఉండి వచ్చేవాణ్ణి."

"ఆసుపత్రిలో ఎందుకు? ఏమైనా కొంచెం..." — అంటూ కేదారబాబు ఉత్కంఠ ప్రకటించాడు.

"ఎబ్బె, ఏమీ లేదుగాని, కొంచెం...ఆరోగ్యం సరిగా ఉండటం లేదు."

కేదారబాబుకు మనస్సు చివుక్కుమంది. "అయ్యయ్యో! భగవంతుడికి పదికోట్ల నమస్కారాలు. అచలాదేవి వార్తాపత్రికలో నీ అలౌకిక వీర గాథ చదివి వినిపించినప్పుడు — ఏమి చెప్పను సురేశ్!—ఆనందంతో, గర్వంతో నాకన్నుల్లోనించి అశ్రువులు ప్రవహించాయి. నీవంటి మహనీయునికి నేను మిత్రుడినైనందుకు భగవంతునికి ధన్యవాదాలు చెప్పుకున్నాను"—అంటూ చేతులు రెండూ శిరస్సువరకూ ఎత్తాడు అంజలి

సూచకంగా. "కాని ఒక్క సంగతి నీకు తప్పని సరిగా చెప్పాలను కున్నాను. మాటిమాటికీ ఇలా ప్రాణాపాయకరమైన సాహసకార్యాలకు దిగటం ఉచితం కాదు సుమీ! ఒకానొక మామూలు స్త్రీని రక్షించేందుకని ఒక గొప్ప వ్యక్తి ప్రాణత్యాగం చేశాడంటే ప్రపంచానికి ఎంత నష్టం?"

"ఏమీ నష్టం ఉండదు" అంటూ ఉల్లాసజనకమైన మందహాసం చేస్తూ ముఖం తిప్పి అచలకేసి చూచాడు. ఆమె అతన్ని నిర్నిమేష దృష్టిని అవలోకిస్తూ అప్పుడే తలవంచుకుంది.

"అలా ఎప్పుడూ అనకు సురేశ్ బాబూ! నీ ఆప్తులైన వాళ్ళకు ఎంతకష్టంగా ఉంటుందో?"

సురేశ్ నవ్వాడు. "నాకు ఆప్తులైనవాళ్ళు ఎవరూ లేరు కేదార బాబూ! ఒక్క బామ్మ మాత్రం ఉంది. నేను చనిపోతే ఆమెకు మాత్రం ఏమైనా దుఃఖం వస్తే రావచ్చు."

కేదారబాబు నేత్రాలు చెమ్మగిల్లినవి. "కేవలం మీ బామ్మకు ఒక్కర్తికే విచారం కలుగుతుందా? అలా ఎన్నడూ అనకు సురేశ్! ఈ ముసలివానికి కలిగే దుఃఖం స్వల్పమని అనుకోకు. ఏమైనా నేను బ్రతికి ఉన్నన్నినాళ్ళున్నూ నీ శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉండాలి సుమీ!"

అప్పటికి రాత్రి 10 గంటలయింది. ఇంటికి వెళ్ళిపోయేందుకు లేచి సురేశ్ చేతులు జోడించి "కేదారబాబూ! నాప్రార్థన ఒకటి విని మన్నించాలి. మహిమ బాబు వివాహం మాయింట్లో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు జరిగినాయి. ఎల్లుండే పెళ్ళి. కాబట్టి మీరు రేపటిరాత్రికే వచ్చి మాయిల్లు పావనం చెయ్యండి. లేకపోతే మీరు నన్ను మనః పూర్తిగా క్షమించినట్లు నేను నమ్మలేను." అంటూ అకస్మాత్తుగా వంగి కేదారబాబు పాదాలమీద పడ్డాడు. కేదారబాబు విస్మితుడై అతన్ని అడ్డగించేందుకు చేతులు చాచాడు. కాని "అబ్బ" అన్న బాధాసూచితమైన ఆర్తధ్వని విని గాభరాపడిపోయాడు. అతని వీపుమీద కాలిగాయంపట్టెడికామాలు కట్టు కట్టి ఉన్నది. తెలియక కేదారబాబు అక్కడే చేయివేశాడు. కట్టు జారిపోయింది. గాయం రేగింది. అచల మెరుపుసోకిన మనిషిలా లేచి వచ్చి కట్టు ఎత్తి పట్టుకుని – 'భయంలేదు, నేను నిమిషంలో సరిచేస్తాను'

అంటూ సురేశ్‌ను సోఫాలో కూచో పెట్టి యథా పూర్వకంగా బేండేజి బిగిస్తోంది.

కేదారబాబు బిత్తరపోయి చూస్తూ కుర్చీలో కూచున్నాడు. చాల సేపటివరకూ ఆయన నోట మాట రాలేదు. కుర్చీ వెనుకవైపున రెండు మోచేతులానించి నిల్చుని అచల బేండేజి బిగిస్తున్నది, చూస్తూ చూస్తూండగానే ఆమె కన్నులనించి అశ్రుబిందువులు ఒకటివెంట ఒకటి రాలి పడసాగినవి, సురేశ్‌బాబు అట్టెతిరిగి ఉండటం వల్ల అది గమనించలేదు. అయినా అతడు వేరే లోకంలో ఉన్నాడు. కన్నులుమూసుకుని, స్థిరంగా కూచుని, తన ఛాతిమీద అచలాదేవి చేతులు రాస్తూ ఉంటే - ఆ కోమల కరస్పర్శను అనుభవిస్తూ ఉన్నాడు.

ఎలాగో కన్నీళ్ళు ఆపుకుని అచల అన్నది - "ఇవాళ నా ముందు మీరొక ప్రతిజ్ఞ చెయ్యాలి"

ధ్యానభంగం అయినవాడు వలె సురేశ్ ఉలికి పడి నీరస కంఠాన "ఏం ప్రతిజ్ఞ?" అన్నాడు.

"ఇలా ఇంకెప్పుడూ ప్రాణాపాయ కరములైనపనులు చెయ్యనని"

"ప్రాణాలు పోగొట్టుకోవాలని నాకూ ఉండదు. కాని ఇతర్ల కష్టాలు చూస్తోంటే నాకు హితాహిత బుద్ధి లేకండా పోతుంది ఎందు చేతనో. చిన్నప్పటినించీ నాకిదే స్వభావం."

అచల ఏమీ మాటాడలేదు, ఒక నిశ్వాసాన్ని ఆపుకో ప్రయత్నించింది. అది సురేశ్ గమనించాడు. బేండేజి బిగించటం పూర్తిఅయింది. సురేశ్ మెల్లగాలేచి "రేపు ఈదీనుని గృహం మీచరణరజంతో పునీతం కావాలి" అన్నాడు. మరుక్షణమే కన్నులు అశ్రుసిక్తములైనవి. కాని మాటలోమాత్రం వ్యాకులత ప్రకటంకాలేదు.

"అలాగే" - అన్నది అచల నేలచూస్తూ. సురేశ్ కేదారబాబుకు నమస్కారంచేసి నవ్వుతూ - "నా ఆశలు వమ్ము చెయ్యకండి సుమీ" - అని అచలాదేవి ముఖంకేసి చూస్తూ ఒక మౌననివేదన సమర్పించి మెల్లగా వెళ్ళిపోయాడు,

మర్నాడు సకాలానికి సురేశ్ బండి వచ్చింది. అప్పటికే కేదార బాబు సిద్ధంగా ఉన్నాడేమో, కూతుర్ని తీసుకుని ఆ బండీలో సురేశ్ ఇంటికి వెళ్ళాడు.

సురేశ్ బాబు భవనంచూచి కేదారిబాబు ఆశ్చర్యపోయాడు, సురేశ్ మంచి ధనవంతుడని ఆయనకు తెలియకపోలేదు. కాని ఇంత గొప్ప ధనవంతుడని మాత్రం ఊహించుకోలేక పోయాడు. [illegible] అదృష్టం తెలిసినమీదట ఆయన ఆనందం మరీ పొంగులువారింది.

సురేశ్ వచ్చి ఇద్దరికీ స్వాగతం ఇచ్చాడు. నవ్వుతూ అన్నాడు— "మహిమ్ తన హృదయాన్ని పోనిచ్చాడు కాదు. [illegible] మా యింటికి రావటానికి ఎంతచెప్పినా ఒప్పుకున్నాడు కాదు."

ఆమాటకు కేదారిబాబు జవాబు చెప్పలేదు. [illegible] వచ్చి [illegible] గదిలోనికి తీసుకు [illegible] మర్యాదగా [illegible] "నేను నీకు [illegible] అమ్మా! [illegible]" అని [illegible]

అచల ఆమెకు నమస్కరించి, ఆమె పాదధూళి శిరసావహించి— "మీరు ఇక్కడికి ఎప్పుడు వచ్చారు—" అని ఆశ్చర్యపడుతూ అడిగింది.

మహిమకు ఒక బామ్మ ఉన్నదన్న సంగతి అచలకు ఇంతవరకు తెలియదు. ఆమె ఆశ్చర్యానికి కారణం గ్రహించుకుని [illegible] నవ్వుతూ— "నేనిక్కడే ఉంటాను. నేను సురేశ్ బామ్మను. అయినా మహిమ్ నాకు పరాయివాడు కాడుగదా! [illegible] అమ్మా!—" అన్నది.

ఆమె స్వభావం అత్యంత సరళంగా ఉంది. కంఠస్వరం కోమలంగా ఉంది. హృదయం స్నేహపిచ్ఛిలమైనది. ఒక్క క్షణంలో అచల హృదయం ఆలోచితమైనది. ఆమెకు తల్లిలేదు. తల్లిలేని కొరత తీర్చగల మరే స్త్రీ తనకు లేకపోయింది. బుద్ధితెలిసిన నాటినించీ కేవలం తండ్రి ప్రేమలో పరివర్ధమాన అయింది. అయినా ఆ ప్రేమ ఆ హృదయంలోని ఒకస్థానాన్ని మాత్రమే ఆక్రమించుకుని ఉంది. ఈ సంగతు లన్నీ ఇప్పుడు ఒక్క క్షణంలో ఆమెకు అనుభవంలోనికి వచ్చింది ఇవాళ ఒక పరాయి ఇంట్లో ఒక పరాయివాని బామ్మ 'అమ్మా! కోడలా'' అంటూ ప్రేమగా దగ్గరకూచో పెట్టుకుంది. మొదటతనకు సిగ్గనిపించినమాట వాస్తవమే. కాని "కోడలా!" అన్న ఆ సంబోధనలోమాధుర్యం, గౌరవం [illegible] ఆమె హృదయానికి అవగతమై పోయినవి.

చూస్తూండగా ఇద్దరికీ సంభాషణ పెరిగిపోయింది. అచల చివరకు సిగ్గుపడుతూ—"మరి అత్తగారూ! నన్ను తీసుకువచ్చి దగ్గర కూచో బెట్టుకున్నారు. బ్రాహ్మమతస్థులంటే మీకు అసహ్యం లేదా?"— అని అడిగింది.

బామ్మ ఆమె గడ్డాన్ని ఫుణికి తన అంగుళులను ముద్దుపెట్టుకుని అన్నది "నీవంటే అసహ్యం దేనికి తల్లీ! నీవంటి ఆడపిల్లల్ని ధర్మం పేరుకొంత మాత్రాన దగ్గర కూచోబెట్టుకోటానికే సంకోచించేటంత గుడ్డిగా మా హిందూ స్త్రీలు! అంతమరీ మూర్ఖులు కాదమ్మా కోడలా! అయినా నీమీద ద్వేషం ఎందుకు?

అచల మరీ సిగ్గుపడింది—"నన్ను క్షమించండి అత్తగారూ! నాకు తెలియక అడిగాను. మా సామాజికులు కాని స్త్రీలతో నాకు పరిచయాలు లేవు. అట్టి అవకాశమూ నాకు లభించలేదు. వాళ్ళు మిమ్మల్ని అత్యంతం ద్వేషిస్తారని మాత్రం వింటూ వచ్చాను. మమ్మల్ని ముట్టుకుంటే స్నానం చేస్తారని కూడా అనేవాళ్ళు."

"ద్వేషం లేదు తల్లీ! మా బాహ్యాచారాన్ని చూచి వారలా అనుకుంటూ ఉంటారు. నిజానికి మేమెవర్నీ ద్వేషించము. మా దేశంలో మా యింట్లో ఒక మాలజాతికి చెందిన 'దాది' ఉండేది. అది అంటే నాకెంత ప్రేమో చెప్పలేను."—అని కాసేపు ఆగి ఇలా అడిగింది—"నీకా విషయం ఇప్పుడెందుకు జ్ఞాపకం వచ్చిందో చెప్పు. సురేశ్ మాటల వల్లనేనా? నన్ను చూచా?"

అచల మరీ సిగ్గుపడిపోయింది. "చాల రోజులక్రిందట ఆయనే ఒకసారి చెప్పారు."

"అది వాడి స్వభావం. నోటికి ఏదివస్తే అది నాలుగు వీధులూ చాటించి వస్తాడు. బ్రహ్మ సమాజికులతో పరిచయం లేదు, వాళ్ళ ధర్మం ఏమిటో తనకు తెలియదు, వాళ్ళంటే తనకు మంట అని చెబుతాడు. ఈ విషయంమీదే ఎన్నో సార్లువాడు మహిమ్‌తో దెబ్బలాట వేసుకునేవాడు. కాని నేను ఇన్నాళ్ళనించీ వాణ్ణి పెంచాను. నాకు తెలిసినంతవరకు వాడికి కాస మీదా ద్వేషంలేదని నేను గట్టిగా చెప్పగలను. ద్వేషించే సామర్థ్యంకూడా లేదు వాడికి. మీ విషయంలో వాడి ప్రవర్తన ఎరుగున్నావు కదా అమ్మాయి! మీతో వాడికి పరిచయం కలిగిన నాటినించీ"

ఆమె వాక్యం పూర్తి చెయ్యలేక పోయింది. అచల [illegible] ముఖవైఖరి చూచి ఆమె ఆగిపోయింది. తనతో సురేశ్ కు పరిచయం ఏర్పడిన నప్పటి నించీ ఈ బామ్మను ఏ విషయాలు తెలుసునో అచల పూర్తిగా ఎరుగదు. అయినా ఏదో కొంచెమో గ్రాహ్యం తెలిసిందని మాత్రం రూఢి అయింది. క్షణకాలం ఇద్దరూ మౌనంగా ఉన్నారు. చివరకు అచల ఒకి నిసింగా లజ్జ అణచుకుని- "అయితే అత్తగారూ! సురేశ్ బాబును మీరే పెంచా రన్నమాట!-" అని అడిగింది.

"ఔనమ్మాయి! నేనే అతన్ని ఇంతవాణ్ణి చేశాను. పదేళ్లనాడు తల్లితండ్రులు గతించారు. ఇప్పటికి నా బాధ్యత పూర్తికాలేదు. నా భాగం ఏమంతకూడా తగ్గలేదు. ఎవరి కష్టాలైనా, దుఃఖాలైన వాడు సహించలేడు. తన ప్రాణాల్ని కూడా లక్ష్యం చెయ్యకుండా ఆపత్తు తెచ్చుకుంటాడు. రాత్రింబవళ్లు వాడికోసం ప్రాణాలరచేత పెట్టుకొని కాలం వెళ్ళబోస్తున్నాను"

"హైదరాబాదు సంఘటన మీరు విన్నారు కాబోలు"-అన్నది అచల మెల్లగా.

"ఎందుకు వినలేదు? విన్నానమ్మా, విన్నాను. అందుకనే ఎప్పుడూ దైవంతో మొరపెట్టుకుంటూ ఉంటాను - ఓయి భగవంతుడా! నేను బ్రతికివుండగా ఇలాంటి సంఘటనలు నాచెవిని పడనీయకు - నిర్దయుడివై ఒక్క కాలతాపులో నన్ను రసాతలానికి తొక్కివేయకు - నేను సహించలేను తండ్రీ-" ఆమె కంఠం అశ్రురుద్ధమై పోయింది. మాతృ వాత్సల్యం చిందులాడుతూన్న ఆమెముఖం చూచి అచలకూడా కన్నీళ్ళు విడిచింది. "మీరెందు కాయన్ను కాస్త అదుపుచేయకూడదండీ అత్త గారూ!"-అని అడిగింది గద్గద స్వరాన.

"అదుపా? నే నేమి అదుపుచెయ్యగలను తల్లీ! అదుపుచెయ్యగల పిల్ల ఈ విశాల ప్రపంచంలో ఎక్కడైనా దొరక్కపోతుందేమో నని వెదకుతూ ఉన్నాను. కాని ఏం లాభం? వాడికి సంకెళ్ళు తగిలించగల పిల్లను భగవంతుడే చేకూర్చాలి-గాని నే నెక్కడపట్టుకు రాగలను?"

"మీ మనస్సుకు నచ్చినపిల్ల ఎక్కడా దొరకలేదూ?"

"చెప్పాను కదా అమ్మా! భగవంతుడు స్వయంగా ఇవ్వనిదే మన కేదీ లభించదని. పెళ్ళిచింతే లేకుండా తిరుగుతూంటే సురేశ్ ఒక

నాడు స్వయంగావచ్చి - "బామ్మా! నీకు కోడల్ని తెస్తాను"—అని చెప్పాడు, అప్పుడు నే నెంత ఆనందించానో చెప్పలేను. నేను వాణ్ణి మనసా ఆశీర్వదించి - "నీ మీద పూలమాలలు, చందన గంధం వర్షించవలె నాయనా! నీమాటలు నిజమే ఐతేగాక"—అన్నాను. నాకోడల్ని ఎప్పుడు చూస్తాను - పసుపుగుడ్డలతోడి కొత్తదంపతులను నాయింటికెప్పుడు తెచ్చుకుంటాను - అని ఉవ్విళ్ళూరి పోయాను. ఒక్కసారైనా ఆ అమ్మాయిని నాకు చూపించరా నాయనా - అని ఎంత బ్రతిమాలినా సురేశ్ విన్నాడు కాదు. నవ్వుతూ-"తొందరెందుకు బామ్మా! ఎప్పుడో ఒకనాడు వెళ్ళి అంతా నిశ్చయం చేసుకు రావచ్చులే"—అని రోజులు గడిపాడు. చివరకొకనాడు అకస్మాత్తుగావచ్చి - "ప్రపంచం సాఫీగా నడవటంలేదు బామ్మా! ఈరాత్రి బండికే వెళ్ళిపోతున్నాను. పశ్చిమదేశ సంచారం చేసివస్తాను"—అని చెప్పాడు. 'అసలు విషయం ఏమిట'ని ఎంత అడిగినా జవాబు చెప్పాడు కాడు. ఆరాత్రే వెళ్ళిపోయాడు. నేననుకున్నాను— "కేవలం మా అబ్బాయికి ఇష్టం కలిగినంత మాత్రాన ఏమౌతుంది. ఆ అమ్మాయికీ కూడా జన్మాంతర తపస్సు ఉండాలి కదా! ఔను కాదమ్మాయి!"

అచల తలమాత్రం ఊపింది. ఆఅమ్మాయి ఎవరో బామ్మకు తెలియలేదని అచలకు అర్థమైపోయింది. గుండె మీదినించి ఏదో బరువు తీసివేసి నట్లయింది. కాని మరుక్షణమే... ఆ బరువుపోయినా గుండెమీద నలుగురు అలాగే వున్నట్లు ఆమె అనుభవించింది.

భోజనాలైన తరువాత బామ్మ అచలను వెంటబెట్టుకుని భవనమంతా- గదులూ, వివిధ వస్తువులూ అన్నీ చూపించింది, చూపిస్తూ చూపిస్తూ ఆమె ఒకదీర్ఘ నిశ్వాసం విడిచి- "అమ్మాయి! చూచావుకదా! మాకెందునా లోటులేదు. కాని ఇదంతా లక్ష్మిలేని వైకుంఠంలా ఉంది కాదూ! నాకు దుఃఖంరాక ఎలా ఉంటుందమ్మా చెప్పు"

ఇంతలో నౌకరువచ్చాడు. కేదారబాబు బయలుదేరి వెళ్ళటానికి సిద్ధంగా ఉన్నారని వాడు కబురుతెచ్చాడు. అచల ఆమెకు నమస్కరించి ఆమె పాదధూళి శిరసా ధరించింది. బామ్మ ఆమెచేయి పట్టుకుని సంకోచిస్తూ-"ఒక్కమాట అడుగుతాను తల్లీ! నువు మరొకలా అనుకోవుగదా!"- అన్నది.

ఆమెచవూరా గమనించి అచల మందహాసం చేసింది.

“ఆ- సుహాస్‌బాబుల సమా దానాలన్నీ ముగిసే నాటికి నేను పండాను, సుహాస్ పెరిగాడు. కానుకుంటే మీ నాన్నగారికి ఆ సంబంధం ఇష్టంలేదనీ, కేవలం నిర్బంధాల వల్లనే—

“నిజమేనండీ అత్తగారూ!” అన్నది అచల ప్రశాంతంగా తల వంచుకుని.

బామ్మ ఆవేశంతో ఆమె రెండు చేతులూ పట్టుకుని- “ఎంత నమ్మా! ఆ దౌర్భాగ్యం. ప్రేమ ప్రధానం. ప్రపంచం ఎంతమందిని మనుష్యుల్ని ఏవిధమైన క్షోభపెడుతోంది. నేను సుహాస్‌ను బాగా ఎరుగుదును. అతని కోసం నువ్వు ఎటువంటి కష్టాలయినా సహించగలవు. అంతే నిజం. దౌర్భాగ్యమది మనిషి. ఎప్పటికైనా భగవంతుడు న్యాయం అనుమానం లేదు. పంచుకు కాగలడు. నీ అమాయకత్వ ప్రేమను అర్థం చేసుకునేనాటికి బాగు బోనుకోడు. అంతవరకూ నేను నిశ్చయంగా చెప్పగలను.”

అచల మరొకసారి వినమితగ్గా ఆమె పాదాలకు నమస్కరించింది. బామ్మ ఆమె గడ్డాన్ని పుణికి ముద్దుపెట్టుకుని తన అంగుళులను ముద్దాడింది. “నాకూ నీలాంటి కోడలొకర్తె దొరికితే నా భాగ్యం పండిపోనూ!” అన్నది.

సురేశ్ వచ్చి ఇద్దర్నీ బండిలో ఎక్కించి సముద్రాగారం చుట్టి తిరిగి వచ్చాడు. మునిసిపల్ దీపప్రకాశంలో పడి అతని ముఖం బండిలో వెనుకనున్న అచలాదేవి దృష్టిని ఆకర్షించింది. అతని మనస్సులో ఏముందో భగవంతునికే తెలియాలి. కాని అనివార్యమైన బాహ్యవ్యాపారం కంఠం వరకూ వచ్చి బయటికి రావాలని ప్రయత్నం చేస్తోంది.

బండి వేగంగా దాటిపోయింది. ముఖం తిరిగింది. అచల ఆలోచనా సముద్రంలో మునిగింది. నాటి సంఘటనలన్నీ కలలా కనిపించాయి. కాని అది సుఖస్వప్నమో, దుఃఖస్వప్నమో ఆమె నిర్ణయించుకోలేకపోయింది. కుమారబాబు మాత్రం కొంతసేపు దాకా మౌనంగానే కూర్చున్నాడు. బహుశః సురేశ్ దౌర్భాగ్యం ఆడుతున్న వింతనాటకంలో గురించి ఆలోచించాడేమో! చివరకు ఒక దీర్ఘనిశ్వాసం విడిచి అన్నాడు- “ఆహా! ఎంత మంచివాడు!”

కాని కూతురేమీ మాట్లాడలేదు. అందుచేత ఉత్సాహం తగ్గి ఆయనకూడా మౌనముద్రలోనే ఉన్నాడు.

బండివచ్చి ఇంటివద్ద ఆగింది. నౌకరువచ్చి తలుపుతీసి నిల్చున్నాడు. అప్పటికి కేదారబాబు యథాస్థితికి వచ్చాడు. ఒకదీర్ఘ నిశ్వాసం విడిచి- "సురేశ్‌ను మన మెవరమూ అర్థంచేసుకోలేకపోయాం. అతడు నిజంగా దేవత"- అని గొణుక్కున్నాడు.

౧౪

నేడే అచలాదేవి వివాహం. వివాహమండపం దగ్గిర సురేశ్ ఒక్కనిమిషంమాత్రమే కనిపించాడు. ఆ తరువాత ఎక్కడ మాయమైపోయాడో - ఆరాత్రంతా పత్తాలేడు.

వివాహం ముగిసింది. మొదట ఒకటి రెండు రోజులు అచలకు భయంభయంగా ఉండింది. ఆనాడు బామ్మ చెప్పినమాటలు ఆమెకు మరపురాలేదు. నెమ్మదిగా హృదయానికి స్వస్థత చిక్కింది.

మహిమబాబు గాంభీర్యం మాత్రం చెక్కుచెదరలేదు. ఆనందంగాని, ఆనందం లేకపోవటంగాని అతని ముఖంలో ఎక్కడా ఏమూలా ప్రకటితం కాలేదు. కాని నూతనవధూవరుల పరస్పరావలోకన సమయాన అతని ముఖం చూచినప్పుడు అచలాదేవిహృదయం ఆనందంతో, మధురిమతో అంచులు వారింది. మనసా అతని పాదాలపై వ్రాలి త్రికరణశుద్ధిగా చెప్పింది—"ప్రభూ! నా భయం తీరిపోయింది. నీ సన్నిధానమే నాకు స్వర్గం. నేటినించి ఎప్పటికీ నీకుటీరమే నాకు రాణివాసం"

అచలను అత్తగారింటికి పంపించేనాడు కేదారబాబు ఉత్తరీయంతో కన్నీళ్ళు తుడుచుకుంటూ— "అమ్మా! ఇదే నా ఆశీర్వాదం. దుఃఖాల్ని, దారిద్ర్యాన్ని అంగీకరించి నీ జీవనమార్గాన, నీకర్తవ్యక్షేత్రంలో విఘ్నాల్ని అతిక్రమించి ముందుకుపో" అని కన్నీళ్ళు తుడుచుకుంటూ పక్కగదిలోకి వెళ్ళాడు.

శ్రావణమాసం. సూర్యుని ప్రకాశం మందంగా ఉంది. వర్షం కురవటం లేదుగాని ఆకాశంనిండా మేఘాలు వ్యాపించాయి. బురదనిండిన ఆ పల్లెటూరి వీథిని పాలకీలో అచల అత్తగారింటికి చేరుకుంది. వివాహసమయంనాటి ఉత్సాహం సగంవరకు ఆదారిలోనే అంతరించింది.

గ్రామాల్ని గురించీ, పల్లెప్రజలను గురించీ ఆమె పుస్తకాల్లో చదివింది. వారి దుఃఖాల్లో, దారిద్ర్యంలో కవిత్వం, సౌరభం ఉన్నట్లు ఆ

పుస్తకాలు వచ్చాయి. కాని పాలకీదిగి నాలుగడుగులు వేసినా అవలోకించలేదు. కవిత్వమేమీ ఉన్నట్లు ఆ మనసు స్ఫురించలేదు. పల్లెపట్లు ఎంతో నిరాసం దంగా, నిస్సంగంగా ఉంటాయని ఆమె అనుకోలేదు. మల్లెపువ్వులు, చిన్న చిన్న వనాలు, కట్టెలు, గుడిసెలు, తోటలు కప్పిన గుడిసెలు అన్నీ అంతటా స్వప్నలోకంలోని దృశ్యాలు గా కనిపించాయి. ఆమె హృదయం సేదదీరుతున్నట్టున్నది. ఫలప్రదాల్లో పచ్చదనం, స్వచ్ఛమైన సౌందర్యం - ఇన్ని ఎంతోకాలం వృథాగా కనిపించి హృదయంలో అద్భుతస్పందన కలిగించాయి. అప్పు, అమ్మ, బిడ్డ, నారదులు - ఎవరూ ఉన్నట్లు లేదు. ఎవరో ఒక పల్లెటూరి మాట్లే పాడ పూతల పండుగలను గృహస్థాపనం చేయగలిగినది మాంసేది వచ్చింది. ఆమె మనోరథం గత స్వతంత్రత అంతా ప్రశాంతంగా మారిపోయిందే [illegible] జరిగిలేదు. ఆమె అద్భుతానుభవం పొందింది. ఆ పల్లెయూ మనుషులు నిర్మలంగా [illegible] చెట్లేలా. ఇక్కడ స్త్రీలు అమాయకులు ... [illegible] వచ్చారు. వసంతపు పయనం ప్రారంభించిన నాటికి ఒక కొమ్మ చూపు తోన్నారు. ఒక చేతి లోనికి గ్రామస్తులంతా గుమిగూడారు. గుడ్డ గుడ్డ ... "బ్రహ్మ సమాజం" "స్త్రీస్వాతంత్ర్యం" ఇత్యాది మాటలు ... చెవిన పడ్డాయి.

... ఒక స్త్రీస్వాతంత్ర్యాన్ని ... గ్రామమంతా నగ్గాలు ... ఆ గ్రామ ప్రజలు ... జరిగాయి. ఇప్పుడు పెళ్ళికాకుండా స్వతంత్ర్యంగా ... ఆమె అపవాదం నిజ మైంది. పదహారేళ్ళ పైబడ్డ పెళ్ళి కానిది!

చూడవచ్చిన పేరంటాళ్ళు పెళ్ళిపోయిన తర్వాత అపరాయి మన సైతం అనవలసి వచ్చింది. "ఈమెకి పదహారేళ్ళు అమ్మాయీ! ఇంటి దగ్గిర పనిపాటులన్నీ నేనే చేసుకుంటాను. పెద్దల మాటలు వినదు"- అంటూ ఆనాటినించీ ఉండిపోయిందని ఎంత చెప్పినా వినలేదా పెళ్ళివాళ్ళు. ఆమె ఎందుకు పెళ్ళిపోయిందో అసలు కారణం తెలిసి పోయింది. ఇంత అపవాదం సహించవలసి ఉంటుందని ముందుగానే తెలిస్తే తాని ఆగ్రామంలో అడుగు పెట్టకుండానే ఉండేది. నిశ్చయంగా, గ్రామస్థులను నిర్లక్ష్యంచేసి అక్కడే ఉండగలగటం అసంభవం.

[illegible] ...అచలతో
[illegible] అచలు[illegible]
[illegible] భుజాలు [illegible] (యమసూత్రం) పనిపాటలు చేస్తూ ఉన్నారు. కానీ ప్రస్తుతం వర్షం పడక పెరిగింది. మళ్ళీ కాస్త కాస్త చినుకు ఆరంభమైంది.

"ఇలాంటి యిల్లు నే నెక్కడా చూడలేదమ్మా! ఇంట్లో ఒక్క పురుగు లేదే!..." అన్నది మెల్లగా యశోద.

అచల అన్యమనస్కంగానే కేవలం 'ఊఁ' అని మాత్రం పలికి నేల చేస్తూ ఉండిపోయింది.

"అల్లుడుగారు కూడా లేకుండా వెళ్ళారే. ఎక్కడికి వెళ్ళారో అర్థం కావటంలేదు"—అన్నది మళ్ళీ యశోద.

ఈసారికూడా అచల ఏమీ జవాబు చెప్పలేదు.

ఆ అడవిలో ఆ పూరిల్లు చూచాక యశోదకు కష్టమే అనిపించింది. కాని ఆమె అచలను చిన్నప్పటినించీ పెంచింది. అచల మనసు చిన్నబుచ్చుకున్నదని గమనించి ధైర్యం చెబుతున్నట్టుగా అన్నది—"ఏం పరవా లేదులే అమ్మా! అల్లుడుగారు రాగానే అన్నియేర్పాట్లూ జరుగుతాయి. ఈలోగా వస్తువు మార్చుకుందువుగాని. పెట్టె తెరచి వేరే బట్టలు తీసి ఇస్తాను".

"తొందరేం వచ్చిందిలే యశోదా!"—అని అచల నేలవైపే చూస్తూ కూచుంది. జీవితంలో ఆకాంక్షించిన మాధుర్యం, సౌరభం వెనక్కు పోతున్నట్లు ఆమెకు కనిపిస్తున్నవి.

వర్షపు జోరు హెచ్చింది. శ్రావణమాస మేఘాలు ఆకాశమంతా కావురుకమ్మినవి. సూర్యప్రకాశం లేనేలేదు. సాయంకాలమైందో లేదో నిర్ణయించటం కష్టంగా ఉంది. ఇంట్లో క్రమేణా చీకట్లు వ్యాపిస్తున్నవి. నౌకరు 'యదు' వచ్చి హరికేన్ లాంతరు వెలిగించి ఇంట్లో మధ్యన పెట్టాడు. "అల్లుడుగారు ఎక్కడికి వెళ్ళినట్టూ!" అన్నది యశోద.

"ఎవరికి తెలుసు?" అని యదు వెళ్ళబోతున్నాడు. జవాబు నిర్లక్ష్యంగా, టూకీగా ధ్వనించటంచేత యశోదకు అనుమానం వేసింది. "ఎవరికి తెలుసు? అంటే యేమిటి అర్థం? ఊళ్ళో లేరా యేమిటి?"

“లేదు” - అని చెప్పి యదు వెళ్ళిపోయాడు. ఆ గంటసేపుల నట్ల అతనికి ప్రసన్న భావం లేదు. ఆ విషయం వాడి ముఖంలో కనిపిస్తూనే ఉన్నది. యశోద భయభీత అయింది. వ్యాకులపడుతూ - “ఇక్కడ వ్యవహారమంతా నాకేం బాగాలేదు. తలుపు గడియ వేసి [illegible]” అని అడిగింది.

“ఎందుకు గడియ వెయ్యటం” ఆశ్చర్యపడుతూ అడిగింది అచల.

[illegible] గ్రామం విడిచి వెళ్ళి పట్నంలో ఉంటూ [illegible] గ్రామానికి తిరిగివచ్చిన పాపాన పోలేదు. దొంగలు, [illegible] గ్రామ జీవితాన్ని గురించి [illegible] విషయాలేవీ ఆమె స్మృతిపథంలో నిల్వ [illegible]. [illegible] ద్వారాన్ని [illegible] అనలేకపోయింది, [illegible] “[illegible] సంగ్రామం. ఏమి [illegible]” - [illegible] మరుక్షణమే —

“ఏదీ మృణాళిని ఏది!” - [illegible] కోమలకంఠం ఒకటి ప్రాంగణంలో వినిపించింది. ఒక ఇరవైయేళ్ళ యువతి - పీలగా ఉన్నది - [illegible] వచ్చి నిల్చుని - “నమస్కారం చేస్తున్నాను అక్కా! ఇప్పుడే [illegible] మళ్ళీ వస్తాను” అంటూ అచలాదేవి పాదాలు స్పృశించి, లాంతరు పైకెత్తి ఆమె ముఖం దగ్గర పెట్టి ఒక్కక్షణం పరీక్షగా పరికించి ఆవేశంగా పెద్దగా - “బావా! ఓయ్ బావా!” - అంటూ కేకపెట్టింది.

మహిమబాబు పెళ్ళికూతుర్ని గృహప్రవేశం చేయించి వెంటనే ఈ అమ్మాయిని తీసుకు రావటానికే పక్కనున్న గ్రామానికి వెళ్ళాడు. ఇప్పుడతను ప్రక్కగదిలో నుంచి “ఏమిటే మృణాళినీ!” అంటూ ఆమె పిలుపుకు ప్రతిధ్వని చేశాడు.

“ఇక్కడికి రావయ్యా ఒకసారి”

మహిమ్ ద్వారం చెంతకు వచ్చి “ఊఁ ఏంటి” అన్నాడు.

మృణాళిని మరొకసారి లాంతరు ఎత్తి అచలాదేవి ముఖాన్ని పరిశీలనగా చూచి - “నువ్వే ఓడిపోయావోయి బావా! నన్ను పెళ్ళాడావు కాదు. నాకంటే అందగత్తెనేమీ తెచ్చుకోలేదు నువ్వు”

“నామాట వినవన్నమాట! నీ పరాచికాలు కట్టిపెడతావా లేదా?” - అన్నాడు మహిమ్ ముఖాన గంటు పెట్టుకుని.

"పరాచకాలాడుతున్నా ననుకున్నావా? కావలిస్తే నీ ప్రియతమనే అడిగి కనుక్కో. నే నామె కన్న చక్కనిదాన్ని ఔనో కాదో" అన్నది మృణాళిని నవ్వుతూ "సరే, నీయిష్టం వచ్చినట్టువాగు" — అంటూ పెరటివైపు వెళ్ళిపోబోయాడు.

"అప్పుడే వెళ్ళు, నిన్ను మేం కట్టిపడేశామా!" అని మృణాళిని అచలవైపు తిరిగి, ఎంతో ప్రేమగా ఆమె గడ్డం పుణికి పుచ్చుకుని — "నువ్వు చెప్పు అక్కా మరి! గుండె దహించుకు పోతుందంటావా లేదా? ఈయింటికి రాణి నేను కావలసింది అసలు. మాఅమ్మ బావతో రహస్యంగా ఏమి చెప్పిందో మరి నే నతనికి కంటకంగా కనిపించాను — ఒరే యము! మావాడు ఎక్కడికి వెళ్ళాడో కాస్త చూడు!" అన్నది.

"బావిదగ్గిర కాళ్ళుచేతులు కడుక్కోవటానికి వెళ్ళా రమ్మా"—అన్నాడు యము.

"అరే, ఇంత చీకటిలో బావిదగ్గర కెందుకూ!"—క్షణంలో ఆమె నవ్వుమొగం విషాదసూచకంగా మారిపోయింది. ఆమె గాభరా పడింది. "యము! చప్పున వెళ్ళరా నాయనా! లాంతరు వెలిగించుకుని తీసుకుపో. చీకటిలో ఎక్కడైనా ఆయనకు కాలు జారిందంటే - అయ్యో!"

మరుక్షణమే మళ్ళీ ఆమె అచలవైపు తిరిగి లజ్జితయై - "భగవంతుడు నానుదుటాన కష్టాలే రాశాడమ్మా అక్కా! ముసలిమొగుణ్ణి అంటకట్టాడు నా మెడకు. ఆయన్ను జాగ్రత్తగా కాపాడుకోవటంలోనే నా బ్రతుకు గడచిపోతున్నది. సరేగాని అక్కా, లోపలికివెళ్ళి చీరమార్చి వస్తాను. మళ్ళీ మాట్లాడుకుందాం. నీ సవతినని మూతిముడుచుకోకేం! ముందే చెబుతున్నాను" - అంటూ తన నవ్వు కెరటాలను ఇంటినిండా ప్రవహింపచేసి లోనికి పోయింది.

ఆ నవ్వులు, ఆపరాచకాలు అచలకు అతిగ్రామ్యములుగా తోచాయి. తనకే సిగ్గనిపించింది. ఆ నిర్లజ్జ, ప్రాగల్భ్యం స్త్రీ జాతిలో ఆమె ఎన్నడూ చూచినవికావు; ఉంటాయని ఆమె కలలోకూడా అనుకోలేదు. కాని ఆ అమ్మాయి రాకవల్ల ఒంటరితనపు విసుగు సగం తగ్గినట్లనిపించింది. ఆమె ఎవరు? ఎక్కడినించివచ్చింది? మహిమకు ఆమె ఏలాంటి బంధువు?— ఆయా వివరాలు తెలుసుకోవాలన్న కుతూహలం ఆమెలో పొడసూపింది.

“ఎవరమ్మా ఈ మెరీ మంచి [illegible]” [illegible] యశోద.

“[illegible]”— అని [illegible] తల దించుకుంది. [illegible]

వర్షానికి తడిసిపోయిన బట్టలు విప్పి, పొడిబట్ట కట్టుకుని మృణాళిని మళ్ళీ వచ్చింది. “ఏనాడో నాలుగు [illegible] [illegible]. [illegible] నే నెవరినో నీకు తెలియదనుకొంటాను. [illegible] చెప్పింది [illegible]! నేనూ, మా ఆయనా చిన్నప్పటి నుంచీ ఈ యింట్లోనే పెరిగాం. అందుచేత అతన్ని ‘బావా’ అని పిలుస్తూంటాను. మీ మామగారికీ మా నాన్న గారికీ ఆ బాల్యస్నేహం. ఒక నాడు [illegible] మా నాన్న కాలు విరగగొట్టుకున్నాడు. దానితో ఉద్యోగం ఊడింది. నాటినుంచీ మీ మామగారు మమ్మల్ని అందర్నీ ఈ యింట్లోనే ఉంచుకుని పోషించారు. ఆ తరువాత చాలా రోజులకి నేను పుట్టాను. అప్పటికి మా బావ ఎనిమిదేళ్ళ పిల్లవాడు. అతను పుట్టిన నాడే తల్లి చనిపోయింది. అంతకు ముందు పుట్టిన ఇద్దరు మగపిల్లలు కూడా [illegible] [illegible] రీతిగా వ్యాధితో మరణించారు. [illegible] మా అమ్మ [illegible] యజమానురాలయింది ఇంటికి. ఆ తరువాత మా నాన్న కూడా చనిపోయాడు. అప్పటినుంచీ మేము ఇక్కడే ఉంటూ వచ్చాం. ఆ తరువాత చాలా రోజులకు మీ మామగారు కూడా మరణించారు. [illegible] పూర్వం బావ నాకు పెళ్ళిచేసి అత్తగారింటికి పంపించేశారు. [illegible] వంశస్థులు మా అత్తవారు. మా అమ్మ అయినా [illegible] పోను...”

“ఎదీ పెళ్ళికూతురు! ఇక్కడే ఉంది నా?”— అంటూ [illegible] మాటగా అన్నాడు— వచ్చి దరవాజా దగ్గిర నిలుచున్నాడు.

‘రండి, రండి’— అంటూ మృణాళిని ఆయన్ని ఆహ్వానించింది. మళ్ళీ అచలకేసి తిరిగి— “వారే మా ఆయన. నువ్వేం చెప్పవమ్మా అక్కగార్ని! ఆ ముసలాయనకూ నాకూ [illegible] కుదురుతుందని ఈ జన్మకు నా [illegible] చందం— అంతా మట్టిపాలైనాయి కాదూ!” అంటూ నవ్వింది.

అచల ఏమి జవాబు చెబుతోందని సిగ్గుపడి తల వంచుకుంది.

ఆ సజ్జనుని పేరు భవానీబాబు. భార్య మాటలకు తానూ నవ్వాడు. “నువ్వు దానిమాటలేమీ నమ్మకమ్మాయి పెళ్ళికూతురా! అన్నీ అబద్ధాలే.

అందరిముందూ నన్ను అవమానించాలని చూస్తూ ఉంటుంది. దానికి అదే పని. నిజానికి ఇప్పటికీ నావయస్సు—"

మృణాళిని ఆర్ద్రోక్తిలో అడ్డువచ్చింది. "చాల్లెండి, ఊరుకోండి. బావ ఎలాంటి దుర్మార్గుడో భగవంతుడికి తెలుసు. అన్నివిధాలా నన్ను నాశనం చేశాడు. ఏమంటావు అక్కా! ఇలాంటి ముసలాయన కిచ్చేకంటే నన్ను కాళ్ళు చేతులు కట్టివేసి గంగానదిలో పారేస్తే బాగుండేది కాదూ! నిజంచెప్పు"

అచల పూర్వంలాగే మౌనంగానే ఉంది. ఆమెముఖం సిగ్గుతో వెల వెల బారింది.

భవానీబాబు మెల్లిగా లోనికివచ్చి లజ్జావనతమై యున్న పెళ్ళికూతురిముఖం కొంతసేపు పరీక్షగాచూచి తృప్తిపడి అన్నాడు. "అమ్మాయి! నువ్వు నా మర్యాద కాపాడావు ఏమైతేనేం? ఈ దెబ్బతో మా ఆవిడ గర్వమంతా పిండిపిండై పోయింది, ఇన్నాళ్ళకు నువ్వు వచ్చి దాని పొగరణిగించావు. తానొక అందగత్తె ననుకుని కన్ను మిన్ను కానకుండా ఉంది మరీను."

భవానీబాబు అంతటితో ఊరుకోక మృణాళినికేసి తిరిగి అన్నాడు. "అణిగిందా నీ పొగరు? ఇన్నాళ్ళూ ఏ చెట్టూ లేనిచోట ఆముదపుచెట్టే గొప్ప అన్నట్టుగా విర్రవీగావు. ఇప్పుడు చూడు పట్నంవాసుల అందం ఎలాంటిదో! బాగా కళ్ళువిప్పి చూడు."

"ఔనులెండి, ఊరుకోండి. చాలమందిని చూచాను, నా గర్వం అణచే తాహతు ఎవరికీలేదు" అంటూ మృణాళిని పతికేసి బరపిన గుప్త కటాక్షం అచలాదేవి కంట పడ్డది.

భవానీబాబు నవ్వాడు. "విన్నావుకదా మరదలా! నువు కొంచెం జాగ్రత్తగా మాత్రం ఉండాలి. ఎవరి గుండె ఎంతలోతో ఎవరూ చెప్పలేరు. నేను ముసలివాణ్ణి. ఉంటానో, ఊడతానో! నీ వస్తువును మాత్రం నువ్వు జాగ్రత్త చేసుకో నీమేలుకోరి చెప్తున్నా ముసలివాని మాటలు మరచిపోకు"

"మృణాళినీ! నీకు గాత్రం బగిల్లు పరాచకాలే నన్నమాట!"

"ఏం చెయ్యమన్నావయ్యా బావా మరి!"

"వంటింటి వ్యవహార మేమిటో చూడవూ?"

"అరెరె మరచిపోయాను సుమా! అయితే మీరు ప్రతిరోజూ వెళ్ళండి బావా! మేం చూస్తాం ఆపని"

"మేం అంటే ఎవరెవరు?" అన్నాడు సుధాకరం.

"నేనూ, అక్కయ్య" అని పలికి మృణాళిని అన్నపూర్ణవైపు తిరిగి — "అక్కా! నేను వచ్చాను కాబట్టి మళ్ళీ పల్లెలోగా ఈ ఇంటి దొరసాని మాన్యం అంతా నీకు ఒప్పచెబుతాను" అన్నది.

మహేశు భవానీబాయితో సహా ప్రయాణం చేశారు.

"నేనొక గంట ముందుగానే ఇక్కడికి వచ్చి వుండవలసింది. కాని మా అత్తగారు ఇబ్బందిపెట్టి అంపచేసి విడిచిపెట్టి గంటసేపు పట్టుకున్నారు. సరే, నువ్వు బట్టలు మార్చుకోరా"— అని మృణాళిని సంభాషణ ముగించింది.

వర్షం వెలిసింది. మేఘాలుకూడా విచ్చిపోతున్నాయి. చంద్ర బింబం మందంగా ప్రకాశిస్తోంది. ఆకాశం నిర్మలంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

వంటయిల్లు శుభ్రపరచి మృణాళిని అన్నపూర్ణ దగ్గర వచ్చి కూర్చుంది. ఆ మె చేయిని తన చేతుల్లోకి తీసుకుని — "మృణాళినీ! ఇకనుంచీ నేనే పెద్దదాన్ని. నువ్వు నన్ను 'మృణాళిని అక్కయ్యా!' అని పిలవాలని నాకోరిక.

"అలాగే"

"ఇవాళ నీకు వంటయిల్లు, సరంజామా అంతా చూపిస్తాను. రేపు తాళపుచెవి నీకొంగున కట్టేస్తాను, సరేనా?"

"తాళపుచేతులు నా కెందుకు?"

"ఎందుకంటా వేమిటి? అదేమిమాట? వంటయిల్లు అంత తుచ్ఛమైన వస్తువని నీ భావన కాబోలు! ఏం? కాదక్కా! అది గృహిణీ రాజ్యానికి రాజధాని సుమా!"

"రాజధాని అయితే కావచ్చు. దానిమీద నాకంత అపేక్ష లేదు. నీమీదమాత్రం నాకు పిచ్చి అపేక్ష ఉంది. ఇంకా కొన్నాళ్ళు నేను నీ దాపున ఉండవలసిన దాన్నినమ్మా అక్కా!"

మృణాళిని రెండుచేతులతో ఆమెను గట్టిగా కౌగలించుకుంది. "సవతిని నాలుగు తన్ని బయటికి వెళ్ళగొట్టే భార్యలిగాని, ఇంట్లో పెట్టుకుంటారా? ఇదేమి బుద్ధి నీకు అక్కా!"

"మాటికి మాటికీ నవ్వు? ఇలా పరిహాసకం [illegible] నాకు బాగుండేదు అక్కా! ఈరోజుల్లో [illegible] [illegible] [illegible] సంసారాలా?"

మృణాళిని కిలకిలా నవ్వింది. "నేను [illegible] [illegible] [illegible] ఎప్పుడూ [illegible]. నేనే అనుకున్నాను. అందుకే ఆశ్చర్యం [illegible]!"

"ఆట్టి సరసానికి అవకాశం ఉన్నా నా నోట్లో [illegible] ఎప్పుడూ పలకను. అది భద్రమహిళల లక్షణం కాదని మాకలకత్తాలో అనుకుంటారు"

ఆమాటలకు మృణాళిని సిగ్గుపడలేదు. [illegible] అచలను గట్టిగా కౌగలించుకుంది. "నాలాగా ఇంత గట్టిగా [illegible] [illegible] భద్రమహిళలు మీ కలకత్తాలో ఎంతమంది ఉన్నారో చెప్పు! [illegible] అన్ని పనులూ చెయ్యలేరు. [illegible]! [illegible] [illegible] [illegible] పల్లెలోనే నాకు తోబుట్టువులు [illegible] [illegible], ఒక అక్కయ్య దొరకనట్లుగా, కొత్తఅనుభవం కలిగింది. ఈ అనుభవాన్ని, నిన్ను ఆమాంతంగా మరిచిపోలేను. ఇకనుంచీ పరిహాసకంగా తోస్తున్నానా?"

అచల సుశిక్షితయైన బాలిక. పట్నవాసంలో పెరిగినదాను కనుక [illegible] భిన్నమైన వాతావరణంలో భవిష్యత్-జీవితం ఎలాగడుపగలనా అని ఆమె మొదటే అనుమానించింది. "అయితే నన్ను నీ [illegible] ఎప్పుడూ మరిచిపోవూ? నిజమేనా ఆమాట?"—అని అడిగింది.

"మేము పట్నవాసపు పడతులంకాము. ఎన్నటికీ మరిచిపోను. 'నిన్ను నేను మరువను' - అని నిన్ను ముద్దాడి ప్రతిజ్ఞ చేశానంటే - చచ్చిపోయేదాకా ఆమాట పాటించి తీరుతాను."

అచల ఆమాటలను ఎక్కువగా లక్షించలేదు. "దబ్బున పారిపోవుకదా! ఆమాట చెప్పు మొదట"—అని అడిగింది.

మృణాళిని నవ్వింది. "ఆసంగతి మొదటే చెప్పాను. పూర్తిగా నీకు ఛార్జి ఒప్పచెప్పకుండా మాత్రం పోను."

"నాకిప్పుడు ఛార్జి పుచ్చుకోవాలన్న ఆతృత లేదు"

"అయితే మీ ఆయనకు ఒప్పచెప్పి వెడతాను. ఇల్లు విడిచి చాల రోజులు నేనెక్కడ ఉండేందుకు వీల్లేదు. గార్హస్థ్యభారం నా తలమీద ఎంత ఉందో నీకేమైనా తెలుసా?"

"ఊహుం. నాకు [illegible]"

"బాప నాకిప్పటివరకూ [illegible] చెప్పలేదన్న మాట!"—అన్నది మృణాళిని ఆశ్చర్యచకితగా.

"ఊహు. చెప్పలేదు. తనయింటి వ్యవహారాలన్నీ [illegible] చెప్పాడు. కాని తప్పని సరిగా చెప్పవలసిన నీ సంగతి మాత్రం ఎప్పుడూ చెప్పలేదు. నాకాశ్చర్యమౌతున్నది"

"అలాగా" అన్నది మృణాళిని అన్యమనస్కంగా.

అచల కాసేపు మౌనంగా ఉండి [illegible] మృదువుగా అడిగింది. "అయితే నిన్ను [illegible] మాట నిశ్చయమైందా లేదా ఏమిటి?"

మృణాళిని ఇప్పటికీ అన్యమనస్కంగానే ఉంది. ఏదో ఆలోచిస్తూ "ఔను" అని యాంత్రికంగా పలికింది. పలికిన మరుక్షణంలో ఆమాట తన చెవిలో మారుమోగినట్లనిపించింది. ఆమె అచలతో [illegible] చెప్పింది—"[illegible]. నిశ్చయం కాలేదు."

"ఎందుకు కాకుండా పోయింది? మరీ దగ్గర బంధుత్వం ఏమీ లేదాయెను. అదీగాక ఆబాల్యప్రవృద్ధమైన ప్రేమను తోసివెయ్యటం కూడా మంచిపని కాదు."

మృణాళిని ఆ మాటలకు ఉలికిపడ్డది. అచలవేపు కాసేపు తదేక దృష్టిని చూచింది. "నువ్వు ఏలోకంలో ఉండి మాట్లాడుతున్నావు అక్కా! చిన్ననాటి ప్రేమలన్నీ [illegible] యమా? అవి కేవలం ఈ జన్మలో వచ్చే సంబంధాలే కాదు. జన్మజన్మాంతర బాంధవ్యం అది. చిరకాలం నించీ [illegible] నన్నాయనకే ఒప్పగించాడు. [illegible] నడపటంలేదు"

అచల లజ్జిత అయింది. "ఔను అక్కా! ఆమాట నిజమే, అయితే [illegible] నడిచేది—"

ఆమె వాక్యం పూర్తి చెయ్యలేక పోయింది. సిగ్గుతో ఆమె ముఖం మరీ వెల వెల బోయింది. మృణాళిని అది గమనించి, ఆమె హస్తాన్ని ప్రేమగా తన చేతుల్లోకి తీసుకుని ఇలా చెప్పింది. "అక్కా! నీకు భర్త ఇవాళే క్రొత్తగా లభించాడు. పతిసేవలో నాకు అయిదు

సంవత్సరాల అనుభవం ఉంది. ఒక్క మాట చెబుతాను విను; భర్తతో ఎప్పుడూ నీమాటే చెల్లుబడి కావాలని కజ్జాలు పెట్టుకోకు. మన పట్టుదల నెగ్గకపోతే పరవాలేదు. ఏడ్చి గెలిచినా లాభం సున్నా."

ఇంతలో యిమవచ్చి "అమ్మగారూ! భోజనశాల బాగుచేసి వచ్చాను" అని చెప్పాడు.

"సరే వస్తున్నాపద" - అని మృణాళిని రెండుచేతులూ చాచి ఆనందంతో సుఖబింబాన్ని దగ్గరకు తీసుకుని ఒక్క ముద్దుపెట్టుకుని లోపలికి పనిమీద వెళ్ళిపోయింది.

౧౫

"అక్కా! ఓ, అక్కా!"

పిలుస్తుని అచల గాభరాగా గదిలోకి వచ్చింది. మృణాళిని ఎవరి సహాయమూ లేకుండానే ఒంటరిగా చిన్న మేజాబల్ల నొకదాన్ని తిన్నగా లాక్కుపోయి యథాస్థానంలో భద్రపరుస్తోంది. అచల లోపలికి రాగానే ఆమె ఎక్కడలేని కోపం తెచ్చుకుని - "ఏమమ్మా! నువ్వు కాలుమీద కాలు వేసుకుని దొరసానిలా కూచుంటావు. నేను నీ గది అంతా శుభ్రం చేసి అలంకరించి పెట్టాలేం? ఆ చీపురు తీసుకుని ఆ మూలనించి ఊడ్చుకురా" - అంటూ వస్తూన్న నవ్వు ఆపుకోలేక పకపకా నవ్వేసింది.

ఆ మాటలు విని యశోదకూడా అక్కడికి వచ్చింది. "అదేమిటండీ అమ్మగారూ! ఇంతమంది నౌకర్లు, దాసీలు ఉండగా అమ్మాయిగారికి పని చెబుతారేం? ఎన్నడూ లేనిది ఇవాళ ఆమెగారు చీపురుపుచ్చుకుని పల్లెటూరి పిల్లలాగా ఇల్లు తుడుస్తుందా. ఇలా తెండి నేను తుడుస్తా" - అంటూ యశోద చీపురు అందుకోబోయింది. మృణాళిని కృత్రిమ క్రోధం తెచ్చుకుని - చాల్లే నువ్వు వెళ్ళిపో. అమ్మాయిగారి తరఫున వకాల్తా పుచ్చుకో వచ్చావా? అమ్మాయిగార్ని నీకన్నా నేను బాగానే ఎరుగుదును." అంటూ చీపురు అచలాదేవి చేతిలో బలవంతాన ఉంచి, నవ్వుతూ యశోదతో - "తెలుసునా? మీ అమ్మాయిగారు తలుచుకుంటే మా పల్లెటూరి పిల్లలు చెయ్యలేని పనులుకూడా చెయ్యగలదు" అన్నది. మళ్ళీ అచలవేపు తిరిగి - "కానీవమ్మా అక్కా! ఆ మూలనించి తొందరగా తుడుచుకురా" - అని చెప్పింది.

అచల నవ్వుతూ చూస్తూ - "మృణాళిని అత్తా, నువ్వు మంత్రం వెయ్యగలవు; చెప్పనా?"

"అదేమి మాట?"

"నేను నీ యిల్లు వదిలిపెట్టి వెళ్ళిపోతున్నాను - అలా నువ్వు వేసిన మంత్రం కాకపోతే మరేమిటి?"

"నీవిప్పుడు నువ్వు సర్కారు తోటి ఉండి నేను విడిచిపెట్టి వెళ్ళిపోయినా నీ యిల్లు ఎవరు తుడుస్తారని అడుగుతున్నావు గానీ, మంచులాగ కాలం చల్లగా గడిచిపోయింది. నీకెందుకు బెంగ."

అచల నవ్వుతూ మధ్యన నవ్వి - "నువ్వు స్వయంగా నన్ను వెళ్ళగొట్టి నా చేత చాకిరీ చేయిస్తూ నవ్వుకుంటున్నావు. మృణాళిని అత్తా! ఈ అయిదారేళ్ళల్లో నువ్వు నా చేత ఎంతకష్టం చేయించావో తెలుసునా? అన్నం తినడానికి కూడా తీరికలేక ఇంటి పనులతో పెట్టావు యజమానురాలు." అన్నది.

మృణాళిని ఆమె మాటకు నవ్వి మెల్లగా ... అన్నది. "అందుచేతనే నేను నా యింటి ముంగిట పచ్చ చాప్తే ఈ యింట్లో లక్ష్మి ఆవిర్భవించిందని అందరూ చెప్పుకుంటున్నారు. అందరూ అంటారు. భర్త, బిడ్డలు, ఇంటికి - సౌఖ్యం సమస్తానికి, ... అవకాశం లభించని ... స్త్రీ ... సార్థకమైనదని నువ్వే అనుకుంటావు. అక్కడ ... నీ స్థానంలో ... భాగమైనది నా ప్రాప్తం. ఇప్పుడిక నువ్వు ... ఒక పెద్ద కష్టమేనా" - అంటూ మృణాళిని నవ్వడానికి ప్రయత్నం చేసింది. కాని ఆమె పెదవి కంపించింది.

ఆమాటలు వింటోన్న యశోదకు ఏడుపు వచ్చింది. "బాగా ఆశీర్వదించారమ్మగారూ! బాగా ఆశీర్వదించారు." అన్నది. ఆమెకు గతస్మృతులు అనేకం తిరిగి జ్ఞాపకం వచ్చింది. ఆనాడు పాపం ... అచలను యశోద చేతుల్లో పెట్టింది. ఆనాటి పసిబిడ్డ నేటికి పెరిగి ... చేరింది.

"ఊరకే, మాటమాటకు పెద్ద పెట్టున ఏడుపెందుకు వస్తుంది నీకు?" అని మృణాళిని యశోదను మందలించింది.

యశోద కన్నీళ్ళు తుడుచుకుంది. "మీమాటలు విన్న తరువాత దుఃఖం ఆగలేదంటే అమ్మగారూ! మీరే గనక రాకపోయినట్టయితే మేమిక్కడ ఎలా ఉండగలిగేవాళ్ళమో భగవంతుడికే తెలుసు"

మృణాళిని వచ్చి ఆరురోజులైంది. వచ్చిన నాటినించీ గృహ వ్యవహారాలను చక్కబెడుతూనే ఉంది. ఏమిచేసినా ఉల్లాసంగా, సంతోషంగా చేసేది. ఆమె మాటల్లో, పనిపాటల్లో, ఆచారవ్యవహారాల్లో ఒక విశాల- సహజ- స్వాభావిక విస్తృతి ఉంది. ఇన్నాళ్ళనించీ ఆమె శిక్షణలో అచల గార్హస్థ్యవిధులను అవగతం చేసుకుంటున్నది. అంతకన్న ఎక్కువగా మృణాళిని మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న కుతూహలం ఆమెకు మెండయింది. మృణాళిని అత్తగారికి అస్తిపాస్తు లేమీ ఉన్నట్టే లేదు. ఒక్క గాజైనా లేని ఆమె చేతులు చూస్తేనే ఆసంగతి తెలుస్తున్నది. భర్తేమో రోగిష్టిమనిషి, ఆమెకు ఎందుకూ తగినవాడు కాదు. పైగా ఇంట్లో చాకిరి కావలసినంత. రోగంతో తీసుకుంటూ కూడా అత్తగారు సతాయించటం మానదు. సగం చచ్చినట్టు పడివుండవలసినదేగాని ఇంట్లో స్వతంత్రమంటూ లేనేలేదు. ఈ అన్ని సంగతులూ మృణాళిని స్వయంగానే చెప్పింది. అంతగా కంటకావృతమైన జీవనమార్గాన కూడా ఆమె అలసిపోలేదు. పద్మం బురదలో ఉద్భవిస్తుంది; కాని దానికి బురద అంటదు. నేరుగా నీటిపైకి ఎదిగి వస్తుంది; కాని దానికి తడి అంటదు. అలాగే...విద్యావతి కాకపోయినా ఈబీద - పల్లెటూరి లక్ష్మి దారిద్ర్యపంకంలో, సంసారసాగరంలో పీకబంటి మునిగివుంది. అయినా దుఃఖాన్ని ఆవలికి తోసివేసుకో గలుగుతున్నది. ఇంతవరకు శారీరకంగా గాని, మానసికంగాగాని ఆమె క్రుంగిపోలేదు. ఆమెలోని యీవిశేషమే అచలాదేవిని ఆకర్షించి అలవాటులేని పనులుకూడా బలవంతాన చేయించ గలుగుతున్నది. అలవాటు లేకపోయినా సరే, తనపూర్వ సంస్కారానికి విరుద్ధమైనా సరే- ఇప్పుడామె మృణాళిని చెప్పిన పనల్లా చేస్తూనే ఉంది. నేను చెయ్యనని నిరాకరించటం లజ్జాకరంగా తోస్తున్నది. ఈ ఆరురోజుల నించీ తన సంసారానికి అవసరపు విచారాలు పడేందుకు నిమిషమైనా తీరిక లేకుండా పని కల్పించుకుని ఉల్లాసంగా, చలాకీగా ఉంటోంది. ఆమె తిరిగి వాళ్ళఅత్తగారింటికి వెళుతుందేమోనని అనుమానం కలిగినంత మాత్రాన- ఆమెతోపాటే తన ఆనందంకూడా పోతుందేమోనని, ఆయింటి శోభకూడా అంత రిస్తుందేమోనని- అచలకు భయంగా ఉండేది. మృణా

[illegible] యింట్లో [illegible] - [illegible]

"నువ్వు ఎప్పుడూ [illegible] అని [illegible]. [illegible] ఇంతింతగా [illegible] ఎన్నో [illegible] శృంఖలను [illegible]. [illegible] నువ్వు ఒక్కదానివే ఉండాలి" - అన్నావు [illegible] మృణాళిని [illegible].

"ఏమిటమ్మా [illegible]! [illegible] అన్ని [illegible] [illegible]! [illegible]. [illegible] నువ్వు [illegible]. ఏం [illegible] [illegible]. [illegible] చూసావా?"

"[illegible]" - [illegible]

"[illegible]"

[illegible]"

"[illegible]"

"[illegible] అక్కా! నీ సంసారంలో నీకు ఎవరిమీద [illegible], నీకు [illegible] శృంఖలను [illegible]. [illegible] అందరికన్నా మిన్నగా నువ్వు అనుసరిస్తున్న [illegible], ఎవరు చెప్పగలరు?"

మృణాళిని నవ్వు [illegible]. "అందరికన్నా మిన్నగానా? అయివుండవచ్చు" - అనిమాత్రం పైకి అనేసింది [illegible]. ఏమో తన కిష్టమైనది [illegible].

'వనిత' 'వనిత' [illegible], [illegible] ఉన్నది. 'వనిత' 'వనిత'ని నోరారా పాడుతూ [illegible] ఆమె మనస్సుమాత్రం ఏ శృంఖలము ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్టు కనిపించలేదు [illegible]. మృణాళిని చాటున ఉంచే ఆమె ప్రపంచాన్ని [illegible] దృష్టిపథంలో అగ్రం చేసుకోవటం అభ్యసించింది. [illegible] పరిపూర్ణత సిద్ధించలేదు. ఆమె [illegible] మాటికీ ఏదో పరాపాలాడుతూనే ఉంది. ఆసమయాల్లో [illegible] గుడ్డిదీపాల్లో [illegible] పాడుతున్నట్టుగా ఉండేది. "ఏమ్మా, అవన్నీ

ఉత్తుత్త సరసాలే. నేను మనస్సు కష్టపెట్టుకోవలసినంత గూఢార్థం అందులో ఏమీ లేదు. నేనే అపవిత్రంగా దాన్ని అనుమానిస్తు న్నాను"—అని అనుకొని ఆమె మాటిమాటికి మనస్సు సముదాయి చేసుకు ప్రయత్నిస్తూండేది. కాని ఆమెకు తెలియకుండానే ఏదో కొత్త అనుమానం, తీవ్రం అనారోగ్యమై హృదయంలో పొడసూపి కలత వేస్తున్నది. మృణాళిని పరిహాసాలు చేస్తున్నప్పుడల్లా మహిమబాబు గంభీరంగా ఉంటున్నాడు. అది అచలాదేవి అనుమానానికి దోహదమే అయింది. ఆమె ఇలా తర్కించుకునేది- ఆమె సరసంగా మాట్లాడుతూన్న ప్పుడు ఆయనకూడా సరదాతోనే ఎందుకు సరసంగా మాట్లాడకూడదు? అంటే లోపల ఏదో సంకోచం ఉన్నదన్న మాట! పోనీ సరసంగానే మళ్ళీ జవాబు చెప్పలేకపోతే సవ్యంగానైనా రసపోషణ చెయ్యలేడూ? మృణాళిని సరసంగా సంభాషణకు దిగినప్పుడల్లా ఆయన లజ్జితుడై ఎక్క డికో పారిపోతున్నాడు. ఇలా తర్కం బలిసిపోయి అచలాదేవి హృద యం వికలమౌతూ ఉన్నది. ఏదో, ఎక్కడో, నిగూఢమైన అన్యాయం జరిగి ఉందని ఆమె ఒకనిశ్చయానికి రాక తప్పలేదు. మృణాళినితో తాను పసిగట్టలేనంత మంత్రశక్తి కలసి ఉన్నది. ఇంత స్వల్పకాలంలోనే ఆమెపట్ల తనకు ఈర్ష్యాసూయలు కలుగుతున్నాయి. ఎంతప్రయత్నించినా ఆ ఈర్ష్యను త్రోసి వేసుకోలేకపోతున్నది. మృణాళిని వంటి బాలికతో ఒకేయింట్లో, ఎన్నో సంవత్సరాలు కలసి మెలసి వుంటూ ఏ పురుషు డామెను ప్రేమించకుండా విడిచిపెట్టగలడు?

మృణాళిని వచ్చినప్పుడల్లా ఆయింటి వంట బ్రాహ్మణుడు సెలవు పుచ్చుకుంటూ ఉంటాడు. ఈసంగతి అచలకు తెలియదు. ఈసారి కూడా అతడు సెలవుమీదే ఉన్నాడు. కాని మహిమబాబుకు తన చేతుల మీద వంట చేసిపెట్టి తిని పించటమంటే మృణాళినికి అత్యంత ప్రియ మైన కార్యమని అచల గ్రహించలేక పోలేదు. ఆనాడు ఉదయం లేవ గానే అచలాదేవి—"అక్కా! ఇవాళనువ్వు సెలవు పుచ్చుకో"— అని చెప్పింది మృణాళినితో

మృణాళినికి అర్థంకాలేదు. "దేనికి సెలవు?" అని అడిగింది.

"వంట పనికి. ఇవాళ నేను వంటచేస్తాను"

మృణాళిని ఆశ్చర్యపడ్డది, "నువ్వేమిటి, వంట చెయ్యట మేమిటి?

“నాకింత కాఫీకాచడం నేర్పాలని మా [illegible] ఎగిరిపోకు [illegible] అర్థంకాదు! పనిమానేసి. ఇవాళ నేనే వండుతాను”

ఆమె మాటలకు తెల్లబోయిన మృణాళిని నవ్వుతూ అన్నది: “అదేమిటక్కా! నేనుండగా నువ్వు వంటింట్లోకెందుకు దూరడం?”

మృణాళిని ముఖభావాలను కనిపెట్టి అచల సాగదీసి అంది— “వంట బ్రాహ్మణుడూ లేడుగా [illegible] నువ్వెందుకు కష్టపడతావు మరి! ఇవాళ నేనే వండుతాను ఏమైనా గానీ”

అచల ఎందుకింత పట్టుదల పట్టిందో మృణాళినికి అర్థంకాలేదు. నవ్వు ఆపుకుంటూ, కళ్ళతో అభినయిస్తూ అన్నది. “ఛీఛీ, ఇక్కడికొచ్చినా నా అక్క వంట చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలని వచ్చానా మరి! [illegible] అక్కగారూ! [illegible] అంతరంగం [illegible] సహించలేక [illegible]. [illegible] ఫలించాయన్నమాట!”

ఆమాటలను అచల సహించలేకపోయింది. ఆమె ఆవేశం ఇనుమడించింది. హృదయవేదన హెచ్చింది. ముఖంలో గాంభీర్యం ఉట్టిపడగా— “నేను కాని ఇవాళ నేనే వండుతాను”— అని దృఢంగా అన్నది.

అచలను కోపం వచ్చిందని మృణాళిని గ్రహించింది. పరిహాసం [illegible] నవ్వి— “సరే, అయితే నాకే [illegible]. పద, ఏది ఎక్కడుందో చూపించు పదా”— అన్నది.

ఆ సమయానికి మహేశ్ ఇంట్లోనే ఉన్నాడు. ఉన్నాడన్న సంగతి ఆయిద్దరూ మరచిపోయారు. ఉన్నట్టుండి ఎదుట నిలబడేసరికి [illegible] గుసగుసలు ఆపేసి నిలబడ్డారు.

“మృణాళిని ఇక్కడ ఉన్నన్నినాళ్ళు వంట ఆమెనే చెయ్యనీయరాదూ!” అన్నాడు మహేశ్ అచలను ఉద్దేశించి. మృణాళిని ఎందుకింత అభ్యంతరపెడుతున్నదో అతనికి తెలుసు. కాని బైటికి చెప్పవలసింది కాదు.

అచల గుండెలో అగ్నికణిక రగిలినట్లయింది. కోపం దిగమింగుకుని— “నేనే వెళ్ళి వంటచేస్తాను” అని తక్కిన [illegible] ఆలోచించకుండా వేగంగా వంటింటివైపు నడిచింది.

అచలాదేవి పంతంపట్టి వంటిల్లు ప్రవేశించింది. ఆమె బాగానే వంట చేయగలదు. కాని మనస్సు ఆ పనిలో లగ్నమై లేదు! ఆమె పరి పరి విధాల ఆలోచనలను లోనైంది. ఒకవేళ మహీమ్ తన్ను అంతగా ప్రేమించటమే లేదేమో! వివాహానికి పూర్వం సురేశ్ - మహీమ్‌బాబుల సంఘర్షణ జ్ఞాపకం వచ్చింది. ఇక్కడికి వచ్చి నప్పటినించీ మహీమ్ ప్రవర్తన విమర్శించుకుంది. అంతా కలసి జోడించి ఆలోచించుకుంది. మహీమ్ బాబు ఎప్పుడూ ఉదాసీనంగానే ఉంటున్నాడు. తండ్రిగారు అతని సంబంధం వదులుకోటానికి సిద్ధమైనప్పుడు కూడా అతడు కిమ్మనలేదు. గంభీరంగానే ఉన్నాడు. అతడు తన్ను నిజంగా ప్రేమిస్తున్నాడా?

రోజూ అచల, మృణాళిని పంక్తినకూచుని భోజనం చేయటం ఆచారమైంది. రెండుఝాములైంది. మృణాళినిని పిల్చుకురమ్మని యశోదను పంపి అచల ఎదురుచూస్తూ కూచుంది. యశోద తిరిగివచ్చి- "ఆమెగారికి జ్వరంవచ్చి నట్టుగాఉంది. భోజనం చెయ్యరట"- అని కబురుచెప్పింది.

అచల ఏమీ మాటాడకండా రొయ్యికి మృణాళిని గదికి వెళ్ళింది. ఆమెకళ్ళు మూసుకుని పక్కమీద పడుకొనిఉంది. "భోజనం చేద్దువుగాని లేచిరా అక్కయ్యా!" అంది అచల.

మృణాళిని కళ్ళువిప్పి ఆమెకేసి చూచి మందహాసం చేస్తూ— "నువ్వు తినిరా అమ్మా! నాకు ఒంట్లో బాగాలేదు"—అన్నది.

"ఏమిటిది జ్వరమా?"— అన్నది అచల నీరసంగా.

"జ్వరమే అనుకుంటాను, ఇవాళ లంఘణం ఉంటే రేపటికి తగ్గి పోతుంది".

అచల వంగి ఆమెనుదురుమీద చెయిపెట్టి చూచి—"నన్ను పిచ్చి దాన్ని చెయ్యకు. చప్పున లేచిరా భోజనం చేద్దాం"—అన్నది.

"నీమీద ఒట్టు అక్కా! నాకు నిజంగా ఆకలిలేదు. నువ్వు రావాలా నన్ను భోజనానికి పిల్చేందుకు. లేదంటావా, ఊరికేనే వచ్చి కూచోమంటే కూచుంటాను నీదగ్గర."

"ఆకలి గొన్న చుట్టాన్ని ఊరికే దగ్గిర కూచో బెట్టుకుని మా మట్టుకు మేము బొజ్జలు నింపుకునే విద్య మేమెరగము సుమీ అక్కా!"

"మరి ఆ చుట్టానికి ఆకలి లేకపోతే?"- అన్నది మృణాళిని నవ్వేందుకు ప్రయత్నిస్తూ.

"ఎందుకు ఆకలి లేదో చెప్పమ్మా వింటాను. జ్వరమా లేదు. ఉన్నది కోపం. నువ్వు అన్నం మానేసి నన్ను సుందరా అక్కతో సహా పస్తు ఉంచాలని నీ కోర్కె అయితే సాఫీగా చెప్పరాదూ! ఈ సాధింపు ఎందుకిలా సాగిస్తున్నావు?"

మృణాళిని చిన్నతనమే లేదనిపించింది. "ఒట్టు పెట్టుకొని చెబుతున్నాను అక్కయ్యా! నాకు లేశమాత్రంగానూ కోపం లేదు. నాకు ఆకలి లేదాయె, ఏం చెయ్యమన్నావు. నువ్వు పద అక్కా! ఒళ్లో కూర్చోబెట్టుకుని నిన్ను తినిపిస్తాను, పద."

"జ్వరం లేదు, గిరం లేదు. ఇదంతా నాటకమన్నమాట!"

మృణాళిని మాట్లాడలేదు. అచల గాఢంగా కాసేపు ఆలోచించాక, చివరకొక దీర్ఘ నిశ్వాసం విడిచి - "అయితే తెలిసిందిలే. నేను ముట్టిన వస్తువు నీకు సేవించడానికి పనికిరాదన్నమాట! ఆ సంగతి నువ్వు ముందే చెప్పినట్లయితే నేను శ్రమ పడేదాన్ని కాదు, నిన్ను శ్రమ పెట్టేదాన్ని కాను. ఇంతకాలంగానూ నాకు తలవంపులయ్యేది కాదు. సరే, పోనీలే. నన్ను క్షమించవమ్మా అక్కయ్యా! పాలకు అంటు లేదనుకుంటాను. ఒక గ్లాసుడు పట్టుకురానా? యమునను బజారుకు పంపించి తెప్పిస్తాను. ఏమంటావు?"

మృణాళిని అప్రతిభురాలై కాసేపు ఊరుకుంది. ఏమీ పలకక నేల చూస్తూ కూచుంది.

"ఏమంటావు చెప్పవేం?" అన్నది అచల మళ్ళీ.

మృణాళిని పైట చెంగుతో కన్నీళ్ళు తుడుచుకుంటూ - "ఇప్పుడేమీ అక్కర్లేదులే" అన్నది.

అచల అక్కడే కాసేపు నిల్చి మెల్లిగా తొలగిపోయింది.

మృణాళిని తలయెత్తనేలేదు. మాట్లాడనూ లేదు. తన అక్కగారికి తగని ఆహారం. నిప్పులమీద నీళ్ళు చల్లినట్లే పూర్వాచార పరాయణ. ఆమెను గనక ఈవిషయం తెలిసిందంటే - రేపటినుంచి తాను ముట్టిన పచ్చి మంచినీళ్ళు కూడా ఆమె త్రాగదు. అభిమానం పురస్కరించుకుని ఈ విషయం ఆమె అచలతో సూచించలేక పోయింది.

అచల మళ్ళీ వంటింట్లోకి వెళ్ళింది. ఎక్కడివక్కడ సర్ది పెట్టింది. చేతులూ ముఖం కడుక్కొని తన గదిలో వెళ్ళి పడుకుంది. ఆమె మనస్సు

ఏ విధంగానూ స్థిమితపడలేదు. తాను చేసినవంటకాలు మృణాళినికి అస్పృశ్యము లైనవి. ద్వేషమే కాకపోతే అందుకు మరేమి కారణంఉంది? అందువల్లనే తన్ను ఆమె ఇవాళ అవమానించింది. ఉదయం లేచినవేళ ఎలాంటిదో మరి! లేవటంతోనే కలహం ఆరంభమైంది. అపరాహ్ణ మైనా ఇంతవరకూ ఇద్దరూ మెతుకు కొరకలేదు.

మూడు ఝాముపైంది. బండివచ్చి వాకిట్లో నిల్చింది. మృణాళిని లేచి అచలాదేవిని సమీపించి నమస్కరించి - "నేను ప్రయాణమై వెడు తున్నానమ్మా అక్కయ్యా! అవసరమైతే కాకితో కబురుచేశావంటే వచ్చి వాలుతాను. ఏదీ నాతోమాటాడవూ?" - అంటూ ఉత్కంఠతయై చూస్తూ నిల్చుంది.

అచలాదేవి ఉలకలేదు. పలకలేదు. వంచిన తల ఎత్తనూలేదు. మృణాళిని గదిలోనించి తిరిగి వచ్చింది. అప్పుడే మహింమబాబు లోనికి వచ్చాడు. మృణాళిని అతనికి నమస్కారం చేసింది.

"భోజనం చెయ్యకండానే వెళ్ళిపోతావా? పోనీ, ఈరాత్రికి ఉండి రేపు ఉదయం వెడుదువుగాని"—అన్నాడు మహిమ్.

మృణాళిని మందహాసం చేసింది. "కాదులే బావా! వెడతాను. మళ్ళీ రాకండా ఉంటానా యేమిటి?" అని కన్నీరొత్తుకుంటూ అతని పాదాలు స్పృశించింది. "మళ్ళీ ఎప్పుడైనా నన్ను పిలవనంపటం మరచి పోయావంటే ఊరుకోను బావా! ఏమనుకున్నావో" అన్నది.

మహిమ్ నవ్వాడు. "ఎన్నాళ్ళకూ నీకీ పిచ్చి వదలదన్నమాట!"

"చచ్చిన తరువాతనే. ఈలోగాలేదు." అంటూ మరొకసారి నవ్వింది. వెళ్ళి బండిలో ఎక్కి కూచుంది.

ఇలా అకస్మాత్తుగా మృణాళిని ప్రయాణమై వెడుతుందని అచల కలలోకూడా అనుకోలేదు. ఆమె భోజనం చెయ్యలేదు, తన్ను చేయ నీయలేదు. ఇందు కామెకు ఏమి శిక్ష విధించాలి? ప్రేమిస్తోన్న వ్యక్తిమీద ద్వేషిస్తోన్నదని నేరం ఆరోపించటమే కఠినాతి కఠినమైన శిక్ష. తాను బ్రాహ్మసమాజానికి చెందినందువల్ల ఆమె చూపిన అవమానానికి అదే శిక్ష విధించాలని అచల నిశ్చయించుకుంది. కూచున్నా, నిల్చునా ఆమెకు అదే జ్ఞాపకం చేస్తూ కసితీర్చుకుందామని ఆమె ఉద్దేశించింది. కాని మృణా ళిని అకస్మాత్తుగా బయలుదేరి వెళ్ళటంతో ఆకోరిక వ్యర్థమైంది.

కాని మృణాళిని ఉపవాసం ఉండి చిక్కిపోతున్నాదంటే అచల మనస్సులో కష్టమనిపించింది. కన్నీళ్ళు పొంగివచ్చాయి. ఇంతలో పైపైన నవ్వులు వినిపించాయి. హృదయంలో అగ్నిజ్వాలలు రేగి కన్నీళ్ళను ఇగురుగొట్టినవి. మృణాళిని మహేశ్‌బాబుల సంభాషణ దగ్గిరదగ్గిరగా విన్నది. పెరుగుతున్న ఉద్రేకంగా ఆమె అంతర్గతవ్యామోహం అయింది.

మళ్ళీ కాసేపటికి మహేష్ లోపలికి వచ్చాడు. స్వాభావిక సిద్ధమైన ఆమె ధైర్యం సడలిపోయింది. కాని సుశిక్షితురాలైన యువతి కావటంచేత తన్ను తాను సంబాళించుకోగలిగింది. "పట్నవాసానికి అలవాటుపడిన వాళ్ళు పల్లెటూళ్ళలో వచ్చి కొంతకాలం ఉండటం సహజమైన సంగతి కాదూ!"—అన్నది అచలాదేవి నవ్వుతూ. సాఫీగా లేదా నవ్వు.

మహేష్ ఆమె ముఖం గమనిస్తూ కాసేపు నిశ్శబ్దంగా ఉన్నాడు. "నీ అభిప్రాయం నువ్వు చెప్పావు కానీ! మొదట మొదట గడిగడికాల ఆ సాహిత్యసంభాషణల్లో నాక్కూ ఎంతో ఉల్లాసం కలిగిందని నేను ఒప్పుకుంటాను. అయినా నేను మృణాళినికి దగ్గిరగా వస్తున్నాని మాత్రం నీ వెన్నడూ అనుకోకు. ఆ మత్తులో పడిపోయినవాళ్ళు బ్రతికి బయటపడినవారు ఎవరూ లేరు."

"నిజమే, నేనే రాజరంగారితో పోట్లాటలు పెట్టుకున్నదాన్ని."

"నువ్వు ఇంతవరకు భోజనం చేశావు కాదు. ఇప్పుడు రెండుకలే ఆకలేసింది మరి?"

అచలను నిష్ఠూరం ధ్వనిస్తున్నట్లు గా అంది "మృణాళిని కూడా ఏమీ తినకుండానే అన్నగారింటికి వెళ్ళింది గా! అయినా మీరామెతో కిలకిల నవ్వుతూనే మాట్లాడారే!"

మహేష్ నిర్ఘాంతపోయాడు. "నీమాటలు నాకు అర్థం కావటం లేదు" అన్నాడు

"నేను ఏమి అపరాధం చేశానని మీరు నన్నిలా అవమానిస్తున్నారు?"

మహేష్ అప్రతిభుడైనాడు. "నువు ఏమంటున్నావో నాకేమీ తెలియటం లేదు" అని ఇందాక అన్నమాటలే మళ్ళీ అన్నాడు

"మీకు నేనేం ద్రోహం చేశానని నన్నిలా అవమానిస్తున్నారు!" అని కంఠధ్వని పెద్దదిచేసి అన్నది అచల.

"నిన్ను నేను అవమానించానా? నేనా?"-విహ్వల చిత్తుడై మహీమ్ అన్నాడు.

"ఔను, మీరే"

"అబద్ధం"- అన్నాడు గట్టిగా మహీమ్

అచల క్షణ కాలం స్తంభీభూతయై నిల్చింది- తిన్నగా కంఠం సవరించుకుని- "నేనెన్నడూ అబద్ధం చెప్పే దాన్నికాదు. మీరే సత్యవంతులని మీకు నమ్మకం ఉన్నట్టయితే నేనడిగే దానికి సరైన జవాబు చెబుతారా?"

మహీమ్ చూస్తూ నిల్చుండి పోయాడు. అంతే.

ఇవాళ మృణాళిని చేసినపని యేమిటి? నన్ను అవమానించటం కాదా మీ గ్రామస్థుల సాంప్రదాయం పరిష్కారం?"?

"అయితే అందులో నాఅపరాధం ఏముంది?"

"చెబుతాను ఉండండి. మొదట నేనడిగిన దానికి జవాబు చెప్పండి. అది అవమా నించటమే నంటారా లేదా?"

"సరే అలాగే అనుకో పోనీ"

"అను కోవటం కాదు. సరిగ్గా జవాబు చెప్పండి

ఔను అవమానించడమే. గ్రామీణ సాంప్రదాయం కూడా అంతే అయితే?

"ఔనుకదా! ఈ అవమానించటానికి ముఖ్య కారకులు మీరే. నేను వంటచేస్తే ఆమె తిన్నదన్న సంగతి మీకు తెలుసును ఔనా?" అంటూ ఆమె మహీమ్ కేసి నిర్నిమేష దృష్టిని చూచింది. మహీమ్ పూర్వంలాగే విహ్వల చిత్తుడై కళ్ళప్పజెప్పి చూస్తూ నిల్చున్నాడు. అతనినోట ఒక్క మాటైనా పెగలలేదు.

అసమయాన బైటనించి సురేశ్ కంఠధ్వని వినిపించింది—

"మహీమ్! ఓ మహీమ్!"

౧౬

"ఓహో సురేశ్! రా లోపలికి రా. కులాసానా?"

మహిమబాబు స్వాగత వాక్యాలు పూర్తికాకముందే సురేశ్ లోపలికి వచ్చాడు. చేతిలోని సూట్‌కేసు కింద పెట్టాడు. 'అరేమిటి? ఒక్కడివే ఉన్నావేం? అచలారాణి ఒక్కసారిగా నవలల్లోని అంతర్ధానమయిందే! ఇప్పుడామె మాటాడుతూ ఇక్కడే ఉన్నట్టుంది! ఆమె విస్రంభాలాపం బైటికి వినిపించబట్టిగదా ఇదే మీ యిల్లని గుర్తించి లోపలికి వచ్చాను!

నిజానికి అచలాదేవి మహిమతో చాల కోపంగానే మాటాడింది. ఆ మాటలను సురేశ్ బైటినించే విన్నాడు,

మహిమ సిగ్గుపడ్డాడు. ఏమీ జవాబు చెప్పలేదు, సురేశ్ దృష్టులు గదిలోకి ప్రసరించాయి. అచల అక్కడే నిల్చుని ఉంది. సమయం కాని సమయంలో వచ్చి గృహారామం చెడగొట్టాను కామాలు వదినా! నన్ను క్షమించు మహిమా! అలా మొద్దులా నిల్చున్నావేం! పద. పద, ఎక్కడేనా కాస్త కూలబడతాను. నడిచి నడిచి కాళ్ళు పడిపోతున్నాయి. ఛీ ఛీ బుద్ధి సంపాదించాలో నెత్తానికి! పద, పద, కిటికీ దగ్గిర పద"

'పద, పద' మంటూ సురేశ్ మహిమను చావడిలోకి తీసుకు వచ్చాడు. "వదినగారికి నా గుమ్మటికి రాదాయేం? ఘుమాషా వచ్చేసిందా" అన్నాడు, సురేశ్ నవ్వుతూ.

మహిమ జవాబు చెప్ప నవసరం లేకుండానే అచల లోనే వచ్చింది. ఇప్పుడామె ముఖాన మగనితో పోట్లాడిన చిహ్నాలేమీ లేవు. ముఖం ప్రసన్నంగానే ఉంది. వచ్చి ఆమె సురేశ్‌కు నమస్కారం చేసింది. "ఇవాళ ఎంత సుదినం! తలవని తలంపుగా వచ్చారే!" అంది.

ఆ మందహాసం, ఆ ప్రసన్నత చూచి - ఆమె సంసారం ఆనందమయంగా ఉందని ఊహించుకుని - సురేశ్ హృదయం ఈర్ష్యాతప్తమైంది. "అకస్మాత్తుగా ఇలా ఊడిపడటం తప్పేనని తెలుసుకున్నాను. కాని ఏమిటి మీకీ చెలాటం? మీలో ఈ మతభేదం ఆదినించీ ఉన్నదేనా? లేక నువ్విక్కడికి వచ్చాక పొటమరించిందా? ఏమిటి కథని?"

"ఎలా అయితే మీకు సంతోషంగా ఉంటుందో అలాగే అనుకోండి. అతిథులను దుఃఖపెట్టరాదు"—అన్నది అచల నవ్వుతూ

గృహదహనం

"గృహిణీధర్మం బాగానే నేర్చుకున్నట్టున్నావు!"

"గృహమే లేదు, గృహిణి నెలా అయినాను! ఈపూరిప ఉంటున్నాం. ఇక్కడ మీకి రాత్రి ఎలా గడుస్తుందో ఏమిటా నన్నిప్పుడు పట్టుకున్న చింత. మాలాగే కష్టాలు, రుచిచూ: వచ్చారు కామాలుపాపం!" అన్నది అచల నవ్వుతూనే.

మహిమబాబు కేసి తిరిగి—"ఏమండీ మరి! ఈరాత్రి వీరికి. నయనబాబు ద్వారా చంద్రబాబుగారింట్లో పడకయేర్పాటు చే(కూడదూ! అది మంచిభవనం. అన్నింటికీ వీలుగా హాయిగా ఉంటు కుంటాకు వీరి కక్కడ" అన్నది అచల.

ఇద్దరి వ్యంగ్యవాక్యాలకూ మహిమ్ చిన్నబుచ్చుకున్నాడు. అడ్డు చెప్పలేకపోయాడు ఇంతలో సురేశ్ అన్నాడు—"వదినగ కాస్త టీ నీళ్ళు పోస్తారా లేదా? నాకు తద్వారా కాస్త ఒంట్లో చిక్కిన తర్వాత నయనబాబుతోనో, శ్రవణబాబుతోనో చెప్పి చ భాబుగారింట్లో నన్ను నిద్రబుచ్చే యేర్పాట్లు చేద్దురుగాని! మహిమ్! ఇక్కడే ఒకమూల పడకయేర్పాటు చేస్తే చాలోయి, తె పడతాను"

మహిమ్‌కు బదులుగా అచలే జవాబు చెప్పింది - నవ్వుతూ, హాసంగా—"తృప్తి పడటం, పడకపోవటం మానవుని చేతిలోనే ఉ ఇది మా అత్తగారిల్లు. గవర్నరుగారు వచ్చి ఇక్కడ మీకోసం ఏ ఏర్పాట్లు చేస్తారనేది అసంభవం. మీకు మొదట ఒంటికి బలం ర లన్నారు కాదూ! ఉండండి, అయిదు నిమిషాల్లో టీ తయారుచేసి : కొస్తాను. అందాకా విశ్రాంతి తీసుకుంటూ ఉండండి పాపం"—అం నవ్వుతూ అచల వెళ్ళిపోయింది.

సురేశ్ హృదయజ్వాల ప్రజ్వలించింది. తాను పిరికి, చంచలు(అని సురేశ్‌కు తెలును. అందు కతడు విచారించడు. తన్ను మహి బాబుతో పోల్చి చూచుకుంటాడు. "ఔను, నావి అస్థిరసంకల్పా చిత్తం వచ్చినట్టు నడుస్తూ ఉంటాను. అయినా నాహృదయం పవి మైనది. నే నెన్నడూ నీచకార్యాలు చేసే వాణ్ణికాదు. పైసాపై లెక్క చూచుకుంటూ ఖర్చు చెయ్యటం నాకు చాతకాదు. దా చెయ్యవలస్తే పాత్రా పాత్రల విచారణకు దిగను. జాలి కలిగిందం

ఒంటిమీది దుస్తులుకూడా తీసిఇచ్చి వేయటానికి సంకోచించను. సురేశ్ ఫలానావాణ్ణి ద్వేషిస్తున్నాడని గాని, ఫలానావని కేవలం స్వార్థాన్ని పురస్కరించుకునే చేశాడనిగాని ఎవరూ అనలేరు." అని అనుకుంటూ స్వకీయ మనోదౌర్బల్యాన్ని బాగానే ఎరిగి వున్నవాడు సురేశ్. కాని అచలతోటి తన ప్రేమ సంబంధం తెగిపోయినవాడు. తనలో ఆత్మసంయమ మనశ్శక్తి అకస్మాత్తుగా ప్రవేశించింది. ఇన్నాళ్ళూ తనలో నిద్రాణమై యున్న ఒక అజ్ఞాతశక్తి అనుభవంలోకి వచ్చింది. అతని హృదయం గర్వించింది. "నేను శక్తిహీనుడను కాను. చిత్త ప్రవృత్తులకు దాసుడను కాను. అవసరమైతే నాలోని ఈ చంచల ప్రవృత్తులను సమూలంగా పెరికి వేయగల సామర్థ్యం నాకు ఉంది. స్నేహాన్ని ఎంత విలువైన వస్తువుగా నేను పరిగణిస్తానో, మిత్రునికోసం నేను ఎంతగొప్ప త్యాగం చెయ్యగలనో - మహిమబాబు! అతనిభార్యా ఇక తెలుసుకుంటారుగాక!" అని అనుకుంటూ వచ్చాడు అచలాదేవిని వివాహమైన మొదటి రోజుల్లో.

కాని సత్యమువలె అసత్యము స్థిరమైనది కాదు. సురేశ్ అనుభవించినది ఆత్మసంయమనం కాదు. అదిఆత్మ ప్రతారణ. కాగా ఒకవారం రోజులు గడిచేసరికి ఆ మిథ్యాసంయమనం చల్లగా జారిపోయింది. "స్వార్థత్యాగం వల్ల ఏం లాభం! నాకు ఒరిగేది ఏమీలేదుగదా! నేను పడిపోకండా నిలవటానికి నాకు అవలంభనం అక్కర్లేదూ!" - అని అనుకోవటం సాగించాడు.

దానికితోడు - "నువ్వుకూడా అలాంటి పిల్లనే చేసుకోవాలిరా నాయనా!" - అంటూ ఉన్నది, బామ్మ మాటి మాటికీ.

ఒకనాడు బ్రహ్మ సమాజంముందు సురేశ్ కు కేదారబాబు పరిచయం కలిగించాడు. పరిస్థితులన్నీ సురేశ్ మూలానే తల్లక్రిందు లైనాయని ఆయన స్పష్టంగా చెప్పాడు. తనకూతుర్ని మహిమ బాబుకు ఇవ్వాలన్న కోరిక తన కోశానా లేనేలేదనీ - సురేశ్ ఉదాసీనత వహించి తప్పుకోటం వల్లనే చివరకు మహిమబాబు సంబంధానికి ఒప్పుకున్నాననీ - ఆయన చెప్పాడు. ఆమాటలువిని సురేశ్ ఇంటికి పోయాడు. "పెళ్ళి చేసుకున్నాకే గాని ఎవరూ సుఖపడలేరు" - అన్నభావం ఒకటి అతని హృదయంలో అంకురించి, కొమ్మలువేసి, చెట్టుకట్టింది. తన పేదరికాన్ని గమనించక ఈసంబంధం చేసుకున్నందుకు మహిమ మున్ముందు బాగానే తెలిసి వస్తుంది.

అచలకూడా తనపొరపాటు తెలుసుకుని విచారపడే రోజులు రాకపోవు అని అనుకుంటూ ఉండేవాడు సురేశ్. 'ఛీ, అలా అశుభం కోరకూడదు' అని తన్ను శాసించుకునేవాడు మళ్ళీ. కాని పీడితము, ప్రతారితము అయిన అతని హృదయం వశం తప్పిపోయి నిరంతరము అదే భావాన్ని ప్రక్కుతూ ఉండేది. ఒకనెల ఇలాగడిచింది. ఇక కుతూహలం ఆపుకోలేక సూటుకేసు తీసుకుని మహిమ్‌బాబు గ్రామానికి వచ్చేశాడు.

"నేనా నాడు చెప్పినమాటలు వేదాక్షరాలని ఇప్పటికైనా తెలిసి వచ్చిందా మహిమ్!" అని పలకరించాడు సురేశ్.

"ఏం మాటలు?"

"నేను పల్లెటూరు నివాసినికాదు. అయినా పల్లెటూళ్ళ తరహా నే నెరగనిదికాదు. 'జాగ్రత్తసుమీ, నీపల్లెటూరి ప్రజలతో విరోధం తెచ్చుకోట మౌతుంది'—అని నేనానాడు నీకు హెచ్చరిక చెప్పాను కాదూ?" అన్నాడు సురేశ్ సర్వజ్ఞుడులా పోజుపెట్టి.

"రామరామ! మన మావిషయ మెన్నడూ చర్చించనే లేదు"

"పెద్ద విరోధం ఇంకేం కావాలి? ఎవరైనా వచ్చి నీయింట్లో భోజనం చేయొద్దా? అదినీకు అవమానం కాదూ? అశాంతి కారణం కాదూ?"

"నే నెవర్నీ భోజనానికి పిలవలేదు"

"గృహ ప్రవేశమై ఊళ్లోవాళ్ళని విందుకు పిలవలేదూ మరి?"

"గృహ ప్రవేశాలు లేవు, విందులు లేవు"

"అరె, ఆశ్చర్యంగా ఉందే! ఇలా ఎన్నాళ్ళని తప్పుకు తిరుగుతావోయ్ మహిమ్! మంచి ఉంటుంది, చెబ్బర ఉంటుంది. ముందు ముందు సంతానం పుట్టుకొస్తే ఏవేవో కార్యకరామములు వస్తాయి. ఇరుగు పొరుగుతో సంబంధం లేకుండా పూట గడవటంకూడా కష్టమే. అటువంటప్పుడు నేను చెప్పే దేమంటే—"

ఇంతలో యదు టీ సరంజామా పట్టుకొచ్చాడు. అచలకూడా ఫలహారాలేవో తీసుకొచ్చింది. సురేశ్ చివరిమాట ఆమె విన్నది. ఆమె విని యుండదనే సురేశ్ అనుకున్నాడు. మిత్రులిద్దరూ ఫలహారం ఆరగించి టీనీళ్ళు సేవించారు. మహిమ్ ఉత్తరీయం పైన వేసుకుని లేచి నిల్చున్నాడు. ఆవూరు జమీందారు మహామ్మదీయుడు. ఆయన పిల్లలకు

మహేష్ ఇంగ్లీషు చెబుతున్నాడా. ఆ జమీందారుగారు ముద్దుగా పెంచుకుంటున్న వాడేమీ కాడు. కాని ఉదారుడు. మహేష్ అంటే అతనికి ఎనలేని అభిమానం ఉంది అందుచేతనే ఎవ్వరూ మహేష్‌ను చులకన చేసి అవమానం చేయటానికి సాహసించలేదు.

"ఇవాళ మీరు ట్యాక్సీమీద వెళ్ళిపోతారేమిటి ప్రయాణం?—" అని అడిగింది అచల.

"ఏం?"

అచలాదేవి మనస్సు దృఢమైనది, హృదయం నిర్మలమైనది. కాని తననూ సురేశ్‌నూ ఒక తెలియని సంబంధం నడిపిస్తున్న దౌర్భాగ్యం. ఇవాళ అతను అకస్మాత్తుగా వచ్చాడు. ఆ మనస్సు అల్లకల్లోలంగా ఉంది. సురేశ్ ప్రక్కన ఆ మనిషి కూర్చున్నాడు. అయినా హృదయం ఉదాత్తమైనదే కావచ్చు. కాని అతను పురుషుడు. అందుచేత ఆమెకు భయం కలిగింది. సాయంత్ర సమయం. మహేష్ వెళ్ళిపోతే సురేశ్‌తో పాటు తాను ఒంటరిగా ఉండవలసి వస్తుంది. స్త్రీ సహజమైన హృదయదౌర్బల్యాన్ని ప్రకటించకుండా మందహాసం చేస్తూనే అన్నది—"ఇంటికి వచ్చిన అతిధిని ఒంటరిగా విడిచి పెట్టి—"

"అంతమాత్రాన అతిథి సత్కారలోపం ఏమీ జరుగదు. అదీగాక నువ్వు ఉన్నావు—"

అచల అటునిటు చూచింది సిగ్గుపడుతూ. "నేనిక్కడ ఉండేందుకు వీల్లేదు—" అంటూ సురేశ్‌బాబు వైపు చూచి—"మా యింట్లో వంటవాడు భలే సోమరి. నేను దగ్గర లేకపోతే వంటంతా పాడుచేసి కూర్చుంటాడు, కానిమ్మా—" అన్నది.

మహేష్ లేచిపోయాడు. "నేను వెళ్ళి వస్తాను. రెండుగంటల్లో మళ్ళీ వస్తాను—" అంటూ ఆ ప్రక్కనున్న చేతికర్ర అందుకున్నాడు. మహేష్‌బాబు చేయవలసిన పనులను ఎన్నడూ ఎగనామం పెట్టడు. ఆ సంగతి అచలకు తెలుసు. మాటి మాటికీ అతన్ని సాగనంపడం ఆమెకు లజ్జాకరంగా తోచింది. కాని తన హృదయంలోని భీతి సురేశ్‌కు తెలియకూడదు; తనలజ్జ బైటికి ప్రకటం కాకూడదు.

మహేష్ వెళ్ళిపోయాడు. ఎదుట నున్నప్పుడు అతనికి జవాబుచెప్పేలాగా తాపీగా సురేశ్ నవ్వుతూ అన్నాడు అచలతో—"ఎందుకు మనస్సులో

ఊరికే బ్రిలిమాలి మనస్సుకు కష్టం తెచ్చిపెట్టు కుంటావు? అతడు ఎవరి మాటా లక్ష్యం చేశేవాడు కాదు. ఏదైనా ఒక పుస్తకం ఉంటే ఇలా పారేసి నీపనిమీద నువ్వు వెళ్ళిపో. నాకుపొద్దు పోదేమోఅన్న భయంలేదు"

అతని పలుకులు అచలకు కఠోరంగా వినిపించాయి. నిజానికి మహిమబాబు ఏనాడూ తన అనురోధాన్ని మన్నించి పని మానుకోలేదు. అది గొప్పగుణమే కాని మగని కర్తవ్యనిష్ఠ సురేశ్ పరిహాసానికి పాత్రమైంది. భార్యమాటను నిర్లక్ష్యంచేసి, ఆమెను అవమానించే గుణంగా దాన్ని అతడు వ్యాఖ్యానించాడు. ఆమె నొచ్చుకుంది. ఏమీ పలకకండా లోపలికి వెళ్ళింది. యమునచేత ఒక పుస్తకం ఇచ్చి సురేశ్‌కు పంపించింది. తానేమో సంటగదిలోకి వెళ్ళి పోయింది.

రాత్రి చాలపొద్దుపోయాక నిద్రపోయేముందు మహిమ్ అడిగాడు అచలను-"సురేశ్ ఇక్కడ ఇంకా ఎన్నాళ్ళు ఉంటాడో ఏమిటో నీకేమన్నా చెప్పాడా?" అని.

ఆనాడంతా అనేక కారణాలవల్ల అచలకు భర్తమీద కోపం గానే ఉంది. ఇప్పుడతడు ఈప్రశ్న వేశాడు. ఆప్రశ్నలో ఏదో వ్యంగ్యం ఉన్నట్లు భావించుకుని మరీ ఉగ్రమూర్తియై-"అంటె మీఅభిప్రాయం ఏమిటి?" అని అడిగింది. ఆమె కంఠధ్వని కఠోరంగా వినిపించింది.

మహిమ్ నిర్ఘాంతపోయాడు. విషయం తెలుసుకుందామని మామూలు ధోరణిలో అడిగాడు, మనసులో ఏదో పెట్టుకుని అడిగిన మాటకాదు. సురేశ్‌తో అతడూ కాసేపే మాట్లాడాడు. ఆకాస్తసేపులో ఆప్రశ్న అతన్ని అడిగేందుకు వీలైందికాదు. అతడైనా ఆవిషయం స్వయంగా చెప్పలేదు. అచలతో చెప్పి వుంటాడని మహిమ్ అనుకున్నాడు.

మహిమ్ ఏమీపలక్కండా పోవటం చూచి అచల అన్నది-"ఆసంగతి మీరే ఆయన్ను అడిగి తెలుసుకో కూడ దన్నమాట. సురేశ్‌బాబు ఏదో సంకల్పించే ఇక్కడికి వచ్చాడనీ, ఎప్పటికి అతని సంకల్పం ఈడేరి తిరిగి వెళ్ళిపోతాడో ఆసంగతి నాకు తెలుసుననీ- మీరు అనుకుంటున్నా రన్నమాట! అంతేనా?"

మహిమ్ మరి కాసేపటికి వరకూ మౌనంగానే ఉన్నాడు. "నేను అలాఏమీ అనుకోటంలేదు. మృణాళిని కావించిన వ్యవహారం వల్ల

ఇవాళ నీమనస్సేమీ బాగాలేనట్లు తోస్తున్నది. ఏవిషయాన్నీ సూక్ష్మ దృష్టితో ఆలోచించ లేక పోతున్నావు. [illegible] సరేగానీ. [illegible] ఈ విషయాలన్నీ.“[illegible]” [illegible] అనుకుని వెళ్ళిపోయాడు

[illegible] ఆనా [illegible] [illegible] [illegible] ముడిచిపెట్టుకొని [illegible] ఆమె [illegible] [illegible] తీసుకొని [illegible] పని. [illegible] స్త్రీల [illegible] ఏం చేస్తుంది [illegible] [illegible] [illegible] చేసింది.

అంతా [illegible] ఆలస్యంగా [illegible] పాత్ర [illegible] అచల [illegible] “[illegible]” అని అడిగింది.

“[illegible]”

[illegible] లోపల [illegible] వచ్చేసరికి [illegible]

“[illegible] అయ్యగారు లేరా?” అని అడిగింది దాసి.

“చాల సేపాయె లేచి. టీకాయి పట్టుకొని గదిలోకి వెళ్ళారు”

అచల తొందరగా దంతధావన చేసింది. మస్తకం మార్చుకొని బైటికి వచ్చింది. వాకిటి తలుపు, కిటికీలు తెరుచుకొని సురేశ్ గుమ్మం దగ్గిర కుర్చీలో కూర్చొని లోగడచదివిన ఆమె ఇచ్చిన పుస్తకం చదువు తున్నాడు. అచలాదేవి అడుగుల చప్పుడువిని అతడు పుస్తకం మూసుకుంటూ తన దృష్టులను ఆమెవైపు మళ్ళించాడు, రాత్రి పడిన జాగరణచేసిన చిహ్నాలు ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తున్నవి. కళ్ళెర్రబడి కళ్ళ కప్పు కట్టింది. చెక్కిళ్ళ కాంతి తరిగినవి. పెదవులు వాడిఉన్నవి.

చూస్తున్నకొద్దీ అతని హృదయంలో ఈర్ష్యాగ్ని రాజుకుంటోంది. ఎంతైనా అతనిచూపులు ఆమెముఖం మీదనించి మళ్ళటంలేదు.

అతని వింత చూపులకు అచల ఆశ్చర్యపడ్డది. ఆచూపు లామెకు అర్థంకాలేదు

“మీరెప్పుడు లేచారూ? నేనుఇవాళ లేవటం కాస్త ఆలస్యమైంది” అని చెప్పింది.

“ఔను తెలుస్తూనే ఉంది” అంటూ సురేశ్ తలఊపాడు. అక్కడే ఎదర గోడమీద పాతఅద్దం ఒకటి వేలాడుతున్నది. అందులో అచల తన ప్రతిబింబం చూచుకుంది. సురేశ్ చూపుల్లోని భావం ఆమెకప్పుడు గ్రాహ్యమైంది. ఆమెముఖంలో సిగ్గు, భావాసహ్యత ప్రకటమైంది. కాంతి విహీనంగా ఉన్న తనముఖాన్ని ఎలా దాచుకుంటుంది? ఎక్కడ దాచుకుంటుంది? సురేశ్ తప్పు అభిప్రాయం పడుతున్నాడు. అతని అపోహను తొలగించటం ఎలా? పాపం ఆమెకు ఏమీ తోచక లోపలికి వెళ్ళిపోయింది-“ ఉండండి, టీ పట్టుకొస్తాను” అంటూ.

సురేశ్ ఏమీ అనలేదు. ఒక్క దీర్ఘశ్వాసం మాత్రం విడిచాడు. ఆకాశంకేసి శూన్యదృక్కులు బరపుతూ స్తబ్ధుడై కూచున్నాడు.

పదినిమిషాల అనంతరం టీ సరంజామా తీసుకుని ఆమెతిరిగి వచ్చింది. ఈలోగా సురేశ్ తన్నుతాను బాగా సంబాళించుకున్నాడు. తేనీరు తాగుతూ-“ నువుతాగవేం?” అని అడిగాడు.

అచల మందహాసం చేసి-“ నేనిప్పుడు టీ తాగటంలేదు” అని చెప్పింది.

“ఎందువల్ల”

“నాకు దానిమీద ఇష్టం తప్పిపోయింది.. అదిగాక ఈవూళ్ళో వేడిజాస్తి. టీతాగితే నిద్రరాదు. రాత్రిమటుకు రాత్రిఅసలే నిద్ర పట్టిందికాదు.”- అని నవ్వుతూ మళ్ళీ అందుకుని- “ఒక్కరాత్రి సరిగా నిద్ర పట్టకపోతే ముఖమంతా వాడిపోతుంది. నలుగురిలోకి రావటానికి మనసొప్పదు.” అని సిగ్గుపడుతూ నవ్వింది.

సురేశ్ కాసేపాగి అన్నాడు- “టీ నీకు చిన్నప్పటినించీ అలవాటాయెను. నువు మానేస్తే మహేశ్ ఊరుకున్నాడూ? తాగమని బలవంతం చెయ్యడూ?”

ఆమె నవ్వింది. "[illegible] బలవంతం [illegible] [illegible] అయినా [illegible] [illegible]"

ఆమె సన్న నీరసంగా ఉందని సురేశ్ స్పష్టంగా [illegible] [illegible] [illegible]. "[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] నూటికి [illegible] [illegible]. [illegible] [illegible]?"

"[illegible]! [illegible] ఎందుకని [illegible]?" [illegible] [illegible]

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible]?"

[illegible] [illegible] [illegible]. "[illegible] [illegible] [illegible]"

"[illegible]"

"[illegible] [illegible] [illegible] [illegible] [illegible]"

[illegible] "[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పకూడదా అమ్మా!"

అచలాదేవి [illegible] [illegible] [illegible]. [illegible] ముఖాన్ని దిగమింగి ఆమె చెప్పింది—"నేను చాలా హాయిగానే ఉంటున్నాను."

"అయితే సరే" అని సురేశ్ కాసేపు ఊరుకుని అన్నాడు. "ఇంకోమాట అడుగుతాను. నేనంత బాధపడ్డానో నువ్వు ఎప్పుడైనా—"

అచల రెండు క్షణాలు మౌనంగా ఉంది. "క్షమించండి [illegible] [illegible] [illegible] [illegible]" [illegible].

తెరచివున్న కిటికీలోంచి [illegible] [illegible] [illegible], ఆమె [illegible] [illegible] [illegible] [illegible]. "నువ్వు నామాటలన్నీ పూర్తిగా వినవలసిందే, చెప్పనీ" అన్నాడు.

అతనికన్నుల్లో ఆనాటిచూపు మళ్ళీ ప్రజ్వలిస్తున్నది. నేటికీ అచూపు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఆమె వణికి పోతూఉంది. "సరే చెప్పండి" అన్నదామె భయపడుతూ.

"భయం పడకు- నీవొంటరిగాని నేను చెయ్యను. అంతమరీ వాళ్ళు తెలీకండాలేను" అంటూ వచ్చికుర్చీలో కూచొని మళ్ళీ అన్నాడు- నీమీద నాఅధికారమంతా నశించింది. కాని నామీద నీఅధికారం మాత్రింకా సాగుతూనే ఉంది. నీవు ఆవిషయం గుర్తు ఉంచుకోవాలి.

"గుర్తు ఉంచుకున్నందు వల్ల నాకేం ప్రయోజనం? కాని-" అనోక్తిలోనే ఆమె ఆగిపోయింది. సురేశ్ ముఖం పూర్తిగా పాలిపోయింది తనమాట లతనికి ఆఘాతము తగిలినట్టు ఆమెకు స్ఫురించింది. అతను లోలోపల చాల తపిస్తున్నట్టుకూడా ఆమెకు కనిపించింది. కాసేపుఆగి స్వరంలో కోమలత మేళవించి ఇలాఅన్నది—

"సురేశ్ బాబూ! ఇటువంటి ప్రసంగాలు మీరు తేవటం ఉచితం కాదు; నేను వినటమూ పాపమే. ఆగొడవంతా తెచ్చి నన్నెందుకు దుఃఖ పెడతారు, ఊరుకోండి"

"నామాటలవల్ల నీకు దుఃఖం కలుగుతున్నదా?" అని అడిగాడు సురేశ్ ఆమె ముఖంవైపే చూస్తూ.

"నేను పాషాణాన్ని అనుకున్నారా సురేశ్ బాబూ!"—అకస్మాత్తుగా ఆమె నోటివెంట ఆమాటలు వెలువడినవి.

సురేశ్ అలాగే ఆమెముఖంకేసే చూస్తూ ఉన్నాడు. అచల మాత్రం తన ముఖాన్ని నేలకు వంచుకుంది. సురేశ్ మెల్లగా అన్నాడు— "చాలు. నాకది చాలు. ఈ జీవితంలో అంతకుమించి నాకక్కర్లేదు." మరి కాసేపాగి సురేశ్ మళ్ళీ అన్నాడు—"నీది రాతిగుండె కాదు. కాబట్టి అంతమాత్రం సానుభూతి కూడా నాకు దక్కకుండా చెయ్యలేవు. నిన్ను సుఖపెట్టవలసిన భారం ఎవరిమీదైనా ఉండనీ. నీవల్ల నాకు లభించింది దుఃఖమే. కాబట్టి నేటినించీ నీ దుఃఖాల్ని కూడా నా భుజాలమీదే నించుకొని మోస్తాను. ఇంతమాత్రం నన్ను అనుగ్రహించు అచలా?" అతని కంఠం అశ్రురుద్ధమైంది. అచల హృదయంలో కూడా నిన్నటినించీ ఘనీభూతమై ఉన్న వేదన కన్నీళ్ళరూపేణా ప్రవాహం కట్టింది.

ఆసమయాన బైటనుంచి చెప్పులచప్పుడు వినిపించింది. సుగుణమ్మగారూ మహేష్ లోపలికి వచ్చాడు. "ఏం సురేశ్! లేచావా?" అని అడుగుతూ.

సురేశ్ వెంటనే జవాబు చెప్పలేక పోయాడు. ముఖం వంచుకొని ధోవతి చెంగుతో కన్నీళ్ళు తుడుచుకున్నాడు. ఆపలేనంత దుఃఖం పొంగుకొని అశ్రుపూరం తుడుచుకొనే కొద్దీ క్రొత్తక్రొత్తగా లోపలికి చెల్లిపోయింది. మహేష్ దుఃఖానికి అటుకొక కాలు ఇటుకొక కాలు— నిర్ఘాంతపోయి నిలుచున్నాడు.

౧౭

మహేష్‌బాబు చిన్నగా తన్నుతాను సంబాళించుకొని లోపలికి వచ్చి ఒకకుర్చీ లాక్కొని కూర్చున్నాడు.

ఒక్కొక్క-ఒక్క-ప్పుడు మానవ హృదయం ఏవేవో అద్భుత కల్పనలను సృష్టించుకొని వాటిని పరిపరి విధాల పెంచుకొంటూ పోతుంది. సురేశ్ ప్రస్తుతం అట్టి అవస్థలోనే ఉన్నాడు. మౌనంగా కన్నీళ్ళు తుడిచివేసుకొని లజ్జా ఘూర్ణితంగా ముఖంపక్కకి త్రిప్పి, తన కన్నీళ్ళకి తనకుతానే అర్థం కల్పించుకున్నాడు. మహేష్ హృదయసౌహార్ద్రాన్ని ఇంకొకళ్ళుగా పరిశీలించలేదు. అతని కన్నీళ్ళకు కారణం ఏమిటనికూడా అడగలేదు.

సురేశ్ తానే స్వయంగా చెప్పుకున్నాడు - "అదేమో కాని మహేష్! ఆమె కన్నీళ్ళు చూస్తుంటే నాకు కన్నీళ్ళు వచ్చాయి. అనుకున్నా అనలేను చెప్పలేను. నిజానికి ఎంత దురదృష్టవంతురాలో మహేష్! ఒక్కొక్కసారి ఒక్కొక్కవిధంగా! నేను వస్తున్నానని తెలిసి కూడా ఆ మనిషి ఏకబిగిన ఏడ్చింది కాదు. తల్లి అయిన మగాళ్ళ వినిపించి ఆయన కోపంగానే ఉన్నాడు. నేను చెప్పాను: ఏదో అయిపోయింది ఉండనీ; ఎందుకు..."

"లేచి తాగావా నువ్వు?"

"తాగానులే. కన్నతండ్రే అలా ప్రవర్తిస్తున్నప్పుడు ఎవరికి మాత్రం రాదు? మగవాళ్ళ సహించలేరు. పాపం! ఆమె స్త్రీ."

"అవును, నీకు రాత్రి బాగా నిద్రపట్టిందా? కొత్తచోటు కాబోలు..."

"ఐనా నాకు బాగానే నిద్రపట్టింది. ఏమీ ఇబ్బంది కలుగలేదు. చూచావా మహీమ్! కేదారబాబు ఈమధ్య సుస్తీపడి కూడా మీకు కబురు చెయ్యలేదు. విడ్డూరంగా లేదూ?"

"విడ్డూరమే"—అని మామూలుగానే పలికి మహీమ్ నవ్వాడు. "స్నానంచేసి కాస్త ఊళ్ళో తిరిగివస్తావా? పద, చప్పున ముస్తాబు కా. నేను మళ్ళీ ఒకగంట ఆగి పనిమీద వెళ్ళాలి. ఉదయం వెళ్ళిన పని ఇంకా పూర్తికాలేదు"

సురేశ్ పుస్తకం పుచ్చుకుని - "ఇందులో కథ చాల బాగుంది. పూర్తిగా చదవాలి" అన్నాడు.

"సరే అయితే, మళ్ళీ నేను రెండుగంట లయాక కలుస్తాను" - అని మహీమ్ లేచి లోపలికి వెళ్ళాడు.

వెడుతోన్న మహీమ్ కేసి సురేశ్ కళ్లు పెద్దవిచేసి చూచాడు. అతని ముఖం ఎందుకో సిగ్గుచేత నల్లబడిపోయింది. మహీమ్ వెళ్ళిపోయిన ద్వారంకేసి తదేకంగా మూఢదృష్టిని చూస్తూ కూచున్నాడు. మహీమ్ అడక్కపోయినా తాను బయటపెట్టిన కైఫీయత్ అంతా నిష్ఫలమే అయింది. సురేశ్ గుండెలో దురభిమానం తలయెత్తింది. తేళ్ళగోతంలో ఉన్నట్టుగాఉంది అతనికి.

అచలాదేవి తలుపు చాటునఉండి ఆయిద్దరు మిత్రుల సంభాషణ విన్నది. బట్టలు మార్చుకునేందుకు మహీమ్ లోపలికి వచ్చాడు. అతని వెనకనే అచలకూడా వెళ్ళింది.

మహీమ్ ఆమెకేసి తిరిగాడు. ఆమె మృదుస్వరాన అడిగింది— "మానాన్న మీకు ఏందోృహం చేశాడనీ?"

అకస్మాత్తుగా అట్టిప్రశ్న అడగటంలో ఆమె తాత్పర్యం ఏమిటో మహీమ్‌కు గ్రాహ్యం కాలేదు. ఉత్సుకదృష్టిని ఆమెకేసి చూస్తూ నిలుచున్నాడు.

"నామాటలు అర్థం కావటం లేదామీకు?"

"లేదు. మాట కటువుగాఉన్నా స్పష్టంగానే ఉందికాని అర్థం కావటం కష్టమే- నాకుమాత్రం"

అచలకు కోపం వచ్చింది. కాని నిగ్రహించుకుంది. "మీకు అర్థం కాలేదంటే నేను ఒప్పుకోను అసలు విషయాన్ని ఒప్పుకోటానికి మీరు

భయపడుతున్నారుగాని! సరే సూటిగానే అడుగుతాను చెప్పండి పోనీ, మా నాన్నగారు మీ దృష్టికి అంత తప్పుచేసినవారిగా కనిపిస్తున్నారా సిన్హాగారూ! ఆయనకు జ్వరం వస్తున్న సంగతిని మీరింతకుముందుగా తెలియజేశారా. ఆవిషయాన్ని మీరు ఆత్మీయులుగా భావించటం అనవసరంకదా!"

"అవును, ఆవిషయంలోనే నాభార్యతో అపశబ్దం గుర్తుకూడా తెలుసు. కాని అనవసర ప్రసంగాలు చేసేవాళ్ళనుగురించి నేనేం చెయ్యగలను?"

"అనవసరప్రసంగం ఎవరిదో కొంచెం చెప్పండి వింటాను"

మహీమ్ ఆమెకేసి అట్టే పరికాయించి చూసి కించిత్ గర్వంగాను అన్నాడు. "ఇప్పుడు సురేశ్ నాతో కావించిందంతా అనవసర ప్రసంగమే. అతని కబురు పురస్కరించుకుని నన్ను అనవసరంగా కోపం తెప్పించుకుని నాచేత ఈవిధంగా కఠినంగా మాటాడించటం. అంతేకాదు అనావశ్యకమైనపని. అడుగున బురద పేరుకున్న నీటిని పైగా శుభ్రమైందని లక్షణమని "నేననుకోను" అంటూ అతను వెళ్ళి పోవటానికి ముస్తాబైనాడు. అచలా చేసిన చప్పున ముందుకువచ్చి గుమ్మానికి అడ్డంగా నిలిచింది. పెదవి కొరుక్కుంది. ఆకస్మిక - తీవ్ర - దుస్సహ - అవమానాన్ని తిని ఛీత్కారాన్ని బలవంతాన అణచుకుంటున్న మనిషిలా నిలబడింది. "ఇప్పుడు మీరు వెళ్ళవలసిన అత్యవసరమైన పనిఏమీలేకపోతే రెండు నిమిషాలు ఆగలేరూ?"

"సరే ఉంటాను"

"ఈవిషయం ఇప్పుడే స్పష్టంగా తేల్చుకుందాం. నీళ్ళు ఉన్నంత వరకూ అడుగున బురద కనిపించదుకదా!"

"ఔను"

"నిరర్థకంగా నీళ్ళు కెలకమని నేనుచెప్పను. కాని బురద తీసివేసి శుద్ధి చేయటం మంచిదికాదూ? ఆమాలిన్యం శాశ్వతంగా వదిలి పోయేందుకుగాను నీటిని కెలక వలసివస్తే కెలక వద్దూ?"

"అంతకన్నా అవసరమైన పనున్నది నాకు; వెళ్ళాలి!" అన్నాడు మహీమ్ కఠినంగా.

"మీఆ అత్యవసర కార్యం ముగిసినా తీరిక చిక్కదుగదా! సరే అంతవరదాకా వేచివుంటాను కానీయండి" అని అచలా దాదాపు నిష్ఠురంగానే మాటాడి పక్కకు తప్పుకుంది.

మహేష్ బైటికి వెళ్ళాడు. అతడు కనిపిస్తున్నంత వరకూ అచల అలాగే నిలబడి చూచింది. చివరకు తలుపు వేసేసింది.

తరువాత ఒకగంట సేపటికి స్నానానికి లెండని చెప్పేందుకు సురేశ్‌బాబు గదిలోకి వచ్చింది. అచల విషాదచిహ్నాలు ఆవరించి ఉన్న ఆమెముఖాన్ని చూడ్డంతోనే భార్యా భర్తలమధ్య ఏదో కీచులాట జరిగి వుంటుందని సురేశ్ అనుమానించాడు, నొచ్చుకున్నాడు. కాని సాహసించి ఏమీ అడగలేక పోయాడు.

"అరె, ఏమిటాపని?"- ఆశ్చర్యపడుతూ అడిగింది అచల.

లోగడదినం విడిచిన ధోవతి సూటుకేసులో పెడుతున్నాడు సురేశ్. "ఒంటిగంట కొక బండిఉంది. ప్రయాణమవుతున్నాను"— అన్నాడు.

"ఇవాళే వెడతారా?"

"ఔను"- సురేశ్ ముఖమెత్తకండానే జవాబు చెప్పాడు.

"ఏంకథ? ఎందుకంత తొందర?"

సురేశ్ సూటుకేసు వైపేచూస్తూ - "ఇంకాఉండి ఏంచెయ్యను? ఒకసారి మిమ్మల్ని చూచి పోదామని వచ్చాను. చూచాను. వెడుతున్నాను"- అన్నాడు.

అచల కాసేపు మౌనంగా నిల్చుని- "అయితే మీరలాఉండండి. అది మొగవాళ్ళు చెయ్యవలసిన పనికాదు. ఆడవాళ్ళది అడ్యూటీ. నేను చక్కగా అన్నీ సర్ది పెడతాను." అంటూ ఆమెముందుకు సాగివచ్చింది.

"ఎందుకెందుకు? నువ్వెందుకులే. ఏముంది. నేను సర్దలేను..." అంటూ సురేశ్ పలికిన అనురోధవాక్యాలు పూర్తిగాకముందే ఆమె సూటుకేసు అందుకుని అందులోని సామానులన్నీ క్రిందికి కుమ్మరించి మళ్ళీ ఒక్కటొక్కటే అందులో సర్దుతోంది. సురేశ్ చేరువనే నిల్చుని లోలోపల నొచ్చుకుంటూ- "నువ్వెందుకు ఆపనినేనే-" అంటూ మాటిమాటికీ గొణుగుతున్నాడు.

చాలసేపటి వరకూ ఆమె అతని మాటలకేమీ జవాబు చెప్పలేదు తనపని తానుచేస్తూ -"మీకు తోబుట్టువుగాని, భార్యగాని ఉంటే ఈపని వాళ్ళు మీచేత చేయిస్తారా? వాళ్ళే చేస్తారుగాని! ఈపాటున మీ స్నేహితుడు గానివచ్చి చూస్తాడేమో ననికాదూ మీభయం? ఔనా?

చూస్తేమాత్రం తప్పేమిటి? ఇది ఆడవాళ్లు చెయ్యవలసిన పనేనయ్యా—"
అన్నది.

సురేశ్ మారు మాటాడకుండా నిల్చున్నాడు. ఇంతకుముందు తనకూ మహిమకూ జరిగిన సంభాషణసారం అచలకు తెలియదని అతని ఉద్దేశం. అందుచేత ఇప్పటి ఆసమాచారాన్ని తెలియజేసి ఆమె మనస్సుకు కష్టం కలిగించటం అతనికి ఇష్టం లేకపోయింది. పైగా లోలో భయం అతన్ని వేధిస్తోంది. మహిమ ఈలోగా వస్తాదేమో! ఆమె చేస్తున్న పని అతనికంటపడుతుందేమో!!

సూటుకేసులో అన్నీ శుభ్రంగాసర్ది ఆమె మెల్లిగా అన్నది—
"మా నాన్నగారికి జ్వరం వస్తున్న సంగతి మీరు మా వారితో చెప్పకుండా ఉంటేనే బాగుండిపోయేది. తన్ను అవమానించినట్లుగా భావించి ఆ సంగతిని సరిగా మనసుకు పట్టించుకోనే లేదాయన"

సురేశ్ ఆశ్చర్యపోయాడు. "మీకెవరు చెప్పారు? మహిమ చెప్పాడా?"

అచల సూటిగా జవాబు చెప్పకుండా, దిగాలుబడి చూస్తూ -
"అక్కడ నిల్చుని స్వయంగానే విన్నాను" అని చెప్పింది.

"అయితే నువ్వు నన్ను క్షమించాలి" - అన్నాడు సురేశ్ లజ్జితుడై.

"ఎందుకూ?"

"కారణం నువ్వే చెప్పవుగా!" - అన్నాడు సురేశ్ అనుతాప సూచకంగా. "ఇవాళ నేను పొరపాటుగా ప్రవర్తించి మిమ్మల్ని ఇద్దర్నీ అవమానించాను. నేను దోషిని. నన్ను నువ్వు క్షమించాలి. అచలా!"

అచల ముఖమెత్తి అతనికేసి చూచింది. అతని హృదయవేగం ముఖంలో ప్రతిబింబించింది. మీరు ఎలా ప్రవర్తించినా నా మంచి కోసమనే నేననుకున్నాను. మర్యాద కాపాడేందుకు మీరలా ప్రవర్తించారు. అందుకు నేనే మిమ్మల్ని క్షమాపణ వేడుకోవలసి ఉన్నది. మీరేమీ తప్పు చేయలేదు మీరు మనస్సుకు కించపెట్టుకో నక్కర్లేదు"

సురేశ్ ఆశ్చర్యపోయి మూఢుడులా నిలబడ్డాడు. తనమాట అతనికి రుచించలేదని అచల భావించింది. కాసేపు ఊరుకుని ఇలా అన్నది -
"మీరు ఇవాళ వెళ్ళకండి సురేశ్ బాబూ! నన్ను అపకీర్తినించి రక్షిం

చేందుకు గాను మీరు అవమానితులైనారు. లేకపోతే మీకేమంత అవసరం వచ్చిందీ? అయినా ఈ యిల్లు ఆయన ఒక్కరిదే కాదు. ఇక్కడ నాకూ కాస్త అధికారం ఉంది. నా మాట మన్నించి ఇవాళ మీ రిక్కడ నా అతిథిగా ఉండండి."

ఆమె సాహసానికి సురేశ్ విస్తుపోయాడు. ఎటూ పాలుపోక, ఏమీ మాటాడలేక అలాగే ఉండిపోయాడు. ఇంతలో మహిమ్ తనపని ముగించుకుని రానేవచ్చాడు.

అచల సూటుకేసు దగ్గిర అటుకేసి మొగంపెట్టి కూచుంది. మహిమ్ వచ్చాడన్న సంగతి తెలియక ఆమె అనకూడని మాట ఏ మంటుందోనని సురేశ్ భయపడ్డాడు. అందుకోసం ఆత్రుతగా మహిమ్‌ను తానే పలక రించాడు. - "వచ్చావా మహిమ్! నీ పని పూర్తి అయిందా?"అంటూ.

"అయింది" అంటూ మహిమ్ గదిలో అడుగుపెట్టాడు. అచల చేస్తున్న పని చూచి "అదేమిటి? ఏం చేస్తున్నావు?" అని అడిగాడు.

అచల మెడతిప్పి వెనక్కు చూచింది. కాని అతని మాట కేమీ జవాబు చెప్పకండా సురేశ్ బాబు నుద్దేశించి - "మీరు నాకుకూడా మిత్రులే - మిత్రులన్నమాటే యేమిటి - మీకు మాపట్ల ఉన్న అభిమా నాన్ని బట్టి మాకు పరమ ఆత్మీయులు మీరు. మీ రీ విధంగా వెళ్ళిపోయే ట్టయితే నాకు చాల కించగా ఉంటుంది. మనస్సు క్షోభపడుతుంది. ఇవాళ మిమ్మల్ని వెళ్ళనీయను"

సురేశ్ నీరసంగా నవ్వాడు. "విన్నావా మహిమ్? ఆమె మాటలు! మిమ్మల్ని చూచిపోదామని వచ్చాను. చూచాను. అయిపోయింది. ఈ అడవిలో నన్ను అనవసరంగా బంధించటం వల్ల మీ కేం లాభం? నేనైనా ఇక్కడ ఇంకా ఉండి బాధ పడటమేగా!"

"బహుశః కోపంవచ్చి వెడుతున్నావు కాబోలు. అగిఆమె కిష్టం లేదు" అన్నాడు మహిమ్ మెల్లిగా.

"అయితే ఆయనవెళ్ళటం మీకిష్టమే నన్నమాట!" అన్నది అచల తీక్షణ స్వరాన

సురేశ్ అత్యంత వ్యాకుల చిత్తుడైనాడు. ఎలాగైనా ఈపరిసం గాన్ని మార్చవలెనన్న ఉద్దేశంతో లేని ప్రసన్నత తెచ్చుకుని నవ్వి— "సామీద లేని అపవాదు ఎందుకు వేస్తావు మహిమ్! నాకుకోపం దేనికి?

మీరిద్దరూ వట్టి అమాయకులు సుమీ! [illegible] ఇంకా నాలుగురోజులు ఉంటాననుకో. పదినా! బట్టలు సర్దుకున్నాను. [illegible] పట్టు. మహిమా! పద, నీతోపాటు ఇవాళే [illegible] వస్తాను. ఆరోగ్యం [illegible] ఇంటికి వెళ్ళాక [illegible] కోలుకుంటాను" అన్నాడు.

"అయితే పద" అంటూ మహిమ బట్టలు మార్చుకోవటానికి లోపలికి వెళ్ళాడు.

౧౮

[illegible] బాగా [illegible] తింటూ చూడా, ఎలాగో [illegible] మాత్రం "ఎంతో హాయిగా ఉంటున్నాం" అన్నట్టు [illegible] ఉంది. [illegible] ఆరోగ్యం [illegible] గడిపాడు. కాని [illegible] నిగూఢ [illegible] తప్పలేదు. [illegible] వక్కడ ఉండలేక పోయాడు.

మహిమబాబు [illegible] పడలేకపోయాడు. [illegible] కపటనాటకం తెలిసి వచ్చింది. తన [illegible] పించింది. తల [illegible] చక్కని బాగుంటుందని ఆ మనసు [illegible]. మహిమబాబు హృదయంపు లోతులు ఆమె ఎరుగదు. అతనిలో [illegible] ఆమెకు [illegible] అల్ప [illegible] అయిన అతని ముందు తన నాటకమంతా నిరర్థకమైపోతున్నదని ఆమెకు స్పష్టంగా తెలిసి వచ్చింది. నానాటికీ ఆమె ముఖంలో లజ్జారేఖలు [illegible].

ఆనాడంతా మహిమబాబు ఏపనిమీదా [illegible] వెళ్ళలేదు.

రాత్రి పొద్దుపోయింది. నిద్ర పట్టక అచల పక్కమీద పొర్లుతూ ఉంది. చివరకన్నది. "రేయంతా చూడా దీపం అలా వెలుగుతూ ఉండవలసిందేనా మీకు [illegible] నిద్రపోవటానికి వీల్లేదు. అంతమాత్రం దయలేదూ మీకు?"

ఆమె కంఠధ్వనికి మహిమ ఉలికిపడ్డాడు. "పొరపాటయింది. క్షమించు" అంటూ వెంటనే దీపం ఆర్పి పక్కమీదకు వచ్చి పడుకున్నాడు. ఆశించిన దయ లభ్యమైనందున అచల కృతజ్ఞత చెప్పలేదు. దీపం ఆర్పినా ఆమెకు నిద్రపట్టలేదు. ఏమిటో వ్యర్థ తాపం హృదయంలో.

అలాగే చాలసేపు నిశ్శబ్దంగా పడుకుంది. చివరకు మళ్ళీ పలకరించింది. "తెలిసిచేసినా, తెలియక చేసినా, చేసినతప్పుకు శిక్ష అనుభవించక తప్పదంటారు, నిజమేనా?"

"అనుభవజ్ఞులు అలాగే చెబుతారు" అన్నాడు మహిమ్ సహజంగానే.

అచల మరికాసేపు ఊరుకుని అడిగింది- "మన యిద్దరమూ చేసిన పొరపాటుకు ఆరంభం నించీకూడా దుష్ఫలితం అనుభవంలోనికి వస్తూనే ఉంది. దీనికి అంతం ఎన్నటికో మీరేమైనా ఉజ్జాయింపుగా చెప్పగలరా?"

" ఊహుఁ చెప్పలేను."

" నేనూ ఊహించలేకనే పోతున్నాను. కానిబాగా ఆలోచించిన మీదట స్త్రీ పురుషు లిద్దరిలోనూ ఎక్కువశిక్ష పురుషునికే నని తోస్తున్నది నాకు"

"ఇంకా కొంచెం తీవ్రంగా ఆలోచించాపంటే స్త్రీ అనుభ వించవలసిన దండనకూడా లేశమాత్రమైనా తగ్గదని తెలుసుకుంటాను. సరే గాని అపరాధులు ఎవరు? నేనా? సురేశ్ బాబా!"

అచల ఆపాదమస్తకమూ చలించింది. చీకటిలోకూడా మహిమ్ అదె గమనించాడు. కాసేపు ఊరుకుని అచల అన్నది.

"మీ రేనాటికైనా నన్ను తూస్కారించి వేసి మీ యిష్టంవచ్చినలాగ అవమానించేందుకు వెరవరని నే ననుకుంటూనే ఉన్నాను. అట్టి ప్రవర్తనకు ఒకసారి దిగిన తర్వాత ఎంతవరదాకా వెడతారో కూడా చెప్పలేం. నేను మీతో పోట్లాడలేను. మీరు సూత్రం కట్టారుకదా అని మీతో కీచులాడుతూనే ఈ యింట్లో కాపురం చెయ్యనూలేను. రేపో ఎల్లుండో మానాన్నగారి వద్దకు పోతాను"

"మీ నాన్నగారు నిర్ఘాంత పోతాడు తప్పదు."

"ఆవగింజంతకూడా ఆశ్చర్యపడరాయన, ఆయన సంగతంతా ముందే ఊహించుకున్నారు. అందుకనే నాకు చాల పర్యాయాలు హెచ్చరిక చెబుతూ నామనసు మార్చేందుకు ప్రయత్నం చేశారు. కలకత్తావంటి పట్నంలో పరవాలేదేమోగాని - గ్రామంలో, చుట్టూ విరోధులను పెట్టుకుని, నా అన్న వాళ్ళెవరూ లేకండా, ఒంటరిగా భార్యను తెచ్చుకుని ఎన్నాళ్ళని ఇలా గడుపుతారిక్కడ?"

“మీ నాన్నగారి హితవు ఎందుకు వినావు కాదు మరి?

అచలాదేవి ఒక నిట్టూర్పును అణచుకుని చెప్పింది. “ మీరు అలా బెదిరించకుండా ఏపనీ చెయ్యరని నేను నమ్మాను.”

“ఆ నమ్మకం పొరపాటు కాదుగా?”

“కాదు.”

“కనుక నువు దాంపత్య వ్యాపారంలో లాభం లేకపోవటం గమనించి తిరిగి వెళ్ళిపోజూస్తున్నావన్నమాట!”

“కాదు.”

మహేషు కాసేపు ఊరుకుని ఇలా చెప్పాడు. “అలాగైతే వెళ్ళిపో. ఇది ఒక వ్యాపారంగా నువు భావించేట్లయితే నేను నీతో ఒక్కనాటికీ ఏకీభవించను. కాని ఎప్పటికైనా నీ పొరపాటు నీకు తెలిసి వచ్చిననాడు నాకు ఉత్తరం రాయి చాలు. తక్షణం బయలుదేరి నిన్ను తీసుకువస్తాను.”

అచలాదేవికి కళ్ళు చెమరించాయి. చేతితో కన్నీళ్ళు తుడుచుకుని, కంఠం సవరించుకుని. “మనుష్యులు ఒకసారి చేసిన పొరపాటు మళ్ళీ చెయ్యరు. మీరు నన్ను తీసుకురావలసిన అవసరం ఉండదని నా ఉద్దేశం.”

“అది భవిష్యత్ విషయం. సరే, దాన్ని భవిష్యత్తుకే విడిచిపెడదాం. ఇక నన్ను క్షమించు నేను తాళలేను.”

ఆ మాటలు అచలను కంపింపచేశాయి. “మీరంతా పరిహాసంగా ఉన్నట్లుంది. నన్నేమీ అనుకోకండి. నిజంగా నే రేపో, ఎల్లుండో వెళ్ళాలనుకుంటున్నాను”

“నిజంగా నే నిన్ను పంపించటం నాకిష్టం లేదు.”

ఆ మాటతో అచలకు ఎక్కడలేని ఉద్రేకం వచ్చేసింది “అయితే ఏమిటీ? మీరు నా స్వేచ్ఛకు విరుద్ధంగా బలవంతంగా ఇక్కడ కట్టి పడేస్తారా? ఎప్పటికీ మీరలా చెయ్యలేరు. తెలుసునా?”

మహేషు శాంతంగా, మెల్లిగా జవాబు చెప్పాడు– “ బాగానే ఉందిగాని– అయితే ఈరాత్రి నువ్వు వెళ్ళటంలేదుగా! రేపో, ఎల్లుండో అంటున్నావు. సరే. ఆలోచిద్దాం ఇంకా ‘టైము’ ఉందిగా.” అచలకిక కలగజేసుకు తర్కించటం చేసి, అంతటితో ఆ ప్రసంగం ముగించివెయ్యాలన్న తలంపుతో అటువైపు తిరిగి పడుకున్నాడు. బహుశః ఆ మరుక్షణమే నిద్రపట్టిందేమో కూడాను.

మర్నాటి ఉదయం టీ తాగుతూ సురేశ్‌బాబు అచలాదేవిని అడిగాడు. "మహిమ్ ఇవాళకూడా పొలంపనిమీద తెల్లవారు జామునే లేచి వెళ్ళాడా యేమిటి?" అని.

"ప్రపంచం తల్లక్రిందులైనా సరే ఆయన పనికి వాయిదా వెయ్యరు"

సురేశ్ టీ తాగేసి గ్లాసు టేబిల్‌మీద పెడుతూ అన్నాడు. "నిజానికి మహిమబాబు మనకంటే ఒకరకంగా గొప్పవాడనే చెప్పాలి. యంత్రంలాగ ఏదో పనిచేస్తూనే ఉంటాడు."

"యంత్రంలా ఆడుతూండటమే గొప్పతన మంటారా?"

"ఔను. ఎందువల్లనంటే— నామటుకు నేనలా దీక్ష పాటించలే నబ్బా! చంచలత ఎంత పెద్దదోషమో నాకు అనుభవంలో ఉన్న సంగతే. కాబట్టి స్థిరచిత్తులు, కార్యపరులు అయిన వాళ్ళను మెచ్చుకోకుండా ఉండలేను. ఔనుగాని నాకు సెలవిప్పించాలి; ఇవాళ ఇంటికి బయలుదేరి వెడతాను"

అచల అభ్యంతర పెట్టలేదు. "సరే. వెళ్ళండి. రేపు నేనూ వస్తున్నాను"

సురేశ్ ఆశ్చర్యపోయాడు. "ఎక్కడికి వస్తానంటున్నావు?"

"కలకత్తా"

"ఏమంత తొందర? నిన్నటివరకూ ఆమాటే అనుకోలేదే!"

"నాన్నగారికి సుస్తీగా ఉందిగా! ఒకసారి చూచివద్దామని"

సురేశ్ ముఖంలో హృదయోద్వేగం ప్రతిఫలించింది. "తండ్రిగారికి, సుస్తీగా ఉందని చూడ్డానికి వెళ్ళటం సహజమే; బాగానేఉంది. కాని నా భయమేమిటంటే - నామూలాన నువ్వు మీ ఆయనతో కలహించి..."

అచల జవాబేమీ చెప్పలేదు. అప్పుడే యదు అటుకేసి వెడుతున్నాడు. సురేశ్ అతన్ని పిల్చి-"మీ అయ్యగారు పొలంనించివచ్చారా?" అని అడిగాడు.

"వారు ఇవాళ ఉదయం పొలానికి వెళ్ళలేదు. వారి పరుపుమంది రంలో నిద్రపోతున్నారు." అని చెప్పాడు యదు.

అచల చప్పున వెళ్ళి గుమ్మందగ్గిర ఆగి, వంగి లోపలికి చూచింది. మహిమ్ ఒక కుర్చీలో...కాళ్లు ఎదురుగావున్న బల్లమీదికి చాచి పడుకుని

నిద్రపోతున్నాడు. ప్రపంచంలో నూటికొక్కరికి ఒక్కొక్క రాత్రి నిద్రపట్టకపోతే అనుకున్నాడు పగటిపూట చేసేపని అదే. అందులో ఆశ్చర్యపడ వలసినది ఏమీలేదు. కాని అచలాదేవి ఆశ్చర్యానికి అంతులేదు. ఆనాటి పనిపాటు మానివేసి ఆసమయంలో తన భర్త నిద్రపోతున్నాడు. ఆమె మెల్లిగా గదిలో ప్రవేశించింది. అతని ముఖంలోకి చూస్తూ నిల్చుంది. తెరిచివున్న కిటికీగుండా ఉదయకాలపు కిరణాలు అతనిముఖం మీద పడుతున్నవి. అది ఆమెకొక అపూర్వదృశ్యమై పోయింది. మహేష్ అలా ఆకాలంలో నిద్రపోతూండగా ఆమె ఎన్నడూ చూచియుండ లేదు. శాంతిగసంతోషితమైన అతని ముఖంలో అశాంతిరేఖ యేదో ద్యోతక మౌతున్నది. ఆనుదుటిమీద ముడతలున్నాయి. ఒక సంతాపాగ్నం క్రిందదాచిపెడుతూ ఉండేటట్లుగా. అక్కడ ఒక్క ముడతలేకుండా ఉండేది కాదు. చూడగా చూడగా అతడేదో ఒక గహనవ్యథచే పీడితుడౌ తున్నట్లు ఆమెకు తోచింది. మెల్లిగా తిరిగి వెళ్ళిపోయింటే ఆమె పాపం... అక్కడ ఉన్న ఒక పాత్రను తగిలి చప్పుడయింది. మహేష్ కు మెలకువ వచ్చింది. అచల సిగ్గుపడుతూ ఆగిపోయి—"ఇప్పుడు నిద్రపోతు న్నారేంటి ఒంట్లో బాగులేదా?"—అని అడిగింది.

మహేష్ కళ్ళు నులుముకుంటూ లేచి సరిగా కూర్చున్నాడు. "జ్వరం లేకపోతే అదృష్టవంతుణ్ణి అన్నమాట?". అన్నాడు.

అచల మరేమీ ప్రసంగించలేదు. గది విడిచి వెళ్ళిపోయింది.

భోజనపానాదులు ముగిసిన తరువాత సురేశ్ ప్రయాణమై వెళ్ళి పోవటానికి సిద్ధమౌతున్నాడు. చేరువనే కుర్చీలో కూర్చుని మహేష్ అతనితో సంభాషిస్తున్నాడు. అచల గుమ్మందగ్గరకువచ్చి నిల్చుని—"రేపు నేను వచ్చేస్తున్నాను. ఈలోగా వీలైతే మా నాన్నగార్ని ఒకసారి కలుసుకోండి" అన్నది సురేశ్ తో.

"అలాగా?"—అని ఆశ్చర్యం ప్రకటిస్తూ పకీ మహేష్ వైపు తిరిగి సురేశ్ అడిగాడు—"వదినగారిని గృహ కలహంతో పంపిస్తున్నా వేమిటి మహేష్!" అని.

భార్య తనపట్ల చూపుతూన్న అనవసర విరోధానికి అతని హృదయం దహించుకు పోతున్నది. కాని పైకి ప్రసన్నత చూపుతూ చిరునవ్వు నవ్వి—"మరేం ఆటంకం లేదుగాని గార్హస్థ్యాన్ని ఒక నాటకంగా

పరిగణించటం మా పల్లెటూరి ప్రజల ఆచారం కాదు. లేకపోతే- రేపటి దాకా ఎందుకు- ఇప్పుడే నీతోనే పంపించి వేద్దును"

సురేశ్ సిగ్గు పడిపోయాడు. అతని ముఖం కందగడ్డ అయింది. అచలాదేవి ప్రయత్న పూర్వకంగా నవ్వి- "మనం పట్నవాసులమే కాబట్టి ఇందులో సిగ్గు పడవలసిన అవసర మేమీ లేదు. సుస్త్రీగా ఉన్న తల్లిదండ్రులను చూడ్డానికి వెళ్ళటం పల్లెటూరి ప్రజల ఆచారం కాక పోతే, మా పట్నవాసుల 'నాటక'మే అంతకన్న శ్రేష్టమైనదని నేనంటాను. పోనీ, మీరు యివాళ ఉండకూడదూ? రేపు ఇద్దరం కలిసే వెడదాం"

అచలాదేవి చూపిన ఈ హద్దుమీరిన ఔద్ధత్యానికి సురేశ్ చాల నొచ్చుకున్నాడు. తల వంచుకునే ఇలాఅన్నాడు. "ఉహుఁ నేను ఉండటానికి వీల్లేదు. రాదలచుకుంటే నువు రేపురా నేను ఇవాళే వెడతాను." అంటూ ఉత్తేజితుడై సూటుకేసు పుచ్చుకుని లేచి నిల్చున్నాడు.

అతడుచూపిన తొందరపాటు అచలాదేవిని ఆపాద మస్తకము ఊపివేసింది. ఆమె వ్యాకులచిత్త అయింది. "ఇంకాబండి బయలు దేరటానికి చాల ఆలస్యంఉంది సురేశ్ బాబూ! అప్పుడే వెడతారా? కాస్త ఉండండి. దయచేసి నామాటలు రెండువిని పోదురుగాని"- ఆమె కంఠ స్వరంలోని ఆర్తి, వ్యాకులపాటు సురేశ్‌ను, మహిమ్‌ను కూడా కలవర పెట్టినవి

"సురేశ్ బాబూ! మీకు నేనేమి ప్రత్యుపకారం చెయ్యలేక పోయినా, మీకన్నా మాకు ఉత్తమ మిత్రుడు మరెవరు లేడు. మీరు నాన్నగార్ని కలుసుకుని చెప్పండి: ఇక్కడ నన్ను వీళ్లు కట్టి పారేశారని- నన్ను బయలుదేరి రానీయలేదని- నేనిక్కడ చచ్చి పోతున్నానని. సురేశ్ బాబూ! నన్నెలాగైనా మీ రిక్కడినించి తీసుకుపొండి. నేను ప్రేమించ లేకండా ఉన్న భర్తదగ్గిర నన్ను బలవంతాన దిగబెట్టి వెళ్ళకండి" ఆవేశంగా అచల అన్నది.

మహిమ్ విహ్వలచిత్తుడై చూస్తూ కూచున్నాడు. సురేశ్ తల వంచుకుని నిల్చున్నాడు.

"మహిమ్! ఈమె బ్రాహ్మణబాలిక అని నువ్వు మరచిపోయేవు సుమీ! ఆమె అబల అని పశుబలం ఉపయోగించేందుకు నీకేమీ అధికారం లేదు"- అన్నాడు సురేశ్.

మహిమ్ క్షణంసేపు నిర్ఘాంతపోయాడు. తిన్నగా తన్ను తాను సంబాళించుకుని భార్యతో "నువ్వు ఎందుకోసం అలా అంత ఇదిగా మాటాడుతున్నావో కాస్త ఆలోచించుకో" అని పలికి సురేశ్ వైపు తిరిగి "పశుబలం గాని, ధనబలంగాని, ఏవిధమైన బలమూ నేనిప్పుడూ ఎవరిమీద ప్రయోగించలేదు. సరేగాని సురేశ్! వీలైతే నువు ఇవాళ ఉండి రేపు ఆమెనుకూడా నీతో తీసుకు వెళ్ళు. నేనూ సాయంత్రం వచ్చి బండి ఎక్కించి వస్తాను. అలాఅయితే గ్రామ ప్రజల దృష్టిలో విడ్డూరంగా ఉండదు." అనిమరి కాసేపాగి "నాకిప్పుడు కాస్త పనిఉంది. ఫ్యాక్టరీకి వెళ్ళి ఒకగంటలో వస్తాను మళ్ళీ" అంటూ వెళ్ళిపోయాడు మహిమ్.

అచల గుమ్మం కరచుకుని పాత విగ్రహంలా ఉండిపోయింది. సురేశ్ ఒక నిమిషం వరకూ తలెత్తలేదు. చివరకు అట్టహాసం చేసి "భేష్, భేష్, వారెవా! నాటకంలో ఒక అంకం శ్లాఘనీయమానంగా ప్రదర్శించాం. నువు నీపాత్ర బాగానే నిర్వహించావు, అచలా! కాస్తైనా అభినయంలో పొరపాట్లు చెయ్యలేదు. నామిత్రుడూ భార్యకు గృహస్థ ధర్మాన్ని ఉపదేశించాడు, నాలో నవ్వుపొంగించాడు, నిష్క్రమించాడు ఏదోపని ఉన్నదని వంక చెప్పాడేగాని. బైటికిపోయి కడుపునిండా హాయిగా, పకపకానవ్వి వద్దామనే వెళ్ళాడనుకుంటాను. అందులో సందేహంలేదు. వదినగారూ! కాస్త అద్దం తెచ్చిపెట్టండి, నాముఖం ఎలావుందో చూచుకుంటాను." అన్నాడు అచలకేసి చూస్తూ. ఆమె ముఖంలో నెత్తురు చుక్కలేదు. ఏమీ పలక్కుండా, ఒక్క నిట్టూర్పు మాత్రం విడిచి, అక్కడినించి వెళ్ళిపోయింది ఆమె.

౧౯

సాయంకాలం కాకముందే అచల గదిలోకి వెళ్ళి చాల సేపటి వరకూ మహిమబాబు పక్క శుభ్రంగా వెయ్యటంలో నిమగ్న అయింది. ముట్టుకోటానికి కూడా అసహ్యం పుట్టవలసిన అతని శయ్యను ఇప్పుడు అంత శ్రద్ధగా ఎందుకు రచిస్తున్నదో, ఆమెచిత్తం ఎట్టి అవస్థలో ఉందో మనస్తత్వ శాస్త్రంలో అనుభవం ఉన్నవాళ్ళకు తెలుస్తుంది.

ఒక యంత్రపు బొమ్మవలె ఆపని ముగించి తిరిగి వెడుతూంటే ఆమెదృష్టి అక్కడి టేబిల్‌మీద ఒక చిన్నచీటీమీద పడ్డది. ఒక్క

చూపులో ఆమె ఆచీటి చదివేసింది. ఒక్కటే పంక్తిరాసి ఉన్నది. తేదీ లేదు ఏమీలేదు. మృణాళిని రాసినచీటి అది; "బావగారూ! ఎన్ని పనుల్లో ఉన్నారో మరి తమరు! మొన్న తమరు వస్తారని ఎదురుచూచి చూచి మీ మృణాళిని కన్నులు కాయలుకాసి పోయాయి"

చాలసేపటివరకూ ఆమె దృష్టి అటునించి మరలలేదు. ఒకరాతి బొమ్మలా నిల్చిపోయి నిర్నిమేషదృష్టిని ఆ పంక్తికేసి చూస్తోంది. ఆచీటి ఎప్పుడు వచ్చిందో, ఎవరు తెచ్చియిచ్చారో ఆమె కేమీ తెలియదు. మృణాళిని యిల్లెక్కడ? ఏ వీధిలో ఉంది? అక్కడికి ఎలావెళ్ళాలి? ఎందుకోసం అంతగా ఎదురుచూడాలి?—ఈవిషయాలన్నీ తనకెలా తెలుస్తాయో అచలకే మీ పాలుపోవటం లేదు. ఆమె ఆయనకోసం ఎందుకో మొన్నటినించీ ఎదురుచూస్తూ ఉందనీ, ఆయనమాత్రం వచ్చి కలవ లేదనీ—అంతమాత్రమే ఆచీటీవల్ల అచలకు తెలుస్తూన్న సమాచారం.

ఆమెకు గది అంతా అంధకారమయమై పోయింది. హృదయంలో వేదనానలం ప్రజ్వలించింది. ఆచీటీమీది అక్షరాల కాళిమ ఏవేవో రానున్న కీడులను సూచిస్తూ...ఆమె కంటికి కాగితమంతా అలుము కుంటూన్నట్టు కనిపిస్తున్నది. ఆమె అలాగే కదలక, మెదలక నిల్చిండి పోయింది. ఆమెలో తనకు తెలియకండానే ఇన్నాళ్ళనించీ అణగివున్న దుఃఖవాహిని గట్లు పొర్లి మోతపెడుతూ పొర్లివచ్చింది. ఆశబ్దానికి ఆమె ఉలికిపడ్డది. నెమ్మదిగా గది విడిచి బైటికి వచ్చింది. ప్రదోష కాలమైంది. చీకట్లు ప్రాంగణంలో అలుముకుంటున్నవి. నౌకరు యదు హరికేన్ లాంతరు వెలిగించి బైటిగదిలో పెట్టిరావటానికి వెడుతున్నాడు. వాడిని పిల్చి అచల అడిగింది— "అయ్యగారు వచ్చారా?" అని.

"లేదమ్మా, ఇంకా రాలేదు"—అన్నాడు యదు.

మధ్యాహ్నం రెండు గంటలప్పుడు ఆసిగ్గుమాలిన నాటకాభినయం అయిన తరువాత...అప్పుడనగా వెళ్ళినవాడు ఇంతవరకూ రాలేదు. అని అచలాదేవి కిప్పుడు గుర్తువచ్చింది. మగని ప్రవర్తనవిషయంలో ఆమెకు కలిగిన అనుమానం స్థిరమైంది. సురేశ్ అడుగుపెట్టిన నాటినించీ ఈ యింట్లో ఏదో కలహం రేగుతూనే ఉంది అవిచ్ఛిన్నంగా. తాను మాటికీ సురేశ్ పక్షం వహిస్తూ వచ్చింది వెనకాముందు లాలోచించకుండా. తాను భర్తను ప్రేమించటం లేదు. పొరపాటున అతన్ని పెళ్ళాడింది, చేసిన పొరపాటుకు కట్టుబడి ఉండలేక హృదయంలో విద్రోహం పెంచు

కుంటూ రాత్రింబవళ్ళు అశాంతచిత్తగా కలవరిస్తూ ఉన్నది. మృణాళిని వెళ్ళిన తరువాత అచల ఆమె గురించే మరచిపోయింది. కాని మృణాళిని పంపిన ఆ చీటీ మళ్ళీ ఇప్పుడామె హృదయంలో నిదురగా నివసిస్తున్న ఈర్ష్యాగ్నిని తిరిగి మండించింది. భర్త పరాయి స్త్రీ గురించి తలచే చింత ఆమెకు మరీ దుస్సహమైంది. ప్రపంచంలో హృదయాన్ని దహించి వేయగలచింతలలో అదొకటి కదా!

ఆ చీటి మరొకసారి చదువు దామనిపించింది. దాన్ని తీసుకోటానికి చెయిసాచింది. కాని అది చూడగానే అసహ్యం ద్విగుణీకృతమై సాచినచేయి దానంతట అదే వెనక్కి తిరిగి వచ్చేసింది. ఆ చీటిని అక్కడే విడిచిపెట్టి ఆమె వసారాలోకి వచ్చింది. ఒక స్తంభాన్ని ఆనుకుని దిగ్భ్రాంతురాలై నిల్చుంది.

"ప్రపంచమంతా అసత్యమే కామోలు. ఇల్లు, వాకిలి, సంసారం.. ఇదంతా మిథ్య. దేనిమీద ఆసక్తి పెట్టుకోవటం తెలివి తక్కువే నేమో! మనసారాగాని, బుద్ధ్యాగాని మానవుడు పాపాలు చేస్తూనే ఉంటాడు; అనుభవిస్తూనే ఉంటాడు. పల్లెటు. పట్నమట! పూరిల్లట, రాజభవనమట! తల్లి దండ్రులట, భార్యా భర్తలట, సోదరీ సోదరులట.. ఎక్కడి ఈ బాంధవ్యాలు! పరస్పర అభిప్రాయ భేదాలు ఎందుకు పుడుతున్నాయి? ఏడుస్తూ, మొత్తుకుంటూ, కలహిస్తూ మానవు లెందుకిలా నానా చావులు చస్తున్నారు? మధ్యాహ్నం రెండుగంటలప్పుడు వెళ్ళిపోయి, ఇంట్లో భార్య ఒక్కతే ఉన్నదన్న చింతేమీ లేకుండా, రాత్రి పన్నెండింటికైనా ఇంటికిరాక, బైట ఎక్కడో నిశ్చింతగా కాలం వెళ్ళబుచ్చుతున్నాడు భర్త. అట్టివాని హృదయం ఊహించలేక గుబగుబల కొట్టుకుంటున్నది తాను. ఇదంతా వట్టిమిథ్య, భ్రమ. మరీచికవలె సత్యమూ అసత్యమే" అంటూ ఇలాఎన్ని ఆలోచనలు ఆమెలో పుట్టుకువస్తున్నా ఆమె ధ్యాస అంతా ఆ చీటి మీదే ఉంది. ఒక్క నిముషం సేపయినా ఆధ్యాసను ఆమె మరిచి పోగలిగితే, మృణాళిని స్వభావాన్ని గురించి శాంతంగా రవంత ఆలోచించు కోగలిగి నట్లయితే.. సదా ఆనందమయిద్దైన ఆమె నడవడికను ఇతర స్త్రీల ప్రవర్తనతో కాస్తపోల్చి చూడగలిగి నట్లయితే.. గార్హస్థ్యం అంత శూన్యాతి శూన్యమైనదిగా ఆమెకు తోచక పోయేదేమో! ఆ చీటిలోని అక్షరాల కాళిమ ఆమె మనస్సును అంతగా కల్మషయుతం కావించేది కాదేమో!!!"

"అయ్యగారు టీనీళ్ళు కాగాయేమో కనుక్కో రమ్మన్నారమ్మా!" అన్నాడు యదు వచ్చి.

ఆమెకు నిద్రనించి మెలకువ కలిగినట్టయింది. "ఏ అయ్యగారు?" అని అడిగింది.

"మనఅయ్యగారేనమ్మా! ఇప్పుడే వచ్చారు."

"టీనీళ్ళు పెట్టి చాల సేపయింది. కాగే వుంటాయి" సరేపద; వస్తున్నాను అంటూ అచల వంటింట్లోకి వెళ్ళింది. మరి కాసేపటికి తేనీరు, ఫలహారాలు యదు చేతికిచ్చి పంపించింది. తానుకూడా అతని వెనకనే వచ్చింది. వసారాలో చీకటిగా ఉంది. అక్కడే మహీమ్ పచార్లుచేస్తూ ఉన్నాడు. ప్రక్కగదిలో సురేశ్ దీపముందు వార్త పత్రిక చదువు కుంటున్నాడు. ఒకరి పరిస్థితి మరొకరు గమనించినట్టులేదు. అలా ఉన్నారు ఇద్దరూ. ఆబాల్యమిత్రులే అయితేనేం? ఈనాడు వాళ్ళయిద్దరి మధ్యా సాధారణ శిష్టాచార మర్యాదలు కూడా బంద్దై పోయినవి. ఎంత లజ్జాకరమైన సంగతి! అందుకు కారణం తలపుకు రాగానే అచలకు కాళ్ళాడలేదు. స్తంభంలా నిల్చిపోయింది.

"ఇంత ఆలస్యమైనా సురేస్‌కు తేనీరు ఇవ్వలేదేం?" అని అడిగాడు మహీమ్ ఆమె రాగానే.

ఆమె నోటివెంట ఏమీ మాటరాలేదు. తల వంచుకునే గదిలోకి వచ్చింది.

టీపాయ్ టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు యదు. సురేశ్ వార్తా పత్రికను అవతల పెట్టేసి "మహీమ్ ఏడీ? ఇంకా రానేలేదా?" అని అడిగాడు.

సురేశ్ ఆప్రశ్న అడుగు తూండగానే మహీమ్‌కూడా వసారాలో నించి గదిలోకి వచ్చి ఒకకుర్చీ లాక్కుని కూచున్నాడు. ఇంతకు పదినిమిషాలముందే తానువచ్చి వసారాలోనే పచార్లు చేస్తూన్న సంగతి బైటికి చెప్పవలసిన అవసరం కనిపించలేదు మహీమ్‌కు. అంతా నిశ్శబ్దంగానే ఉన్నారు. అచల మాటా పలుకూ లేకండా తలవంచుకుని రెండుగిన్నెలు టీ తయారుచేసి ఒకటి సురేశ్ ముందు, మరొకటి భర్తముందు ఉంచి వెళ్ళిపోబో తున్నది. కాని మహీమ్ 'వెళ్ళవద్ద'ని ఆజ్ఞా పూర్వకంగా అన్నాడు. ఆమె ఉలికిపడి ఆగిపోయింది.

"కొంచెం ఆగు"— అంటూ మహేష్ వెళ్ళి తలుపు బంధించి తిరిగి వచ్చి యథాస్థానంలో కూచున్నాడు. సురేష్ బాబు తన పిస్తోలు ఎక్కడుందో ఆలోచించుకోటంలో పడ్డాడు. అతని చేతిలోని టీగిన్నె వణకుతోంది; రెండుమూడు చుక్కలు పొంగి పడ్డాయి కూడా. అతని ముఖమంతా పాలిపోయింది. "తలుపెందుకు వేశావు?"— అని అడిగాడు.

అతని కంఠస్వరం, ముఖచ్ఛవి, ఆ ప్రశ్న అడిగిన తీరు— అంతా చూస్తుంటే అచలకు కూడా తలమీది వెంట్రుకలు లేచి నిల్చుంటున్నాయి. ఏదో భీత్కారం రాలేక రాలేక కంఠంలోనే ఆగిపోయింది. ఆమె ముఖం చూడ్డంతోనే ఆమె స్థితి అంతా మహేష్‌కు అర్థమైపోయింది. సురేష్ కేసి చూస్తూ అతడు అన్నాడు— "నాకీ స్థితి రాకుండా ఉండేందుకే. అంతే— నా పిస్తోలెప్పుడూ పెట్టెలోనే ఉంటుంది. ఇప్పుడూ పెట్టెలోనే పడిఉంది. మీరింతగా భయపడిపోతారనుకుంటే తలుపు వేసేవాణ్ణే కాదే!"

సురేష్ టీ గిన్నె టేబిల్ మీద పెట్టి, బలవంతాన నవ్వు ముఖాన పడదామని ప్రయత్నిస్తూ అన్నాడు— "భేష్, బాగా చెప్పావే! నాకు భయమెందుకూ?— నువ్వు నన్ను పిస్తోలుతో పేలుస్తావని— నాకా ప్రాణభయం? ఎప్పుడైనా నాలో నీకది కనిపించిందా? భేష్, బలే..."

అతని అనవసరపు షేఖీయత్ పూర్తి గాకముందే మహేష్ అడ్డు వచ్చి అన్నాడు— "నిజానికి నువ్వు భయపడి బెంబేలెత్తిన సమయం నే నెప్పుడూ చూడలేదు. నీకు ప్రాణాలపై ప్రీతి లేదని నేనెరుగుదును. సురేష్! నా దుఃఖానికి నేనంతగా కృంగిపోవటం లేదు. కాని నేటి నీ అధఃపతన చూస్తుంటే నా గుండె బ్రద్దలైపోతున్నది. నీవంటి వాణ్ణి కూడా ఒక అల్పునిగా మార్చివేయగల వస్తువు... సురేష్! నువ్వు రేపే అవశ్యం బయలుదేరి వెళ్ళిపో. ఇంకా ఆలస్యం చేసి లాభం లేదు."

సురేష్ ఏదో జవాబు చెబుదామని అనుకుంటాడే గాని గొంతు పెగిలి మాట రాదాయెను. తలకూడా సరిగా ఎత్తుదామని కూచో లేక పోయాడు. ఏదో నమాజు చేసుకుంటూన్నట్టు ఉన్నాడు.

"మళ్ళీ లోపలికి వెళ్ళు అచలా" అంటూ మహేష్ లేచి వచ్చి తలుపు తీశాడు. తానే చీకటిలో ఎక్కడికో వెళ్ళిపోయాడు మళ్ళీ.

అప్పుడు సురేష్ స్థైర్యంగా లేచి నిల్చుని బలవంతాన నవ్వి అన్నాడు— "విన్నావా తమాషా? మహేశులూ, పిస్తోళ్ళూ నీ కెరగవు

కున్నాడు కామాలు! అతని పాతరివాల్వరును చూచి నేనివాళ భయపడి చచ్చిపోతానా?— అహా! ఎంత తమాషా చేశాడు!” అంటూబలవంతాన ఎక్కడలేని నవ్వూ తెచ్చుకుంటున్నాడు. అతని నవ్వును అంటి పుచ్చుకునేందుకు ఆగదిలో అచలాదేవి తప్ప మరెవరూ లేరు. కాని ఆమె వంచిన తల యెత్తకండా అలాగే నిల్చిఉంది. మరికాసేపు అలాగే దిగ్భ్రాంతయై ఉండి చివరకు ఆప్రక్క ద్వారంగుండా లోపలికి వెళ్ళిపోయింది.

తరవాత ఒక గంటకు మహీమ్ తిరిగి వచ్చాడు. సరాసరి తన గది లోకి వెళ్ళాడు. ఎవరూ లేరక్కడ. పక్క గదిలోకి వెళ్ళి చూచాడు. చాప పరచుకుని, చెయిమీద తలమోపి పడుకుంది అచల. భర్త రావటం చూచి ఆమెలేచి కూచుంది. అక్కడొక ముక్కాలిపీట మీద కూచుంటూ మహీమ్ అడిగాడు—“ ఏమిటి మరి? రేపు నీపుట్టింటికి వెళ్ళటానికే నిశ్చయించుకున్నావా?”

అచల నేలకేసి చూస్తూ కూచుంది. ఏమీ జవాబు చెప్పలేదు. మహీమ్ కాసేపు ఊరుకుని అన్నాడు—“ నీకిష్టం లేనివాడితో కాపురం చెయ్యవలసినదే నని—నేను నీభర్తనే అయినప్పటికీ— అలా అన్యాయంగా శాసించను.”

అచల కదల్లేదు. అలాగే రాతిబొమ్మలా కూచుని ఉండటం చూచి మహీమబాబే మాటలు పెంచాడు—“ ఇంకో సంగతి. నాస్వభావం నీకు తెలుసు. జీవితంలో సుఖంగాని, దుఃఖంగాని నాకెంత వరకు ప్రాప్తమో అంతేతప్ప - అంతకుమించి అణుమాత్రమూ నేను ఆశించను. లభించినా స్వీకరించను. అట్టి నాస్వభావం—పెళ్ళిఅయిన తర్వాతనే కాదు, పెళ్ళి కాక ముందుకూడా నువుఎరిగే ఉన్నావు. ప్రేమ విషయంలో మితి మించిన గతి పనికిరాదు అచలా? అందువల్ల దుఃఖమే ప్రతిఫలం సుమీ! నువు ఎందుకుగాను ఇన్నాళ్ళ నించీఇలా బాధపడు తున్నావు? నేను నిన్నిక్కడ జబర్దస్తీగా కట్టి పడేస్తానని ఎలా ఊహించావు? నేనెప్పుడైనా, ఏవిషయంలో నైనా నీమీద జబర్దస్తీ చేశానా? అతడు నిన్ను ఉద్ధరించి తీసుకు పోయేవాడా? నీప్రాణం రక్షించే వాడా? నువు ఏవిషయమూ నాతో సంప్రదించ నక్కర్లే దన్నమాట! ఆతడా నీప్రాణ తుల్యుడు?”

అశ్రురుద్ధ మైన కంఠస్వరాన్ని నెమ్మదిగా సవరించుకుని - “మీకైనా నామీద ప్రేమలేదుగా!” అన్నది అచల.

మహీమ్ ఆశ్చర్య చకితుడైనాడు - "ఎవరు చెప్పారు నీ కామాట. నేనెప్పుడూ అనలేదే."

అచల పూర్తిగా ఉత్తేజిత అయింది. "నోటితో చెప్పాలా? చేసేపనులేమిటి? నోటితో చెప్పిందే నిజమూ మిగతా అంతా అబద్ధమూ అనా మీ అభిప్రాయం? కోపంలో, దుఃఖంలో ఏదో నేను వాగితే దాన్నే పట్టుకుని మీరంతగా సాగదీస్తున్నారు. మీలాగ ఆచి, తూచి మాట్లాడ్డం నాకు చాతకాదాయెను మరి! అందుచేత తలమీద రాళ్ళు పెట్టి నన్ను అటుగా త్రొక్కేయాలని చూస్తున్నారా?" - అంతటితో ఆమె కంఠం బిగుసుకు పోయింది.

"అంటే?" - అన్నాడు మహీమ్ ఆ మాటల్లో అర్థంగాక.

అచలా దేవి హృదయోద్వేగాన్ని అణచుకుంటూ చెప్పింది - "నా మాటలు అర్థం కానట్లు నటిస్తున్నారంటే మీ మనోభావాలను మభ్యపెట్టుకోటానికి ప్రయత్నిస్తున్నారన్నమాటే. మీలాంటి అత్యంత జాగరూకతగల మనుష్యులుకూడా ఎన్నెన్ని అపరాధాలు చేస్తూ ఉంటారో - కాస్త మీ టేబిల్ మీద చూడండి వెళ్ళి తెలుస్తుంది. కేవలం మేమే-"

మహీమ్ మూఢచిత్తునివలె కూచుండిపోయాడు. "ఏముంది నా టేబిల్ మీద!" అని అడిగాడు.

అచల పైటచెంగుతో ముఖం కప్పుకుని సోఫామీద బోరగిలా పడు కుంది. ఆమె యేమీ జవాబు చెప్పకపోవటం వల్ల మహీమ్ లేచి పఠన మందిరంలోకి వెళ్ళాడు. అక్కడ టేబిల్ మీద కొన్ని పుస్తకాలున్నాయి. ఆ పుస్తకాలన్నీ అటూ ఇటూ తొలగించి వెదికాడు! ఏమీ కనిపించ లేదు. ఆమె తనపై మోపిన అభియోగం ఏమిటి? ఏమీ అర్థంగాక అక్కడినించి వచ్చేసి తన పడకగదిలో అడుగుపెట్టాడో లేదో... అక్కడ టేబిల్ మీద మృణాళిని రాసి పంపిన చీటీ దృగ్గోచరమైంది. అది అందు కుని చదివాడు. గాఢాంధకారంలో ఒక్క మెరుపు మెరిసే సరికి ఎలా దారి కనిపిస్తుందో అలాగే అతనికి ఆ ఉత్తర క్షణంలోనే సర్వమూ అవ గతమై పోయింది. అచలాదేవి మాటల అర్థం సులభగ్రాహ్యమే అయింది. చీటీ చేతిలోనే పట్టుకుని మహీమ్ పక్కమీద పడుకున్నాడు. బైట వ్యాపించిన అంధకారంలోకి శూన్యదృక్కులు నిగిడించాడు. మృణాళిని ఆనాడు ఆ యింటికి వచ్చిన తీరు - నీకు నేను సవతినంటూ అచలను కది

యాచక మూడినవిధం - ఒక్కొక్కటే అన్ని విషయాలూ అతనిబుర్రలో తిరిగాయి. సాధారణ గ్రామ ప్రజల పరిహాసవాక్యాలతో అచలకు పరిచయంలేదు. అందుచే మృణాళిని మాట లామెకు ములుకులులా తాకి వుంటాయి. మహిమబాబైనా హృదయం విప్పి ఆమె పరిహాసంలో ఎన్నడూ పాల్గొనలేదు. పైగా సిగ్గుపడి ఊరుకునేవాడు. లేదా మృణాళినిని అలా ప్రసంగించ వద్దని హద్దు పెట్టేవాడు, తానలా సిగ్గుపడటం అచలాదేవికి అనుమానాస్పదమై పోయిందేమో! ఇన్నాళ్లుగా ఆమె హృదయంలో పీఠం వేసుకుని ఉన్న ఆ అనుమానాన్ని తానివాళ సమూలంగా ఊడబెరికి వేయటం ఏలాగ? బైట అలముకున్న అంధకారంలో అతనికి అనేక సత్యాలు కనిపిస్తూ ఉన్నవి. ఏవిధంగా అచలాదేవి హృదయం తనకు క్రమేణా దూరస్థమౌతూ వచ్చిందో - రోజు రోజుకూ పతితోడి సంసారిక జీవితం ఆమెకు దుర్భరమౌతూ వచ్చిందో - పతిసన్నిధానం ఆమెకు ఎలా కారాగారంగా పరిణతి చెందిందో - సర్వ విషయాలూ అతనికి స్పష్టంగా తెలిసి వచ్చాయి. ఆమెకు ప్రాణాంతంగా ఉన్న ఈ గార్హస్థ్యంనించి బైటికి తీసుకుపొమ్మని ఆమె సురేశ్‌ను ఎంత వ్యాకుల చిత్తయై ప్రార్థించిందో కూడా మహిమ్‌కు ఇప్పుడు అర్థం కాకపోలేదు. నిజానికి అతడు అచలను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాడు. ఇన్నాళ్ళనించీ తన సమక్షంలోనే ఆమె అంత మనోవేదనకు పాల్పడిందంటే- తనదే అపరాధమని భావించుకున్నాడు. ఆమెకూ తనకూ మధ్య ఏదో పెద్దయెడం ఏర్పడింది, మళ్ళీ ఆమె హృదయం తనపట్ల ప్రసన్నమౌతుందా? ఈ ఆలోచనలతనికి బాధావహములైనవి. అనేక ప్రతికూలాలను ఎదిర్చి ఆమె తన్ను పెళ్ళాడి తనతో వచ్చేసింది. నేడు తనమూలాన్నే ఆమె అవమానితయై తిరిగి పోవలసి వచ్చింది.

మహిమ్ తిన్నగా లేచి అచలాదేవి పడుకున్న గది వద్దకు వెళ్ళాడు. తలుపుమూసి ఉంది. తట్టి చూచాడు. లోపల గడియవేసి ఉన్నట్టు తెలిసింది. రెండుమూడుసార్లు పిల్చాడు. జవాబులేదు. జబర్దస్తీచేసి తలుపు తీయించటానికి కతడు ప్రయత్నించలేదు. అతని స్వభావం అట్టిది కానే కాదు. తాను కఠిన పరీక్షకు నిలువవలసిన భారాన్ని వాయిదా వేసుకుని ప్రస్తుతానికి శాంతించి ఊరుకున్నాడు.

మహిమ్ తిరిగి వచ్చి మంచంమీద పడుకున్నాడు. ఆమె పడుకో వలసిన చోటు ఖాళీగా ఉంది. పాపం ఆమె అన్నంకూడా తినకుండా ఇంకో గదిలో పడుకుంది. మహిమ్‌కు కష్టమనిపించదూ మరి! అతనికి నిద్ర పడుతుందా? వెళ్ళి ఆమెను లేపి తీసుకురావాలా, వద్దా? అని ద్వైధీ భావంలో పడి ఆలోచిస్తూ ఉన్నాడు. చాల పొద్దుపోయింది. అప్పుడే కాస్త రెప్పలు వాల్చాడు మహిమ్. మూసిఉన్న కళ్ళను కూడా ఏదో బైటినించి తీవ్రప్రకాశాన్ని పసిపట్టగలిగినవి. వెంటనే మహిమ్ కళ్ళను తెరచి చూచాడు. తలవైపు కిటికీలోనించీ, చూరులోనూ అగ్నిజ్వాలలు! గది అంతా పొగకమ్ముకు పోయింది. సమీపంలోనే ఏదో పెద్ద చప్పు డైంది. ఆధ్వనికి అతని చేతులూ, కాళ్ళూ చచ్చుబడిపోయాయి. ఎక్కడో నిప్పంటుకున్న దని అతనికి తేటతెల్లమైంది. అతనికి చేతులు - ఆడలేదు. అతని బుర్రలో బ్రహ్మాండమంతా అస్తవ్యస్తమౌతున్నది. చివరకు గంతువేసి లేచాడు. వసారాలోకి వచ్చాడు. వంటగదిలోనూ, అచలాదేవి ఉన్నగదికి పక్కగా వసారాలోనూ అగ్నిజ్వాలలు చిట చిటలాడుతూ ఏపుగా లేస్తున్నాయి. ఆవైపున ఉన్న నేరేడుచెట్టు కూడా అరుణకాంతి ప్లావితమై ఉంది. పల్లెటూళ్ళో పూరింటికి నిప్పు అంటు కుంటే చల్లార్చేందుకు ప్రయత్నించటం తెలివితక్కువే. అందుకు ప్రయ త్నించగూడదాను. ఆవీధిలో కాపురం ఉన్నవాళ్ళంతా పెట్టెబేడా బైట వేసుకుంటున్నారు. గొడ్డూగోదా కాపాడుకోటానికి అటూ ఇటూ పరుగు లెడుతున్నారు. పై వీధిలో మగవాళ్ళొకవైపూ, ఆడవాళ్ళు ఒకవైపూ గుమికూడి — ఏమేమి తగులబడి పోయేదీ, ఎంతనష్టం కలిగేదీ అంచనా వేస్తూ ఉన్నారు. ఇల్లు తగలబడుతూన్నంతసేపు వాళ్ళు అలాగే చూస్తూ ఉంటారు. తరువాత ఇంటికిపోయి, చేతులు కాళ్ళు కడుక్కొని నిద్ర పోతారు. తెల్లవారిన తరువాత చెంబుపుచ్చుకుని బహిర్భూమికి వెడుతూ మళ్ళీ ఒకసారి కనిపిస్తారు. రాత్రి వేసుకున్న అంచనాలు ఇంకా ఏమన్నా మిగిలివుంటే పూర్తి చేసుకుంటారు. ఇంటికి పోయి ముఖాలు కడుక్కొని, స్నానం చేసి, భోజనం చేస్తారు. ఒకానొక యిల్లు తగులబడి పోతూంటే మిగతా కాపురాల వాళ్ళకు చీమకుట్టినట్టైనా ఉండదు. వాళ్ళ నిత్యజీవితం యథావిధిగానే సాగిపోతుంది.

మహీమ్‌కు గ్రామస్థుల వ్యవహారం బాగానే తెలుసు. అనవసరంగా ఖంగారుపడి, కేకలు పెట్టి ఇరుగు పొరుగు వాళ్ళను ఆ అసమయంలో లేప టానికి ప్రయత్నించలేదు. లేప వలసిన అవసరమూ లేదు. ఎందు చేత్త నంటే- మధ్యనఉన్న అతని మామిడి- పనస తోటలను దాటి అగ్ని కీలలు మరొక యింటిపైపడే అవకాశం లేదు. సురేశ్ బాబు, నౌకర్లూ పడుకున్న ఆవీధివైపు గదులకు ఇంకానిప్పు అంటుకోలేదు. అచలాదేవి ఉన్న గదికి మాత్రం నిప్పు ఇంకో రెండు నిమిషాల్లో అంటకోవచ్చు. మహీమ్ ఆత్రుతగా వెళ్ళి తలుపు గట్టిగాకొట్టి పిల్చాడు-“ అచలా!”

“ఎందుకూ?”

“తలుపుతీసి బైటికిరా”

“ఎందుకు? నాకిక్కడ బాగానేఉంది”

“ఆలస్యం చెయ్యక చప్పునరా. ఇంటికి నిప్పంటుకుంది”

భయ విహ్వాలరై అచలాదేవి చేసిన ఛీత్కారంమాత్రం మహీమ్‌కు వినిపించింది. ఆ తరువాత మళ్ళీ నిశ్శబ్దం. మహీమ్ ఆత్రుత పడుతూ పిల్చాడు. కాని జవాబులేదు. అతడనుకున్నట్టే జరిగింది. కొంపకు నిప్పంటు కోవటం అంటే ఏమిటో ఆమె ఇదివర కెన్నడూ వినలేదు. చూడలేదు. ఇందాకటినించీ నిద్రమత్తులో కళ్ళు మూసుకునే జవాబు చెప్పి ఉంటుంది. కాని సంగతి తెలియగానే కళ్ళుతెరచి చూచి ఉం టుంది. ఆఅగ్నిజ్వాలలకు తానేజడీ భూతుడైనాడు. ఆమెవాటిని చూడగానే తప్పకండా మూర్ఛ పోయి ఉంటుంది. అట్టిదుర్ఘటనకు మహీమ్ తయారయే ఉన్నాడు. ఒక తలుపు బందులుమీదిగా పైకి ఎత్తివేసి లోపలకి ప్రవేశిం చాడు. మూర్ఛ పడియున్న భార్యను గుండెలమీద ఎత్తుకుని త్వరత్వరగా వీధిలోకి వచ్చేశాడు.

ఆతరువాత ఇతర్లను కేకలు వేసి పిల్చాడు. సురేశ్ బైటికి వచ్చాడు. యదు, ఇంకా ఇంట్లో వాళ్ళందరూ తలుపులు తెరుచుకుని గాభరాగా బైటికి వచ్చేశారు. ఇంతలో ఒక ప్రచండ శబ్దం వినిపించింది. ఆమోతతో అచలకు తెలివి వచ్చేసింది. రెండుబాహువులూ భర్తకంఠంచుట్టూ పెనవే సుకొని వెక్కి-వెక్కి యేడ్వ నారంభించింది.

ఇంతలో పెద్దగది చూరు కూడా అంటుకుంది. అచలా దేవి విలువైన నగలూ, చీరలూ ఆగది లోనే ఉన్నాయి. అసంగతి మహీమ్‌కు అప్పుడు

జ్ఞాపకం వచ్చింది. ఇంకా ఆలస్యం చేస్తే వాటిల్లో ఒక్కటి కూడా దక్కదేమో!

అచల యథాస్థితికి వచ్చింది. ఆమె మగని చేయి గట్టిగా పట్టుకుని — "వద్దు, వెళ్ళకండి. నన్ను రక్షించేందుకు నిజంగా సమయముంది. మిమ్మల్ని ఆ మంటల్లోకి వెళ్ళనీయను, పోనీయను. అంతే; సర్వం తగలబడిపోనీయండి" అన్నది.

"వెళ్ళవలసిందే" — అంటూ బలవంతాన చేయి విడిపించుకుని కమ్ముకు వస్తున్న పొగలో దూరిపోయాడు మహీపతి. ముందు గోల పెడుతూ అతని వెనువెంటే పరుగు పెట్టాడు.

సురేశ్ అంతవరకూ నిర్ఘాంతపోయి చూస్తూ నిలుచున్నాడు. అకస్మాత్తుగా అతనిలో ఏమి ఆవేశం పొంగిందో... అతను కూడా ముందడుగు వేశాడు. వెంటనే అచల అతని ఉత్తరీయం కొంగు చిక్కించుకుని— "మీరు కూడా ఎక్కడికి?"... అన్నది.

సురేశ్ ఉత్తరీయం లాక్కొని అన్నాడు "మహీపతి వెళ్ళిన..."

అచల తీక్షణంగా పలికింది— "ఆయన తన సామానులు రక్షించుకునేందుకు వెళ్ళారు. మీ కేమవసరం? మిమ్మల్ని నేను పోనీయను"

ఆమె కంఠస్వరంలో స్నేహపూరితమైన ఆదేశం ధ్వనించింది. అనవసరమైన ఉపద్రవాన్ని కొని తెచ్చుకోవద్దని తీవ్రంగా శాసిస్తున్నట్లుగా ఉంది.

మరి రెండుమూడు నిమిషాలకు, రెండు చేతుల్లో రెండు పెట్టెలూ, తలపై ఒక పెద్దట్రంకు — తీసుకుని మహీపతి వచ్చేశాడు. పెట్టెను అచల పాదాలముందుంచి. "అదే నీ నగల పెట్టె చూసుకో. ఎప్పుడూ అక్కడా ఇక్కడా అజాగ్రత్తగా పెట్టకు. ఇంకా నీ పుస్తకాల గదిలో ఏమైనా వస్తువులు బైటికి చేరవేయగలనేమో చూస్తాను".. అన్నాడు మహీపతి.

అచల ఏమీ మాటాడలేకపోయింది. ఆమె పిడికిలిలో అప్పటికీ సురేశ్‌బాబు ఉత్తరీయపు కొంగు అలాగే ఉంది. మహీపతి క్షణకాలం అటుకేసి తదేకంగా చూచి — తిరిగి ఉడుకుతూ వెనువెంటనే ఆ పొగలో అదృశ్యుడైనాడు.

౨౦

తెల్లవారింది. ఆ ఉషః కాంతిలో భర్త వున్నతీరు చూడగానే అచలను గుండె తరుక్కు పోయింది. కన్నీటి ప్రవాహాన్ని ఆపుకోలేక పోయింది. అతని ముఖమంతా వివర్ణమై ఉంది. వెంట్రుకలు ధూళి ధూసరితము లైనవి. రాత్రి రేగిన అగ్ని జ్వాలలు ఆసుందర యువకుని కాస్త సేపటిలో ముసలివానిగా మార్చి వేశాయి.

"ఇత్తడి- కంచు సామానులన్నీ కాలి పోయాయి. అయినా నగలు విలువగల బట్టలు మాత్రం భస్మం కానట్టేఉంది. ఆట్రంకులో ఏమేమి ఉన్నాయో!-" అంటూఇలా ఊహిస్తూ నిల్చున్న పల్లె ప్రజలకు అల్లంత దూరాన మహీమ్ ఆరిపోతూన్న అగ్నిస్థూపంలా నిల్చుని తదేక దృష్టిని వాళ్ళకేసి చూస్తున్నాడు. అంతా వింటూనే ఉన్నాడు. కుతూహలాన్ని అణచి పెట్టటం అతని స్వభావానికి విరుద్ధం.

బీఖూ బెనర్జీ మహీమ్‌కు పొరుగు వాడే. అతడు ఊళ్ళో మంచి మర్యాదస్థుడు, గణనీయుడున్నూ. అతడు వాతరోగంతో అవస్థ పడుతూ ఉన్నాడు. అందుచేత ఆయన మాత్రం మహీమ్‌కు ఆగుంపులో ఎక్కడా కనిపించలేదు.

ఇంతలో ఆయన కరసహాయంతో వస్తూ కనిపించాడు. ఇద్దరు ముగ్గురు ఆయన్ను పట్టుకు నడిపించి తీసుకు వస్తున్నారు, మహీమ్ ఆయనకు ఎదురువెళ్ళాడు. భీఖూ బెనర్జీ చాలా సేపు జరిగినదానికి విచారించి చివరకన్నాడు - "మహీమ్! మీనాన్న చనిపోయి చాలాకాలం అయింది. వారివారుల వలె ఆయనే నేనూ, నేనేఆయన లాగ ఉండేవాళ్ళం"

"ఔను, నాకు తెలుసునండి" - అన్నాడు మహీమ్ వినయ పూర్వకంగా.

"ఇలాంటి దుర్ఘటన ఏదో జరిగి తీరుతుందని నేను అనుకుంటూనే ఉన్నాను" అన్నాడు బెనర్జీ.

మహీమ్ ఉలికి పడి ఆయనకేసి జిజ్ఞాసాదృష్టిని చూచాడు. చేరువనే దడి దగ్గర సామాను పెట్టుకుని కూచుని ఉందిఅచల. వాళ్ళ సంభాషణ విందామని ఆమెకు కుతూహలం కలిగింది.

"భగవంతుని శాపం అకారణంగా వచ్చి పడదు నాయనా మమ్మల్ని అడగలేదు, పెట్టలేదు. స్వచ్ఛమైన బ్రాహ్మణాధిష్ఠానముండి ఆకార్య కరణం ఎందుకు చేశావు?" - అని అడిగాడాయన.

మహిమ్‌కు ఆమాటలు అర్థం కాలేదు. ఆయన తన అనుచరులకేసి చూస్తూ ఇలా వ్యాఖ్యానించాడు. "పాపం అనుభవించాలనే ఉన్నాం కదూ ఏదో ఉపద్రవం వచ్చి పడుతుందని! మరి ఆగ్రహించినా ఈ బ్రహ్మ శాపం తగిలించేమో చూడండి! నాయనా మహిమ్! బ్రాహ్మణ సమాజం అంటే కిరస్తానీయులకు సున్నమాపే, గాని శాస్త్రజ్ఞానం ఉన్న బ్రాహ్మణులకు అందరికీ అది తెలిసిన విషయమే"

చుట్టూ ఉన్నవారంతా ఆమాటలను ఆమోదించారు. బెనర్జీబాబు మరికాస్త ఉత్సాహం తెచ్చుకుని చెప్పారు "అయిందేదో అయిపోయింది. ఏదో ప్రాయశ్చిత్తం చేసుకుని.."

"మీవంటి వారిని నిర్లక్ష్యం చెయ్యటం నా ఉద్దేశం కాదు. నేను తెచ్చుకున్న ఆమె పుణ్యాన ఇల్లు నిల్చిందా మంచిదే. లేకపోతే లక్షసార్లు భస్మీభూతమై పోనీయండి. అంతా సహించగలను"—అని చెప్పేసి మహిమ్ అచ్చోటు విడిచి వెళ్ళిపోయాడు.

బెనర్జీబాబు, తదితరులు అక్కడే కాసేపు నిల్చుని చివరకు మరలి పోయారు. వెడుతూ బెనర్జీ తనలోతాను గొణుక్కున్న మాటలు చెప్ప తగినవి కావు.

అచల అంతా విన్నది. ఆమె కళ్ళనించి పెద్దపెద్ద అశ్రుబిందువులు రాలాయి.

"అమ్మా! పాలకి తీసుకు రమ్మంటారేమో అడిగి రమ్మన్నారు అయ్యగారు" అన్నాడు యదువచ్చి.

అచల పైటకొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంటూ- "అయ్యగారిని ఒకసారి ఇక్కడికి రమ్మనమను"- అని చెప్పింది.

"పాలకి సంగతి?"

"ఆలోచిద్దాం"

మహిమ్ రాగానే ఆమెకు మళ్ళీ దుఃఖం పొంగివచ్చింది. ఆమె వంగి అయన పాదాలను స్పృశించింది. మహిమ్ విస్మితుడై, వ్యగ్రచిత్తుడైనాడు. ఆమె అసమయాన ఏమి చిన్నతనపు పనిచేస్తుందో! తన చెయి

పట్టుకులాగి దగ్గర కూచోబెట్టుకుంటుందో, మరేమి చేస్తుందో - అని మహిమ్ జంకాడు. కాని బాగా తెల్లవారిపోయింది. చుట్టూ పల్లెప్రజలు కుతూహలంగా చూస్తూఉన్నారు. అచల తన్నుతాను నిగ్రహించుకుని అడిగింది__"పాలకీ ఎందుకూ ?"

"తొమ్మిది గంటలకు రైలుఉంది. ఒంటిగంటకల్లా ఇంటికిపోయి స్నానం అదీచేసి భోజనం చేయగలవు. నిన్నరాత్రికూడా నువు భోజనం చెయ్యలేదు".

"మరిమీరో!"

"నేనా?"__ మహిమ్ కాసేపు ఆలోచించాడు. "నాసంగతి ఏదోఔతుందిలే" అన్నాడు.

"నాసంగతీ ఏదో ఔతుందిలెండి. నేను ఊరికివెళ్లను"

"ఏమౌతుంది చెప్పు చూదాం"

అచల ఏమీ జవాబు చెప్పలేకపోయింది. 'అడివిలో చెట్టుక్రింద నే మీతో పాటేఉంటాను'__అని చెబుదామని నాలుక దాకా వచ్చింది. కాని వాస్తవికంగా అది సాధ్యమయే పని కాదాయె. ఆపల్లెటూళ్లో ఎవరింట్లోనైనా ఒక గంటసేపైనా తలదాచుకునేందుకు వీల్లేదు. ఆ విషయం బెనర్జీబాబు మాటలనుబట్టి ఆమెకు బాగానే తెలిసివచ్చింది. ఈదుస్థితిలో ఆమెకు మృణాళిని జ్ఞాపకం రాకపోలేదు. మాటిమాటికీ ఇప్పుడామె కళ్లలో మెదులుతూనేఉంది. కాని సిగ్గుచేత ఆసంగతి మహిమ్‌తో చెప్పలేకపోయింది. చివరకు__"మీరుకూడా రండి వెడదాం"__ అన్నది.

మహిమ్ ఆశ్చర్యచకితుడైనాడు__ "నేనూ నీతో రానా ? అందువల్ల ఏంలాభం ?"

"ఆ లాభనష్టాలను విచారించేభారం ఇవాళనించీ నా నెత్తిమీదే వేసుకుంటాను. ఇక్కడ మీ మేలు ఆలోచించే వాళ్ళెవరూ లేరని తెలుస్తూనే ఉందికదా! అదీగాక రోజురోజుకూ మీరు తెలుసుకోలేకపోయినా నేను చూస్తూనేఉన్నాను. మిమ్మల్ని ఇక్కడ దిగబెట్టి నేను వచ్చినా పోను"

మహిమబాబు మనస్సంతా వికలమైపోయింది. కాని పైకి స్థిరంగానే కనిపిస్తున్నాడు.

"మీరెందుకంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు? నాసొమ్ములున్నాయి, అవిపెట్టి పడమటి ఊళ్లలో ఎక్కడైనాసరే ఒక యిల్లు కొనుక్కుందాం. ఎక్కడున్నా మనం అన్నంలేక చచ్చిపోము ఇవాళనించీ మీ సమస్త భారం నాది. ఇందాకే చెప్పా నామాట"

"పాలకీ తెమ్మంటారా అమ్మా!" — యదు వచ్చి అడిగాడు.

ఆమె మహిమ్‌బాబు ముఖంలోకి చూచింది. అతను పాలకీ తెమ్మని యదును పంపించాడు. అచలకేసి తిరిగి — "కాని నేను ఇప్పుడప్పుడే నీతో రాలేను" అన్నాడు.

అచల కిప్పుడు ఒక అనిర్వచనీయమైన శాంతి-తృప్తి చేకూరినవి. హృదయంలోని సంతోష తరంగాల్ని అణుచుకుంటూ అన్నది "ఇప్పుడే మీరు బయలుదేరి రాలేరు, బాగానే ఉంది. పోనీ సాయంత్రం బండికైనా తప్పకుండా వస్తారా? చెప్పండి. రాత్రి భోజనంవేళకు మీకోసం ఎదురు చూస్తూ కూచుంటాను —"

మహిమ్ ఒక దీర్ఘనిశ్వాసం విడిచాడు ఆమె ఉత్సాహమంతా క్రుంగిపోయింది. "రాత్రి బండికీకూడా రాలేరా? రాత్రికి మరి యిక్కడ ఎవరి యింట్లో —" అంటూ అర్ధోక్తిలో ఆగిపోయింది రాత్రి మహిమ్ ఎవరి యింట్లో గడుపుతాడని ఊహించిందో గాని నిమిషంలో ఆమె ముఖం విషాదావృతమై పోయింది. బహుశః ఆమె ఆలోచన మహిమ్‌కు అర్థమై ఉంటుంది. "కలకత్తాలో నన్నెవరింటికి రమ్మంటావు?" అని అడిగాడు

"ఎవరింటికేమిటి? మా నాన్నగారింటికే"

"ఊహు నేను రాను"

"ఎందుకని? అది మీ స్వగృహంలాంటిదేగా!"

"కాదు"

"అయితే అక్కడ రెండుమూడురోజులు మాత్రమే ఉండి ఆ తరువాత పడమటి పరగణాలకు వెళ్లిపోదాం"

"ఊహు"

మహిమ్ స్థిరసంకల్పుడని ఆమెకు తెలును. కాసేపు ఆలోచించి చెప్పింది — "అయితే కలకత్తా వెళ్లకుండానే సరాసరి పడమటి పరగణాల్లో ఏ పట్నానికైనా వెడదాం. మీకేమి కష్టం కలక్కుండా నేను జం

టవుంటాను. కాని నగలు అమ్మకు రావటానికైనా కలకత్తా వెళ్లాలి కాదూ లే!"

మహీమ్ పక్కకు తిరిగిచూస్తూ నిల్చున్నాడు. అచల మళ్లీ ఇలా అన్నది — "పశ్చిమ పరగణాల్లోకూడా పెద్దపెద్ద పట్నాలు ఉంటాయిగా! అక్కడే అమ్ముకోవచ్చును. ఇప్పుడు నా పెట్టెలో రెండువందల రూపాయలు న్నాయి ప్రస్తుతానికి ఇబ్బందేమిలేదు ఊరుకున్నారేం? మాటాడరేం?

మహీమ్ ఆమెకేసి సూటిగా చూడలేదు. "నీసొమ్ములు నేను తీసుకోలేను అచలా!"

ఆమాట ఆమెకు చెంపపెట్టులా తగిలింది వచ్చి. "ఎందుకు తీసుకోలేరు?" అని అడిగింది. కాసేపాగి

మహీమ్ జవాబు చెప్పలేదు. కాసేపటివరకూ ఇద్దరు నిస్తబ్ధులై నిల్చిపోయారు కాసేపాగి అచల ప్రశ్నల వర్షం కురిపించేసింది — "ప్రపంచంలో మీరొక్కరే పెళ్లి చేసుకున్నారా? మగవాళ్లెవరు ఆపత్సమయాల్లో స్త్రీసొత్తు తీసికోకూడదా యేం? లేకపోతే అంతకష్టపడి ఈవస్తువుల్ని మంటల్లోనించి మీరు ఎందుకు పట్టుకొచ్చారు?" — అంటూ చేతిలోని 'టిన్ బాక్స్' ఒకటి నేలకు విసరికొట్టేసి — "కష్టాల్లో పనికిరాకపోయినప్పుడు ఈ సొమ్ములన్నీ బరువుచేటే కాదూ! ఇంకా ఇల్లు తగలబడుతూనే ఉంది ఇవన్నీ అందులో విసరిపారేసి నిశ్చింతనై వెళ్లిపోతాను. తరువాత మీయిష్టం వచ్చినట్టు చేసుకోండి" — అంటూ పైట కొంగుతో కన్నీళ్లు ఒత్తుకుంది

మహీమ్ రెండు నిమిషాలాగి మెల్లిగా ఇలా అన్నాడు — "నేను బాగా ఆలోచించి మాటాడుతున్నాను అచలా! తొందరపడి ఆవేశంలో ఏపనీ చేసేవాణ్ణికాదని నీకు తెలుసుగ. నువ్వు ఇస్తానంటూన్న వస్తువులు నావే నన్నభావంతో నేను తీసుకోగలిగితే నా ఆనందానికి మేరఉండదు. కాని నేను ఇప్పుడవి పుచ్చుకోలేను. ఈ నా దుఃఖాన్ని చూచి పరాయివాడైనా ఇలాగే నీకటే ఎక్కువగానే ఇవ్వాలనుకుంటారు. ఇతర్లు చూపించగల దయవంటిదే నువు చూపుతున్న దయకూడాను కాబట్టి నీకు గాని, నాకు గాని — ఎవరికీ శ్రేయస్కరంకాదని నానమ్మకం"

అచల ఆమాటలను సహించలేకపోయింది. ఏడుపు మరచిపోయింది. అతనితో ప్రతివాదం చేయాలనే తన దగ్ధయుక్త నేత్రాలను పైకెత్తింది. మహీమ్ అటుపక్కకు చూపులు మరలించాడు. ఆమెకూడా అటుకేసే

చూచింది. అల్లంత దూరాన చెరువుగట్టున నిమ్మచెట్టుక్రింద నాపరాయి మీద మహేశ్ బుజాలమీద చేతులు ముడుచుకుని ఆకాశంకేసి చూస్తూ కూచున్నాడు. అచలకు నోటిలోమాట నోటిలోనే అణిగిపోయింది. ఎత్తిన తల దానంతట అదే వంగిపోయింది.

మహేశ్ విచారగ్రస్తునిలా అయిపోయి తనలోతాను ఏమో ఆలోచించుకుని ఇలా అన్నాడు—"అచలా! తన్నుమాలిన ధర్మం చెయ్యటంవల్ల అనేక దుఃఖాలు ఉన్నాయి. ఇవాళ ఏదో ఆవేశంలో నీకు ఉన్నదంతా బహుశః ఇచ్చివేస్తావు, కాని దాని దుష్ఫలితం యావజ్జీవనం అనుభవించవలసి వుంటుంది. ఇప్పటికే ఒక పొరపాటు చేసినందుకు నీమానసిక సంతాపం హద్దుమీరిపోయింది. అంతకుతోడుగా మరొక పొరపాటుకూడా చేశావంటే నువ్వు చిర అశాంతి పాలౌతావు. నేను నీదృష్టిలో తుచ్ఛవ్యక్తిని కాకుండా అయిపోతాను. అంతటి అపార దుఃఖాన్ని సహించేశక్తి నీలో లేదు. యీసంగతి నీకిప్పుడు తెలియకపోవచ్చు. రేపు తెలుస్తుంది. అందుచేత నీవస్తువులు నేనేమి తీసుకోలేను"

ఆమాటలు అచల గుండెలో లోతుగా బల్లి గుచ్చుకున్నవి. భర్త తన్ను కేవలం పరాయి దాన్నిలాగే భావిస్తున్నాడన్న సంగతి ఇదివరకు కంటే ఇప్పుడామెకు బాగా తెలిసివచ్చింది. వెంటనే మృణాళిని అన్నమాట జ్ఞాపకంవచ్చింది. ఆమె గుండె కోపంతో నిండిపోయింది. కఠినంగానే మాటాడింది—"ఇవాళనించీ మీరు నన్నుగురించి ఏమనుకుంటున్నదీ నాకిప్పుడు బాగా తెలిసిపోయిందిలెండి. బహుశః మీరు చెప్పేదే నిజం కావచ్చు. నిజానికి కేవలం జాలికలిగినంత మాత్రాన్నే నాసర్వస్వం మీకు ఇచ్చేస్తానంటున్నానేమో! మీరన్నట్లు నాలుగు రోజులయాక చేసిన దానికి పశ్చాత్తాపపడతానేమో! అయితే కావచ్చు. కాని ఒక్కమాట: ఇతర్ల మనస్తత్వాల్ని అవలోడించగల శక్తి మీలో బాగానే ఉండవచ్చు. కాని మీరుకూడా ఇంకా తెలుసుకోవలసిన విషయాలు లేకపోలేదు. ఆడదాని సొత్తును జబర్దస్తీగా లాక్కోవటంమాట అటుంచండి. చేయిచాచి పుచ్చుకోగల సామర్థ్యం ఉందా మీకు? నేనిప్పుడు మీతో వాదించలేను. అంత మాత్రమైనా మీలో వివేకం మిగిలివుంది. అదే నాకివాళ ఓదార్పు నేనెక్కడున్నాసరే, ఏనాటికైనా సరే నేనే మీకావిషయాలన్నీ తెలియచెప్పవలసివున్నది ... తప్పకుండా ..." అంటూ దోసిటిలో ముఖం కప్పుకుని దుఃఖాన్ని ఆపుకుంది.

తొమ్మిది గంటల బండికి సురేశ్ కూడా వెడుతున్నాడు. రాత్రి సంఘటిల్లిన అగ్ని ప్రమాదం అతనిలో ఏమిమార్పు కలిగించిందో చెప్పలేక, అతడు ఎవరితోనూ మాటాడలేకపోయాడు. రైలు రావటానికి ఇంకా ఆలస్యం ఉంది. స్టేషన్ దగ్గిర సురేశ్ మహిమ్‌ను కొంచెం అవలగా తీసుకుపోయి, కాసేపు మౌనంగాఉండి అడిగాడు__"మహిమ్ నీయింటికి ఎవరు నిప్పుపెట్టారన్న విషయంలో నామీద నీకు అనుమానంలేదుకదా?"

"ఛీ, ఛీ"అన్నాడు మహిమ్ అతని రెండుచేతులు గట్టిగా పట్టుకుని.

సురేశ్ కళ్లు రెండూ చెమ్మగిల్లినవి "రాత్రినించీ నాకు ఈ ఆలోచనతోనే మనశ్శాంతిలేదు"__అన్నాడు అశ్రురుద్ధమైన కంఠంలో.

మహిమ్ కేవలం అతని వీపు తడివాడు. మరికాసేపటికి అన్నాడు_"సురేశ్! నిజంగాచేసిన అపరాధం ఒక్కటే అయినా అనేకం చెయ్యని అపరాధాల భారాన్ని అది నెత్తికి కడుతుంది. దుఃఖాల్లో మనస్సు వికలమైపోయి ఏమన్నా, ఏమిచెసినా. ఇతర్లమీదమాత్రం నేరం మోపకూడదని నావిశ్వాసం"_ అని కాసేపాగి__"సురేశ్! నీకు భగవంతునిమీద నమ్మకం లేదు. నమ్మకం ఉన్న వాడు తన విశ్వాసం అచంచలంగా ఉండాలని సదా ప్రార్థిస్తూ ఉంటాడు అన్నాడు.

ఇంతలో రైలువచ్చేసింది. అచలను దాసీదాన్నీ ఆడవాళ్ల బండిలో ఎక్కించి మహిమ్ సురేశ్‌వద్దకువచ్చాడు. సురేశ్ కిటికీలోనించి చెయి చాచి మిత్రుని దక్షిణ హస్తాన్ని గ్రహించి__"మహిమ్! రాత్రినించీ ప్రతిమాలుతున్నాను. నీకు కలిగిన నష్టాన్ని భర్తీచెయ్యాలని నాకోరిక. ఎంతకూ నా ప్రార్థన మన్నించావుకాదు. పోనీ భగవంతుడేనా నీప్రార్థనలను శీఘ్రంగా వింటాడుగాక!"__అని పలికి చెయివిడిచిపెట్టి పక్కకు తిరిగి కూచున్నాడు.

అక్కడ కిటికీలో ముఖంపెట్టి అచల యదుతో ఏమేమో మాటాడుతున్నది. మహిమ్ దగ్గరకు రాగానే ఆమె అడిగింది__"మృణాళిని అక్కగారి భర్త పాపం ఇవాళ చనిపోయారట్ట విన్నారా?"

మహిమ్ తలఊపాడు. "విన్నాను. ఒక గంటకిందే చనిపోయాడు." పదిపన్నెండు రోజులనించీ నిమోనియా జ్వరంతో బాధపడుతూన్నాడటగా! అంతమాత్రం నాకా కబురు చెప్పకూడదనుకున్నారా?

మహిమ్ ఏదో జవాబు చెప్పాలనుకున్నాడు. కాని ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూండగానే గార్డు విజిల్ వేశాడు. రైలు కది[illegible]

శరత్ సాహిత్యం

చరిత్రహీనులు (రెండుభాగాలు)	5-0-0
సుఖద	2-0-0
పూజారిణి	1-8-0
గృహదహనం (రెండుభాగాలు)	1-8-0
శరత్ కథలు (నాలుగుభాగాలు)	
ఒక్కొక్క భాగం	1-0-0
సరయు	1-0-0
హేమాంగిని	1-0-0
ఆడబ్రతుకు	1-0-0
స్వామి	1-0-0
విరాజబహూ	1-0-0
కాశీనాథ్	0-8-0

అచ్చులో

శేషప్రశ్న

భారతి

పంతులు గారు

ముఖ్యమైన సవరణలు

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
16	24	ంక	లంక
21	24	ప్రాణు	పాణు
25	7	దద్ధ	తద్ధ
29	13	శ్రీవ	శ్వశ్రీవ
47	20	కుచే	కులచే
48	25	పున	పున
48	26	దతా	దంతా
49	5	బలు	బరు
50	19	కున్డు	క్రీమ
52	1	రాజ	రాజీ
54	21	మమ్మ	ముమ్మ
55	8	బలు	బరు
56	25	విశ్వా	నిశ్వా
59	14	వళు	వళు
65	6	యౌన	యౌవన
65	24	న్నా	కున్నా
67	3	డూర్పుచ్చి	నిట్టూర్చి
68	18	చిన	చినన
68	23	విశ్వా	నిశ్వా
71	18	యవ	యంవ
74	8	భూవ	భూధ
77	8	జేమ్రి	జేంద్రి
77	21	యెంచె	యించె
79	14	నూర్పుచ్చు	నిట్టూర్పు
81	16	తిబ్రి	తిప్రి
86	5	ణుద్రై	ఖుద్రై
94	10	లాలా	లలా
96	3	తెమ్మ	తైన్మ
98	12	గలి	గ [illegible] కోటిని
100	13	ర్పుచ్చు	ర్పు
104	6	వంబు	దంబు
108	4	మన	మముస
108	4	బడు	పడు
112	21	రంప్రి	రంధ్రి
114	8	ద్ధకి	ద్దికి
120	5	ఘ్రాంత	ఘ్రాత
120	11	రీక్ష	రీక్ష్య
122	23	గత్రి	గత్త్రి
127	22	నీరీ	నిరీ
134	2	లివు	లిపు
135	18	పుషు	పురుషు
141	9	రన	రవ
144	9	విగు	నిజిగు

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే రచింపబడిన గ్రంధములు

—: ప్రబంధములు :—

1 శ్రవణానందము	1	8
2 పాణిగృహీత	1	8
3 లక్షణాపరిణయము	1	0
4 బుద్ధచరిత్రము	2	8
5 శ్రీనివాసవిలాసము	2	8
6 ఏలామహాత్మ్యము	1	0
7 శివభక్తి	2	8
8 సుశీల	2	8
9 పతివ్రత	1	8
10 గోదేవి	1	8
11 పూర్వహరిశ్చంద్రచరిత్రము	2	0
12 బొబ్బిలిపట్టాభిషేకము	1	0

—: పురాణములు :—

13 దేవీభాగవతము	13	0
14 శివలీలలు	10	0

—: వెం॥ శా॥ చరిత్రలు:—

15 జాతకచర్య	1	8
16 ఇటీవలిచర్య	2	8

—: వివాదగ్రంథములు :—

17 గీరతము (4 భాగములు (క్షమాపణవ్యాససహితము	6	8
18 గుంటూరుసీమ (2 రంగములు (వేమవరశతావధాన పీఠికతో	6	8
19 చెళ్ళపిళ్ళజయంతి	1	0
20 మల్లేశ్వరవిజ్ఞప్తి	1	4

—: చాటువులు :—

21 నానారాజసందర్శనము	4	0
22 శతావధానసారము	2	0
23 కలగూరగంప	1	8

—: వచనములు :—

24 కథలు — గాథలు 1 నుండి 5 సంపుటములు	7	8
25 హర్షచరిత్రము	1	0
26 చంద్రప్రభచరిత్రము	1	8
27 విక్రమాంకదేవచరిత్రము	1	8
28 సారస్వతవిమర్శలు	2	8
29 కాశీయాత్ర	0	12
30 భారతవీరులు	0	8
31 విచిత్రచెళ్ళపిళ్ళ	0	12
32 షష్టిపూర్తి	0	8
33 దివాకరాస్తమయము	0	12

—: శతకములు — స్తవములు:—

34 కాళికాదిస్తోత్రమాల	1	4
35 కామేశ్వరీశతకము	0	4
36 ఆరోగ్యకామేశ్వరి	0	4
37 ఆరోగ్యభాస్కర స్తవము	0	4
38 మృత్యుంజయ స్తవము	0	4
39 నమశ్శివాయస్తోత్రము	0	4
40 శివ స్తవము	0	8
41 సౌభాగ్యకామేశ్వరి 1 2 3 భాగములు	3	0

వలయువారు:

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి సన్సు

వేంకటేశ్వర పబ్లికేషన్సు

కడియం - P. O.

తూర్పు గోదావరి జిల్లా. అని వ్రాయుడు

శ్రీ తిరుపతి వేంకటకవులచే ఆంధ్రీకరింపఁబడిన

* బాలరామాయణము *



పది అంకములుగల యీ నాటకము సంస్కృతమందు రాజశేఖర
మహాకవిచే పూర్వము రచింపబడి ఆంధ్రకవితా కళారంగమున
మహాకవిలోక గురుమూర్తులయి ప్రకాశించిన తిరుపతి
వేంకటకవులచే తెలిగింప బడుటయే కాక శ్రీమద్రామా
యణ గాధయే యితివృత్తముగాగలదికూడ నౌటచే
నైహికాముష్మికములను వాంఛించే ప్రతి అక్ష
రాస్యుడును తప్పక చదువదగినగ్రంధము.
చక్కని కాగితములపై అందమున్న
హాయిగా చదువుకోదగినట్లు ముద్దు
లుమూటలు గట్టే అచ్చులో
ఆకారము ధరించినది.

వెల రూ. 4—0—0
పోస్టేజీ అదనము.

* * *
* *
*

ప్రకాశకులు :
చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి సన్సు,
వేంకటేశ్వర పబ్లికేషన్సు
కడియం P. O.
తూర్పు గోదావరి జిల్లా.

వేంకటేశ్వర ప్రింటింగు ప్రెస్, ఆలమూరు. తూ. గో. జిల్లా.